# కలగంటినే చెలీ!



మేర్లపాక మురళి

# కలగంటినే చెలీ!

**- మేర్లపాక మురళి**

సాయంకాలమైంది.

కృష్ణుడి అనుభవం దృష్ట్యా గయుడు భూమిమీద కాకుండా ఆకాశంలో తన తాంబూలపు ఎంగిలి ఊసినట్లు పడమటి ఆకాశం ఎర్రగా వుంది.

లోకంమీద రాత్రి వాలడానికి వీలుగా మొత్తం ప్రపంచాన్నంతా శుభ్రం చేస్తున్నట్టు గాలి వీస్తోంది.

రామాపురం ఆ సాయం సంధ్యలో దేవతలు వేసిన సెట్టింగ్ లా వుంది.

రామాపురం అని సింపుల్ పేరున్న ఆ ఊరు కాస్త పెద్దదే. వేయి గడపలుంటాయి. కోడిచుట్టూ దానిపిల్లలు చేరినట్టు దానికి చుట్టూ చిన్న గ్రామాలు నాలుగుదాకా వున్నాయి.

ఉమ్మడి కుటుంబంలా అవి కూడా రామాపురం పంచాయితీలోనే వుంటాయి.

ఆ సాయంకాలంపూట ఆ ఊర్లోని కుంకారంతా రావిచెట్టు దిమ్మ మీద చేరి ఆ మాటా ఈ మాటా చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తోంది.

అంతలో అక్కడికి సుబ్బారావు వచ్చాడు.

"ఏం ఆకాశవాణి సుబ్బూ! ఏమిటి వార్తలు?" అని అడిగాడు సుబ్బారావు రాగానే ఓ యువకుడు.

"నేటి వార్తల్లోని ముఖ్యాంశం -ఎట్టకేలకు రాత్రి మంగళను రామూ పట్టేశాడు" సుబ్బారావు వార్తలు చదువుతున్న ఫక్కీలో అంటూ కుర్రకారు మధ్యలో చోటు చూసుకుని కూర్చున్నాడు.

"అవునా?" ఒకరిద్దరు ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

"ఈ ఆకాశవాణి సుబ్బారావు ఎప్పుడూ అబద్ధాల వార్తలు చదవడు రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతాన గంగమ్మగుడి వెనకాల వాళ్ళిద్దరూ ఒక టయ్యారని అభిజ్ఞవర్గాల భోగట్టా" అన్నాడు.

"మంగళ వాడిని చూస్తేనే ఎగిరిపడేదికదా. ఎలా లొంగింది?" అప్పటికి ఆశ్చర్యంలోంచి తేరుకున్న ఓ యువకుడు అడిగాడు.

"మధ్యవర్తి మహిమ. ఆ పిల్లచేత ఊ అనిపిస్తే రెండు బస్తాల వడ్లు ఇస్తానని రాము కాంతమ్మపిన్నికి చెప్పాడు. తిండికి అవస్తపడుతున్న కాంతమ్మ పిన్ని ఆ పిల్ల నీడ అయిపోయి, చెవిలో జోరీగలాగ రాము ఎంత గాఢంగా మోహిస్తున్నాడో చెప్పుకొచ్చేది.

తినగ తినగ వేము తీయనగును అన్నట్లు రాము గురించి వినీ వినీ చివరికి ఆ పిల్లకీ మొహం పుట్టుకొచ్చింది. ఏది ఏమైతేనేం చివరికి రాత్రి క్లియరెన్స్ ఇచ్చింది మంగళ. ఇద్దరూ తొమ్మిది గంటలకు గంగమ్మ గుడి వెనకాలకి చేరుకున్నారు.

అప్పుడు కలుసుకున్న వాళ్ళిద్దరూ ఏం చేసుకున్నారో, ఏం మాట్లాడుకున్నారో తెలియదుగానీ సెకెండ్ షో వదిలే టైమ్ కి తిరిగి ఇంటికి చేరుకున్నారు. మరింత సేపు వాళ్ళిద్దరూ ఏం చేశారో మీ ఊహకే వదిలేస్తున్నాను" అన్నాడు సుబ్బారావు.

"మొత్తానికి రామూ అదృష్టవంతుడు. మంగళ ఏం ఫిగరని -వినాయకచవితి రోజున నట్టింట పెట్టిన కుడుములాగా వుంటుంది" చంద్ర శేఖర్ అనే యువకుడు గుటకలు మింగాడు.

అక్కడ చేరిన యువకుల్లో ఎవరికీ పెళ్ళికాలేదు. పెళ్ళయిన వాళ్ళెవరూ ఆ గ్రూప్ లో చేరరు.

కేవలం పెళ్ళికాని యువకులే ఆ టైమ్ లో అక్కడ చేరి వెన్నెలకు సైతం ఉడుకెక్కించే విషయాలు ముచ్చటించుకుంటూ వుంటారు.

"అవున్రా ఆకాశవాణీ - కాత్యాయని పిన్ని ఇంట్లో కొత్తగా వాలిన చిలక ఎవర్రా?" రంగడు అడిగాడు.

"ఆ చిలక వీడిఓకు చెందింది. కొత్తగా వచ్చారు. ఆ పిల్ల చాలా స్ట్రిక్ట్. ఆమె జోలికి వెళ్ళకు. చెప్పుచ్చుకు కొట్టేరకం. చింతనిప్పుకు చీర కట్టినట్టు ప్రవర్తిస్తుంటుంది" సుబ్బారావు హెచ్చరించాడు.

"నేనేమీ సైట్ కొట్టడం లేదులేరా. ఏదో తెలుసుకుందామని అడిగాను అంతే"

"అలా అయితే ఫర్లేదు."

"రేయ్ సుబ్రమణీ! నీ హీరోయిన్ అంగట్లోకి దూరుతోందిరా" అని వున్నట్లుండి బిగ్గరగా అరిచాడు యోగీంద్ర అనే కుర్రాడు.

సుబ్రహ్మణ్యం చివాలున కిందకి దిగాడు.

మాధురి అప్పుడే అంగట్లోకి వెళుతోంది.

ఆ అమ్మాయి బాల్యాన్ని క్రాస్ చేసి యవ్వనంలోకి దూకి సంవత్సరమైంది. ఆమెమీద మనసు పారేసుకున్నాడు సుబ్రమణ్యం. నిజానికి ఆమెతో చెప్పుకోదగ్గ దూరం వెళ్ళలేదు అతను. అప్పుడప్పుడు మాట్లాడడం తప్ప వాళ్ళిద్దరి మధ్యా ఏంలేదు.

"అయితే ఆమె తనని చాలా ఇష్టపడుతున్నట్లు మిత్రుల దగ్గర కోతలు కోస్తుంటాడు అతను.

"వెళ్ళరా మంచి ఛాన్స్. వెళ్ళి ఏదైనా మాట్లాడిరా" యోగీంద్ర అతన్ని ముందుకు తోశాడు.

నిజానికి అప్పుడు వెళ్ళి ఆమెతో మాట్లాడాలని లేదు సుబ్రమణ్యానికి. సరిగా మాట్లాడకపోయినా, కోపగించుకున్నా మిత్రులముందు పరువు పోతుంది. అందుకే సందేహిస్తున్నాడు.

"నీతో ఆ పిల్ల చాలా క్లోజ్ అనీ, త్వరలోనే వలలో పడిపోతుందనీ కోతలు కోస్తుంటావుగదా. వెళ్ళిమాట్లాడు" రంగడు ప్రోత్సహించాడు.

సుబ్రమణ్యం అహం దెబ్బతింది. ఏదో ఒకటి మాట్లాడి రాకపోతే ఫ్రెండ్స్ ముందు షేమ్ గా ఫీల్ కావాల్సివస్తుంది. అందుకే ధైర్యం చేశాడు.

చకచకా నడుచుకుంటూ అంగడి దగ్గరికి వెళ్ళాడు.

మాధురి సోప్ తీసుకుని బయటికి వస్తోంది.

ఆమెకు ఎదురుగా నిలుచుని "హలో మాధురీ" అని పలకరించాడు.

"ఏమిటి?" అంది ఆమె విసుగ్గా ముఖంపెట్టి.

ఫ్రెండ్స్ ఇది గమనించారా అని అతను మిత్రులవైపు తిరిగాడు. మసక వెలుతురులో ఆమె ముఖం అంత దూరానికి

కనపడే అవకాశం లేదని గ్రహింపుకొచ్చాక కాస్తంత స్థిమితపడ్డాడు.

"నువ్వు సినిమా యాక్టర్ మీనాలా వుంటావ్" అన్నాడు ఆరాధనతో చూస్తూ.

"నువ్వు మాత్రం నాకు బాబూమోహన్ లా అనిపిస్తావ్" అని రుసరుసలాడుతూ వెళ్ళిపోయింది.

అతను పూర్తిగా డీలాపడిపోయాడు.

కానీ మిత్రులు తన ముఖంచూసి తమమధ్య ఎలాంటి సంభాషణ జరిగిందో పసిగడతారేమోననే భయంతో తనను తానే కంట్రోల్ చేసుకున్నాడు.

"ఏరా సుబ్రమణీ! ఏం మాట్లాడావ్?" యోగీంద్ర అతను వస్తూనే క్యూరియాసిటీతో అడిగాడు.

"మామూలే లేరా, నేను 'మీనాలా వున్నావ్ నువ్వు' అన్నాను. దానికి మాధురి 'నువ్వు నాగార్జునలా వుంటావ్' అంది" అంటూ ప్రారంభించి తన కల్పనాశక్తి ఎంతవరకు పర్మిట్ చేస్తుందో అంతవరకు ఏవేవో కల్పించి చెబుతున్నాడు.

అంతలో అక్కడికి గంగాధరం వచ్చాడు.

వాడిని వాళ్ళింట్లో తప్ప ఎవరూ ఆ పేరుతో పిలవరు. ఊరు ఊరంతా వాడిని 'శ్రీదేవి మొగుడా' అని పిలుస్తారు. పదిహేడేళ్ళు వున్న వాడికి సినిమా యాక్ట్రస్ శ్రీదేవి అంటే అబ్సెషన్ ఎప్పుడూ ఆమె కబుర్లు తప్ప మరో ఊసు మాట్లాడడు.

"ఏరా శ్రీదేవి మొగుడా! ఏమిటింత ఆలస్యం? ఎక్కడికెళ్ళావ్?" కూర్చోమని పక్కకి జరుగుతూ ప్రశ్నించాడు సుబ్రమణ్యం.

"బాధగా వుంది, అందువల్లే ఇల్లు వదిలిపెట్టబుద్ధికాలేదు" గంగా ధరం రచ్చబండమీద ఉస్సురుమంటూ కూలబడుతూ చెప్పాడు.

"ఏమైందిరా?"

"శ్రీదేవి నిన్న అమెరికా వెళ్ళింది. ఈ నెల పదిహేడునే తిరిగి రావడం. అంతదూరంనుంచి వచ్చీరాగానే ముంబాయిలో షారుఖ్ ఖాన్ తో ఓ సినిమా షూటింగ్ లో పాల్గొంటుంది మొత్తం పదిరోజులు షెడ్యూల్. ఇరవై ఎనిమిది నుంచి మంగుళూరులో మోహన్ లాల్ సినిమా. ఈ సినిమా షూటింగ్ అంతా ఊటీలో. పదిహేను రోజులు

షెడ్యూల్. అప్పటికిగానీ రెస్ట్ దొరకదు. ముందే తల్లి అనారోగ్యం ఆపైన షూటింగ్ లు. ఎలా తట్టుకుంటుందో ఏమిటో, అదే దిగులుగా వుందిరా" అన్నాడు నిట్టూరుస్తూ.

ఇదంతా అతను సినిమా పత్రికలలో చదివించే. అయితే శ్రీదేవే స్వయంగా వచ్చి తన ప్రోగ్రామ్ చెప్పినట్టు ఎంతో గాఢతతో చెబుతుంటాడు.

ఒకసారి శ్రీదేవి చెవిపోటుగా వుందని వార్తవస్తే అతను గిలగిల్లాడి పోయాడు. చెవిపోటువస్తే గురివిందగింజ ఆకును నూరి ఆ పసరుపోస్తే తగ్గిపోతుందని ఆ ఊర్లో వారి వైద్యం. శ్రీదేవికి చెవిపోటని తెలియగానే అతను గురివిందగింజాకు కోసుకుని శ్రీదేవి చెవిలో పోస్తానంటూ మద్రాసుకు బయల్దేరబోయాడు. ఇలాంటి ఆకుపసర్లు శ్రీదేవి చెవుల్లోనో, నోట్లోనో పోసుకోదంటే నమ్మలేదు. గూర్ఖాలు ఇంట్లోకి రానివ్వరని మిత్రులంతా మూకుమ్మడిగా చెప్పడంవల్ల ఆగిపోయాడు. గూర్ఖాల భయం లేకుంటే అతను తప్పకుండా శ్రీదేవి ఇంటికి వెళ్ళుండేవాడు.

శ్రీదేవి తల్లికి అనారోగ్యంగా వుందని తెలిసినప్పుడు అతను ఆ ఊరి దేవత గంగమ్మకు పదహారు కొబ్బరికాయలు కొట్టాడు. ఇలాంటివి చాలానే చెప్పచ్చు.

అతను ఒంటినిండా శ్రీదేవి పేరును పచ్చబొట్టు పొడిపించుకున్నాడు.

అంతపిచ్చి అతనికి శ్రీదేవంటే

శ్రీదేవినుంచి టాపిక్ సినిమాలమీదకు మళ్ళింది. వాళ్ళు ఆ టాపిక్ లోనే వుండగానే కంబళిపురుగు కదులుతున్నట్టు చీకట్లు లోకంమీద వాలుతున్నాయి. ఇక అందరూ ఇళ్ళకువెళ్ళే టైమ్ అయింది. సినిమాలమీద అంత ఘాటుగా చర్చ జరుగుతున్నా ఒక్కమాట కూడా మాట్లాడంది రమణే.

రమణ మౌనంగా వుండడాన్ని మొదట పసిగట్టింది యోగీంద్ర. "ఏమిట్రా రమణా! వచ్చినప్పట్నుంచీ ఒక్క మాట మాట్లాడలేదు. ఒళ్ళేమైనా బాగాలేదా?"

"ఒళ్ళు నిక్షేపంలా వుంది ఏమైనా జబ్బు చేసుంటే ముఖంలో అది కనిపించదా. మనసే బాగా లేనట్టుంది మనవాడికి" సుబ్రమణ్యం ఎగతాళిగా అన్నాడు.

మరి కాబోయే పెళ్ళికొడుకు. మనసంతా కాబోయే పెళ్ళాం చుట్టూ చక్కర్లు కొడుతున్నట్టుంది" రంగడు కవ్వింపుగా అన్నాడు.

"పెళ్ళికొడుకు ఎంత హుషారుగా వుండాలి. కదిలిస్తే ఆనందం పొడిగా రాలుతుందేమో అన్నట్టు వుండాలి."

"పెళ్ళంటే దిగులు పడతావేమిట్రా చిట్టితండ్రి. పెళ్ళయితే కొన్ని కష్టాలు తప్పుతాయి. అర్ధరాత్రి అపరాత్రి గోడదూకే సాహసాలు చేయక్కర్లేదు. ఏ పెద్దపులో వచ్చేస్తుందని బెదిరిపోతూ నీళ్ళుతాగే జింకపిల్ల లా చీకట్లో ఏ గడ్డివాము చాటులోనో గింజుకుపోవడంలాంటి బాధలుండవు"

"నిజమేగానీ! నాదీ కొత్త బాధరా" రమణ మొదటిసారి నోరు విప్పాడు.

"ఏమిట్రా?" మిత్రులంతా కలిసి అడిగారు.

"ఏం చెప్పనురా. చెప్పాలంటే సిగ్గుగా వుంది"

"ఫరవాలేదు. అందరం చీకట్లో వున్నాం ఒకరి ముఖాలు ఒకరికి సరిగ్గా తెలియడంలేదు. ఇక్కడ ఎవరూ లేరనుకుని చెప్పేయరా"

"పెళ్ళంటే భయంగా వుందిరా"

"భయమెందుకురా బడుద్దాయ్."

"ఎందుకంటే ఇంతవరకు ఏ ఆడపిల్లను టచ్ చేయలేదురా నేను. మరి మొదటిరాత్రి ఎలా వుండాలో, ఏం చేయాలో, ఎలా ప్రొసీడ్ కావాలో తెలియడంలేదు. అది తలుచుకుంటూ వుంటేనే చెమటలు పట్టేస్తున్నాయిరా" అన్నాడు రమణ దిగులుగా.

"ఎక్స్ పీరియన్స్ లేదని నువ్వు స్పెషల్ గా చెప్పాలా. ఆడపిల్ల ను చూస్తూనే బెదిరిపోయి ఆమడదూరం పారిపోయే నువ్వు ఇంతవరకు ఆ అనుభవానికి నోచుకోలేదు. దీనికి అనుబవం పెద్ద అవసరంలేదులే" సర్దిచెప్పారు యోగీంద్ర.

"ఎలారా? ఎద్దుల్లో ఏది వలపటో, ఏది దాపటో తెలియకపోతే బండి సజావుగా తోలగలమా? కొండ్ర చక్కగా వేయను తెలియకపోతే మడక సరిగా దున్నగలమా? ఏదైనా ముందు నేర్చుకోవాలి గదా.

హ్యాండిల్ పట్టుకోవడానికి రాకపోతే సైకిల్ తొక్కగలమా? మరి పడకటింట్లో ఏమీ తెలియకపోతే పెళ్ళాన్ని సుఖపెట్టగలమా?" తన సందేహాలనంతా అలా వెళ్ళగక్కారు రమణ.

"నువ్వు చెప్పింది నిజమేననుకో. మరిప్పుడు ఏమిటి చేయడం?" అన్నాడు యోగీంద్ర.

"అదే నా బాధ కూడా."

"దీనికి ఒక్కటే మార్గముంది" యోగీంద్ర అలా చెప్పడంతో అందరూ అటెన్షన్ లోకి వచ్చారు అదేమిటో వినాలన్న కుతూహలంతో.

"సైకిల్ నేర్పించేందుకు ఓ గురువు కావాలి. అక్షరాలు దిద్దించడానికి ఓ అయ్యవారు కావాలి. కొండలు ఎలా ఎక్కాలో చెప్పేందుకు ఓ ట్రైనర్ కావాలి. అలానే పడకటింట్లో ఏం చేయాలో చెప్పించేందుకు ఓ ఆంటీ కావాలి" అన్నాడు.

"నాకూ అలా ముందే నేర్చుకోవాలనుంది అప్పుడిక పెళ్ళాం దగ్గర పరువుపోయే ప్రశ్నే వుండదు" రమణకి అప్పుడొచ్చింది. ఉత్సాహం.

"మరిక దేనికి ఆలస్యం? వెళ్ళి చంద్రత్తను అడిగెయ్" సుబ్రమణ్యం సలహా ఇచ్చాడు.

"చంద్రరేఖనా!" రమణ ఆమె పూర్తిపేరు చెప్పి సందేహంగా అడిగాడు.

"ఆఁ -ఆమే ఈ ఊర్లోని మగవాళ్ళకంతా అత్త. స్త్రీలందరికీ అక్క. వయసొచ్చిన ప్రతివారూ మొదట ఎక్స్ పీరియన్స్ పొందేది ఆమె దగ్గరే. బడిలో ఓనమాలు నేర్చుకునేది అక్కడే అక్షరాభ్యాసం చేసేది ఆమె సన్నిధిలోనే .అన్నప్రాసన జరిగేది ఆమె కౌగిలిలోనే. శృంగారంలో నడకలు నేర్చుకునేది ఆమె చిటికెనవేలు పట్టుకునే. ఆలస్యం చేయకు. రేపే అడిగెయ్."

"మరి ఒప్పుకుంటుందా?"

"ఎవరైనా వెళ్ళి అడిగితే ఒప్పుకోకపోవటమనేది ఇంతవరకు జరగలేదు. ఒకరు అన్నదానం చేస్తే, ఇంకొకరు విద్యాదానం చేస్తారు. మరికొందరు వస్త్రదానం చేస్తారు. బాగా బలిసినవాళ్ళు సువర్ణదానం చేస్తారు మరి మన చంద్రత్త పడకదానం చేస్తుంది.

కాబట్టి సందేహపడకుండా ధైర్యంగా వెళ్ళి అడిగెయ్. ఓ నవ్వు నవ్వి 'రా అల్లుడా' అంటూ నీ చిటికెనవేలు పట్టుకుంటుంది......" అన్నాడు.

"ట్రైనింగ్ బాగా ఇస్తుందా?" రమణకి ఇంకా చాలా సందేహాలు వున్నట్టున్నాయి.

" "బ్రహ్మాండంగా. మన ఊర్లో ఈమాత్రం కాపురాలన్నా సజావుగా నిలబడి వున్నాయంటే అదంతా చంద్రత్త చలవే" అన్నాడు.

"డబ్బు ఏమైనా అడుగుతుందా?"

"ఛీఛీ! అలాంటి మాట ఆమె ఎదురుగా ఎత్తేవ్. శృంగారం కాదు కదా చీపురు తిరగేస్తుంది. చిల్లి గవ్వకూడా నీనుంచి ఆశించదు హాయిగా అద్భుతంగా ఎంజాయ్ చేయాల్సిన ఆ విషయాన్ని డబ్బుతో ముడిపెట్టడాన్ని సహించదు. పైగా ఆ మాట అనే మగాడిని అసహ్యించుకుంటుంది కూడా. కాబట్టి అలాంటి ప్రస్తావన చేయకు."

"సరే, రేపే వెళ్ళి అడుగుతాను"

"అలా చేయ్. ఇదివరకు ఆమె దగ్గర ట్రైనింగ్ పొందినవాళ్లంతా కూడా పెళ్ళాలదగ్గర గొప్పగా యోగ్యతాపత్రాలు పొందినవాళ్ళే. సో - గో అహెడ్" అని యోగీంద్ర రమణ భుజం తట్టాడు ధైర్యం చెబుతున్నట్లుగా.

చిన్న బ్యాటరీ వెలుగు దారంట పాములాగా పాకుతుంటే దాని ననుసరించి చంద్రరేఖ నడుస్తోంది. అప్పుడు మసక చీకట్లే అయినా ఆమె మెరిసిపోతోంది. ఆమె అందం అలాంటిది.

ఆమె ముఖం చీకట్లను చిన్నబుచ్చడానికి చందమామను అతికించుకున్నట్లు వుంటుంది. సంపెంగపూలను తమాషాగా ఏడిపించడానికి దేవుడు ఆమె ముక్కును తయారుచేసినట్టు అంత అందంగా కొనదేలి వుంటుంది. మన్మధుడి చేతుల్లోని విల్లును ఆటపట్టించడానికే ఆమె నడుం అంత సన్నగా, నాజూగ్గా వుంటుంది.

ఒక్క మాటలో చెప్పాలంటే పనసపండులో ఆపిల్ ముక్కల్ని కూరి వంచదారజీరాలో వూరబెట్టినట్టు - అందంలో సెక్సీతనాన్ని దట్టించి పరువంతో నానబెట్టినట్టు ఆమె అద్భుతంగా వుంటుంది.

అలాంటి చంద్రరేఖ వయసెంతంటే లెక్కల్లో మహాతెలివైనవాడు అని అనిపించుకున్న వాడికి కూడా కొద్దిగా కష్టమైన పనే. అయితే ఆమె ఖచ్చితంగా ముగ్ధమాత్రం కాదు. అమ్మాయని భ్రమ పడవచ్చు కానీ అమ్మాయి కూడా కాదు -ప్రౌఢ. మహావుంటే ముప్పై అయిదేళ్ళు వుంటాయేమో. కుర్రకారు 'అత్త' అంటుంటారు. కాస్తంత చదువుకున్న వాళ్ళయితే 'ఆంటీ' అని పిలుస్తుంటారు.

ఆమెకి ఇరవై అయిదేళ్ళప్పుడు పెళ్ళవడంతో ఆ వూరికి కోడలుగా వచ్చింది. ఆమె అందం ఏం చేసుకోవాలో తెలియకో, మరి అంత అందమైన దానిని ఎలా భద్రపరచుకోవాలో అనే భయంవల్లో ఆమె భర్త పెళ్ళయిన రెండేళ్ళకి చెప్పకుండా ఇల్లొదిలి పారిపోయాడు.

దాంతో భర్తను వెదుక్కుంటూ ఆమె కూడా బయల్దేరింది. కాశీ నుంచి కన్యాకుమారి వరకు వెదికిందిగానీ మొగుడు ఎక్కడా కనిపించలేదు.

ఆ బాధలో, వేదనలో తిరిగి వూరికి రావాలనిపించక కన్యాకుమారిలో వున్న ఓ తెలుగు డాక్టర్ ఇంట్లో పనిమనిషిగా చేరుకుంది. ఆమెలోని జిజ్ఞాసను, దేన్నైనా ఆకళింపు చేసుకునే మేధస్సును కనిపెట్టి ఆ డాక్టర్ ఆమెకు చదువు చెప్పించాడు నర్స్ గా చేశాడు.

రెండేళ్ళపాటు అక్కడే వుండిపోయింది.

ఈలోగా డాక్టర్ చనిపోవడంతో తిరిగి వూరికి చేరుకుంది. ఉన్న ఇల్లును రిపేరు చేసుకుంది.

వూరికి దగ్గర్లోనే వుండే ఓ పూసల ఫ్యాక్టరీలో చిన్న ఉద్యోగం సంపాదించింది.

పూసలు కుట్టే స్త్రీల మీద అజమాయిషీచేసే ఆ ఉద్యోగంవల్ల నెలకు ఆరువందలు వస్తాయి.

పిల్లలెవరూ లేరు. ఆమెకు వున్నదల్లా చిట్టి మాత్రమే. చిట్టి స్త్రీనో, పురుషుడో తెలియదు. మగాడిగానే వుంటాడుగానీ స్త్రీని తనలో దాచేసుకున్నట్టు స్త్రీ లక్షణాలు కూడా బాగానే వుంటాయి.

ఓ ప్రొఫైల్ లో పురుషుడుగా కనిపించే చిట్టి మరో ప్రొఫైల్ లో స్త్రీలా అనిపిస్తాడు.

ఏ దిక్కూలేని చిట్టి ఓ రోజు ఆ వూరు వచ్చాడు. ఎవరూ లేని చిట్టిని తనతోనే వుండిపొమ్మంది చంద్రరేఖ. అప్పట్నుంచీ ఒకరికి ఇంకొకరు తోడు.

"ఏరా చిట్టీ -మనమంటే గిట్టని భూపతిరెడ్డి మనకోసం కబురంపడం ఆశ్చర్యంగా లేదూ" అని అడిగింది చంద్రరేఖ నడక వేగాన్ని కాస్తంత తగ్గించి.

"ఆశ్చర్యంగాక మరేమిటి? నన్నడిగితే ఇది తొమ్మిదో వింత" అన్నాడు చిట్టి.

ఆశ్చర్యాన్నంతా గొంతులో కూరడంతో అతని సన్నని గొంతు మరింత సన్నగా పలికింది.

భూపతిరెడ్డి ఆ వూర్లోకంతా మహారాజు. వూర్లోని ముప్పాతిక భూములు ఆయనవే. ఆయన మాట వేదంగా చెల్లుబాటవుతుంది.

అలాంటి భూపతికి చంద్రరేఖ బద్ధవిరోధి.

కన్యాకుమారినుంచి చంద్రరేఖ వచ్చాక ఓ రోజు ఆమెనుచూశాడు భూపతిరెడ్డి ఎక్కడెక్కడా ఎలా వంపులు తిరిగితే మగాడు పిచ్చివాడు అయిపోతాడో అలాంటి వంపు సొంపుల్ని తన శరీరంలో దాచుకున్న ఆమెను చూడగానే ఆయన మరులుగొన్నాడు.

రెండు మూడు రోజులు ఆమెమీద మొహంతో కాలిపోయాక ఇక వుండబట్టలేక దామాచారిని పిలిచాడు. దామాచారికి ముప్పై అయిదేళ్ళు వుంటాయి. దెయ్యాలు తోలడం, దుష్టశక్తులు పనిపట్టే దామాచారి ఆ వూరు చుట్టుపక్కలకంతా మాంచి పేరుమోసిన భూతవైద్యుడు.

భూపతిరెడ్డికి అతను నమ్మినబంటు. కనుకే దామాచారిని పిలిచి తన ప్రేమనంతా చెప్పుకున్నాడు.

"ఎలాగైనా సరే. ఆ చంద్రరేఖ నాకు కావాలి. మంత్రమే వేస్తావో, తంత్రమే వేస్తావో నాకు తెలియదు. రేపు పౌర్ణమి. అది నా ఒళ్ళోపున్నమి లాగా పరుచుకోవాలి"అని ఓ సాయంకాలం భూపతిరెడ్డి తన మనసులోని మాట చెప్పాడు.

వెంటనే దామాచారి రాయబారం వెళ్ళాడు. ఆ మాటా ఈ మాటా మాట్లాడి చివరికి తను వచ్చిన పని బయటపెట్టాడు.

ఆ మాట వినగానే చంద్రరేఖ తోకతొక్కిన పాములాగా లేచింది. "ఏమిటేమిటి - మీ కామందుకి నేను కావాల్సి వచ్చానా? నచ్చిన ఆడదాని కోసం ఎలాంటి ఘోరం చేయడానికైనా వెనుకాడని అలాంటి నీచుడ్ని నేను తాంబూలం పెట్టి పిలవాలా!

ఎంతమంది మగాళ్ళని ఏ విధంగా హింసించి, వాళ్ళ భార్యలతో గడిపాడో నాకు తెలియంది కాదు. కాబట్టి ఇంకెప్పుడూ ఇలాంటి ఊసులు తేవద్దు" అని దులిపేసింది. దాంతో దామాచారి నిశ్శబ్దంగా అక్కడినుంచి నిష్క్రమించాడు.

ఆమె తిరస్కారంతో భూపతిరెడ్డికి తలకొట్టేసినంత పనయింది. అవమానభారం ఆయన్ను ఇప్పటికి కూడా బాధపడుతూనే వుంది.

తనని కాదన్న చంద్రరేఖను దెబ్బతీయాలని ఆయన సరైన సమయంకోసం ఎదురుచూస్తూనే వున్నాడు. గతంలో ఆమెను ఏదోవిధంగా ఇబ్బంది పెట్టాలని చూశాడుగానీ వీలైంది కాదు. కుర్రకారు సపోర్టుఅంతా ఆమెకుంది. అంతేకాకుండా ఆమె కన్యాకుమారి నుంచి వచ్చాక డాక్టర్ గా మారిపోయింది. వూర్లో ఎవరికి ఏం జబ్బువచ్చినా ఆమె మందూ మాకులూ ఇచ్చి నయం చేస్తుంది కాబట్టి ఆమె అంటే అందరికీ అభిమానముంది.

అయినా భూపతిరెడ్డి తన పగను మాత్రం చల్లార్చుకోలేదు. అనువయిన సమయంకోసం వెయిట్ చేస్తున్నాడని

ఆమెకూ తెలుసు.

అలాంటి భూపతిరెడ్డి సాయంకాలం దామాచారితో కబురంపితే మొదట ఆశ్చర్యపోయిందామె.

"భూపతిరెడ్డి విధవ అక్క వేధవతి పరిస్థితి ఏమీబాగాలేదు. వెంటనే నిన్ను వెంటబెట్టుకు రమ్మన్నాడు" అని దామాచారి తను వచ్చిన పని చెప్పాడు.

వస్తున్నానని చెప్పి అతనిని పంపించేసి చంద్రరేఖ బయల్దేరింది. మరో అయిదు నిముషాలకి చంద్రరేఖ, చిట్టి భూపతిరెడ్డి ఇంటికి చేరుకున్నారు.

అతిపరెద్ద బంగళా. ఎప్పుడో కట్టిన భవనం కావడంవల్ల కొత్తగానే వుంటుంది. పాతకాలపు హీరోయిన్ వెనకటి అలవాటు మానుకోలేక అతిగా అలంకరించుకున్నట్టు వుంటుంది ఆ భవనం.

బయటున్న తిన్నెమీద భూపతిరెడ్డి ఏటవాలుగా ఆనుకుని వుంటే దామాచారి ఆయన కాళ్ళదగ్గర కింద కూర్చుని వున్నాడు. చంద్రరేఖ వాళ్ళిద్దర్నీ గమనించింది కానీ, అటువేపుకి తల మరల్చకుండా తలుపు తీసుకుని లోపలికెళ్ళింది.

వాళ్ళని చూడగానే శశి పరుగెత్తుకొచ్చింది. ఆమె భూపతిరెడ్డి కూతురు. ఇరవై ఏళ్ళుంటాయి. ఈ మధ్యనే పెళ్ళయింది. ఒకే కూతురు కావడం వల్ల అల్లుడ్ని ఇల్లరికం తెచ్చుకున్నాడు భూపతిరెడ్డి.

"రా అక్కా! మా అత్త పరిస్థితి ఏమీ బాగాలేదు. నెల రోజుల నుంచి పక్షవాతం. అంతకుముందు మతిలేనట్లు ఏమిటేమిటో మాట్లాడేది. ఒకరోజు కడుపులో నొప్పి అనేది. మరో రోజు వెన్నునొప్పి అనేది. ఇప్పుడు ఏకంగా పక్షవాతం వచ్చింది. కుడికాలూ, కుడిచేయీ చచ్చుబడి పోయాయి. డాక్టర్లేమో పక్షవాతం వచ్చింది. కుడికాలూ, కుడిచేయీ చచ్చుబడి పోయాయి. డాక్టర్లేమో పక్షవాతం కాదంటారు. మరి కాలూ, చేయీ ఎందుకు చచ్చుబడిపోయినట్లు?"

శశి తన మేనత్త వేదవతి గురించి చెబుతూ ఆమెవున్న గదిలోకి తీసుకెళ్ళింది చంద్రరేఖని.

చిన్నబల్బు నీరసంగా వెలుగుతోంది ఆ గదిలో.

"ఏయ్! కదలొద్దు. కదిలితే కాల్చేస్తా" పడుకున్నదల్లా రక్కున లేచి వాళ్ళను చూసి అరిచింది వేదవతి.

ఆమెకి సుమారు నలభై అయిదేళ్ళుంటాయి. నాలుగేళ్ళ క్రితం భర్త చనిపోతే పుట్టింటికి వచ్చేసింది. పిల్లల్లేరు. పుట్టింటికి వచ్చినప్పట్నుంచీ ఏదో ఒక జబ్బు. అప్పుడప్పుడూ ఇలా అరుస్తోంది.

"నేను వేదవతీ - చంద్రరేఖను. ఊరికే నిన్ను చూసిపోదామని వచ్చాను" అని పక్కన కూర్చుంది.

వేదవతి ఆమెను కిందనుంచి పైవరకూ చూసి సమాధానపడ్డట్టు మౌనంగా వుండిపోయింది.

మరో పది నిముషాలవరకు చంద్రరేఖ ఆమెతో ఎంతో ఆప్యాయంగా అవీ ఇవీ మాట్లాడింది.

ఆమె ఫ్రీగా మూవ్ అవుతోందని గ్రహించాక తనకు కావాల్సిన సమాచారాన్ని రాబట్టడానికి ప్రయత్నిస్తోంది చంద్రరేఖ.

అంతకుముందే శశినీ, చిట్టినీ బయటికి పంపించింది. ఆ గదిలో వాళ్ళిద్దరూ తప్ప మరెవరూ లేరు.

"ఎందుకలా మమ్మల్ని కదిలితే కాల్చేస్తానని హడలెత్తించావ్?" మొదటగా అడిగింది చంద్రరేఖ.

వేదవతి అటూ ఇటూ కలియజూసి రహస్యం చెబుతున్నట్లు మెల్లగా మాట్లాడుతోంది.

"ఇక్కడికి వచ్చిన కొత్తల్లో ఓ సేద్యగాడు వుండేవాడు. వాడు చీకట్లో వీలైనప్పుడల్లా ఏదో నెపంతో రాసుకుంటూ వుండేవాడు. ఆ భయం అలా మనసులో వుండిపోయింది. ఎవరైనా సరే దగ్గరకొస్తే మీద పడి పోతారేమోనన్న అనుమానం వచ్చేస్తుంది నాకు. అందుకే అలా అరుస్తుంటాను."

అదన్నమాట సంగతి. చంద్రరేఖకు ఆమె పరిస్థితి బాగానే అర్థమవుతోంది.

"రాత్రులు నిద్ర బాగా పడుతోందా?"

"ఆఁ నిద్రా పాడా! ఎప్పుడో తెల్లారగట్ట అలా కళ్ళు మూతలు పడతాయి. కళ్ళు అలా మూసుకుంటానో లేదో ఏమిటేమిటో కలలు పిచ్చిపిచ్చిగా"

"ఏదైనా కల ఒకటి చెప్పు"

"అవన్నీ గుర్తుంటేగా. కానీ తరచూ వచ్చే ఒక కల మాత్రం గుర్తుంది. అదేమిటంటే - నా కాళ్ళమధ్య ఒక పెద్ద పాము. అది కాళ్ళ దగ్గర చేరగానే మరుక్షణం పాముతోపాటు నేనూ ఆకాశంలోకి ఎగురుతాను. అలా ఆకాశంలో తిరిగి, తిరిగి అలసిపోతాను. అంతే కల, ఇదే అప్పుడప్పుడూ వస్తూ వుంటుంది."

వేదవతికి ఆ కలే ఎందుకు వస్తుందో చంద్రరేఖ విశ్లేషించుకుంటోంది.

పాము మగతోడుకి ప్రతీక. ఆకాశంలోకి ఎగరడమంటే సెక్స్ లో పరాకాష్టకు చేరుకోవడం.

కలలో ఏ వస్తువూ ఊరికే కనపడదు. ప్రతిదానికీ కారణముంటుందని ఆమెకి ఆశ్రయమిచ్చిన డాక్టర్ చెప్పగా వింది చంద్రరేఖ. ఆమె స్వతహాగా తెలివైంది గనుక డాక్టర్ దగ్గర నేర్చుకున్న అనేకానేక విషయాలకు తను తెలుసుకున్న ప్రపంచజ్ఞానాన్ని జోడించి రోగి ఏ జబ్బుతో ఎందుకు బాధపడుతున్నాడో ఖచ్చితంగా గ్రహించగలుగుతోంది.

వేదవతిని పీడిస్తున్న జబ్బేమిటో ఆమెకి తెలిసిపోయింది. మరింత నిర్ధారణ కోసం కొన్ని ప్రశ్నలు వేస్తోంది. వేదవతి గురించి ఊళ్లో వాళ్ళు చెప్పగా కొంత విన్నది గనుక ఎలాంటి ప్రశ్నలు అడగాలో ముందే ప్రిపేర్ చేసుకొచ్చింది.

"వేదా! నీకు మనుషుల్లో నచ్చనిది ఏమిటి?"

"తొందర"

"నచ్చింది ఏమిటి?"

"నిదానం"

"నువ్వు ఎప్పుడూ  కోరుకొనేది?"

"బొమ్మలతో ఆడుకోవాలని"

"నీకు నచ్చిన డార్క్ డైలాగ్ ఒకటి చెప్పు"

"చింత చచ్చినా పులుపు చావడం లేదు"

ఆమె సమాధానాలు విని ఇక ప్రశ్నలు వేయవలసిన అవసరం లేదనిపించింది చంద్రరేఖకి. వేదవతి జబ్బుకి మూలం ఏమిటో తెలిసి పోయింది. బయటున్న చిట్టిని, శశిని లోపలికి రమ్మని పిలిచింది.

"సరే! నే వెళతాను వేదవతీ. ఆఁ చెప్పడం మరిచేపోయాను. నేనో గొప్ప మందుని హిమాలయాల్లోంచి తెప్పించాను. అయితే దాన్ని ఇంతవరకూ ఎవరిమీదా ప్రయోగించలేదు. అది బాగా పనిచేసిందనుకో, కాలూ, చేయా

నీ స్వాధీనంలోకి వచ్చేస్తాయి. వికటించిందనుకో -వారం రోజుల్లో చచ్చిపోతావ్. మరి ఆ మందు నీకివ్వమంటావా?" అని చిట్టి వైపు చేయి చాచింది చంద్రరేఖ.

వేదవతి ఆలోచనలో పడ్డట్టు రెండు నిముషాలు ఏమీ మాట్లాడలేదు. ఈలోగా చిట్టి తన సంచిలోంచి ఓ మందుసీసాను తీసి చంద్రరేఖకి ఇచ్చాడు.

చివరికి వేదవతి -ఓ నిర్ణయానికి వచ్చింది. "సరే! ఆ మందు నాకివ్వు" అంది కాలూ, చేయీ లేకుండా బతకడంకంటే చావడం ఎంతో నయం.

ఇదంతా గమనిస్తున్న శశికి చెమటలు పడుతున్నాయి. ఏం కాబోతోంది ఇప్పుడు? తన మేనత్తకి బాగవుతుందా? ఏకంగా చచ్చిపోతుందా?

చంద్రరేఖ ఏమీ మాట్లాడకుండా సీసా మూతతీసి మందునంతా నోట్లో కుమ్మరించింది.

వేదవతి మూసిన కళ్ళు తెరవలేదు. మందు గొంతులోంచి దిగుతున్నా ఆమెలో ఏ చలనమూ లేదు.

చంద్రరేఖతోపాటు చిట్టి, శశికూడా కళ్ళార్పకుండా ఆమెనే చూస్తున్నారు.

ఆమె మృత్యువుతో పోరాడుతున్నట్లు ఆమె ముఖకవళికలే చెబుతున్నాయి.

చావుతో పోరాడటం ఎంత భయానకం!

ఒకటీ, రెండు...... అయిదు నిమిషాలు గడిచాయి.

వేదవతి కళ్ళు తెరిచింది. శక్తినంతా కాళ్ళల్లోకి తీసుకుంటున్నట్లు ఆమెలో కదలికలు.

ఆశ్చర్యం -అద్భుతం. ఆమె మంచంమీదనుంచి దిగి రెండు అడుగులు వేసింది. కుడిచేతిని రెండుసార్లు విదిలించింది ఆమెకి కాళ్ళూ చేతులూ వచ్చేశాయి. పక్షవాతం పోయింది.

ఆనందం గుండెల్లోంచి తన్నుకొస్తున్నట్లు శశి కళ్ళల్లో నీళ్ళు, చంద్రరేఖ పెదవులమీద విజయగర్వంతో కూడుకున్న చిరునవ్వు.

"చంద్రా! నాకు బాగై పోయింది. చూడు -చేతులూ, కాళ్ళు ఎలా ఊగుతున్నాయో" వేదవతి సంభ్రమాశ్చర్యాలతో చెప్పింది.

"మందు గొప్పగా పనిచేసింది. ఇక నీకు వచ్చిన సమస్యలేదు" చంద్రరేఖ ఆప్యాయతతో భుజం చరిచి" ఒంటరిగా వుండొద్దు. నీ మకాం ఇక ఈ ఇంట్లోవద్దు. అదిగో ఆ పెంకుటింట్లోకి మారిపో, తోడుగా వుండడానికి ఓ కుర్రవాడ్ని పనిమనిషిగా వుంచుకో. ఇక ఏ జబ్బూ నీ దరిజేరదు ఏ దుష్టశక్తి నీ దగ్గరికి రాదు" అని చంద్రరేఖ శశివైపు తిరిగి "మీ నాన్నతో చెప్పి నీ మేనత్తకు నేను చెప్పినట్లు అన్నీ అరేంజ్ చేయమను" అని బయలుదేరింది.

భూపతిరెడ్డి ఇంటినుంచి బయటపడ్డాక చిట్టి ఎంతో క్యూరియాసిటీతో అడిగాడు. "అక్కా! వేదవతి జబ్బేమిటి? కుర్రసేద్యగాడ్నికాపలా పెడితే దుష్టశక్తి ఏదీ దరిజేరదు అన్నావ్. నీకు దెయ్యాలు, భూతాలుమీద నమ్మకం లేదుగదా"

చంద్రరేఖ అర్థమైనట్టు నవ్వి, " అది మానసికమైన జబ్బు. దానికి మందు ఆమెకు మగతోడు కావాలి అంటే భూపతిరెడ్డిలాంటివాడు ఒప్పుకుంటాడా? అదే దెయ్యమని చెబితే సరేనంటాడు. అయాచితంగా డబ్బు లొచ్చేవాళ్ళకి ఇలాంటి మాయరోగాలు వస్తుంటాయి. వేదవతికి భర్త చనిపోయాడు.

" ఆమె తత్త్వానికి మగతోడు చాలా అవసరం. కానీ ఆ ఇంట్లో అందుకు వీలుకాదు. ఆ కారణంవల్లే ఆమె తనకు తానే జబ్బులు ఆపాదించుకుని మగాడికి దూరంగా వుండాలని ప్రయత్నించింది. కాని వీలైంది కాదు. చివరికి కాలూ చేయీ పడిపోయింది. తీరని కోరిక కలలాగా వచ్చి బాధపెడుతోంది అందుకే ఇల్లు మార్చమని చెప్పాను."

"మరి ఆ మందు ఇస్తూ మందు పనిచేయకపోతే వారం రోజుల్లో చచ్చిపోతావని ఎందుకున్నావ్? ఆ మందు తాగించడానికి అంత బిల్డప్ అవసరమా?"

"మందు పని చేయకపోతే చచ్చిపోతావంటే మృత్యువును ఎలాగైనా ఎదుర్కోవాలన్న మొండిధైర్యం వస్తుంది. జీవితేచ్ఛ పెరుగుతుంది.

శరీరంలోని ప్రతి జీవకణం ప్రాణం నిలుపుకోవడానికి పెనుగులాడుతుంది. అందుకే ఆమె రెండు నిముషాల్లో నడవగలిగింది."

"ఇంతకీ నువ్వు ఇచ్చిన ఆ దివ్యఔషధం ఏమిటి? నెల రోజుల నుంచి దారికి రాని పక్షవాతాన్ని రెండు నిముషాల్లో బాగుచేసింది.

చంద్రరేఖ తెరలుతెరలుగా నవ్వి "ఆదామందూ గామ- మాకూ గాదు -చక్కెరనీళ్ళు" అంది.

ఆమెను అనుసరించి నడుస్తున్న చిట్టి ఆశ్చర్యంతో బొమ్మలా నిలబడిపోయాడు.

చంద్రరేఖ, చిట్టి భోజనాలు ముగించేటప్పటికి రాత్రి ఎనిమిది దాటింది. ఆకాశంలో చంద్రవంక మొగలి పూలరేకులా వేలాడుతోంది. ఎక్కడో వర్షం కురుస్తోందన్న సమాచారాన్ని మోసుకొస్తున్నట్లు గాలి చల్లగా వీస్తోంది. చెట్లన్నీ జావళి ఆలపిస్తున్నట్లు సన్నగా ఊగుతున్నాయి. ఆకాశంలో అక్కడక్కడ పొగముద్దలావున్న మబ్బులు క్షణానికో రూపు మార్చుకుని తమ చపలచిత్తాన్ని చాటుతున్నాయి.

ఇక పడుకోవడానికి ఉపక్రమిస్తుండగా తన ఇంటి ముందు ఎవరో తచ్చాడుతున్నట్లు గ్రహించింది చంద్రరేఖ.

"ఎవరదీ?" అని అడిగింది కాస్తంత గొంతును పెంచి.

తడికలమాటున తోలుబొమ్మలాగా కదలాడుతున్న నీడ కొంతసేపు తటపటాయించి చివరికి ధైర్యంచేసి ఆమె ముందుకి వచ్చింది.

"ఎవరూ?" అప్పటికీ పోల్చుకోలేకపోయిందామె.

"నేను" ఆ నీడ నీళ్ళు నములుతోంది.

"నేనంటే"

"రమణని"

ఆ సమయంలో రమణ అక్కడ కనపడడం వింతగా వుంది ఆమెకి. అతను చాలా మొహమాటస్తుడు. ఆడపిల్ల గాలికూడా శరీరానికి సోకనివ్వడు. అలాంటివాడు ఇలా తచ్చాడుతుండడం ఏమిటి?

"రా రమణా! ఏమిటిలా వచ్చావ్?" అంటూ లోపలికి ఆహ్వానించింది.

అతను మెల్లగా వచ్చి మంచంమీద కూర్చున్నాడు.

ఆమెకూడా అతని పక్కన కూర్చుంటూ "వ్యవసాయం బాగా జరుగుతోందా?" అని అడిగింది.

"ఆఁ ఓ మోస్తరుగా"

"పెళ్ళటకదా - ఎప్పుడు?"

రమణ తేదీ చెప్పాడు.

"ముహూర్తం దగ్గరవడింది మరి"

"అవునాంటీ -అదే భయంగా వుంది"

"పెళ్ళంటే ఖుషీగా వుండాలిగానీ భయమెందుకు?"

"అదీ....అదీ" రమణ చెప్పలేకపోతున్నాడు.

"భయమెందుకంటే అలా నాలుకను లోపలికి లాక్కుంటావేమిట్రా అల్లుడూ"

"అది కాదు ఆంటీ"

"చెప్పు జంకెందుకు?"

"అదే అంటీ - నా కేమో ఆడపిల్ల తో మాట్లాడ్డమంటేనే ఒళ్ళంతా చెమటలు పట్టేస్తాయి. మరి నా భయాన్ని చూసి ఆ పిల్ల ఎగతాళి చేస్తుందేమోనని బెంగగా వుంది. అందుకని....." మరి చెప్పలేకపోయాడు.

"అందువల్ల" అనునయంగా అడిగింది.

"నువ్వే నాకు ఆ భయం పోగొట్టాలాంటి. నాకు గుడువులా అన్నీ వివరంగా చెప్పాలాంటీ" అని నీటముంచినా పాలముంచినా నీదే భారం అన్నట్లు ఆమె చేతులు పట్టుకున్నాడు.

రమణ ఎందుకొచ్చాడో అర్థమైంది ఆమెకి.

అతని భుజంచుట్టూ ఆప్యాయంగా చేయివేసి - "ఇందులో భయపడవలసింది ఏమీలేదు. కొద్దిగా బెరుకుగా వుండచ్చు. అదీ పెళ్ళితంతులో పోతుందిలే. బిందెలో ఉంగరం కోసం వెతకడం, బెల్లం జీలకర్ర తలపై పెట్టడం, పూలచెండ్లు విసురుకోవడం ఇవన్నీ ఎందుకు పెట్టారనుకుంటున్నావ్? ఇద్దరిలోనూ బెరుకు పోగొట్టడానికే. పెళ్ళి తతంగం ముగిసేటప్పటికి కొత్త అనేదీ ఇద్దరిలోనూ పోతుంది. కాబట్టి నువ్వేం బెంగపడక"

"అదికాదు ఆంటీ - అసలు ఆడపిల్లని ఎలా టాకిల్ చేయాలో తెలియదే" అన్నాడు రమణ.

"అదేం గురువును పెట్టుకుని నేర్చుకోవాల్సిన విద్యకాదు. దానంతట అదే వచ్చేస్తుంది. అది సహజమైన విషయం. చేపపిల్లకు ఎవరైనా ఈత నేర్పిస్తారా? కాకిపిల్లకు ఎలా ఎగరాలో ఎవరైనా తెలియజేస్తారా? పుట్టుకతోనే అది వస్తుంది. కాబట్టి ఎలాంటి సందేహాలూ పెట్టుకోవద్దు" అంది.

"నిజమేననుకో కానీ ఎంత నచ్చచెప్పుకున్నా నాకు ధైర్యం రావడంలేదు. అందుకే నువ్వు, పెద్ద మనసుచేసి....." అంటూ ఆగాడు రమణ.

"ఇంతవరకు ఎవరి జోలికి వెళ్ళకుండా ఎంచక్కావున్నావ్. ఇప్పుడు అనవసరంగా...." అంటూ ఆమె కూడా ఆగింది.

"అనవసరం కాదు ఆంటీ, చాలా అవసరం, లేకపోతే ఈ భయం తోనే నేను వెధవను అయిపోతానని దిగులుగా వుంది" అన్నాడు బేలగా.

"తొలిరేయి అనుభవానికి ఇద్దరూ కొత్తైవుంటే ఆ దాంపత్యం చాలా రోజులు నిలుస్తుందని ఎక్కడో విన్నాను. కాబట్టి కొత్తగానే ఉండు" అంది ఆమె.

"అదికాదు ఆంటీ. పాత అయితేనే నేను ధైర్యంగా వుండగలను. కాదనకు ఆంటీ"

ఆమె ఎంత నచ్చచెప్పినా అతను వినకపోయేటప్పటికి ఇక తప్పదనిపించింది. ఇలాంటి భయం మగాడికి కలక్కూడదు. కలిగిందంటే దానిని పోగొట్టాలి. లేకుంటే అసలుకే మోసం వస్తుందని తెలుసు చంద్రరేఖకి.

"సరే, అయితే రేపు రాత్రికి వెన్నెల మొదలయ్యే వేళకి గంగమ్మ గుడి వెనకాలకి వచ్చేసేయ్" అని ఒప్పుకుంది ఆమె.

రమణ ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయిపోయాడు. చంద్రరేఖ తనకి ఆ విషయంలో గురువైతే ఇక తనకు ఏ చింతా వుండదు పెళ్ళాం దగ్గర మంచి మార్కులే కొట్టేయచ్చు.

"మరి వస్తానాంటీ. చంద్రుడు తూర్పున పైకి లేవగానే నేను అక్కడికివచ్చి వాలిపోతాను" అని వెళ్ళిపోయాడు.

అంతవరకు లోపలి చినిగిపోయిన దిండును కుట్టుకుంటూ కాలక్షేపం చేస్తున్న చిట్టి రమణ వెళ్ళడంచూసి బయటికి వచ్చాడు.

రెండోరోజు మధ్యాహ్నం నుంచి రమణకు యాంగ్జయిటీ ప్రారంభమైంది. ఎప్పుడు చంద్రోదయం జరుగుతుందా అని కలువ పూలకంటే ఎక్కువగా కాచుక్కూర్చుని వున్నాడు.

సాయంకాలం శుభ్రంగా స్నానం చేసి, బాగా ఉతికిన పైజమా లాల్చీ వేసుకున్నాడు. ఫ్రెండ్స్ దగ్గరికి కూడా

వెళ్ళబుద్దికాలేదు.

అలా పొలం వెంబడి నడుచుకుంటూ వెళ్ళాడు.

పైరగాలి కొత్తగా తగులుతోంది. ఆకాశంలోని మబ్బులు రెల్లుదుబ్బుల్లా వున్నాయి.

ఆలోచనల్ని విడగొట్టడానికే వున్నట్లు వంటకాలువలు మధ్య మధ్య అడ్డొస్తున్నాయి.

అలా తిరిగి తిరిగి ఇంటికి వచ్చాడు. లైట్ గా భోజనం చేసి కొబ్బరి చెట్టుకింద వేసిన నులకమంచం మీద పడుకున్నాడు.

మరో పది నిముషాలకి ఆకాశంలో ఎర్రగా చంద్రుడు పుడుతున్నాడు. పెట్రోమాక్స్ లైట్ వత్తికి గాలి కొడితే .తెల్లగా ప్రకాశవంతమైనట్లు చంద్రుడు తెల్లరంగులోకి మారుతున్నాడు.

హడావుడిగా బయల్దేరి గంగమ్మగుడి వెనకాలకి చేరుకున్నాడు. అప్పటికి చంద్రరేఖ ఇంకా రాలేదు.

గుడికి ఆనుకుని వున్న మంచినీళ్ళ గుంటల నీళ్ళు నిశ్చలంగా వున్నాయి. ఆకాశం మీద మబ్బుల దుప్పటిని పరిచి దేవతలు ఒరుగులు పెట్టినట్లు నక్షత్రాలు మినుకుమినుకుమని మెరుస్తున్నాయి.

చంద్రరేఖకోసం అతను ఈగర్ గా వెయిట్ చేస్తున్నాడు. మరో పది నిముషాలకి ఆమె వచ్చింది.

ఆమెను చూస్తూనే అతను చిన్నగా జర్క్ ఇచ్చాడు. వెన్నెలతో నేసినట్టు తెల్లటి చీర, జాకెట్టులో ఏమరపాటుతో చంద్రవరిక ఆకాశం లోంచి పట్టుతప్పి కిందపడిపోయినట్టుంది. తనకే తప్ప మరెవరికీ వెన్నెల దక్కకూడదని ఓ చుప్పనాతి మబ్బు చంద్రుడ్ని కప్పేసినట్టు తలంటి స్నానం చేసిన ఆమె తల వెంట్రుకలు వెనుకభాగాన్ని కమ్మేశాయి.

కోరికనంతా పీల్చుకుని ఉబ్బినట్లు ఆమె గుండెలు నిండుగా తెలుస్తున్నాయి. అటూ ఇటూ బరువుల్ని మోస్తున్న కావిడి బద్దలాగా ఆమె నడుం సన్నగా తోస్తోంది బొడ్డు లోపల మల్లెమొగ్గను గుచ్చేసినట్లు వెన్నెల్లో ఆ భాగం అతని కళ్ళకు తగుల్తోంది.

ఆమె పెదవులమీద వసంతం పూయించినట్లు నవ్వింది. అతనూ నవ్వాడు.

"చాలాసేపైందా వచ్చి?" అంటూ ఆమె అతని పక్కగా భుజం ఆనేటట్లు కూర్చుని -"ఏదైనా మాట్లాడు" అంది అతని కళ్ళల్లోకి చూస్తూ.

అతను పన్నెత్తి ఏమీ మాట్లాడకుండా ఆత్రంగా ఆమెను చుట్టుకోబోయాడు.

ఆమె అతని చేతులు తీసివేస్తూ "ఇలాంటి తొందరే వుండకూడదు స్త్రీ అంటే శత తంత్రుల వీణ. దాన్ని మీటాలంటే ముందు శృతిచేయాలి మాటలకి మంచి మహత్యంవుంది ఆమెను ఉల్లాసపరచడానికి, మూడ్ లోకి తీసుకురావడానికి ఏదైనా సరే మాట్లాడాలి. సరేనా? ఇది ఫస్ట్ పాయింట్"

అర్థమైనట్టు తల ఊపాడు అతను.

"ఇక్కడ చాలా బావుంది. పగిలిపోయిన దంతపు గాజులా చంద్రవంక, చల్లదనాన్ని వీపుమీద మోసుకొచ్చి మనమీద కుమ్మరిస్తున్నట్లు వీస్తున్న గాలి, తుమ్మిపూలచెట్టులాగా నక్షత్రాల ఆకాశం -బ్రహ్మాండంగా వుంది" అన్నాడు కలలో మాట్లాడినట్లు.

"ఊఁ ఈ విషయానికి ఇలాంటి స్థలాలే బావుంటాయి. పెళ్లాంతో ఇలాంటిచోట కుదరకపోయినా కనీసం గాలీ, చల్లదనం వుండేటట్లు పడక అరేంజ్ చేసుకోవాలి ఇది రెండో పాయింట్."

"ఈ తెల్ల డ్రస్ లో చాలా బావున్నావు అంటీ..... వెన్నెలకు మంచుతో నేసిన చీర కట్టినట్టు"

"నిజానికి చాలామంది పగలు శుభ్రమైన బట్టల్లో వుండి, రాత్రి ఏదో పాత బట్టల్ని కట్టుకుంటారు. కానీ శుభ్రంగానూ, అందంగానూ వుండాల్సింది రాత్రే. మనల్ని చూడగానే ఎదుటి వ్యక్తిలో ఏదో చెయ్యాలన్న కసి రేగాలి. అలానే శుచిగానూ, సుగంధంగానూ వుండాలి. పెదవుల్ని మన పెదవుల దగ్గరికి తీసుకుంటే అత్తరుసీసా మన ముక్కుల మధ్య పగిలినట్టుండాలి. ఇది మూడో పాయింట్"

"ఆంటీ" అతను తమకంతో పిలిచాడు.

"ఊఁ" అంటూ అతన్ని తనమీదకు లాక్కుంది. ఆమె అంత లాఘవంతో లాగిందో లేక అతను ఏమరపాటుతో వుండడంవల్ల జరిగిందో గానీ తల ఆమె ఎదకు తగిలి, అక్కడి నునుపుకి జారి, నడుముని రాసుకుంటూ ఒడిలో వాలింది.

మల్లెపూలు, సన్నజాజులు, గులాబీలు, చామంతులు అన్నీ కలిపిన పూలబుట్టలో తల పెట్టుకున్నట్టు అతను ఫీలయ్యాడు. ఆమె తన బరువైన ఎదను సుతారంగా అతని తలకేసి నొక్కింది.

అతని వేళ్ళు మొట్ట మొదటసారి పలకా బలపాన్ని చేతపట్టుకున్నట్లు కొంచెంగా వణుకుతూ బంధాలను

తెంచడానికి ప్రయత్నిస్తున్నాయి.

"అప్పుడే అంత దూరం వెళ్ళకూడదు. ఇదిగో ఈ కళ్ళనుంచి ప్రారంభించాలి" అని తలను అతని మీదకు వాల్చింది.

మానస సరోవరంలో పుట్టిన తెల్లటి పద్మాలు అప్పుడే రెక్కలు విచ్చుకుంటున్నట్లు అతనికి అనిపించింది.

పెదవులను వాటిమీద అద్ది, అలానే కిందకు దిగి ముక్కునురాసి, చివరకి మందారాల్ని నవ్వుల పొట్లంలో చుట్టినట్టున్న పెదవుల దగ్గర ఆగాడు.

"ఎంగిలి అమృతంలా అనిపించడమంటే ఇదే" అంది చంద్రరేఖ చిన్నగా పెదవుల్ని బయటికి లాగి.

కదులుతున్న అతని చేతుల్ని ఆపి "అలా అడ్డదారులు వద్దు స్ట్రెయిట్ గా అయితేనే బావుంటుంది" అని తనే మొదటి బంధాన్ని తొలగించింది. మిగిలిన వాటిని అతను తొలగించాడు.

అంతవరకు తన విధి సక్రమంగా నిర్వర్తించిన జాకెట్టు కాసేపు విరామంకోసం పక్కకి తొలగిపోయింది.

పాపం సిగ్గుతో మరింత బిగుసుకుపోయిన బ్రా ఎంతకీ రావడం లేదు.

"బ్రా పొడవు కథలాంటిది. గుట్టుతెలిస్తే విప్పడం చాలా సులభం. లేకుంటే కష్టం. సూక్ష్మంలో మోక్షం అంటారే అలా అన్నమాట" అతని చేతులను తన చేతుల్లోకి తీసుకుని నేర్పించింది.

చీకటి బెలూన్ లోకి వెన్నెలను ఊది చివర్న ముడి వేసినట్టున్న ఆమె గుండెల్ని తమకంతో చూస్తుండిపోయాడు.

"ఇకనుంచి రెండో ఫేస్ మొదలవుతుంది. సెక్స్ లో మొత్తం నాలుగు స్టేజీలుంటాయి. మొదటిది ప్రార్ధన అన్నమాట. అంటే నాటకం మొదలయ్యే ముందు ప్రార్ధన పాడతారు కదా - అలా.

ఈ ప్రార్ధనలో చిలిపి చేష్టలతో, సరసమైన మాటలతో ఆడపిల్లను దారిలోకి తెచ్చుకోవాలి. నిప్పుల కుంపటి బాగా రాజుకోవాలంటే విసన కర్రతో విసురుతాం కదా అలాగన్నమాట.

ఆమె గుండెలు కోరికనంతా కూరుకున్నట్లు పొంగగానే రెండో స్టేజీ మొదలవుతుందన్నమాట ఇప్పుడు మనమున్న స్థితి అదే" అని నవ్వుతూ అతన్ని మీదకు లాక్కుంది.

అతను తెప్పరిల్లి నదీపాయలాగా గిరికీలు తిరుగుతున్న ఎదురుదబ్బలా తెప్పలా వున్న బొడ్డులో అమాంతం ముఖం

దాచుకున్నాడు.

"రెండో స్టేజ్ - కర్టెన్ రైజర్. ప్రార్థన మొదలయ్యాక కర్టెన్ లేస్తుందిగదా" అని అతని వేళ్ళను కిందకు లాగింది.

ఎక్వేరియంలోంచి బయటపడి నిశ్చలంగా అతుక్కుపోయిన రెండు గోల్డ్ ఫిష్ లలాగా వున్న లంగా ముడిని అతని వేళ్ళు పట్టుకున్నాయి.

"ముడి విప్పితే జారిపోతుందని చెప్పడానికే లంగాకు ఎప్పుడు జారుముడే వుంటుంది. ఓ కొసను పట్టుకుని లాగితే సరిపోతుంది" అంది.

అతను అలానే చేశాడు.

అప్పటికే ఊడిపోయిన చీరకుచ్చిళ్ళు నడుం నుంచి వేలాడుతున్న మరులుగొలిపే మల్లెపూల దండల్లా వున్నాయి.

అతని చెయ్యి కదిలిందో, ఆమె వేళ్ళు ఆడాయో తెలియదుగానీ ఆమెమీద నూలుపోగు లేదు.

ఆమె నగ్నత్వంమీద వెన్నెలపడి, ఆ నునుపుకి కిందకు జారుతోంది.

అతని కళ్ళు అంతగా విప్పారడం ఎప్పుడూ జరగలేదు. కళ్ళార్పడంకూడా మరిచిపోయాడు.

ఆమె అతనికి అనువుగా సర్దుకుంది.

అటువంటి హాయిని అతను జీవితంలో మరిచిపోలేదు.

"రేసుల గురించి విన్నావా? తుపాకి గుండు శబ్దం వినపడగానే గుర్రాలు పరిగెడతాయి మొదటినుంచీ అంత స్పీడ్ ను అందుకుంటాయి. కానీ ఇప్పుడా విషయం మరిచిపో, విమానం పైకెగిరేది ఎప్పుడయినా చూశావా? పెళ్ళికిముందు మన ఊరికి దగ్గర్లోవున్న ఎయిర్ పోర్ట్ కి వెళ్ళి చూడు. మొదట దాని చక్రాలు తిరగడం ప్రారంభిస్తాయి.

మెల్లగా ఊపందుకుంటుంది. ఆ తర్వాత రన్ వే మీదుగా మొదలై, స్పూడందుకుని టేకాఫ్ చేస్తుంది. టేకాఫ్ అంటే శృంగారంలో క్లయిమాక్స్ కి చేరుకోవడమన్నమాట. ముద్దుపళని తన రాధికాస్వాంతనంలో ఈ సుఖానికి మంచి పేరేమిటో పెట్టింది గుర్తుకు రావడంలేదు. ఈ సుఖాన్ని ఆస్వాదించడం మూడో స్టేజ్"

అతని కళ్ళముందు విమానం టేకాఫ్ కదులుతోంది.

ఆకాశంలోకి ఇద్దరూ ఎగిరారు.

అతని కళ్ళముందు చందమామ చిట్లినట్లు, నక్షత్రాలు నరాల్లో పగిలిపోయినట్లు ఏదో వింత అనుభూతి. ఆమెకూడా అలానే ఫీలవుతోంది.

వాళ్ళిద్దరికి కాలం ఆగిపోయింది. లోకానికి మాత్రం మరో అరగంట గడిచింది.

"స్త్రీలలో ఈ భావప్రాప్తి సెక్స్ మొదలయిన రెండు సెకండ్లకే మొదలవుతుంది. అయితే ఇది కొందరిలోనే. మరికొంతమందిలో ఇది ఏడు నిమిషాలనుంచి పన్నెండు నిమిషాల్లోపల ప్రాప్తిస్తుంది.

ఇంకొందరిలో అయితే తరచుగా ఇది సంభవిస్తుంటుంది. తక్కువ మంది జీవితంలో ఎప్పుడూ ఈ సుఖాన్ని పొందలేరు. ఇదంతా మాస్టర్ అండ్ జాన్సన్ తన పుస్తకంలో రాశాడని మా డాక్టర్ గారు చెప్పారు" అన్నదామె.

అతను కొత్త విషయం వింటున్నట్లు చాలా జాగ్రత్తగా వింటున్నాడు.

"స్త్రీకి ఏది ఇష్టమో అది తెలుసుకోవాలి. ఆమె ఏ చేష్టలకు పొంగి పోతుందో కనిపెట్టాలి. దాన్ని కొనసాగించాలి. మంచంమీద ఎప్పుడూ సిగ్గుపడకూడదు. ఆనందాన్ని సుఖాన్ని ఇచ్చేది ఏదీ తప్పుకాదు. అలానే నువ్వూ నీ పెళ్ళానికి ఏవి ఇష్టమో కనుక్కునో, తెలుసుకునో దాన్ని ఆచరించాలి. సరేనా"

అతను తల వూపాడు.

"భావప్రాప్తి కలిగిన తరువాతది నాలుగో స్టేజి. ఇదంతా కూడా శరీరానికి సంబంధించింది. అప్పటిదాకా ఉద్రేకపడ్డ శరీరం తిరిగి చల్లారేది ఈ దశలోనే"

ఆమె చందమామను తన కనుపాపల్లో రుద్దుకుంటూ చెబుతోంది. "సెక్స్ అయిపోగానే చాలామంది మగాళ్ళు వెంటనే మంచందిగి హడావుడిగా వెళ్ళిపోయి దూరంగా పడుకుండిపోతారు. అలా వద్దు.

అంత సుఖం ఇచ్చిన నీ భాగస్వామితో ఆరాధనతో మాట్లాడాలి. అభిమానంతో పలకరించాలి. ఆత్మీయతతో దగ్గరికి తీసుకోవాలి. నాటకం చివర మంగళం పాడతారే అలాగన్నమాట"

మరో పది నిమిషాలకి వాళ్ళిద్దరూ బయలుదేరారు.

"చాలా థాంక్స్ ఆంటీ. గురుదక్షిణగా ఏమివ్వమంటావ్?" అతను ఆమె పక్కగా నడుస్తూ అడిగాడు.

"ఏమిస్తావ్?" తేనె తాగిన తర్వాత మాట్లాడినట్లు ఆమె గొంతు తీయగా వుంది.

"ఏం ఇమ్మన్నా ఇస్తానాంటీ. అదిగో ఆ కనపడే చందమామ కోసుకొచ్చి నీ తలలో పువ్వులాగా పెట్టమంటావా? అదిగో ఆ మెరిసే నక్షత్రాలను దూసుకొచ్చి నీ జాకెట్ కి అద్దాల్లా కుట్టమంటావా?

లేక ఆ నీలాకాశాన్ని తెంపుకొచ్చి నీకు చీరలా చుట్టేయమంటావా? ఏం కావాలి ఆంటీ చెప్పు" అతను ఆమెతో ఎంత సుఖపడ్డాడో అతని ఆవేశాన్ని చూస్తూనే అర్థమవుతోంది.

"అదేమీ వద్దుగానీ గురుదక్షిణగా ఒకటి మాత్రం కోరతాను" అన్నదామె.

"అడుగాంటీ"

"ఈత కొట్టేప్పుడు చేతులూ, కాళ్ళూ రెండూ ఆడాలి. ఏ ఒక్కటి ఆడకపోయినా మునిగిపోతావ్. అలానే బెడ్ లో కూడా -ఏ ఒకటి నిలిచి పోయినా ఆ పిల్ల మునిగిపోతుంది. నీలో నాకు కనబడిన లోపం అదొక్కటే. దాన్ని సర్దుకున్నావంటే నీ పెళ్ళాం సుఖపడిపోయినట్టే. ఆ లోపాన్ని సరిచేసుకోవడమే నువ్వు నాకిచ్చే గురుదక్షిణ" అందామె.

అతనికి తన లోపం ఏమిటో తెలిసింది. అతను నవ్వుతూ "అలానే ఆంటీ"అంటూ ఆమె చేతిలో ఒట్టు పెట్టడానికి ఆగాడు.

గెచ్చకాయ రంగు సాయంకాలం నల్లటి రాత్రిలోకి మారిపోతోంది. అంతవరకూ తిన్నెలమీద కాలక్షేపం చేస్తున్నవాళ్ళు ఆత్మారాముడ్ని సంతృప్తిపరచడానికి ఇళ్ళలోకి జారుకుంటున్నారు. పిల్లలు దీపాలముందు కూర్చుని లెక్కలో, తెలుగు పద్యాలో బట్టీయం పెడుతున్నారు. నాడారు కొట్లోకూడా జనం పలుచబడుతున్నారు.

తూర్పునున్న రావిచెట్టు దగ్గర్నుంచి తన ఇంటికి పోతున్న సుబ్బారావుకి గంగాధరం ఎదురుపడ్డాడు.

"ఏరా! ఆకాశవాణి సుబ్బా! ఎక్కణ్ణుంచి?" గంగాధరం అతన్ని పిలిచి అడిగాడు.

"రావిచెట్టు దగ్గర్నుంచి. ఆకలేస్తుంటే ఇంటికి వెళదామని బయలు దేరాను"

"ఏమిటి విశేషాలు?" అన్నాడు.

"ఆ సాయంకాలం జరిగింది నువ్వు వినలేదా శ్రీదేవి మొగుడా"

"ఏం జరిగిందేమిటి?" ఆశ్చర్యంగా అడిగాడు.

సుబ్బారావు అతని చేయి పట్టుకుని లాక్కెళ్ళి ఎదురుగావున్న తిన్నెమీద కూర్చున్నాడు. ఆ ఇంట్లో ఎవరూ వుండరు. పాడుబడిపోయిన ఇల్లు అది. తన రహస్యాన్ని చెప్పడానికి అది అనువైన స్థలం.

తనకు తెలిసిన విషయం ఇతరులకి చెప్పందే నిద్రరాదు సుబ్బారావుకి. అందుకే కడుపులో ఆకలి కేకలేస్తున్నా తనకు తెలిసిన సమాచారాన్ని చెప్పడానికి సిద్దపడిపోయాడు.

"ఏమిట్రా అంత రహస్యం?"

"సాయంకాలం మునెయ్య కయ్యదగ్గరున్నాడు. ఆ సమయంలో పశువులు వచ్చి పొలంలో పడ్డాయి. పశువులు మేపుతోంది ఎవరనుకున్నావ్? జలంధర, సుబ్బలక్ష్మి, శాంతి, మంగ వాళ్ళంతా చెట్టుకింద జేరి ఆడుకుంటూవుండగా పశువులు మునెయ్యకయ్యలో పడ్డాయి. అన్ని పశువులు పొలంలోకివచ్చి తొక్కేయడంతో వాడికి కడుపు మండింది.

ఆడపిల్లల్ని పిలిచి బండబూతులు తిట్టాడు. ఆ తిట్లకు ఆడపిల్లలకి కోపం వచ్చింది.

" ఏదో ఏమరపాటులో వుండగా నోరులేని జీవాలొచ్చి పొలంలో పడితే నాలుక ఎటు తిరిగితే అలా తిడతావా" అని అమ్మాయిలంతా మునెయ్యను ఉతకడం ప్రారంబించారు.

సంగటి తినే ఆడపిల్లలు గదా, ఒక్కోగుద్దు గుద్దుతుంటే మునెయ్య కళ్ళుబైర్లు కమ్మాయి. పొలంలో జరుగుతోందికాబట్టి ఎవరూ వచ్చి రక్షించే వీలుకూడా లేదు. పరిగెడదామంటే ఆడపిల్లలకి జడిసి పరిగెత్తడానికి వాడికి మనసొప్పలేదు.

అప్పుడే వాడికి ఓ ఐడియా వచ్చింది."

"ఏం చేశాడేమిటి?" అడిగాడు గంగాధరం.

"వెంటనే మొలకున్న లుంగీ విప్పేశాడు. డ్రాయర్ కూడా లేదు. అంతే -అతన్ని చితకబాదుతున్న ఆడపిల్లలు తమ కోపాన్నంతా మరిచి పోయి ఒకటే పరుగు"

గంగాధరానికి నవ్వాగడంలేదు. అలా నవ్వి నవ్వి చివరికి సర్దుకుని "మునెయ్య భలే ఐడియా వేసి తప్పించుకున్నాడే" అంటూ కితాబు యిచ్చేశాడు.

తనకు తెలిసిన విషయమంతా అతనికి చెప్పేయడంతో అప్పటికి కడుపునొప్పి తగ్గింది ఆకాశవాణి సుబ్బారావుకి.

ఇద్దరూ బయల్దేరబోతుంటే భూపతిరెడ్డి కూతురు శశి వచ్చింది. ఎప్పుడూ ఇల్లు వదిలి బయటికి రాని శశి అంతరాత్రి వీధుల్లో తిరుగుతుండడం ఆశ్చర్యంగా అనిపించి బొమ్మల్లా చూస్తున్నారు.

ఆమె కొత్తగా కనిపిస్తోంది.

అతిగా అలంకరించుకోవడంవల్లే ఆమె అలా కనిపిస్తోందని వాళ్ళిద్దరూ గ్రహించారు.

కళ్ళకి కాటుక, నుదుటున పెద్ద బొట్టు, తలలో మల్లెపూలదండలు ముఖానికి దట్టంగా పౌడరు - అవయవాలను దాచలేని బట్టలు - ఈ వేషధారణలో మరొక్కరయితే ఎబ్బెట్టుగా కనిపించేవాళ్ళేగానీ ఆమె అసాధారణ అందగత్తెకాబట్టి అలా అనిపించడంలేదు. పైపెచ్చు ఆమె రాత్రికి వేలాడుతున్న ఎర్రరాళ్ళ జుమికీలా అద్భుతంగా వుంది.

"మా ఆయన కనిపించాడా?" అని అడిగింది ఆమె.

వాళ్ళిద్దరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. తన భర్త గురించి అడిగితే తమకేం తెలుస్తుంది? మరొకరయితే ఆ జవాబే చెప్పే వాళ్ళేగానీ ఆమె భూపతిరెడ్డి కూతురు ఏ తేడా వచ్చినా తోలు వలిచేస్తాడు.

"తెలియదక్కా" అన్నారు ఇద్దరూ ఒకేసారి భయంగా.

ఆమె ముందుకు అడుగులు వేసింది.

ఊరంతా తిరిగింది గానీ ఎక్కడా కనపడలేదు.

చివరికి చంద్రరేఖ ఇంటి దగ్గరకి వచ్చింది.

ఆమెను చూస్తూనే చంద్రరేఖ సాదరంగా ఆహ్వానించింది. శశి అంటే ఆమెకి ప్రత్యేకమైన అభిమానం. అంత పెద్ద ఇంట్లో పుట్టినా, ఆగర్భ శ్రీమంతులయిన గర్వం అనేది ఎక్కడా కనపడదు. పైపెచ్చు అందర్నీ అభిమానంతో చూస్తుంది.

"రా శశీ! ఇలా కూర్చో!" మంచం వాల్చింది.

శశి కూర్చుంది.

ఆమె అలంకరణ కొత్తగా అనిపించింది చంద్రరేఖకి కూడా. ఇలా అతి అలంకరణ అనేది తనని తాను ఎక్కువగా ప్రేమించుకున్నప్పుడు జరుగుతుంది. స్త్రీ యవ్వనంలోకి వచ్చేటప్పటికి చిన్నప్పుడు తల్లిదండ్రుల దగ్గర పొందినంత గాఢమైన ప్రేమ పురుషుడి దగ్గర్నుంచి పొందాలనీ కోరుకుంటుంది. కానీ ఈ ప్రపంచం పురుషుడిది.

పురుషుడు ఆధిక్యతలో వుంటాడు. తను స్త్రీకంటే అధికుడ్ని అని అనుకుంటాడు. తనతో సమానం కావడాన్ని మనస్ఫూర్తిగా ప్రేమించలేడు అందుకే పురుషుడు ఎప్పుడూ స్త్రీని చులకనగా చూస్తుంటాడు తప్ప సాటి మనిషిగా, సహచరిణిగా గుర్తించలేడు. బానిసలాగా చూడడం ప్రారంభిస్తాడు.

ఈ బేదాన్ని స్త్రీ గ్రహిస్తుంది. పురుషుడినుంచి ప్రేమ దొరకదని తెలిపోవడంతో తనే రెండుగా విడిపోతుంది. అంటే డ్యుయల్ రోల్ అన్న మాట. ఇలా తనను తాను ప్రేమించుకుంటుంది.

దీన్నే ఏమంటారు? డాక్టర్ ఏదో పేరు చెప్పాడు. కానీ గుర్తు రాలేదు చంద్రరేఖకి. అలా ఆలోచిస్తుంటే చివరికి పేరు తట్టింది -నార్సిసిజం తనని తాను ప్రేమించుకోవడాన్ని అలా పిలుస్తారు.

శశికూడా స్వప్రేమికురాలు అయిపోయిందా?

పెళ్ళి జరిగి పట్టుమని మూడు నెలలుకూడా కాలేదు. ఈ మూడు నెలల్లో ఏం జరిగింది? చాలా అనుమానాలు కలిగాయి చంద్రరేఖకి.

"మామూలుగా బయటికి రాని పిల్లవు. ఎనిమిది గంటల రాత్రి ఊర్లో తిరుగుతున్నావు ప్రత్యేకమైన కారణం ఏమైనా వుందా?"

"ఏమీ లేదక్కా - మా ఆయన కనపడడం లేదు-" అంది దిగులుగా.

"వాసూనా?"

"ఆఁ"

"ఎక్కడికి వెళ్ళాడేమిటి?"

"అదే అర్థం కావడంలేదు. రాత్రియితే చాలు కనపడడు. ఎవరి ఇంటి పంచనో, లేక శివాలయంలోనో పడుకుని ఉదయం లేచి వస్తున్నాడు. ఈ రోజు ఎలాగయినా ఇంటికి పట్టుకుపోదామని వచ్చాను."

"రాత్రయితే ఇంటిపట్టున వుండడంలేదా? తనలో తానే అనుకుంటూ చంద్రరేఖ ఆలోచనలో పడింది.

శశికి, వాసూకి పెళ్ళయి మూడు నెలలయింది. వాసూది సూళ్ళూరు పేట పక్కనున్న పల్లెటూరు మధ్యతరగతి కుటుంబం. నలుగురు అన్న దమ్ములు. ఇల్లరికం రావాలనే షరతుమీద భూపతిరెడ్డి వాసూని అల్లుడుగా చేసుకున్నాడు.

వాసూ మంచివాడు. మామగారి ఇంటవున్నా. అంత ఆస్తిపాస్తులున్నా కష్టపడి పనిచేసే మనస్తత్వం. భూపతిరెడ్డి అల్లుడన్న అహంభావం ఏమీలేదు. దాంతో ఊర్లోని అందరితో ఇట్టే కలిసిపోయాడు.

తొలిసారిగా అతనిమీద ఆరోపణ రావడం.

"ఇంటి దగ్గర పడుకోడా? ఎందుకు?" చంద్రరేఖ అనుమానంగా అడిగింది.

"అదే నాకూ అంతుపట్టడం లేదక్కా. రాత్రయితే చాలు ఆయన మూడ్ మారిపోతుంది ఒక్కసారిగా సీరియస్ అయిపోతాడు. పెందరాళే భోజనంచేసి ఇక కనిపించడు. తిరిగి ఉదయం ప్రత్యక్షమౌతాడు."

మొత్తంమీద ఇలాంటి సమస్యలన్నీ బెడ్ రూంలోనే మొదలవుతాయని చంద్రరేఖకి తెలుసు.

"ఒక్క విషయం అడుగుతాను - నిజం చెప్పాలి" మెల్లగా అడిగింది ఆమె.

అలానే అడగమన్నట్లు తల ఆడించింది శశి.

"మీ దాంపత్యం బావుందా? ముఖ్యంగా పడకటింట్లో?" అని అడిగింది చంద్రరేఖ.

ఆ ప్రశ్న వినగానే ఒక్కసారిగా ఉద్వేగానికి లోనయింది శశి. కళ్ళనుంచి నీళ్ళు జలజలా రాలాయి.

చంద్రరేఖ బిత్తరపోయింది! శశిని అనునయించడానికి ఆమె చాలా కష్టపడాల్సి వచ్చింది.

"అలా ఏడ్వడంవల్ల సమస్య పరిష్కారం కాదు. మీ ఇద్దరి బాధా చెప్పాలి ఆ తరువాత దానిగురించి ఆలోచిద్దాం" అన్నదామె.

కానీ ఏం చెబుతుంది శశి? ఏదో తెలియని బెరుకు గుండెల్ని అదిమేస్తోంది.

"మీరిద్దరూ సాన్నిహిత్యంగానే వుంటారా?"

అలా ప్రశ్నలడిగి జవాబులు తెలుసుకోవడం తప్ప ప్రస్తుతానికి మరో మార్గంలేదు.

"మొదట్లో బాగానే వుండేవాళ్ళం! ఓ రోజు రాత్రి ఇద్దరి మధ్యా పెద్ద ఘర్షణ జరిగింది. అప్పట్నుంచే మాటల్లేవు....." అని చెప్పింది శశి.

"ఎందుకు కొట్లాడారు?"

"అదంతా పెద్ద కథలే అక్కా. అంతా నా దురదృష్టం" అంది శశి దిగులుగా.

"అదే. ఆ దురదృష్టం ఏమిటో చెప్పు?"

"వాసూకి తొందరెక్కువ. ఇది మొదటిరోజే నేను కనిపెట్టాను భోజనం చేయడం దగ్గర్నుంచి ప్రతిదీ ఎవరో వెనక తరుముకొస్తున్నట్లు చేస్తాడు.

పెళ్ళయిన మొదటిరోజు మధ్యాహ్నం భోజనాలప్పుడు ఆయన పక్కన నన్ను కూర్చోబెట్టారు. ఆయన భుజాలు నాకు తగులుతున్నాయి. అలా తగులుతున్నప్పుడు నా శరీరం మొత్తం గమ్మత్తుగా త్రుళ్ళిపడడం నేను కనిపెట్టాను. ఆయన నా స్పర్శకు ఎంజాయ్ చేస్తున్నట్లు నాకు అనిపించింది.

భోజనాల వడ్డన ప్రారంభమైంది! నా విస్తట్లో అన్ని పదార్థాలు వడ్డించేలోపే ఆయన తన భోజనం ముగించాడు నేను ఆశ్చర్యపోయాను. "మీ ఆయన స్పీడు నువ్వందుకోవాలి" అని అమ్మలక్కలంతా నన్ను ఆటపట్టించారు.

ఆ రాత్రి శోభనం గదిలోకి అడుగుపెట్టాను! ఆయన ఆప్యాయతతో నన్ను దగ్గరకు తీసుకున్నారు. అంతలో సిగరెట్ గుర్తొచ్చింది కాబోలు నన్ను వదిలిపెట్టి సిగరెట్ వెలిగించుకున్నారు.

సిగరెట్ తాగడానికి ఎలా లేదన్నా అయిదు, పది నిముషాలు పడుతుంది కాబట్టి ఈలోగా రిలాక్స్ అవుదామని నేను బెడ్ మీద కూర్చున్నాను.

అలా కూర్చున్నానో లేదో నా మీద తిరిగి పడిపోయాడు.

"సిగరెట్ తాగలేదా?" అంత త్వరగా సిగరెట్ తాగగలరని నాకు తెలియదు. అందుకే అడిగాను.

"తాగేశాను అదిగో ముక్క" అంటూ గది మూలకు చూపించాడు.

అక్కడ ఎర్రటి అగ్గి మేకరక్తాన్ని పళ్ళెంలో పట్టినట్టు వుంది. ఆయన ప్రవర్తన సహజంగా లేదు. ఏదో ఆత్రుతతో చేస్తున్నట్లుంది.

ఆ తరువాత ఇక ఏమీ మాట్లాడలేదు.

రెండు ముద్దులు, మూడు కౌగిలింతలతో మూడ్ లోకి వచ్చేసినట్టున్నాడు. నా మనసు మాత్రం అప్పటికి రాజుకోవడం ప్రారంభించింది.

చల్లగా వుంటుందని నాలుకతో తడిపితే పెదవుల వేడికి నాలుకే చురుక్కుమంది. పూలతీగలా వుండే నడుము తుఫానులో చిక్కుకుపోయినట్లు అదురుతోంది. నేను కళ్ళు మూసుకున్నాను.

కనురెప్పలు కూడా పూర్తిగా మూయలేదు. అప్పుడే ఆయన తన ఆవేశాన్నంతా తీర్చేసుకున్నాడు.

ఆయన త్వర త్వరగా భోజనం ముగించడం, సిగరెట్ తాగడం గుర్తొచ్చాయి. ఇదీ అలానే ముగించాడు.

ఆయన ఏమి మాట్లాడకుండా నిద్రలోకి జారిపోయాడు. నాకు మాత్రం కునుకురాలేదు. శరీరం వేడిగా వుంటే చల్లటి నిద్ర ఎలా ఆవహిస్తుంది? రెండో రోజు, మూడో రోజు కూడా అంతే.

దీనికి తోడు - నిద్రలో అప్పుడప్పుడూ కలవరించేవాడు. నిద్రలేపి అడిగితే ఏదో పీడకల అనేవాడు. షేవింగ్ చేసుకునేప్పుడు రేజర్ తో పీక కోసుకోవాలనిపిస్తుందట. షేవింగ్ చేసుకుంటున్నంత సేపూ చెమటలుపడుతుంటాయి. అప్పుడు ఆయన్ని చూడాలంటేనే భయంగా వుంటుంది

నెలరోజుల క్రితం అనుకుంటాను - ఆ రాత్రికూడా యథాప్రకారం అరగంట కార్యక్రమాన్ని అయిదు నిమిషాల్లో పూర్తిచేశాడు. ఇంకా ఏదో కావాలని శరీరం తిరగబడుతోంది. రోజూ రాత్రి శరీరాన్ని మేల్కొల్పడం - చివరికి దానికి సుఖం ఇవ్వకపోవడం భరించలేకపోయాను.

"ఛీ ఛీ - నువ్వంటేనే అసహ్యం" అని సీరియస్ గా గదినుండి బయటికి వచ్చేశాను. ఆయన షాక్ తినడం నాకు తెలుస్తూనే వుంది. ఎందుకనో కోపాన్ని నిగ్రహించుకోలేకపోయాను.

రెండు రోజులకి తిరిగి మా మధ్య మాటలు ప్రారంభమయ్యాయి,

ఆ రెండు రోజులూ మేం ఒకరికొకరం మాట్లాడుకోలేదు.

తిరిగి సంధి కుదిరాక ఆ రాత్రి ఆయన పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. ఎంత ప్రయత్నించినా ఆవేశం రాలేదు. నిస్తేజంగా వుండిపోయాడు.ఎంత ప్రయత్నించినా ఆవేశం రాలేదు. నిస్తేజంగా వుండి పోయాడు.

ఆయన అవస్థ చూశాక నాకు నవ్వాగింది కాదు. "మీరు మూడు నెలలకే ముసలివారైపోయారు" అని ఆటపట్టించడం ప్రారంభించాను.

ఆయన ఉడుక్కున్నారు.

అన్ని రోజులు ఆయన నన్ను ఇబ్బంది పెట్టినందుకు నా కసి తీరుతున్నట్లు అనిపించసాగింది.

అందుకే ఆయన్ను కించపరుస్తూ మరింత ఉడికించాను.

"మీరు ముసలివాళ్ళయిపోతుంటే నేనేమో రోజురోజుకి చిన్న దాన్నై పోతున్నాను" అని ఆ రాత్రంతా ఏడిపించాను.

ఏమైందో ఏమో తెలీదుగానీ, రెండో రోజు రాత్రి నా దగ్గరికి రాలేదు. వరండాలో ఒంటరిగా పడుకున్నాడు.

ఎంత పిలిచినా గదిలోకి రాలేదు.

వరండాలో పడుకుంటే నేను లోపలికి రమ్మనమని విసిగిస్తానని కాబోలు మరుసటి రోజు రాత్రినుంచి పూర్తిగా కనపడడం కూడా మానేశాడు.

పగలు ఇంట్లో వున్నా తప్పించుకు తిరిగేవాడు. అందుకే కాబోలు అంతకుముందు ఉదయం, సాయంకాలమే పొలంవెళ్ళే ఆయన అప్పటి నుంచీ ఎక్కువకాలం పొలంలోనే గడుపుతున్నాడు.

సాయంకాలం అలా ఇంటికొచ్చి భోజనం చేసి, ఎక్కడెక్కడో పడుకుంటున్నాడు. ఓరోజు బడిదగ్గర, ఇంకోరోజు శివాలయం దగ్గర, మరోరోజు గంగమ్మ గుడి వెనకాల -ఇలా ఇంటిదగ్గిర తప్ప మిగిలిన చోట్ల నిద్రపోతున్నాడు.

ఉదయం నిద్రలేచి ఇంటికొచ్చి ముఖం కడుక్కుని పొలంకెళ్ళి పోతున్నాడు. ఇంట్లోవున్న ఆ కాసేపు కూడా నోరు పూర్తిగా తెరిచి మాట్లాడడు. ఏదో గొణిగినట్లు రెండు మూడు మాటలు -అంతే" అంటూ ముగించింది శశి.

విషయం సగం అర్థమైపోయినట్లనిపించింది చంద్రరేఖకి. వాసూ రాత్రిళ్ళు ఎందుకు తనింట్లో పడుకోవడం లేదో రేఖామాత్రంగా తెలుస్తోంది.

అతనికి వస్తున్న పీడకలలేమిటి?

రేజర్ తో పీక కోసుకోవాలని ఎందుకు అనిపిస్తోంది? ప్రతిపనీ ఎందుకంత అర్జెంట్ గా చేస్తున్నాడు?

వీటన్నిటికి జవాబులు తెలియాలంటే వాసూనే చెప్పాలి. కానీ వాసూ అంత సులభంగా చెబుతాడా?

మరి శశి పరిస్థితి ఏమిటి?

ఆమె మానసికంగా బాగాలేనట్టు అర్థమవుతోంది. మేలిమి బంగారం లాంటి పిల్ల - చివరికి ఏం కాబోతోంది?

వీటన్నిటినీ పరిష్కరించి వాళ్ళ కాపురాన్ని తిరిగి ఎలా నిలబెట్టటం?

చంద్రరేఖ ఆమె గురించి ఆలోచనలతో సతమతమౌతోంది?

"శశీ! అన్నిటినీ చక్కబరిచే బాధ్యత నాది. నువ్వు ఎలాంటి దిగులూ లేకుండా హాయిగా వుండు" అని ధైర్యం చెప్పింది. ఎలాగయినా వాళ్ళిద్దర్నీ తిరిగి కలపాలని ఆమె గట్టిగా నిర్ణయించుకుంది.

కేవలం మానవతా దృక్పథంతో శశి కాపురాన్ని బాగుచేయాలని ఆమె కంకణం కట్టుకున్న అదే సమయంలో ఆమెను ఎలాగయినా దెబ్బ తీయాలని భూపతిరెడ్డి దామాచారితో కలిసి ఓ దుష్ట పథకం పన్నుతున్నాడు.

అప్పుడు టైమ్ రాత్రి ఎనిమిది గంటలైంది

ఆకాశంలో ముప్పాతిక చంద్రుడు ఉగ్గుపాలు పోసే పాలాడిలాగా వున్నాడు. అందులోంచి పాలు ఒలికిపోతున్నట్లు వెన్నెల కురుస్తోంది. నిద్రపోయేముందు జనానికి గుడ్ బై చెప్పడానికి వచ్చినట్లు గాలి ఒంటినంతా రాసుకుని పోతోంది. ఆకాశంలో అక్కడక్కడా మేఘాలు చేరి కబుర్లు చెప్పుకుంటున్నట్లు గుంపులు గుంపులుగా వున్నాయి.

చంద్రరేఖ పైకి ఓసారి చూసి " ఏరా చిట్టి! అప్పుడే పడకలు బయటేస్తున్నావు. వర్షం వచ్చేటట్లుందే" అంది.

"వస్తే రానీలే అక్కా - లోపలికెళ్ళిపోదాం" ఇక ఓపిక లేనట్లు చిట్టి మంచంమీద వాలిపోయాడు.

చంద్రరేఖ కూడా లోపల పడుకుందామన్న ఆలోచన మానుకుని బయటేపడుకోవడానికి ఉపక్రమిస్తుండగా ఒక్కసారిగా ఊరు ఊరంతా మేల్కొన్నట్టు గగ్గోలు బయల్దేరింది.

చిట్టి ఉలిక్కిపడ్డట్లు లేచి కూర్చున్నాడు.

"ఎంచక్కా బయట గలాటా?" తనలో తాను అనుకున్నట్టు అడిగాడు.

"ఏమోరా! నాకు మాత్రం ఏం తెలుసు?"

ఏం జరిగిందో తెలుసుకోవాలన్న ఉత్సాహం వున్న వాళ్ళు అప్పుడే పరుగులాంటి నడకతో శబ్దాలు వస్తున్న దిశగా వెళుతున్నారు.

"ఆ పక్కవీధిలో కాబోలు" అని తనూ బయల్దేరింది చంద్రరేఖ. ఒక్కడికి భయమేసి చిట్టి కూడా ఆమెతోపాటే అడుగు ముందుకేశాడు.

వాళ్ళిద్దరూ సందులో దూరి రెండో వీధిలోకి వచ్చేసరికి రఘురామయ్య ఇంటి దగ్గర అప్పటికే జనం గుమిగూడి వున్నారు.

"ఏమైంది?" అంటూ ఎదురుగా వస్తున్న ఒకతన్ని ఆపి అడిగింది ఆమె.

"ఊర్మిళను టౌన్ నుంచి తీసుకొచ్చారు" ఆ వ్యక్తి అంతవరకే చెప్పి ఆపైన చెప్పడానికి తనకేమీ ఇంట్రెస్ట్ లేనట్లు వుండిపోయాడు.

ఎలానూ ఇంతదూరం వచ్చాం కనుక ఆ కొద్దిదూరమూ వెళ్ళి విషయం ఏమిటో తెల్సుకుందామని నాలుగడుగులు వేశారు.

రఘురామయ్య ఇంటిలో విషాదం తిష్టవేసినట్లు అందరూ విషాదంగా వున్నారు.

అక్కడికెళ్ళాక "ఏమైంది?" అనడిగింది చంద్రరేఖ రఘురామయ్యను.

ఆయనకు పెద్ద వయసు. ఆ ప్రశ్న అడిగింది ఎవరా అని పరిశీలించి, చంద్రరేఖను గుర్తించి - "ఏం చేయమంటారమ్మా?" డాక్టర్లు లాభంలేదని చెప్పడంతో గుండె రాయి చేసుకుని ఇంటికి తీసుకొచ్చేశాను ఊర్మిళను

దాన్ని చూస్తుంటే మనసు తరుక్కుపోతోంది" అన్నాడు కళ్ళు తుడుచుకుంటూ.

ఊర్మిళను చూడటానికి లోపలికెళ్ళిందామె.

పడకమీద అలా నిస్తేజంగా పడుకుని వుంది ఊర్మిళ. ముప్పై యేళ్ళ వయసులో అంత పెద్దజబ్బు రావడం బాధాకరమైన విషయం.

మనిషి సంవత్సరం క్రితంవరకూ బాగానే వుంది. సడన్ గా జబ్బు చేసింది. మొదట్లో ఏమిటేమిటో మాట్లాడేది. ఆ తర్వాత కాళ్ళనొప్పులు ప్రారంభమయ్యాయి అప్పుడు పక్క వూర్లోని నాటువైద్యుడి దగ్గరికి పరిగెత్తారు. ఆ డాక్టర్ ఏవో మందులిచ్చాడుగానీ తగ్గలేదు. ఆ తర్వాత ఒళ్ళంతా పొక్కులు వచ్చాయి. కాళ్ళు నడవడానికి సహకరించేవికావు. కొన్ని రోజులకు కాలు కిందపెట్టలేని స్థితికి వచ్చింది. వీటన్నిటికి తోడు కడుపునొప్పి.

తమ తాహతుకు మించిన పనయినా నెలక్రితం టోన్ లో పేరు మోసిన డాక్టర్ దగ్గరికి తీసుకెళ్ళారు. ఆ డాక్టర్ తన ప్రయత్నం ఏదో చేశాడుగానీ ఫలించలేదు. చివరికి ఆరోజు ఉదయం "జబ్బేమిటో అర్థం కాలేదు. అన్ని సిస్టమ్స్ బాగానే వున్నాయి. మరి లోపం ఎక్కడో తెలియడంలేదు. నా నర్సింగ్ హోమ్ లో మాత్రం వద్దు ఇంకెక్కడికయినా తీసుకెళ్ళండి" అని డాక్టర్ తేల్చి చెప్పేయడంతో ఇక యింటికి తీసుకువచ్చేశారు.

ఊర్మిళ జబ్బు మానసికమైంది అని చంద్రరేఖకి మొదట్లో అనుమానం కలిగింది. కేవలం అనుమానంతో ఆమెకు చికిత్స చేయడం అంత మంచిది కాదనిపించింది. అందుకే టౌన్ కి తీసుకెళతానని రఘురామయ్య చెప్పినప్పుడు మౌనంగా తలూపింది.

ఇప్పుడు టౌన్ లోని డాక్టర్ అలా తేల్చి చెప్పేయడంతో తన అనుమానం కరక్టేననిపించింది చంద్రరేఖకి.

రెండో రోజునుంచి ఊర్మిళ గురించి బాగా తెలిసినవాళ్ళను పిలిపించి, తమకు తెలిసిన విషయాలనంతా చెప్పమంది.

ఊర్మిళ గురించి తమకు తెలిసినదంతా చెప్పుకొచ్చారు జనం.

అన్నీ విన్నాక ఊర్మిళ జబ్బేమిటో తెలుసుకోవాలని ప్రయత్నించింది.

అసలు సమస్య ఏమిటో గుర్తించడానికి చాలా వివరాలే సేకరించింది. తను విన్న విషయాలన్నిటినీ ఓ దగ్గర పేర్చి, విశ్లేషణచేసి ఊర్మిళ జబ్బేమిటో తెలుసుకోవడానికి ప్రయత్నించింది చంద్రరేఖ.

రఘురామయ్యది సాధారణమైన రైతుకుటుంబం. పొలంలో వచ్చే రాబడి తిండికి, బట్టకే సరిపోయేది. ఆయనకు ఇద్దరు కూతుర్లు. పెద్దమ్మాయి ఊర్మిళ అయితే చిన్నమ్మాయి పేరు ఉజ్వల. ఇద్దరి మధ్య ఐదేళ్ళ ఎడం వుంది.

ఊర్మిళకు ఎనిమిదేళ్ళు వచ్చేసరికి తల్లి చనిపోయింది. దీంతో ఒక్కసారిగా వాళ్ళ ఇంటి పరిస్థితి మారిపోయింది. ఆడతోడు లేని కుటుంబము అయిపోయింది. ఇంటి ఇల్లాలు మరణంతో దిగులుచెందిన రఘురామయ్య మంచం ఎక్కాడు.

మొత్తం కుటుంబం భారమంతా ఊర్మిళపై పడిపోయింది. ఆ వయసులోనే వంటా వార్పూ నేర్చుకుంది. తమ చిన్నాన్నతో కలిసి పొలం వెళ్ళి ఆ పనులు చూసుకునేది. మరో సంవత్సరానికి రఘురామయ్య సర్దుకున్నాడు. ఊర్మిళ ఆనకు చేదోడు వాదోడుగా వుంటోంది. ఆ వయసులో అంతగా బాధ్యత ఎరిగి ప్రవర్తిస్తున్న తన పెద్ద కూతుర్ని చూసి ఆయన ఒకటే మురిసిపోయేవాడు.

"నాకు మగపిల్లల్లేరన్న లోటు లేదయ్యా! మా ఊర్మిళ నాకు పెద్ద కొడుకుతో సమానం" అనేవాడు ఇంటికొచ్చే వాళ్ళతో.

ఆ మాటలు వినీ వినీ తనూ మగపిల్లాడే అని భావించే స్థితికి వచ్చిందామె. మగాళ్ళతో తీసిపోకుండా కాయకష్టం కూడా చేసేది.

బండి తోలేది, మడక దున్నేది, రాత్రి అని కూడా లేకుండా పొలాలకి నీళ్ళు పెట్టేది.

ఆ పిల్ల ఇలాంటి పనులు చేస్తుండడంతో వూరి జనమంతా 'మగరాయుడు' అని పిలవసాగారు. తన భ్రమని ఇలాంటి పేర్లు మరింత బలపరిచాయి.

ఉజ్వల పెరిగి పెద్దదయింది. ఆమె వయసుకి వచ్చేటప్పటికి కుటుంబాన్నంతా కష్టాలనుంచి బయట పడేసింది ఊర్మిళ. స్వంతంగా బండి ఎద్దులు కొనుక్కుంది. అప్పులన్నిటిని తీర్చేసింది. పైపెచ్చు మరో అర ఎకరం కూడా పొలం కొన్నది. పూరింటిని పడగొట్టి పెంకుటిల్లు వేసింది.

ఓ ఆడపిల్ల వీటన్నిటినీ సాధించడం చూసి వూరంతా ముక్కు మీద వేలేసుకుంది.

మగరాయుడని పేరుపడ్డా ఆమెలోని స్త్రీ లక్షణాలు ఎక్కడికి పోతాయి? పద్దెనిమిదేళ్ళు వచ్చేటప్పటికి ఆమె ఎద తేనెతుట్టెలా తయారయింది! కళ్ళు మరింత పెద్దవై రెండు మబ్బుతునకల్ని అతికించినట్లు వుండేవి. నడుం చెర్నాకోలు కొసలా కనిపించేది. ఇక బొడ్డయితే పన్నీరు బుడ్డిలా వుండేది.

ఆమె అంటే వున్న భయంవల్ల ఎవరిచూపులూ అంతకంటే కిందికి దిగేవికావు.

ఆమె అచ్చం మగవాడిలా ప్రవర్తించడంతో ఏ అబ్బాయీ ఆమెతో చనువుగా వుండటానికి సాహసించలేకపోయాడు. ఆమెకీ ఎవరిమీదా మోజు కలగలేదు. ఎంతసేపటికి తండ్రి అనే మాటలు ఆమెలో ముద్రపడి పోయాయి. తను మగవాడి నేనని మనసా వాచా నమ్మడం ప్రారంభించింది.

"మగపిల్లాడిలాగా ఈ కుటుంబాన్ని ఓ దారికి తెచ్చావ్. ఇక ఎవరినో ఒకర్ని చూసి పెళ్ళి చేసుకోమ్మా" అని తండ్రి అంటున్నా ఆమె పట్టించుకోలేదు.

"నా పెళ్ళి మాటలు మరచిపో నాన్నా! నా మాట వినండి. ముందు చెల్లెలి పెళ్ళి చేద్దాం" అనేది.

రఘురామయ్య ఎంత చెప్పినా వినలేదు. చివరికి సరేనని తల వూపారు. దాంతో ఉజ్వలకి భర్తను తేవడానికి ఊర్మిళే పూనుకుంది.

ఫలానా వూరిలో మనవాళ్ళ అబ్బాయి వున్నాడని ఎవరయినా బంధువులు చెపితే క్షణం ఆలస్యం చేయకుండా పెళ్ళి చూసొచ్చేది.

చివరికి ఆమెకి పాదలకూరులోని వెంకటాచలం బాగా నచ్చాడు. ముగ్గురు అన్నదమ్ముల్లో అతను చిన్నవాడు. వ్యవసాయమే జీవనాధారం.

ఇద్దరు అక్కయ్యలు వున్నారుగానీ వాళ్ళకు ఎప్పుడో పెళ్ళిళ్ళు అయిపోయాయి.

అతన్ని చూడడానికి అత్తమ్మ వరసయ్యే దగ్గర బంధువుతో వెళ్ళింది ఊర్మిళ. అన్నీ మాట్లాడుకున్నాక తిరిగి బస్టాండ్ కి చేరుకున్నారు.

ఆకాశంలో అక్కడక్కడా దూరదూరంగా అతికించినట్టు నక్షత్రాలు తళుక్కున మెరుస్తున్నాయి. గాలి చలికి భయపడి ఏ గుడిసెలోనో మునగదీసి పడుకున్నట్టు దాని ఆచూకీ కూడా తెలియడంలేదు.

ఊరెప్పుడో నిద్రపోయి నిద్రలో కలవరిస్తున్నట్లు అక్కడక్కడా మాత్రం మాటలు విన్పిస్తున్నాయి.

"నువ్వు చెప్పబోయేది అనసూయ గురించేకదా ఏదో వినడం తప్ప పూర్తిడిటైల్స్ తెలియవు. కాస్తంత వివరంగా చెప్పు" అన్నాడు యోగీంద్ర సుబ్బారావుతో.

"అందుకేగదా. కాస్తంత రాత్రయినా ఇక్కడికి వచ్చింది. ఇది కాస్త చెప్పేస్తే తప్ప నాకు నిద్రపట్టదు" అని సర్దుకున్నాడతను.

"మరి చెప్పు" అన్నాడు రంగడు.

సుబ్బారావు చెప్పడం ప్రారంభించాడు.

"మన వినాయకరావు కూతురు అనసూయ గురించి మనకి సరిగా తెలియలేదు. ఎందుకంటే ఆ పిల్ల చిన్నప్పట్నుంచీ నగరికి దగ్గర్లో వుండే ఓ ఆశ్రమం పాఠశాలలో చదువుకుంది.

నిజానికి ఆ పిల్ల అంత అందగత్తె చాలా అరుదుగా వుంటారు. మొత్తం మనిషంతా అందంగా వుండడం వేరు. ఏ పార్ట్ కా పార్ట్ అందంగా వుండటం వేరు. ఆ పిల్ల మనిషి మొత్తమే కాకుండా ఏ భాగానికి ఆ భాగం కూడా అందంగా వుండే అమ్మాయి.

ఏ మగాడికైనా ఆ పిల్ల ఎదచూసి నిద్రపోవడం అనేది అసంభవం. ఆ పిల్ల కళ్ళుచూసి మనం కళ్ళు ఆర్పడం ఇంపాజిబుల్. ఆ పిల్ల ముక్కు వంపుచూసి మనం శ్వాస పీల్చడం కష్టం. ఇక ఆ పిల్ల నడుమును చూసి మన కళ్ళు సరిగా పనిచేస్తున్నాయన్న నమ్మకం పోతుంది. నడుం మరీ సన్నగా వుండడంవల్ల చూడగానే మన కళ్ళల్లో పడదు.

అలాంటి అమ్మాయి పదవ తరగతి పరీక్షలు రాసి ఇంటికొచ్చింది.

వినాయకరావుకి ఆ పిల్ల ఒక్కత్తే. ఆయనకి దాదాపు పది ఆవులదాకా వున్నాయి. వాటిని ఇన్ని రోజులూ మేపడానికి ఓ కుర్రాడు వుండేవాడు. వాడు సడెన్ గా మానేయడంతో వినాయకరావే స్వయంగా పశువులను మేతకు తోలుకెళ్ళేవాడు.

అనసూయ ఇంటికి వచ్చేటప్పటికి అదీ పరిస్థితి.

కొన్ని రోజులు ఊరు కొత్తకనుక బాగానే గడిచిందిగానీ ఆ తరువాత ఏమీ తోచడంలేదు ఆమెకి.

అదీగాక తండ్రికి కూడా ఆరోగ్యం బావుండడంలేదు. ఆయన ఓ రోజు పశువులను విప్పుతూ "ఒళ్ళంతా ఒకటే నొప్పులు.. ఎండకు ఓర్చుకోలేక పోతున్నాను. కానీ కూలీకి ఎవరూ కుదరడంలేదు" అన్నాడు.

"నే వెళతాను నాన్నా" అంది అనసూయ.

"నువ్వా! ఎందుకులేమ్మా"

"ఫరవాలేదులే నాన్నా- నాకూ ఇంటిదగ్గర ఏమీ తోచడంలేదు" అంది.

ఆయన ఒప్పుకున్నాడు. వాళ్ళ కులంలో ఆడవాళ్ళు కూడా పసలువులను మేపడానికి వెళుతుంటారు. అందువల్ల ఊర్లోవాళ్లు కూడా ఏమీ అనుకోరని తెలుసు. అందుకే ఆయన సరేనన్నాడు.

అలా ఆమె పశువులు మేపడానికి వెళ్ళడం ప్రారంభించింది. ఇంట్లో వుండడంవల్ల బోరుకొట్టిన ఆమెకి అలా బయటికి వెళ్లడం హాయిగా అనిపించింది. చెట్లూ, పుట్టలూ, కాలువలూ, పచ్చటి పైర్లూ మధ్య తిరగడం రిలీఫ్గా వుంది.

ఆమెతోపాటు అలా పశువులు మేవడానికి వచ్చేవాళ్ళు చాలామందే వున్నారుగానీ కంపెనీగా పనికొచ్చేవాళ్ళు లేరు. అందరూ ముసలాళ్ళూ, లేదా పసివాళ్ళు, అయితే ఆమె వయసుకంటే రెండేళ్ళు పెద్దగా వున్నవాడు ఒక్కడే -అతను హరి.

అతనూ పదవతరగతి వరకూ చదువుకున్నవాడు. జోవియల్ గా వుండేవాడు. నాన్ స్టాప్ గా లోడలొడా మాట్లాడే రకం. మొదట్లో అనసూయ అతనంటే పెద్ద ఇంట్రెస్ట్ చూపించేది కాదు.

అతడు మామిడితోపులో పశువులు మేపుతున్నాడంటే ప్రాజెక్టు దగ్గరికి తన పశువులను తోలుకెళ్ళేది. ప్రాజెక్టు దగ్గర వున్నాడంటే తోట దగ్గరికి వెళ్ళేది కాని ఇలా ఎంతోకాలం కుదరలేదు. చిన్నపిల్లలతో ఏం మాట్లాడగలదు? అందుకే మెల్ల మెల్లగా హరితో మాట్లాడడం ప్రారంభించింది.

అనసూయ తమతోపాటు రావడం ఎంతో హుషారుగా అనిపిస్తోంది అతనికి.

పశువులను మేపడం అంతకష్టం ప్రపంచంలో మరొకటి వుండదని అతని అభిప్రాయం.

మనుషులకు దూరంగా ఎక్కడో ఏ బీడు భూముల్లోనో పశువులను మేపడం ఇబ్బందికరమైన విషయం. ఏమీ

ఆహ్లాదంగా ఒక విధంగా చెప్పాలంటే ఆరుబయట జైల్లో వున్నట్టు వుంటుంది.

పశువులు మేపే విషయానికి తను వచ్చిగ్లామర్ తీసుకొచ్చింది అనసూయ.

మొదట్లో అందరూ కలిసి ఒకే దగ్గర పశువులు తోలినా, మనుషులు మాత్రం దూరదూరంగా వుండేవాళ్ళు. అనసూయ అలా కొన్ని రోజులు వున్నదిగాని తరువాత వీలుకాలేదు. ఎవరితోనైనా మాట్లాడడం అత్యంత సహజం కదా, అందుకే ఆమె కూడా అందరితోపాటు వుండడం ప్రారంభించింది.

మెల్లగా హరి మాటలు కలపడం ప్రారంభించాడు. మొదట్లో ముక్తసరిగా అతను అడిగినదానికి జవాబులు చెప్పిన అనసూయ ఆ తరువాత బాగానే మాట్లాడేది.

అలా వాళ్ళిద్దరి మధ్యా స్నేహం ప్రారంభమైంది.

ఇక అప్పట్నుంచీ ఓ చెట్టుకింద వీళ్ళు కూర్చుని పిల్లల్ని పశువుల వెనుక తిప్పేవాళ్ళు.

చెట్టుకింద కూర్చోవడం తరువాయి పులీమేక ఆట ప్రారంభించేవాళ్ళు.

"ఈ రోజు నేను గెలిస్తే పందెం ఏమిటి?" అని అడిగాడు హరి.

"అదీ నువ్వే చెప్పు!" అంది అనసూయ.

"అయితే ఈరోజు నువ్వు తెచ్చిన క్యారియర్ నాకిచ్చెయ్యాలి నేను గెలిస్తే -"

"మరి నువ్వు ఓడిపోతే!"

"నా క్యారియర్ నీకు ఇచ్చేస్తాను"

ఆట మొదలైంది. మేకలు అనసూయవి, పులులు హరివి, మొదట మేకను పులి తినేసింది.

రెండో మేకను తినబోతుండగా ఇక సహించలేక మేక అనుకున్న రాయిని తన చేతుల్లోకి తీసుకుని దాచిపెట్టేసింది అనసూయ.

"మేకను ఇచ్చేయాల్సిందే" అని హరి ఆమె చేతుల్ని పట్టుకున్నాడు అదే మొదటిసారి అతను ఆమెను ముట్టుకోవడం. ఆమెకీ మొదటి అనుభవం.

అతని చేయి తగలగానే షాక్ కొట్టినట్టు అలా నిశ్చలంగా నిలబడిపోయింది.

ఈ అనుభూతంతా నిజమా, కలా అని అడుగుతున్నట్టు అతని కళ్ళల్లోకి చూస్తుండిపోయింది.

ఇదంతా నిజమే సుమా అన్నట్టు అతని కళ్ళలోని నవ్వు ఆమెను మంచులాగా కప్పుతోంది.

అతని చూపులు కిందకి దిగి ఆమె ఎద కొలతల్ని తీస్తున్నట్టు చుట్టుకుంటున్నాయి.

ఆమె చప్పున పైటను భుజంచుట్టూ లాగి కప్పుకుంది. అలా బిగదీసి కట్టుకోవడంవల్ల ఆమె గుండెల ఎత్తు ఎంతో స్పష్టంగా తెలుస్తోంది ఇంకేం చేయాలో తెలియక తల దించుకుంది.

"నువ్వు ఓడిపోయినట్టే" చెట్టు మొదట్లో పెట్టిన ఆమె క్యారియర్ ను తీసుకుంటూ అన్నాడు. అవుననీ కాదనీ చెప్పడానికి ఆమెకు నోరు రావడం లేదు. అతని స్పర్శ రక్తంలో కలిసి శరీరమంతా పాకుతోంది.

అతను క్యారియర్ విప్పాడు.

పొంగలి, శనగపప్పుల చట్నీ"వద్దులే" అంటూ క్యారియర్ ను ఆమె ముందుకి తోశాడు.

"ఏం?" అంది తమాషాగా కళ్ళెగరేస్తూ.

"నా క్యారియర్ నువ్వు తినలేవు"

అందులో ఏం వుందో చూడడానికి అతని క్యారియర్ అందుకుంది.

"అందులో సంగటి, కారం తప్ప ఏంలేదు" ఆమె క్యారియర్ విప్పకముందే అతను చెప్పాడు.

"అయినా ఫరవాలేదు...... తింటాను"

"వద్దొద్దు" అంటూ అతను ఆమె చేతిలోని క్యారియర్ ను లాక్కున్నాడు.

"పందెమంటే పందెమే" అని తిరిగి అనసూయ లాక్కోబోయింది.

అతను తన పట్టు విడవలేదు. ఆమె పెనుగులాడుతోంది. అదిగో అప్పుడే అతని చేతులు ఆ గుండెలకు తగిలాయి. ఒళ్ళంతా తుళ్ళిపడ్డట్టనిపించింది. శరీరం తనకు కొత్తగా నేర్పిస్తున్న ఆ అనుభూతి కోసం ఆమె చాలాసేపు పెనుగులాడుతూనే వుంది.

అలా వాళ్ళిద్దరిమధ్యా ప్రేమ మొదలైంది.

కొన్ని రోజులకు ఈ విషయం అలా ఊరంతా తిరిగి వినాయకరావు చెవి దగ్గర ఆగింది.

దాంతో ఆమెను పశువుల దగ్గరికి వెళ్ళడాన్ని మాన్పించాడు. ఆమెకి పెళ్ళి చేసెయ్యాలని సంబంధాలు వెదకడం మొదలుపెట్టాడు.

అవసరం తరుముకురావడంతో మొలగపూడి సంబంధాన్ని సెటిల్ చేశారు.

ఇది తెలిసి అనసూయ హరినితప్ప మరొకర్ని చేసుకోనని మొండి కేసింది. కానీ వినాయకరావు వింటేనా! మొలగపూడి కుర్రాడు మోహన్ రావుతోనే పెళ్ళి జరిపిస్తానని పంతం పట్టాడు.

అనసూయ ఏడ్చినా, మొత్తుకున్నా చలించలేదు. పెళ్ళిపనులు మరీ దగ్గరుండి చేశాడు.

ఓ గుళ్ళో పదిమంది సమక్షంలో వివాహం జరిపించేశాడు. పెళ్ళి పందిట్లోకూడా అనసూయ మొండికేసింది. తాళి కట్టించుకోనని ఎదురు తిరిగింది.

తండ్రి భయపెట్టాడు.

తల్లి బుజ్జగించింది.

పెళ్ళయితే దగ్గరుండి జరిపించారుగానీ శోభనం దగ్గరుండి ఎలా జరిపించగలరు?

మొదటిరాత్రి భర్త దగ్గరికి పోనంటే పోనంది అనసూయ. ఎవరెంత చెప్పినా ఆమె వినలేదు.

మన వూర్లో మూడు రాత్రులు గడిచాయి గానీ శోభనం మాత్రం జరగలేదు.

అందరూ మొలగపూడికి తరలివెళ్ళారు.

అక్కడయినా శోభనం జరిపించాలని చూశారుకానీ వీలయింది కాదు చివరికి సిగ్గువిడిచి భర్తే స్వయంగా వెళ్ళి పిలిచాడు. అనసూయ అతన్ని చూస్తూనే తోకతొక్కిన నాగుపామే అయింది.

"ఛీఛీ- నువ్వూ మగాడివనే శోభనానికి తయారయ్యావా! ఆస్తి వస్తుందని నన్ను వదలకుండా ఏడిపించుకుతింటున్నావ్. నేను హరి అనే కుర్రాడ్ని ప్రేమించాను. అతనితోనే నా పెళ్ళి, నా శోభనం. బుద్ధివుంటే, చీమూనెత్తురూ నీలోవుంటే నా జోలికి రాకు" అంటూ కడిగిపారేసింది.

ఇలా జరిగాక అందరూ సమావేశమయ్యారు.

"ఈ కాలం ఆడపిల్లలు అంతే -భయమూ భక్తీ లేకుండా పోయాయి. శోభనం కాస్తా జరిపించేస్తే - బలవంతంగానయినాసరే - ఆ తర్వాత నోరెత్తదు" అని సలహా ఇచ్చింది ప్రభావతి.

ఆమె పెళ్ళికొడుక్కి స్వయంగా పెద్దనాన్నకూతురు. లోకం పోకడ తెలిసిన స్త్రీ అందులోనూ ఇటువంటి విషయాల్లో గడసరి. అందుకే ఆమె సలహాను పాటించాలని నిర్ణయించుకున్నారు.

రాత్రి కాగానే రాక్షసకాండను ప్రారంభించారు. అనసూయను బలవంతంగా గదిలోకి తోశారు. అంతకుముందే అందులో పెళ్ళికొడుకు వున్నాడు. అనసూయను తోసి బయట తాళం వేశారు.

అరుపులు, కేకలు వినిపిస్తున్నా తాళంమాత్రం తీయలేదు. ఇంత దారుణం చూసిన చీకటి సూర్యుడ్ని చూసి భయపడి మాయమైనట్టు తెల్లవారింది.

బయట అందరూ గుమిగూడారు.

తాళం తీసారు. లోపలనుంచి అనసూయ మెల్లగా అడుగులు వేసుకుంటూ వచ్చింది. ఆమె కళ్ళు చింతనిప్పుల్లా వున్నాయి. అందుకే ఆమె వైపు సూటిగా చూడడానికి అందరూ భయపడ్డారు.

వాళ్లను దాటి వెళ్ళబోతూ ఆగింది అనసూయ.

అందరూ ఆమెవైపు తలలు తిప్పారు.

"ఒక్క శోభనానికే వందేళ్ళు కాపురం చేస్తానని మీరనుకుంటున్న లెక్క తప్పుకాదు. ఎందుకంటే వందశోభనాల్ని జరిపించినా హరితో పది వేల ఏళ్ళు కాపురం చేయడానికి వెళ్ళిపోతున్నా" అని ద్వారం దాటి బయటికి అడుగులు వేస్తున్న అనసూయను ఆపడానికి ఎవరికీ ధైర్యం చాలలేదు.

ఆ రోజే హరి, అనసూయ వెళ్ళిపోయారని తెలుసుకానీ ఎక్కడికెళ్ళిందీ ఎవరికీ తెలీదు" అంటూ ముగించాడు ఆకాశవాణి సుబ్బారావు.

ఎవరూ మాట్లాడలేకపోయారు. గుండెల్లో కేజీ రాళ్ళను ఎవరో వేసినట్టు అందరికీ హృదయం బరువెక్కిపోయింది. మౌనంగా ఇళ్ళవైపు నడిచారు.

"ఇప్పటికయిందన్నమాట కుర్రవాళ్ళ కచ్చేరి" చంద్రరేఖ వెళ్తున్న ఆ యువకుల్ని చూసి చిట్టితో అంది.

కానీ చిట్టి అప్పటికే నిద్రపోవడంవల్ల జవాబు చెప్పలేదు. తనూ నిద్రపోవాలని కళ్ళు మూసుకుంది. వెంటనే ఎవరో వస్తున్న అలికిడయితే కళ్ళు విప్పింది.

"ఎవరూ?" లేచి కూర్చుని అడిగింది.

"నేనక్కా సీతాపతిని"

సితాపతి ఆదుర్దాగా పరుగులాంటి నడకతో ఆమె దగ్గరికి వచ్చాడు.

"ఏమిటయ్యా ఇంత రాత్రివేళ?"

"నా కూతురుకు విపరీతంగా కడుపులో నొప్పి వస్తోంది. పిచ్చి పిచ్చిగా పలవరిస్తోంది. నాకయితే ఈ డాక్టర్ల విషయాలు ఏం తెలియవు. అల్లుడు ఊర్లోలేడు. అందుకే నువ్వు తోడుగా వస్తావని నీ దగ్గరకొచ్చాను" అన్నాడు.

"సరే పద" ఆయన మాటలు పూర్తికాకమునుపే చంద్రరేఖ బయల్దేరింది. వాళ్ళిద్దరూ సీతాపతి ఇంటికి చేరుకునేసరికి మూలుగులు వినిపిస్తున్నాయి. శ్రద్ధగావింటే అవి మూలుగులుకూడా కావు. ఏడుపును దారంలాగాచేసి మాటలను గుదిగుచ్చడం అన్నమాట.

"అయ్యో -నా వెనక మనుషులు పడిపోతున్నారు. వాళ్ళ చేతుల్లో పెద్ద పెద్ద దుడ్డుకర్రలు - వాటితో బాదుతున్నారు. అయ్యో! నా శరీరం నుంచి రక్తం కారిపోతోంది. రక్తం రక్తం. చీర , రవికంతా రక్తం. అయ్యో ఇదేమిటి నా కడుపు ఇలా

పెరిగిపోతోంది. లోపల ఏం వుంది? దూదిపెట్టి డాక్టర్లు కడుపును కుట్టేశారా? ఓయమ్మో -నా చుట్టూ చిన్న పిల్లలు జేరిపోయారు. ఏం చేస్తున్నారు వాళ్ళంతా. వాళ్ళ చేతుల్లో బొమ్మలు. రకరకాలవి. అబ్బా -నా ముందు పెద్ద బీరువా - దాన్ని తెరిస్తే లోపలున్నవన్నీ పాములు -పొడవుగా, లావుగా- పాములు....."

చంద్రరేఖ ఆమె ఎదురుగా నిలబడి అలా చూస్తూండిపోయింది.

ఆమె పేరు రూపాదేవి. పొడవుగా, బొద్దుగా వుంటుంది ముఖంలో అదోలాంటి సెక్సీతనం కనపడుతూ వుంటుంది ముఖంలోని మొటిమల వల్ల అది వచ్చివుండచ్చు. కళ్ళు పెద్దవే అయినా ఆందోళనతో తేలుతున్నట్టు వుంటాయి. స్తనాలతోపాటు దిగులునుకూడా గుండెల్లో కూరుకున్నట్టు ఎద ఎత్తుగా వుంటుంది. నడుముకు మధ్యలో వజ్రాన్ని పొదిగినట్టు బొడ్డు మెరుస్తుంటుంది.

చంద్రరేఖని చూసినా గమనించడంలేదు ఆమె. ఏదో లోకంలో వున్నట్టుంది. ఆ కళ్ళల్లో భయమూ, ఆందోళనా కలిసిపోయి అల్లాడుతున్నాయి.

"రూపా" అంది మెల్లగా చంద్రరేఖ.

సీతాపతి ద్వారం దగ్గర నిలబడి కూతురివైపు చూస్తున్నాడు.

చంద్రరేఖ పిలవడంతో తలతిప్పిచూసిందిగానీ ఆమె ఎవరో గుర్తించినట్టులేదు. "ఎవరు నువ్వు? నావైపు చూడకు. నాకు భయం. పాములు మీదపడిపోతాయి -అవి కరిచేస్తాయి. చూడు అవెంత లావుగా భయంకరంగా వున్నాయో" అంటూ భయంతో వణికిపోతూ స్పృహతప్పి పడిపోయింది రూపాదేవి.

సీతాపతి ఒక్క ఉదుటన కూతురి దగ్గరికి పరిగెత్తి ఆమె బుజాల చుట్టూ చెయ్యి వేసి పొదివి పట్టుకున్నాడు.

ఇలా ఏమిటేమిటో మాట్లాడుతుంటుంది. అప్పుడప్పుడూ స్పృహ తప్పి పడిపోతుంది. సరిగా భోజనం చేయదు ఎప్పుడు అడిగినా ఆకలి లేదంటుంది. దెయ్యం పట్టిందేమోనని దామాచారి దగ్గర మంత్రాలు వేయించాను. దాట్లు తీయించాను. తాయెత్తులు కట్టాను. కానీ లాభం లేక పోయింది. జబ్బు తగ్గలేదు. అందుకే టౌన్ కి తీసుకెళదామని నిన్ను పిలిచాను" కూతురి జబ్బు గురించి చెప్పుకొచ్చాడు సీతాపతి.

"అదే మంచిది మరి ఈమెను ఎలా తీసుకెళ్ళడం? నడుస్తుందా?"

"ఆటో తెమ్మని ఓ కుర్రాడ్ని పంపించాను, ఈసరికి వచ్చేస్తూ వుంటాడు"

"అల్లుడు ఏ ఊరెళ్ళాడు?"

"వాళ్ళ స్వంత వూరికి వెళ్ళాడు, ఈ రోజో రేపో వచ్చేస్తానన్నాడు"

అలాగా అన్నట్టు తలూపింది చంద్రరేఖ.

ఆమె కళ్ళముందు రూపాదేవి మొగుడు గోపాల్ కనిపిస్తున్నాడు. అతనిదినాయుడిపేట దగ్గర ఏదో చిన్న పల్లెటూరు. ఏమైందో ఏమోగానీ పెళ్ళయిన మూడునెలలకంతా పెళ్ళాన్ని తీసుకుని అత్తవారింటికి వచ్చేశాడు గోపాల్. సీతాపతి భార్య ఎప్పుడో కాలం చేసింది. దాంతో కూతురు పుట్టింటికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది ఆయనకి.

గోపాల్ ఇటుకరాళ్ళు కోస్తుంటాడు కూలీల్ని పెట్టుకొని. వేసవిలో ఇటుకరాళ్ళ బట్టీలు వేసి, వాటిని టౌన్లో అమ్మి లాభాలు సంపాదిస్తుంటాడు.

రూపాదేవికి పెళ్లయిననాటి నుంచే ఏవేవో జబ్బులు. కొంతకాలం కడుపునొప్పి, కొన్ని రోజులు ఒళ్ళంతా నొప్పులు. మరికొన్ని రోజులు నడవలేకపోవడం. ఈ మధ్య ఈ జబ్బులన్నీ కాకుండా పిచ్చి పట్టినట్టు కలవరించేది.

ఏవేవో భయంకరమైన కలలు వస్తున్నట్లు నిద్దట్లో రక్కున మేల్కొనేది. ఒక్కోప్పుడు ఉత్తిగానే ఏడుస్తూ వుండిపోయేది. ఎవరైనా మనిషి కనిపిస్తే భయపడేది. మగాళ్ళు ఎదురైతే జడుసుకునేది.

వాళ్ళు చేతుల్లో పెద్ద పెద్ద దుడ్డుకర్రలు పట్టుకుని తనను కొట్టడానికి వస్తున్నట్టు అరిచేది.

ఇదంతా విని దెయ్యంపట్టిందని దామాచారి తేల్చాడు. అమావాస్య రోజున అర్ధరాత్రి శ్మశానంలో పూజలు చేశాడు. తాయెత్తులు కట్టాడు. వేపమండలు మంత్రించి ఇల్లంతా పరిచాడు. దాట్లు తీయించాడు. ఇంత చేసినా రూపాదేవికి మాత్రం బాగవలేదు.

పైపెచ్చు జబ్బు ముదిరిపోయింది.

బట్టలన్నీ చించుకునేది. మగవాళ్ళను చూస్తే జంతువును చూసినట్టు వణికిపోయేది. వాళఅళను బండ బూతులు తిట్టేది. అలా తిడుతూ తిడుతూ ఏడుపులోకి దిగేది.

ఇక చూస్తూ ఊరుకుండలేకపోయాడు సీతాపతి. చంద్రరేఖ దగ్గరికి పరుగెత్తాడు.

అంతలో ఆటో శబ్దం విన్పిస్తే ఆలోచనల్నుంచి చంద్రరేఖ తేరుకుంది.

"ఆటో వచ్చింది" సీతాపతి చంద్రరేఖతో అన్నాడు.

"ఆమె కదిలేలా లేదు పట్టుకుపోదాం"

అందరూ కలిసి రూపను ఆటోలో చేర్చారు.

వాళ్ళు టౌనుకి వెళ్ళేసరికి మరో అరగంట పట్టింది. అంతరాత్రి వెళ్ళినా డాక్టర్ విసుక్కోలేదు. సురేఖ ఈ మధ్యనే చదువు పూర్తిచేసి అక్కడ ప్రాక్టీసు మొదలుపెట్టింది.

మంచి తెలివైనది. డబ్బుకన్నా రోగుల సేవే ముఖ్యమని అనుకునే మనిషి.

అందుకే అంత రాత్రి నిద్ర లేపినా కసురుకోలేదు. వెంటనే జాయిన్ చేసుకుంది.

పరీక్షలు చేసింది.

జబ్బేమిటో అంతుపట్టడంలేదు. శారీరకంగా ఏ లోపమూ కనిపించడంలేదు. నిజానికి ఆమెకు ఎం.బి.బి.ఎస్ డిగ్రీ తప్ప మరేం లేకపోయినా ఎం.డి. చదువుకున్న డాక్టర్ కు ఏమాత్రం తీసిపోదు.

అయినా తనని తాను అనుమానించుకుని మరోసారి అన్ని పరీక్షలూ చేసింది.

తను పొరబాటుపడడంలేదు. రూపకు శారీరకంగా ఏ జబ్బూలేదు. ఆమెకేం తోచడంలేదు. డాక్టర్ ఏదో తేల్చుకోలేని స్థితిలో వుందని చంద్రరేఖ పసికట్టింది.

"ఏమైందమ్మా?" సీతాపతి బయటే నిలుచోబెట్టి తను లోపలికి వెళ్ళి అడిగింది.

"అదే అర్ధం కావడంలేదు" డాక్టర్ సురేఖ తన నిస్సహాయతను వెలిబుచ్చింది.

చంద్రరేఖ ఆలోచనలో పడింది. శారీరకంగా అన్నీ బావుంటే మరి బాగా లేనిది ఏది? మనసు రూపాదేవికి ఏమైంది ? సురేఖకు ఏదో స్ఫురించినట్టు చంద్రరేఖ వైపు వంగింది.

"అవునూ- రూపకు పెళ్ళయిందా" రహస్యం అడిగినట్లు అడిగింది.

"అయిందండీ. ఎందుకలా అడుగుతున్నారు?"

"ఆమె కాపురం చేసినట్టు లేదు. ఇంకా ఆమె కన్యే" సురేఖ ఒక్కో పదాన్ని వత్తి పలుకుతూ చెప్పింది.

డాక్టర్ సురేఖ అన్న మాటలకు చంద్రరేఖ ఒక్కసారిగా అదిరిపడింది. పెళ్ళయి మూడేళ్ళయినా రూప ఇంకా కన్యేనా?

సీతాపతి కూతుర్ని ఇంటికి తీసుకొచ్చేశారు. పెళ్ళయి మూడేళ్ళయినా ఇంకా ఆమె కన్యగా వుంటోందట. దీని వెనుకనున్నవిషయాలు తెలుసుకోవాలనుకుంది చంద్రరేఖ. ఆమె సమస్య ఏమిటో, ఆ జబ్బుకు మందేమిటో చంద్రరేఖ డాక్టర్ కి చెప్పనే చెప్పింది.

అన్ని పరీక్షలు చేశాక "సమస్య ఆమె ఇంకా కన్యగా వుండటమే. వివాహమై ఇంత కాలమైనా ఆమె దాంపత్య సుఖం అనుభవించలేదంటే విడ్డూరమే మరి. దీని వెనుకనున్న రహస్యాలు ముందు తెలుసుకోవాలి. ఇప్పుడు మనం చేయగిలగింది కూడా ఏమీలేదు. అంతగా కావాలనుకుంటే రోజూ రాత్రి నిద్రమాత్ర ఒకటి వేసి నిద్రపుచ్చండి" అంది డాక్టర్.

చంద్రరేఖకి సమస్య ఏమిటో అర్థమైంది.

"నిజంగా ఈ జబ్బుకి మందేమిటో తెలుసా?" అయిదు నిముషాల తరువాత డాక్టర్ అడిగింది.

"సెక్స్" అంది చంద్రరేఖ తొణక్కుండా.

డాక్టర్ ఆశ్చర్యపోయి "మీరు డాక్టరా?" అంది.

"కాదు" అంది చంద్రరేఖ.

డాక్టర్ ముఖంలో ఇంకా ఆశ్చర్యం తొలగకపోవడంతో "మీరు మెడిసిన్ చదువుకున్నారు. నేను మనుషుల్ని చదువుతున్నాను" అంది చిన్నగా నవ్వుతూ.

"అందుకే మీ ముఖంలో జీవకళ ఉట్టిపడుతోంది. తెలివితేటలు కళ్ళలో ప్రదర్శితమౌతాయంటే ఏమో అనుకునేదాన్ని. మిమ్మల్ని చూశాకే తెలిసింది" అంది డాక్టర్ మెచ్చుకోలుగా చూస్తూ.

ఆ తరువాత సీతాపతి కూతుర్ని ఇంటికి తీసుకొచ్చేశాడు. వాళ్ళని ఇంటి దగ్గర దిగబెట్టి తన ఇంటికి వచ్చింది చంద్రరేఖ అయినా ఏం చేయబుద్ధి కాలేదు. మనసంతా రకరకాల ఆలోచనలు.

మనుషులకే ఈ సమస్యలన్నీ, కారణం మనసంటూ ఒకటి వుండడం మనసంటే మొసళ్ళున్న నీటిమడుగు అందులో ఎన్నెన్నో కోరికలు.

వాటిలో కొన్ని తీరక. తీరే మార్గం ఏమిటో కనిపించక. తీర్చుకునే ధైర్యంలేక ఈ మానసిక జబ్బులన్నీ వస్తాయి. ముఖ్యంగా మనుషుల ఎమోషన్స్ కి ెప్పుడూ అవుట్ లెట్ వుండాలి. లేకపోతే అవి మనసులో ఘనీభవించి. కణుతుల్లాగా పెరిగిపోతాయి.

లేకుంటే వాసూలాంటి మగాడు అలా అయిపోవడమేమిటి? అన్నీ త్వరత్వరగా చేయడం వెనక అతను చెప్పిన కారణం సబబైనదే.

అయితే ఈ సంఘటన ఒక్కటివల్లే అతను ఆ విధంగా అయివుండడు. ఆ సంఘటన ప్రభావం అతనిమీద గాఢంగా ముద్రపడి వుంటుంది.

కొన్ని రోజులపాటు అతనిని నిశితంగా గమనించాలి. డాక్టర్ కి, రోగికి మధ్యమంచి సంబంధాలు వుండాలి. టై కట్టుకుని హుందాగా వున్న డాక్టర్లను రోగులు ఎంతో అభిమానిస్తారని డాక్టర్ కాప్లన్ చెప్పినట్టు గుర్తు. అయితే స్త్రీ డాక్టర్లు ఏ విదంగా డ్రస్ చేసుకుంటే రోగులు అభిమానిస్తారో ఏ క్లినికల్ స్టడీస్ తెలియజేయడంలేదు. అందుకే కన్యాకుమారిలో డాక్టర్ ఎప్పుడూ టక్ చేసుకుని టై కట్టుకుని పేషెంట్ల దగ్గరికి హాజరయ్యేవాడు. ఆయన చెప్పడంవల్లే తనకు ఈ విషయాలన్నీ తెలిశాయి

రాత్రి మరోసారి వాసూ దగ్గరికి వెళ్ళాలని నిర్ణయించుకుంది చంద్రరేఖ.

భోజనం ముగించుకున్నాక శివాలయానికి బయల్దేరింది. జోరీగల రొదతో చీకటి మరీ భయపెడుతోంది. కళ్ళు మాత్రం చిన్న టార్చిలైట్లలా దారిని వెతుక్కుంటున్నాయి. తాను మాత్రమే వున్నట్టు గాలి చల్లగా తగుల్తోంది.

ఆమె శివాలయాన్ని దాటి మామిడి చెట్లకేసి నడిచింది. చప్టామీద వున్నది వాసూనే అని నిర్ధారించుకోవడానికి "వాసూ" అని పిలిచింది.

అప్పటికింకా నిద్రపోలేదతను.

"ఆంటీ" అన్నాడు ఆమెను చంద్రరేఖగా గుర్తుపట్టి.

"ఆఁ నీ కోసమే" అంది అతన్ని కలుసుకోవడం తనకి చాలా ఆనందంగా వున్నట్టు.

బిహేవియరల్ థెరపీతో వాసూని బాగుచేయాలని ఆమె నిర్ణయించుకుంది. ఆ తర్వాత చేయాల్సిన చికిత్సా విధానాలు కూడా వున్నాయి. బిహేవియరల్ థెరిపీతో ప్రారంభించడం అంటే మొదట డాక్టర్ మీద రోగికి నమ్మకం కుదరాలి. అందుకే అతనంటే చాలా అభిమానమున్నట్టు ప్రదర్శిస్తోంది.

మామూలుగానే మానసికంగా దెబ్బతిన్న వాళ్ళమీద ఆమెకు మమకారం ఎక్కువ. మనసులో వున్నదాన్నే బయటికి మరింత స్పష్టంగా ప్రదర్శించింది.

అతనికి ఎదురుగా, మరీ దగ్గరగా కూర్చుంది.

"ఇంత రాత్రివేళ వచ్చారేమిటి ఆంటీ?" అతను ఆ నిశ్శబ్దాన్ని భరించలేక అడిగాడు.

ఆ శివాలయం ప్రాంతంలో వెలుతురును కొరత వేసినట్టు ఎక్కడా మసక వెలుగుకూడా లేదు. ఆకాశంలో సైతం నక్షత్రాలు మెరుస్తున్నట్లు కాకుండా గుడ్డిగా మండుతున్నట్టు కాంతిహీనంగా కనిపిస్తున్నాయి.

"చెప్పానుకదా నీ కోసమే అని. నీలాంటి మగాడికోసం ఏ ఆడదీ అయినా వెతుక్కుంటూ రావాల్సిందే" అంది. ఆ గొంతులో అతనంటే వున్న ఇష్టం ముద్దగట్టినట్టు విన్పించాయి మాటలు.

అతను జీవితంలో మొదటిసారిగా అలాంటి కాంప్లిమెంటు వినడం. ఎక్కడో మనసు అంతఃపొరల్లో గర్వంలాంటి ఫీలింగ్.

అసలా ఫీలింగ్ కోసమే అతను అన్నీ త్వరత్వరగా ముగించడం అలవరచుకున్నాడు. ఒక్కసారి అతని గతంలోకి వెళితే ఇవన్నీ స్పష్టంగా తెలుస్తాయి.

జమునారాణి ఆ రోజు త్వరగా సెక్స్ ముగించమని కోరింది. ఆమె వెళ్ళాల్సి వుండటం వలన అతన్ని చిన్నపిల్లాడిలా భావించడంవల్ల అలా అంది.

అయితే అతను దాన్ని తప్పుగా అర్థం చేసుకున్నాడు. అన్ని పనులూ త్వరగా ముగించడం మగవాడి లక్షణం అనుకున్నాడు.

"ఏం మగాడివయ్యా బాబూ- బస్తా పట్టడానికి ఇంత ఆలస్యమా?"

"త్వరగా బుట్ట పైకెత్తు వాసూ"

విభిన్న పరిస్థితుల్లో ఇలా స్త్రీలు అనడంవలన అతను అలాంటి బిహేవియర్ కి అలవాటుపడ్డాడు.

అన్నీ క్విక్ గా చేయడం గొప్ప అనుకున్నాడు.

కానీ ఎప్పుడూ ఎవరూ అంత నిస్సిగ్గుగా పొగిడిందిలేదు. ఇప్పుడు చంద్రరేఖ అలా అనడంతో ఆమె అంటే అతనికి అభిమానం ఎక్కువ అయింది.

"చలిగా లేదూ?" అంది చుట్టుపక్కల చూస్తూ.

"కొద్దిగా చలే" అన్నాడతను.

"అయినా నీకేం ఖర్మ వాసూ! ఇలా గుఝ్మా గోపురాలూ పట్టుకుని తిరగడం? ఎంచక్కా హాయిగా ఇంటిలో వుండాల్సినవాడివి" అంది చంద్రరేఖ.

అతనేమీ మాట్లాడలేదు.

"కానీ నవ్విన నాపచేనే పండుతుంది నువ్వూ మహారాజులాగా ఇంటిలో వెచ్చగా వుండే రోజులు వస్తాయి" నమ్మకంగా అంది.

"నిజమా"

"ఆఁ అయితే నువ్వు ఓ పని చేయాలి"

"ఏమిటి ఆంటీ?"

"ప్రతీదీ అర్జెంట్ గా చేసే అలవాటునుంచి తప్పుకోవాలి. వూర్లో స్త్రీలు నీగురించి ఏమనుకుంటున్నారో తెలుసా?" అనడిగింది సడెన్ గా.

"ఏమనుకుంటున్నారు?"

"నువ్వు మంచి మగాడివట. కానీ నీలో వుండే బలహీనత ఒక్కటేనట" అంది.

తనలో వున్న ఆ బలహీనత ఏమై వుంటుందో ఆలోచిస్తున్నాడు అతను. "ఏమిటో చెప్పనా?" అంది చంద్రరేఖ.

"ఊఁ త్వరగా చెప్పు" అన్నాడు వాసు.

"నీకు ప్రతిపనికీ తొందరెక్కువని, ఈ బలహీనత వదిలేస్తేచాలు నీలాంటి మగాడు ప్రపంచంలో కాగడాపట్టి వెదికినా దొరకడట" అంది.

"మొదట్నించీ అలవాటైపోయింది ఆంటీ" అతను నిస్సహాయంగా అన్నాడు.

"మనం ఎప్పుడూ ఆచరించేదేగదా అలవాటంటే. అలవాటు చేసుకోవడం ఎలా మనచేతుల్లో వుందో అలానే అలవాటు మానుకోవడంకూడా మనచేతుల్లోనే వుంది" చెప్పింది చంద్రరేఖ.

అతను శ్రద్ధగా వింటున్నాడు.

"ఆలస్యం అమృతం విషం అన్నవాళ్ళే నిదానమే ప్రదానం అనికూడా అన్నారు. కాబట్టి సమయానుకూలంగా మనం ప్రవర్తించాలన్న మాట తేలుకి పాముకీ ఒకే మందువేస్తామా? ఏ జబ్బుకి ఆ మందు వేయాలి. అలాన్నే కొన్నినిదానంగా చేయాలి. మరికొన్ని అర్జంట్ గా చేయాలి అవునా?"

అవునన్నట్టు తలూపాడు.

"నీకే సంబంధించిన పనులు త్వరగా చేసినా, నిదానంగా చేసినా దానిఫలితం నీకొక్కడికే చెందుతుంది. లాభనష్టాలు నీకే పరిమితం అవుతాయి.

కానీ కొన్ని అవతల వ్యక్తితో కూడా ముడిపడి వుంటాయి. వాటిని పూర్తిచేయడంలో నీ ఒక్కడి ఇష్టమే సరిపోదు. అవతల వ్యక్తి కూడా ఏం కోరుకుంటుందో నువ్వు ఆలోచించాలి"

అతనికి అర్ధమయ్యీ కానట్టు వుంది.

"ప్రతి పనీ తొందరగా చేయడం మంచి మగాడి లక్షణమే, కాదనను కానీ అప్పగించిన పనిని నిదానంగా, అందరికీ ఆమోధయోగ్యంగా చేయడం ఇంకా మంచి మగాడి లక్షణం. వెనకనుంచి ఏదో తరుముకొస్తున్నట్టు ప్రతిపనీ చేయడాన్ని చూస్తే ఎవరయినా ఏమనుకుంటారో తెలుసా?ఇతనంతా ఒట్టి మగరాయుడని అనుకుంటారు. అందుకే అకనుంచి నువ్వు తొందర తగ్గించుకోవాలి" అన్నది చంద్రరేఖ.

ఆమె చెప్పినదానికి అతను అవునన్నట్టుగానీ కాదన్నట్టుగానీ తలవూపలేదు.

"ప్రతి వనీ నువ్వు తొందరగా చేయడంవలన తప్పులుచేసే అవకాశం ఎక్కువగా వుంటుంది. దాంతో నువ్వు ఏదీ అద్భుతంగా చేయలేవు జీవితంలో దేన్నీ సక్సెస్ ఫుల్ గా సాధించలేవు అందుకే ప్రతిదీ ఆచి తూచి చేసినట్లు చేయగలగాలి. అప్పుడు నీకన్నీ కితాబులే"

అతను మౌనంగా వుండటం చూసి ఆమె చెప్పడం ప్రారంభించింది. "నువ్వు తొందర తగ్గించుకున్నావనుకో నేను నీకో బహుమతి ఇస్తాను"

అతని కళ్ళు మెరిశాయి.

తన చికిత్సలో ఇది రెండో భాగం

అందుకే అతని బుర్రలోకి తనమాటల్ని ఎక్కించటానికి ఇంకాస్త ముందుకి జరిగింది. ఇప్పుడామె అతనికి మరింత దగ్గరగా, విల్లులాగా వంగితే ముఖానికి ముఖం తగిలేంత దగ్గరలో వుంది.

"రేపట్నుంచీ నువ్వు నేను చెప్పినట్లు చేయడం ప్రారంభించాలి. భోజనం తినడం దగ్గర్నుంచి సిగరెట్ తాగేవరకు అన్నీ నిదానంగానే చేయడం అలవరచుకోవాలి. నీ తొందరంతా పోగొట్టుకోవాలి"

ఆమెనుంచి వస్తున్న సీకాయి పరిమళం అతన్ని ముంచెత్తుతోంది. అయితే అతను దానిని పట్టించుకోవడంలేదు.ఆమె చెప్పినదాన్ని శరీరమంతా చెవిలాగా చేసుకుని వింటున్నాడు.

"ఈ అలవాటు మూసుకున్నావని తెలిసిన రోజున అంటే ఆ రాత్రి యిదే యిదే చెట్లకుంది ఇదే నక్షత్రాలకింద ఓ బహమతి ఇస్తాను" అని పైటను ఓసారి తీసినట్టు తీసి ఎదంతా అతని కళ్ళల్లో పరచుకునేలా ఓ క్షణంపాటు వుంచి, ఆ తర్వాత వేసుకుంది.

ఆమె ఇవ్వబోయే బహుమతి ఏమిటో అతనికి అర్థమైంది. కళ్ళముందు జమునారాణి మెదిలింది. చిన్నతనం - బాత్రూమ్ లో తను ఈగర్ గా వెయిట్ చేయడం - ఆమె రావడం - తను కిందపడిపోకుండా ఆమె భుజాల్ని పట్టుకోవడం - అప్పుడు తనకు తెలియకుండానే తన చేతులు ఆమె ఎద మీదకి జారడం - ఆ తరువాత ఇన్ని రోజులకు

తను బహుమతిగా వాటిని -అందుకోవడం -ఈ ఊహతోనే -అతని శరీరమంతా చిన్నగా కంపించింది.

"మరి వస్తాను వాసూ. నీ ప్రవర్తనలో మార్పు వచ్చిందని తెలిసిన క్షణం బహుమతి ఇస్తాను" అని చంద్రరేఖ లేచింది.

వెళుతూ వెళుతూ "నీకు ఇదేమంత కష్టమైన పని కాదని నాకు తెలుసు. ఏం అనుకుంటే అది సాధించే మగాడివి నువ్వు" అని ఊరివైపు బయల్దేరింది.

అతనికి మాత్రం ఆమె తనకు ఇవ్వబోయే బహుమతి వళ్ళంతా వ్యాపిస్తోంది.

* * *

అంత రాత్రయినా భూపతిరెడ్డికి నిద్ర రావడంలేదు. ఆయన చంద్రరేఖమీద పగతో ఉడికిపోతున్నాడు.పైకి మాత్రం స్వచ్ఛంగా, వెన్నెలంత చల్లగా వున్నాడు. ఆయన నులక మంచంమీద పాల సముద్రంలో మహావిష్ణువు పడుకున్నంత ఠీవిగా నడుంవాల్చి పడుకుని వున్నాడు. నోట్లోని చుట్ట తన చేతులతో ఆకాశాన్ని తరమడానికి ప్రయత్నిస్తోంది.

ఆయన కాళ్ళదగ్గర నేలమీద దామాచారి నమ్మకమైన బానిసలాగా కూర్చుని వున్నాడు. అతని కళ్ళు అంత చీకట్లోనూ మెరుస్తున్నాయి.

భూపతిరెడ్డికి ఎదురుగా కౌసిరాళ్ళున్నాయి. వాటిమీద ఊర్లోని పెద్ద పెద్ద రైతులు, పేరున్నవాళ్ళు కూర్చునివున్నారు. వాళ్ళంతా భూపతిరెడ్డితో ఏదో పిచ్చాపాటి మాట్లాడుతున్నారు.

"ఈసారి కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది?" అన్న టాపిక్ తో మొదలయిన సంభాషణ ప్రస్తుతం సినిమాల దగ్గర తిరుగుతోంది.

"ఏం సినిమాలు పొన్నా -ఒక్కటీ బావుండడంలేదు. ఒక్క పాటైనా వినసొంపుగా లేదు. నక్కలోళ్ళు దరువుల్లాగా వున్నాయి! పూర్వం మన చిన్న తనంలో వచ్చిన సినిమాలు ఎంత బావుండేవి. పద్యాలుగానీ, పాటలు గానీ నా సామిరంగా వింటూ వుంటే ఎంత హాయిగా వుండేవి" చిన్నారెడ్డి అన్నాడు.

"ఈ సినిమాలు జూసి పిల్లలెంత పాడై పోతున్నారో తెలుసా? మొన్నటికి మొన్న మా పిల్లది జాకెట్టు కుట్టుకుంది వెనకభాగం ఎంతుందంటే నాలుగేళ్ళ మేరకే గుడ్డ వుంది. దాన్ని చూసి కడుపు రగిలిపోయిందనుకో. రెండు కేకలేసి ఆ జాకెట్టును కాల్చిపడేశాను. అప్పటికి కుదిరింది దాని తిక్క" మధుసూదనరావు అన్నాడు. ఆయన ఆ గ్రామంలో టీచర్.

"ఇంతకుముందు లేనివి ఈ కాలం పిల్లలు కొత్తగా చేయడంలేదు అప్పుడు గుట్టుచప్పుడు కాకుండా చేస్తే ఇప్పుడు పబ్లిక్ గా జంకూగొంకూ లేకుండా చేస్తున్నారు. తేడా అంతే" ధర్మరాజు అన్నాడు.

ఆయన ఆ ఊరి వి.ఏ.ఒ

"అంతేనంటావా?" దామాచారి అడిగాడు.

"ఆఁ. మీకింకా బాగా అర్థం కావాలంటే భానుమతి ఊసు ఒకటుంది చెబుతాను. బానుమతి అంటే తెలుసుకదా! రామయ్య రెండో కూతురు. ఆ పిల్ల మొగుడు సంవత్సరం క్రితం చనిపోయాడు. తనకు రావాల్సిన ఆస్తి అమ్ముకుని పుట్టింటికి వచ్చేసింది.

ఉప్పూ కారం తినే శరీరం కదా ఎవడ్నో ఒకడ్ని వుంచుకుంది. మగాడితో స్నేహం ఊరికేపోదు. గర్భం వచ్చింది. మొదటిసారి వచ్చినప్పుడు, రెండోసారి వచ్చినప్పుడు ఏవో తంటాలుపడి పోగొట్టుకుంది. ఇలా అయితే ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పి పర్మినెంటుగా ఆపరేషన్ చేసుకోవాలనుకుంది.

ఆ సమయంలో ఊర్లోకి ఓ ఆరోగ్య కార్యకర్త మేరీ అని ఒకామె వచ్చింది. ఆమెతో తన నిర్ణయం గురించి చెప్పింది. ఆమె ఆ తరువాత ఓ రోజు వచ్చి భానుమతితో 'కాళహస్తిలో గవర్నమెంట్ ఆపరేషన్ల క్యాంప్ నిర్వహిస్తోంది నీ వివరాలు చెప్పు. ఆపరేషన్ చేయించుకుందువు గానీ' అని ఓ అప్లికేషన్ ఫామ్ నింపడం మొదలుపెట్టింది.

పేరూ వయసు వివరాలు రాసుకున్నాక 'నీ భర్త పేరు' అని అడిగింది మేరీ.

"లేడు, చనిపోయాడు" అంది భానుమతి కూల్ గా.

షాక్ కొట్టినట్లయింది మేరీకి.

"భర్త లేకుంటే మరి ఆపరేషన్ ఎందుకు?" అని అడిగింది సందేహంగా.

దానికి భానుమతి కిలకిల నవ్వుతూ "అందుకే మీ దవర్నమెంటోళ్లు ఏ పనిచేసినా శుద్ధంగా చేయలేరు తెలుగుగంగ కాల్వ కడితే అందులో నీళ్ళు పోవు. ఎక్కడంటే అక్కడలీకేజీ. మరి మొగుడు లేనంత మాత్రాన పిల్లలు పుట్టరా ఏమిటి?" అని అంది.

పాపం మేరీ ఏం మాట్లాడకుండా కొయ్యబొమ్మలా బిగుసుకు పోయింది. ఈ ఊసంతా నా భార్య నాకు చెప్పింది అలా వుంది ఇప్పటి పిల్లల పరిస్థితి" అంటూ ముగించాడు ధర్మరాజు.

"అవునూ ఇంతకీ ఆ రోజు ఇళ్ళు ఎందుకు కాలాయో ఇప్పటికైనా ఏమైనా తెలిసిందా?" భూపతిరెడ్డి అసలు విషయంలోకి వచ్చేశాడు.

ఇటీవల ఊర్లో రెండు ఇళ్ళు కాలిపోయిన విషయం అప్పుడు అందరికీ గుర్తొచ్చింది.

"ఏమీ అంతుపట్టడంలేదు. ఎంత అడిగినా వాళ్ళు తమ ఇళ్ళు కాలడానికి కారణం చెప్పలేకపోతున్నారు. ఎవరికీ ఏమీ తెలియటం లేదు. వి.ఏ ఓ చెప్పాడు.

"కంటికి కనిపించే కారణాలైతే ఎవరయినా చెప్పగలరు. మరి ఇందులో అలాంటి కారణాలులేవు కదా" అప్పటికి మాట్లాడాడు దామాచారి.

"అంటే?" మధుసూధనరావు అడిగాడు.

"అదంతా మంత్రాల పని. ఎవరో మంత్రం ప్రయోగించారు. ఊర్లోని ఇళ్ళను మండించారు"

అందరూ నిశ్శబ్దంగా వుండిపోయారు. అంత చీకట్లో నిశ్శబ్దం కూడా భయం గొలుపుతోంది.

అందుకే ఆ నిశ్శబ్దాన్ని బ్రేక్ చేస్తూ భూపతిరెడ్డి మాట్లాడాడు..... "మంత్రాలా?"

"ఆఁ -ఇదంతా నిస్సందేహంగా మంత్రాల పనే" దామాచారి ఖచ్చితంగా చెప్పాడు.

"అవును! పాముల రహస్యం పాములకే తెలిసినట్టు మంత్రగాళ్ళ విషయం మంత్రగాళ్ళకే తెలుస్తుంది" తెలివిగా అన్నాడు ధర్మరాజు.

"ఇంతకీ మంత్రంవేసి ఊరునంతా మసి చేయాలనుకున్నది ఎవరు?" చిన్నారెడ్డి కోపంగా అడిగాడు.

"తేలాల్సిన విషయం అదే" భూపతిరెడ్డి అలా అనడంతో అందరూ ఆలోచనల్లో పడ్డారు.

"ఎవరై వుంటారు?" ఎంత ఆలోచించినా ఆ మనిషెవరో తెలియకపోవడంతో ధర్మరాజు అడిగాడు.

"మంత్రగాడి పనికాకపోతే ఉత్తిగానే ఇళ్ళు ఎలా కాలతాయి?" చిన్నారెడ్డి దామాచారి చెప్పినదంతా పూర్తిగా నమ్మాడు.

"మంత్రగాడో లేక మంత్రగత్తో" దామాచారి తన సందేహం వెలిబుచ్చాడు.

"మంత్రగత్తా?!" అందరూ ఈమారు బిగుసుకుపోయి ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు.

"మంత్రగత్తో -మంత్రగాడో ఆ మనిషి ఎవరో ముందు తేలాలి" మళ్లీ తనే అన్నాడు దామాచారి.

"నాకేమో ఒక మనిషిమీద మాత్రమే సందేహం కలుగుతోంది" భూపతిరెడ్డి తాపీగా చుట్టను పీల్చి పొగ వదులుతూ చెప్పాడు.

అందరూ ఆయనవైపు చూస్తున్నారు. ఆ మనిషి ఎవరో తెలుసు కోవడానికి అందరూ ముందుకి వంగారు.

"ఎవరో చెప్పకూడదా?" చిన్నారెడ్డి సస్పెన్స్ భరించలేక పోతున్నాడు.

అందరూ ఊపిరి బిగబట్టారు.

"చంద్రరేఖ" భూపతిరెడ్డి ఒక్కో అక్షరాన్ని వత్తి పలుకుతూ చెప్పాడు.

చీమ చిటుక్కుమన్నా వినిపించేంత నిశ్శబ్దం అక్కడ. ఎవరికి వారు ఆలోచనల్లో పడిపోయారు.

"లేకుంటే ఎవరికి ఏ జబ్బు చేసినా చిటికెలో మాయం చేస్తుంది. డాక్టర్లు తమవల్ల కాదని చేతులెత్తేసిన కేసుల్ని కూడా నయం చేస్తోంది. అదెలా సాధ్యం? ఆమెమీదే నా అనుమానం. అది ఇలా ఊరికంతటికి మంచి అనిపించుకుంటూ ఎవరికీ ఎలాంటి డౌట్ అనేది రాకుండా లోపల్లోపలే బాణామతి ప్రయోగిస్తూ వుందని నా అనుమానం" అన్నాడు.

ఇనుమును సాగగొట్టాలంటే బాగా కాల్చాలి. అలానే కుక్కను చావుదెబ్బ తీయాలంటే దానికి పిచ్చి పట్టిందని ప్రచారం చేయాలి. అలానే ఇదీ. అందుకే ఆయన నెమ్మదిగా అన్నాడు.

"ఇంకా అనుమానం ఎందుకండీ బాబూ! ఆమెవేపే మంత్రాలు, చేసే తంత్రాలు నాకు తెలుసు" దామాచారి వంత పాడాడు.

ఇప్పుడు అక్కడ కూర్చున్న వాళ్ళందరి కళ్ళముందూ పెద్ద కుంకుమబొట్టుతో, చేతుల్లో వేపమండలతో వున్న చంద్రరేఖ మంత్రగత్తెలా అనిపిస్తోంది.

తన మాటలు వాళ్ళు నమ్మారని అనిపించగానే భూపతిరెడ్డి పెదవులమీద ఓ విషపునవ్వు వికృతంగా పరుచుకుంది.

ఫ్యాక్టరీకి బయలుదేరింది చంద్రరేఖ. టైమ్ చూస్తే అప్పుడే తొమ్మిది ముప్పావవుతూ వుంది. మరో పావుగంటకల్లా ఫ్యాక్టరీకి చేరుకోవాలి. అయిదు నిమిషాలు ఆలస్యంగా పోవడానికయినా ఆమె మనసు అంగీకరించదు. అందుకే ఆమె త్వరత్వరగా నడుస్తోంది. నాడారు అంగడి దగ్గర కొచ్చేటప్పటికి గంగాధరం ఎదురొచ్చాడు.

"ఫ్యాక్టరీకా ఆంటీ" అని అడిగాడు.

"ఆఁ నువ్వెక్కణ్నుంచి?" అంత వర్రీలోనూ ఆగింది.

"చెప్పానుకదా -శ్రీదేవి నాతో కాపురం చేస్తోందని. ఆమెకే హమామ్ సబ్బు తీసుకెళుతున్నాను" అని చేతిలోంచి సబ్బు చూపించాడు.

అతనే మళ్ళీ "మామూలుగా శ్రీదేవి రుద్దుకునేది లక్స్ సబ్బునే. అదే తీసుకు వెడదామనుకున్నాను కానీ నాడార్ ఆ సబ్బు లేదన్నాడు. సాయంకాలమైనా టౌన్ కెళ్ళి లక్స్ తీసుకువస్తాను" అన్నాడు.

శ్రీదేవి లక్స్ సబ్బుకు మోడలింగ్ చేస్తుంది.

ఆమె ఆ సబ్బునే వాడుతుందని మెదడులో ఫిక్స్ అయిపోయి వుంటుంది. అందుకే అతను అలా మాట్లాడుతున్నాడని ఆమెకు అర్థమైంది.

ఈ శ్రీదేవితో పెద్ద సమస్య అయిపోయిందాంటీ. షూటింగ్ లకు కూడా పోకుండా నా ఇంట్లో వుంటోంది. నిజానికి ఆమెను నేను లవ్ చేయడంలేదు. ఆమె నన్ను లవ్ చేస్తోంది. ఒక విధంగా చెప్పాలంటే ఆమె అంటే అసహ్యంకూడా కానీ నన్ను వదిలిపెట్టనని మొండిగా కూర్చుంటుంది. రాత్రిళ్ళు కూడా అంతే. తనే మొదట నా మీద కాళ్ళేస్తుంది. కౌగిలించుకుంటుంది" అని చెప్పుకుపోతున్నాడు.

ఫ్రాయిడ్ మాటల్లో చెప్పాలంటే దీన్ని డిఫెన్స్ మెకానిజమ్ అంటారని ఆమెకి గుర్తొచ్చింది. తను కాకుండా ఆమె ప్రేమిస్తుందని అనడం గంగాధరానికి బాగా జబ్బు ముదిరిపోయింది. లేకుంటే శ్రీదేవి ఏమిటి ఇతనితో రాత్రుళ్ళు గడపడం ఏమిటి?

ఇతన్ని త్వరగా బాగుచేయకపోతే పరిస్థితి చేయిదాటిపోతుంది. సాయంకాలంనుంచి ఆ పనిలో పడాలి అని నిర్ణయించుకుంది ఆమె.

అందుకే సాయంకాలం తిరిగి వస్తూనే గంగాధరం ఇంటికి వెళ్ళింది. మానసిక రోగుల గురించి తెలుసుకోవాలంటే

ముఖ్యంగా కుటుంబ పరిస్థితుల గురించి ఆకళింపు చేసుకోవాలి. వైద్యం ప్రారంభించే ముందు పేషెంట్ హిస్టరీ తెలుసుకుని వుండాలి.

అందుకే ఆమె గంగాధరం కుటుంబంలోని అందరి గురించి వివరంగా తెలుసుకుంది.

గంగాధరం తండ్రి, తల్లీ ఇద్దరూ వ్యవసాయ కూలీలు. ముందు వాళ్ళూ రైతులేగానీ పెరిగిన కుటుంబంవల్ల కూలీలుగా రూపాంతరం చెందారు. ఎకరం పొలం వుంది. అందులో వచ్చేది ఆరునెలలు భత్యంకింద సరిపోతుంది మిగిలిన ఆరు నెలలూ కూలికి వెళ్ళి కుటుంబాన్ని లాక్కొస్తారు. గంగాధరం చిన్నకొడుకు. అతనికంటే ముందు ముగ్గురు అక్కలు, ఒక అన్నయ్య వున్నారు. అన్నకు ఇరవై ఐదేళ్ళయినా పోలియో వచ్చి కాళ్ళు వంకర్లు పోవడంతో నడవలేడు. అందుకే ఇంట్లో వుంటాడు తప్ప ఏ పనీ చేయలేడు.

ఆ ఇంట్లో ప్రతి ఒక్కరితో మాట్లాడింది చంద్రరేఖ. ఆ ఇంట్లో జరిగిన అతిముఖ్యమైన సంఘటనలను ఒక ఆర్డర్ లో పెట్టడానికి ప్రయత్నిస్తోంది ఆమె. అన్నిటినీ గంగాదరం వైపునుంచి విశ్లేషించుకుంటోంది.

గంగాధరానికి ఏడేళ్ళు వచ్చేటప్పటికి కుటుంబ పరిస్థితులు ఏమంత బాగాలేవు. ఉన్న ఎకరం పొలం కూడా సరిగా పండడంలేదు. అప్పటికే పిల్లలంతా ఎదుగుతున్నారు. ఇంటిల్లిపాదీ ఎప్పుడూ బాదపడుతున్నట్లు వుండడాన్ని గంగాధరం గుర్తించాడు. పెద్దన్న అప్పటికే చదువు మానేశాడు.

అతను అయిదువరకు ఊర్లో చదువుకున్నాడు. ఆరోక్లాసుకి పక్క ఊర్లోకి వెళ్ళాలి. ఏదో సేవాసంస్థ మూడు చక్రాల సైకిలిస్తే స్కూలుకి వెళ్ళడం ప్రారంభించాడు. అయితే స్కూల్లో మిగిలిన పిల్లలే కాకుండా మాష్టార్లు కూడా "కుంటోడా" అని పిలుస్తూండడంతో అతను తీవ్రంగా అఫెండ్ అయ్యాడు.

"నేనింక స్కూలుకి వెళ్ళను. పిల్లలైతే పరవాలేదు. అయ్యోర్లు. అయ్యోరమ్మలు కూడా "కుంటోడా" అని అంటున్నారు. అందుకే నేనిక సచ్చినా వెళ్ళను" అని మొరాయించాడు. తల్లీతండ్రి ఎంత చెప్పినా వినలేదు. ఆ విధంగా స్కూలు మానేశాడు అతను.

ఇంట్లోనే వుంటాడు.బయటికి వెళ్ళడు. ఊర్లో వాళ్ళతో కూడా అదే సమస్య.

అతడ్ని చూస్తూనే "కుంటోడు కూడా వచ్చేశాడురా. ఇక చెప్పు" అనేవాళ్ళు.

ఈ కారణం చేతనే నలుగురితో మాట్లాడడంకూడా మానుకున్నాడు. ఇంట్లోనే ఊరకనే వుండడంవల్ల అదోరకమైన పిచ్చి పట్టుకుంది. ఎప్పుడూ తనలో తానే ఏదో గొణుక్కుంటు వుంటాడు.

"మీ అన్న అదృష్టం అలా కాలింది. నువ్వయినా బాగా చదువుకో" అని తల్లీ తండ్రి ఎప్పుడూ అంటూ వుండడం వల్ల గంగాధరం బాగానే చదివేవాడు.

క్లాసు తప్పకుండా ఐదులోకి వచ్చాడు. క్లాసులు ప్రారంభమైన రోజులు పుస్తకాలు కావాలని మారాంచేస్తున్నా తల్లీ తండ్రి ఎప్పటికప్పుడు పుస్తకాల్ని కొనడం వాయిదా వేస్తున్నారు.

"చేతుల్లో చిల్లి గవ్వ ఆడడం లేదు. రెండ్రోజులు ఓపికపట్టు, పుస్తకాలు తీసిస్తాం" అని అంటున్నారే తప్ప కొనివ్వడం లేదు.

క్లాసులో మిగిలిన పిల్లలంతా ఎంచక్కా పుస్తకాలు కొంటే తను పుస్తకాలు లేకనే క్లాసుకి వెళ్ళేవాడు.

ఓ రోజు టీచర్ రావడం ఆలస్యమైతే పక్కనున్న కొత్త పుస్తకాలను చూస్తున్నాడు. ఆ పుస్తకాలు గణేష్ వి. అప్పుడే బయటికి వెళ్ళి గణేష్ తిరిగివచ్చాడు.

తన పుస్తకాలు తీసి చూస్తున్న గంగాధరానికి ఒక్కటిచ్చాడు. ఆ దెబ్బకు అతనికి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"ఊరికే చూస్తున్నాను. ఏం చించలేదు" ఏడుపు మధ్యే చెప్పాడు గంగాధరం.

కానీ గణేష్ వినలేదు. ఇష్టం వచ్చిన దగ్గర కొడుతున్నాడు. ఇక భరించలేక తనూ తిరగబడ్డాడు.

దాంతో మరింత రెచ్చిపోయాడు గణేష్ . అతనూ అయిదవ తరగతే అయినా బలిష్టంగా వుంటాడు. డబ్బున్న ఆసామి కొడుకు కాబట్టి మంచి తిండితో ఎనిమిదో క్లాసు కుర్రాడంత ఎదిగాడు. కొట్టుకుంటూ మధ్య మధ్యలో తిట్టుకుంటున్నారు.

గణేష్ దెబ్బకి పళ్ళన్నీ కదలడంతో గంగాధరం "పోరా నీయమ్మ" అని తిట్టాడు.

గణేష్ కి మరింత కోపం వచ్చింది "పోరా బికారి వెధవ, నీయమ్మ మా మామ భూపతిరెడ్డితో........" అని మిహివినదంతా చేతులతో చేసి చూపించాడు.

చేతులు అలా తిప్పడం అంటే ఏమిటో గంగాధరానికి తెలుసు. ఇంతవరకు అమ్మ తమకీ, నాన్నకే సొంతం అనుకుంటున్న ఆ చిన్న హృదయం కదిలిపోయింది. ఆ తరువాత గణేష్ కొడుతున్నా నొప్పి అనిపించలేదు. కొట్టీకొట్టి చేతులు నొప్పిపుట్టడంతో మానేశాడు గణేష్. ఇంకొక్కక్షణం వుండబుద్ది కాలేదు గంగాధరానికి. నేరుగా పలక

ఎత్తుకుని ఇంటికి వచ్చేశాడు.

తల్లి సావిత్రి, తండ్రి రామదాసు ఒంటరిగా వున్నప్పుడు ఈ విషయం గురించి అడగాలనుకున్నాడు గానీ అడగలేకపోయాడు.

గణేష్ అన్నదాంట్లో నిజం లేకపోలేదు.

కానీ ఆమె అలా అయిపోవడానికిగల కారణాలేమిటో ఆ చిన్నారు లిద్దరికీ తెలియదు.

అందంగా, అపరంజిబొమ్మలాగా వుండే సావిత్రిని చూసి భూపతి రెడ్డి మనసు పారేసుకున్నాడు. ఎవరైనా సరే కంటికి ఇంపుగా కనిపిస్తే చాలు. ఆమె ఒళ్ళో వాలేవరకు నిద్రపోయేరకం కాదు ఆయన.

అయితే సావిత్రి అలాంటిది కాదని విచారణలో తేలిపోయింది. అందుకే ఓ పథకం పన్నాడు ఆయన.

రామదాసు పొలం పక్కనే ఆయన తమ్ముడు నారాయణదాసు పొలం వుంది.

"నీ పొలంగట్టు ఇప్పుడున్నది సరైనది కాదు. అందులోనూ నీకు తక్కువ పొలం పంచి ఇచ్చాడు మీ అన్న" అని భూపతిరెడ్డి నారాయణ దాసును ఓ రోజు పిలిచి మరీ చెప్పడమే కాకుండా -

"నువ్వేమైనా చేయ్. నీ వెనక నేవున్నాను" అని భరోసా కూడా ఇచ్చాడు.

ఇంకేం వుంది నారాయణదాసు చెలరేగిపోయాడు. పొలంలోనే అన్నాతమ్ముళ్ళు ఘర్షణపడ్డారు. నారాయణదాసుకి వత్తాసుగా భూపతిరెడ్డి మనుషుల్ని కూడా పంపాడు. వాళ్ళు పచ్చి రక్తంతాగే రాక్షసులు. వాళ్ళంతా కలిసి రామదాసుని చితకబాదారు.

సావిత్రి ఆ ఘోరకలిని చూసి చలించిపోయింది.

అంతటితో ఆగలేదు నారాయణదాసు. మాటిమాటికీ మనుషుల్ని వేసుకుచ్చి అన్నను కొట్టేవాడు.

నారాయణదాసు ఎందుకంత పెట్రేగిపోతున్నాడో సావిత్రికి తెలిసింది. భూపతిరెడ్డికి వ్యతిరేకంగా ఆ ఊర్లో బతకలేమని కూడా అర్ధమైంది.

ఒకరు పొలం అమ్మాలన్నా, మరొకరు కొనాలన్నా ముందు భూపతిరెడ్డి అనుమతి కావాలి. ఆ ఊర్లో ఆయన పవర్

అలాంటిది.

దాంతో సావిత్రికి ఆయన్ని శరణువేడడం మినహా మరో గత్యంతరం లేకపోయింది.

అదిగో ఆ సమయంలోనే భూపతిరెడ్డి తన మనసులోని మాట చెప్పాడు.

భర్త అప్పుడు కాలు విరిగి హాస్పిటల్ లో వున్నాడు. నారాయణ దాసు అప్పటికి కాలు విరిచాడుగానీ త్వరలోనే మనిషిని గల్లంతు చేస్తాడేమోనన్నంత కోపంతో వున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో భర్తను కాపాడుకవడానికి ఆమె లొంగిపోవడానికి సిద్దపడింది.

ఆ మరుసటిరోజే నారాయణదాసు ఘర్షణంతా మానుకున్నట్టు ఇంటికి వచ్చి చెప్పాడు.

అది మొదలు తనకి కావాల్సినప్పుడు భూపతిరెడ్డి సావిత్రికి కబురంపేవాడు. మోజు వదిలిపోయాక తిరిగి ఆమె ముఖమైనా చూడలేదు ఆయన.

ఇదంతా ఏమీ తెలియని గంగాధరం మనుషులమీదే నమ్మకం పోగొట్టుకున్నాడు. స్కూల్లో ఆ సంఘటన జరిగిన నాటినుంచి ఎవరితోనూ కలిసేవాడు కాదు.

అతను హైస్కూలుకి వచ్చినా అతని పద్దతిలో మార్పు రాలేదు. క్లాస్మేట్స్ తో కలిస్తే ఏ అపవాదు వినవలసి వస్తోందోనన్న భయం మనసులో స్థిరపడిపోయింది. అతను తొమ్మిదికి వచ్చాడు.

పెద్దక్క పద్మకు పెళ్ళీడు వచ్చి చాలా రోజులైంది అప్పటికి. ఆమె చూడడానికి అందంగా వుంటుంది. చదివింది వానాకాలం చదువే అయినా స్టైయిల్ గా వుండేది.

కానీ వాళ్ళింటి పరిస్థితులవల్ల ఆమెకి సకాలంలో పెళ్ళి చేయలేక పోయారు. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వాయిదా పడుతూ వచ్చిన పెళ్లి చివరికి కుదిరింది. అదీ అయిదువేలు కట్నంతో.

వచ్చిన పెళ్ళికొడుకులంతా డబ్బునడిగేవారేగానీ దబ్బపండులాగా వుండే పద్మను చేసుకోవడానికి ఎవరూ ముందుకి రాలేదు. చివరికి నాథముని అనే కుర్రవాడొకడు కుదిరాడు.

నాగమునిది పుత్తూరు దగ్గరున్న నారాయణవనం. బిల్డింగ్ లు కట్టేటప్పుడు సెంట్రింగ్ పనులు చేసేవాడు. రోజుకి వందరూపాయల కూలీ. పెద్ద కుటుంబమే అయినా అందరూ కాయకష్టంతో పనిచేసేవారే. నాదముని చూడడానిక్కూడా బావుండడంతో అందరూ సరేననుకున్నారు. అతనికి ఓ కాలు కురచ. దాంతో కాలు ఎత్తి

పెడతాడు. అయితే దీన్ని అవిటితనంగా ఎవరూ భావించలేదు.

పద్మ ఆనందానికి హద్దుల్లేవు. ఆ ఇంటిని వదిలిపెట్టేస్తున్నందుకే ఎంతో హాయిగా వుంది. పెళ్ళి కుదిరింది అప్పట్నుంచీ ఆమెకి భూమ్మీద కాళ్ళు నిలబడడం లేదు. మబ్బులమీదే విహరిస్తున్నట్టుంది.

పెళ్ళి మరో పదిరోజులుంది.

ఆ రోజు సోమవారం. కొద్దిగా వానజల్లు పడుతోంది. వ్యవసాయపు పనులు కూడా లేకపోవడంతో ఎండుచేపలు తెచ్చాడు రామదాసు. వర్షం కురుస్తుంటే వేడివేడి అన్నంలో ఎండు చేపలు నంజుకు తినడం అద్భుతంగా వుంటుంది.

"పద్మా! ఎండుచేపలు వేయించు" అని ఆర్డరేసి రామదాసు పెళ్ళి పనుల గురించి మాట్లాడటం మొదలుపెట్టాడు. అందరూ తమకు తోచింది చెబుతున్నారు.

పద్మ అన్నంవార్చి ఎండుచేపలు వేయిస్తోంది.

అప్పుడు ఎవరో ఓ కొత్తవ్యక్తి వచ్చి వీధిగుమ్మం దగ్గర నిలబడి "రామదాసు ఇల్లు ఇదేనా" అని అడిగాడు.

"అవును" రామదాసు ఆ కొత్తవ్యక్తిని పోల్చుకోవడానికి ప్రయత్నిస్తూ అన్నాడు.

"నేను నారాయణవనం నుంచి వస్తున్నాను. మీరు పెళ్ళి కుదుర్చుకున్న నాదముని తెల్ల వారుజాముున చనిపోయాడు. ఆ కబురు చెప్పడానికే వచ్చాను" ఆ కొత్తవ్యక్తి తను తెచ్చిన విషాదాన్ని మాటల్లో పట్టుకొచ్చి ఆ ఇంట్లో ఒలికిస్తున్నట్లు మెల్లగా చెప్పాడు.

అందరూ అలా శిలా ప్రతిమలైపోయారు.

ఆ బాధనుంచి తేరుకోవడానికి ఒక్కొక్కరికి ఒక్కో సమయం పట్టింది.

బాండీలో వేగుతున్న ఎండుచేపలు మాడి మసి అయిపోయాయి. ఆ వాసన ఇల్లంతా కమ్మేసింది.

రామదాసు అంత్యక్రియలకి వెళ్ళి వచ్చేశాడు రెండు మూడు రోజులకి అందరూ సర్దుకున్నారుగానీ పద్మ ఒక్కటే సర్దుకోలేకపోయింది.

ఆమెకి అప్పటినుంచీ ఇరవై నాలుగ్గంటలూ ఎండుచేపలు మాడిపోయిన వాసన వేస్తున్నట్టు చెప్పేది.

"అబ్బ! భరించలేను ఈ కంపు. ఎండుచేపలు మాడిపోయాయి" అని అరవడం ప్రారంభించింది. పదేపదే ముక్కుని వేళ్ళతో మూసుకునేది. లోపలికి వేళ్ళను పోనిచ్చి కెలుక్కునేది దాంతో ముక్కంతా వాచిపోయి ఊపిరి పీల్చడం కష్టమైపోయేది.

ఇదంతా ఎందుకు జరుగుతోందో ఆ ఇంట్లో ఎవరికీ అర్థంకాలేదు! పద్మకు ఏదో అయ్యిందని తెలుస్తోందిగానీ అదేమిటో తెలియడంలేదు.

ఆ దామాచారికి చూపించగా, అతను ఆమెకి కామినీ పిశాచి పట్టుకుందని మాత్రలు వేసి, వేపమండల్తో బాదేవాడు. ఆ దెబ్బలకు తాళలేక ఆమె అరిచేది ఆ అరుపులు వింటుంటే పేగులను బయటికిలాగి విసిరేసినట్టు వుండేది అందరికి. కానీ అంతకుమించి మరో మార్గంలేక అలా లోలోపలే రోదిస్తూ వుండేది.

ఈ బాధలు చూళ్ళేక గంగాధరం మొదటిసారి తను దాచుకున్న డబ్బు తీసుకుని ఓ రోజు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా టౌన్ కి వెళ్ళాడు.

టౌన్ కి వెళ్ళగానే టికెట్టు కొనుక్కుని ఓ సినిమా థియేటర్ లోకి దూరాడు గంగాధరం అందులో ఏం సినిమా ఆడుతూవుందో కూడా చూడలేదు అతను.

కాలక్షేపానికి సినిమా చూడాలన్నదే అతని ఆకాంక్ష. అలాంటప్పుడు ఆ సినిమా ఏది అయితే ఏం? అతను కూర్చోగానే లైట్లు ఆరిపోయి సినిమా మొదలైంది అది శ్రీదవి సినిమా.

ఆ సినిమాలో పెద్ద పెద్ద ఇళ్ళు, సమస్యలు లేని మనుషులు, అందంగా, ఆకాశంనుంచి దిగిన దేవకన్యలా ప్రతి సన్నివేశానికి డ్రస్ మార్చుకున్న శ్రీదేవి.

ఆమె వయ్యారం, ఆమె నవ్వులు, ఆమె హొయలు- అన్నీ అతన్ని ఎక్కడికో తీసుకెళ్ళిపోయాయి. ఆ కాసేపూ అతను కలల్లో విహరించాడు. తన ఇంట్లో వికృతంగా కనిపించే దరిద్రం. తన అన్న అవిటితనం., ఎప్పుడూ ఎండుచేపలు వాసన వస్తుందని అరిచే అక్క, చిరిగి పోయిన బట్టలతో దీనంగా కనిపించే రెండో అక్క, ఎముకలు తప్ప కండలేకుండా కట్టెలాగా వుండే మూడో అక్క, సంసారాన్నంతా వీపు మీద మోస్తున్నట్టు నడుం వంగిపోయిన తల్లీ తండ్రీనుంచి దూరంగా చుక్కల లోకంలోకి అతన్ని లాక్కుపోయింది.

ఇంటి పరిస్థితులు గుర్తు రాకుండా తనని ఊహాలోకంలోకి తన చిటికెనవేలు పట్టుకుని శ్రీదేవి తీసుకెళుతున్నట్టే తోచేది.

అలా అతను ఇంటినుంచి పారిపోవడానికి, తన కుటుంబాన్నంతా కాసేపు మరిచిపోవడానికి శ్రీదేవి సినిమాలకు వెళ్ళడం అలవాటు చేసుకున్నాడు.

ఇంట్లో వున్నప్పుడు కూడా మరో ఆలోచన రాకుండా శ్రీదేవిని మనసులోకి తెచ్చుకునేవాడు. ఆమే ప్రపంచంగా బ్రతకడం నేర్చుకున్నాడు. అలా అతను శ్రీదేవికి భక్తుడైపోయాడు.

శ్రీదేవి సినిమావస్తే చాలు -ఫస్ట్ మార్నింగ్ షోకి హాజరైపోయేవాడు. ఆమెను మళ్లీ మళ్ళీ చూడాలనిపించేది. అందుకే వరసగా మ్యాట్నీ, ఫస్టుషో, సెకండ్ షో చూసి ఇంటికి వచ్చేవాడు.

అతనికి శ్రీదేవంటే వున్న పిచ్చి అభిమానం అందరికీ తెలిసి అతన్ని ఆటపట్టించడం ప్రారంభించారు.

"ఏరా శ్రీదేవి వీరాభిమానీ -మీ శ్రీదేవి సినిమా ఎప్పుడు విడుదలవుతుంది?"

"మీ అభిమాన అందాలనటి శ్రీదేవి ఇప్పుడొచ్చిన కొత్త సినిమాలో వండర్ ఫుల్ గా వుంది"

"శ్రీదేవి తెరమీద కనిపించినప్పుడంతా మాకు నువ్వే గుర్తొచ్చావురా"

"ఇంతకీ శ్రీదేవి ఓ సినిమాలో నటించినందుకు ఎంతడబ్బు తీసుకుంటుందిరా?" ఇలా కొందరు సీరియస్ గా , మరికొందరు ఎగతాళిగా అతనితో శ్రీదేవిగురించి మాట్లాడడం ప్రారంభించారు అతను మాత్రం వీటినన్నిటినీ సీరియస్ గానే తీసుకునేవాడు.

తనకు ఇన్ని రోజులూ లేని గుర్తింపు ఒకటి వచ్చిందని అతనికి అర్థంకావడం ప్రారంభించింది. ఇంతకుముందైతే ◌ను నలుగురిలోకి వచ్చినా ఎవరూ పెద్దగా పట్టించుకునేవాళ్ళు కారు. సరిగా మాట్లాడేవాళ్ళు కాదు. ఇప్పుడు పరిస్థితి మారింది.

"రావయ్య రా. శ్రీదేవి ఫుల్ సైజు బొమ్మపడింది పత్రికల్లో, చూశావా? ఆ బొమ్మ నీకు తెచ్చిస్తాలే"

"శ్రీదేవి కొత్తగా ఒప్పుకున్న సినిమాలు ఏవో వాటిగురించి చెప్పవయ్యా"

"శ్రీదేవికి తెల్ల డ్రస్ లంటే చాలా ఇష్టమట. నువ్వు కూడా తెల్లడ్రస్ లు కొనుక్కోకూడదూ"

"తనకి గోళ్ళు పెంచుకున్న మగాళ్ళంటే అసలు ఇష్టం వుండదట. మొన్నీమధ్య ఏదో పుస్తకంలో ఇంటర్వ్యూ సందర్భంగా చెప్పింది."

ఇలా అతను ఎక్కడ కనపడినా చెప్పేవాళ్ళు ఆ విధంగా శ్రీదేవి వల్ల అతనికి ఓ ఐడెంటిటి వచ్చింది.

నువ్వు జోక్ లు భలే వేస్తావయ్యా అని ఎవరయినా మనతో అంటే ఆ మాట అన్న వ్యక్తి వున్నంతవరకూ మనం జోక్ లు వేసి నవ్వించడానికి ప్రయత్నిస్తాం. మనకు దేనిద్వారా గుర్తింపు వస్తుందో దానిని మరింత గొప్పగా చాటుకోవడానికి ఉబలాటపడతాం.

అతనూ అలాగే, తను శ్రీదేవికి వీరాభిమాని అని నలుగురూ అనుకోవడానికి, చెప్పుకోవడానికి మరింతగా శ్రీదేవిని అభిమానించడం ప్రారంభించాడు.

ఆమెకు సంబంధించిన ఏ విషయమైనా తనకు తెలుసునని అందరూ అనుకోవాలని సినిమా పత్రికలన్నీ అక్షరం పొల్లు పోకుండా చదివేవాడు.

శ్రీదేవి పుట్టినరోజున తను కూడా తలంటి స్నానం చేసి, గుడికి వెళ్ళి శ్రీదేవి పేరుమీద అర్చన చేయించేవాడు.

ఆమెకు కొద్దిగా సుస్తీ చేసిందని తెలిస్తే కొబ్బరికాయలు కొడతానని దేవుడికి మొక్కుకునేవాడు. ఆమెకి బాగవగానే కూలికి వెళ్ళి, కూలి డబ్బుల్తో కొబ్బరికాయలు కొని కొట్టేవాడు.

ఆమె బొమ్మలన్నీ కట్ చేసి ఆల్బమ్ తయారుచేశాడు.

ఆమె సినిమా రిలీజ్ రోజున థియేటర్ దగ్గర బ్యానర్లు కట్టేవాడు. ఆ సినిమాలో ఆమె ఎన్ని పట్టుచీరలు కట్టుకుందో, ఎన్నిసార్లు కనబడిందో, ఎన్నిసార్లు నవ్విందో, ఎన్నిసార్లు ఏడ్చిందో లెక్క కట్టేవాడు. ఇందుకోసం ఒక్కో సినిమాను పదిసార్లు పైగానే చూసేవాడు.

ఆ సినిమాలో శ్రీదేవి నటన ఏ సన్నివేశంలో హైలెట్ గా వుందో దానిగురించే శ్రీదేవి అడ్రస్ కి స్వయంగా ఉత్తరాలు కూడా రాసేవారు.

ఆమె సంతకంతో ఫోటో వచ్చిన రోజున బిల్ క్లింటన్ అమెరికా అధ్యక్ష పీఠాన్ని ఎక్కినప్పుడు కూడా అతనంత ఉద్వేగానికి లోనై వుండడు.

"శ్రీదేవి మొగుడా" అని ఊరంతా నిక్ నేమ్ తో పిలుస్తుంటే అతను ఎందుకంతగా హాపీగా ఫీలవుతాడో చంద్రరేఖకి అర్థమైంది. అందుకే ఆమె అతని కుటుంబ చరిత్రంతా తెలుసుకుంది.

తన కుటుంబాన్నుంచి దూరంగా పారిపోవడానికి గంగాధరం శ్రీదేవిని వెదుక్కున్నాడు. వయసు పెరిగేకొద్దీ శ్రీదేవి పిచ్చి ముదిరింది.

మనిషన్నాక ఎవర్నో ఒకర్ని ప్రేమించాలి, ప్రేమించబడాలి, ఇంట్లో అన్నీ అధ్వాన్నంగా వున్నాయి. ఎవరినీ అభిమానించాలనిపించలేదు.

అందుకే అతను శ్రీదేవిమీద వెర్రి అభిమానం పెంచుకున్నాడు.

గంగాధరానికి వచ్చిన ఈ జబ్బుని పైకియాట్రి పరిభాషలో 'క్లైరమ్ బాల్ట్స్ సింద్రోమ్' అని అంటారని చంద్రరేఖకి గుర్తొచ్చింది.

అది కరెక్టయిన పదమో కాదో కూడా తెలియదు. అయితే అతనికి వచ్చిన జబ్బేమిటో తెలిశాక, దాన్ని ఏమంటారో ఖచ్చితంగా తెలియాల్సిన పనిలేదు. అందుకే ఆమె దాన్ని గురించి పట్టించుకోలేదు.

ఇంట్లో అబిమానం పొందని వాళ్ళంతా గంగాధరంలాగా తనకు ఆదర్శంగా కనిపించే వాళ్ళని ప్రేమిస్తారని కాదు. వయసొచ్చాక చుట్టూ వున్న వాళ్ళలో ఎవరో ఒకరిపట్ల ఆకర్షితులవుతారు.

అందుకే టీనేజ్ లో సినిమా యాక్టర్లంటే వున్న మోజు కాస్తంత వయసొచ్చాక అంతగా వుండదు.

అయితే గంగాధరానికి వయసుతోపాటు శ్రీదేవిమీద అభిమానం పెరగడానికి అతను ఆ తరువాత ఎవరితోనూ ప్రేమ పంచుకోవడానికి ఇష్టపడకపోయి వుండవచ్చు లేదూ బలవంతంగా ప్రేమను చంపేసుకుని వుండవచ్చు.

ఇలాంటి జబ్బు ముదరడానికి కారణం అతనికి ఎవరితోనూ శారీరక సంబంధం లేకపోవడమేనని ఫ్రాయిడ్ తన విశ్లేషణలో చెప్పినట్లు ఆమె డాక్టర్ ఓ రోజు వివరించింది గుర్తొచ్చింది.

మీ అమ్మాయితోనూ అతను ఇప్పటివరకూ ప్రేమలో పడకపోవటానికి పెద్ద కారణమే వుంటుంది. అదేమై వుంటుంది? ఆ కారణం చంద్రరేఖ త్వరగానే తెలుసుకోగలిగింది.

గంగాధరానికి ఇంతవరకు ఏ స్త్రీతోనూ సంబంధం లేకపోవడానికి కారణం నీలవేణి. శ్రీదేవి పిచ్చితో అతను పదవతరగతి దాటలేక పోయాడు. కూర్చోబెట్టి తిండివేసే పరిస్థితి ఇంట్లోలేదు. కూలీ పనిచేయడానికి వెళ్ళలేదు. దాంతో తల్లి గంగాధరాన్ని తన పుట్టిన వూర్లో దిగబెట్టి శంకర్రావు ఇంట్లో పనికి కుదిర్చింది.

శంకర్రావుకి ఏభై ఏళ్ళు పైబడే వుంటాయి. ఆ వూర్లో ఆయనే బాగా డబ్బున్నవాడు. బస్సుదిగితే వూర్లోకి రెండు

కిలోమీటర్ల దూరముంటుంది. ఆ రెండు కిలోమీటర్ల దూరమూ ఆయన తన పొలాల్లోనే నడిచి వెళతాడు. అంత పొలముంది. ఓసారి పక్షవాతం వచ్చినా ఎలానో సర్దుకున్నాడు. అయితే ముందులాగా థాటిగా నడవలేకపోతున్నాడు.

ఆయనకు వంశోద్ధారకుడ్ని ఇవ్వకుండానే భార్య చనిపోయింది. అంత ఆస్తిని ఏం చేసుకోవాలో తెలియక రెండో పెళ్ళి చేసుకున్నాడు. బార్య పేరు నీలవేణి.

ఆమెకి అందముంది. కలువలుకూడా ఈర్ష్యపడేంత పెద్ద పెద్ద కళ్లున్నాయి. మొనదేలి అద్భుతంగా వుండే ముక్కుంది. ఎర్రటి పెదాలున్నాయి. చూస్తూనే కళ్ళంతా పరుచుకునే గొప్ప ఎద వుంది. సాయంకాలపు మసకవెలుతురులో అయితే కనపడని సన్నటి నడుముంది. రోజా మొగ్గలాంటి బొడ్డుంది. కానీ ఆమెకి లేనిదల్లా ఐశ్వర్యమే. కాబట్టే ఆమె శంకర్రావుకు రెండో భార్యగా వచ్చింది.

గంగాధరం ఆ ఇంట్లో పనికుదిరేటప్పటికి ఆమె కాపురానికివచ్చి రెండేళ్ళయింది. ఈ రెండేళ్ళలో ఆమెకు చాలా విషయాలు తెలిసాయి.

తను ఏ అర్ధరాత్రో ఇక ఓర్చుకోలేక కాలు పైనవేస్తే "భార్యాభర్తలంటే పవిత్రంగా వుండాలి. ఏ పున్నమికో, అమావాస్యకో కలుసుకుంటే చాలు" అనడంతప్ప భర్త తనను కసిగా వాటేసుకోడని తెలిసిపోయింది.

శంకర్రావంటే ఆ ఊర్లో అందరికీ భయమనీ, ఏ మగాడూ తన వైపు కన్నెత్తి చూడడానిక్కూడా ధైర్యం చేయడనీ తెలిసిపోయింది.

తను ఏదయినా తప్పుచేస్తే శంకర్రావు ఏమాత్రం కనికరం లేకుండా బయటికి పంపేస్తాడనీ, తను మరో గతిలేక పుట్టింటికి వెళితే అక్కడ పస్తులతో ప్రాణం పోతుందనీ తెలిసిపోయింది.

మరిక తనేం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఆమె వున్నప్పుడు గంగాధరం పనికి కుదిరాడు. పనంటే కాయకష్టం చేయాల్సిన అవసరం లేదు. కూలీలను పిలుచుకొచ్చి పనులు చేయించాలి. సేద్యగాళ్ళకు పని పురమాయించాలి. ఇలాంటి పనులుచేసే వ్యక్తిని 'పై మనిషి' అంటారు. పై మనిషిపని కాబట్టే గంగాధరం కూడా అక్కడ వుండడానికి ఒప్పుకున్నాడు.

మొదటిసారి ఆ ఇంటికి వెళ్ళినప్పుడు తెరమీద కనిపించే శ్రీదేవి కన్నా కళ్ళెదుట అంతకంటే వయ్యారంగా, అందంగా కనిపిస్తున్న నీలవేణిని కన్నార్పకుండా చూస్తుండిపోయాడు గంగాధరం.

యవ్వనం ఇంకా పూర్తిగా బిగుసుకోని అవయవాలు గతులుతప్పి చిన్నగా వణికాయి. రక్తంలో ఏదో ఫీలింగ్

జరజరా పాకింది. గుండె అదుపుతప్పింది నరాల్లో మెరుపుతీగ ఒళ్ళు విరుచుకుంది.

అతని అమాయకత్వం, ఏమీ తెలియనితనం, ఇంకా బాగా నలుపెక్కని మీసకట్టు, కళ్ళల్లో లీలగా తెలుస్తున్న భయం - అన్నిటినీ ఒకే ఒక్కచూపులో కనిపెట్టింది నీలవేణి.

అతను 'పై మనిషి'గా తన పనులు తాను చూసుకోవడం ప్రారంభించాడు. కూలీలు ఎంతమందో చెప్పడానికి, వాళ్ళకి భోజనాలు వండించి ఎత్తుకుపోవడానికి రోజులో చాలా సమయం ఇంటిదగ్గరే గడపాల్సి వచ్చేది అతనికి.

అలా నీలవేణికి, అతనికీ మధ్య చనువేర్పడింది.

శంకర్రావు ఎక్కువసేపు కూర్చోవడానికిగానీ, నిలబడడానికిగానీ జబ్బువల్ల ఏమాత్రం వీలయ్యేదికాదు గనుక ఎక్కువ సేపు తన గదిలోనే పడుకుని వుండేవాడు.

ఓ రోజు ఇల్లంతా శుభ్రంచేసే పని పెట్టుకుంది నీలవేణి. అతిపెద్ద ఇల్లు మొత్తం మీద ఎనిమిది గదులు. ఇవిగాక ఇంటి పెరట్లో టాయ్ లెట్, దాని పక్కనే స్టోర్స్ గదీ వున్నాయి. స్టోర్స్ గదిలోనే గంగాధరం వుండేది. ఆ సమయంలో అతను పొలం దగ్గర వున్నాడు. పనిమనిషి అలివేలు స్టోర్స్ గదిలోని బూజు దులుపుతుంటే నీలవేణి గంగాధరం ఇంటి నుంచి తీసుకొచ్చిన ట్రంకుపెట్టెను బయట పెట్టించింది.

ఊరకనే వుండడానికి బోరుగా అనిపించి ట్రంకుపెట్టెలో ఏం వున్నాయో చూడడానికి పెట్టె తెరిచింది. రెండు జతల బట్టలు, రెండు పంచెలు తప్ప మరిక ఏంలేవు అందులో. బట్టలు కెలుకుతుంటే ఓ పాత సినిమా మ్యాగజైన్ కనపడింది, దానిలో మొత్తం శ్రీదేవి బొమ్మలు కనిపించాయి.

వివిధ భంగిమల్లోవున్న శ్రీదేవి పోటోలు ఎక్కడ కనపడ్డా వాటిని కత్తిరించి దాచుకోవడం అతని అలవాటు.

అప్పుడు ఆమె చూసింది వాటినే.

అతను శ్రీదేవి అభిమాని అనీ, స్త్రీ అంటే అప్పుడప్పుడే అతనికి మోజు ఏర్పడుతూ వుందని ఆమెకి ఆ క్షణంలో అర్థమైంది.

సాయంకాలం అతను ఇంటికి తిరిగివచ్చాడు.

అతను పైమనిషి కాబట్టి కాపీల్లాంటివి ఇస్తారు.

అలా టీ ఇస్తూ "శ్రీదేవంటే అంత ఇష్టమా?" అని అడిగింది నీలవేణి.

అప్పటికే అతను ఆ ఇంటికివచ్చి పదిరోజులయింది.

ఈ పదిరోజుల్లో పర్సనల్ విషయాలు ఆమె అడగడం అదే మొదటి సారి. అందుకే అతను తడబడ్డాడు.

అవుననీ, కాదనీ తెలియనట్లు తల ఆడించాడు.

"శ్రీదేవిలాంటి అందమైంది అయితేతప్ప అభిమానించవా?" అని అడిగింది.ఈసారి మరింత ఇబ్బందిపడ్డారు.

"శ్రీదేవి ఫోటోలన్నీ దాచుకున్నావ్. ఏం చేస్తావ్ వాటిని? రోజూ పడుకోబోయేముందు దండం పెట్టుకుంటావా?" అంది నవ్వుతూ.

"శ్రీదేవిలాంటి పిల్లను తప్పమరిక ఎవర్నీ పెళ్ళిచేసుకోవా?" అని అడిగింది మళ్ళీ ఆమే.

"ఊరికే అభిమానం" అన్నాడు తను ఏమైనా చెప్పకపోతే బావుండదని.

అంతటితో ఆ సంభాషణ ఆగిపోయినా ఆమెకి మాత్రం అతను శ్రీదేవి అంటే అంత వెర్రి అభిమానం చూపించడం అసూయను రేకెత్తించింది. మనసు బాగాలేనప్పుడు మనిషి సెక్స్ ను కోరుకుంటాడు అని ఎవరో సైక్రియాటిస్ట్ అన్నారు.

అందుకే కాబోలు ఆ అసూయనంతా మరిచిపోవడానికి ఆమె చీకట్లు పడగానే భర్త గదిలో దూరింది.

శంకర్రావు నిద్రపోవడానికి ప్రయత్నిస్తున్నాడు.

ఆమె అతనికి ఎదురుగా పడుకుంది. ఏదో ఏమరపాటుతో వున్నట్టు పాదాలతో చీరకుచ్చిళ్ళను కొద్దిగా పైకి లాక్కుంది. ఇప్పుడామె మోకాళ్ళవరకు ఏ అబ్బాదనాలేదు. ఆ భాగమంతా తెల్లగా మెరిసిపోతోంది. అతను అక్కడ చూసైనా కోరిక తెచ్చుకంటాడని ఆమె అలా చేసింది.

అతను గమనించాడుగానీ శారీరకంగావున్న ఇబ్బందివల్ల, వయసు రీత్యా అతను ఆమె కోరిన విధంగా ప్రతిస్పందించలేకపోయాడు.

ఇక ఆమె అటూ ఇటూ సర్దుకున్నట్టు జరిగింది. అప్పుడామె పైట పూర్తిగా తొలిగిపోయింది. కోరికతో మరింత ఉబ్బిన ఆమె ఎద ఎత్తుగా, గుండ్రంగా రెచ్చగొడుతున్నట్లు కనిపిస్తోంది.

ఆమె వెనకకి పొర్లింది.

జాకెట్టుకీ, చీరకి మధ్యనున్న నడుం మడతలు సెక్సీతనంతో నునుపుతేలి వున్నాయి.

ఆయన ఇదంతా చూసి "పడుకో నీలవేణీ! కోరికలను జయించడమే ఉత్తమ లక్షణం" అన్నాడు.

కానీ చేసేదేమీలేక భర్తవైపు కొరకొరా చూడడానికి భయపడి ఠక్కున కళ్ళు మూసుకుంది.

ఆ రాత్రి ఆమె చాలా సేపటివరకు నిద్రపోలేదు. మొత్తం మగజాతి మీదనే ఆమెకి కసి పెరిగిపోయింది.

ఉదయం నిద్రలేస్తూనే గంగాధరం కనిపించాడు. రాత్రి తను పడిన అవమానం గుర్తొచ్చింది మగజాతిమీదనే తనకు కలుగుతున్న అసహ్యాన్ని, కోపాన్ని, కసిని తీర్చుకోవడానికి ఆమెకి అతనే కనిపించాడు.

అందుకే ఉదయం అతనికి టిఫిన్ కు బదులు సద్ది అన్నం పెట్టింది. మధ్యాహ్నం కూలీలకు వండిన పులుసునే అతనికి పోసింది. నంజుకోవడానికి బెండకాయ తాళింపు చేసినా అతనికి ఓ ముక్కకూడా విదల్చలేదు.

సాయంకాలానికి ఆమెకి కాస్తంత కోపం తగ్గింది. కానీ ఎక్కడో మనసులోపల అతన్ని ఇబ్బంది పెట్టాలన్న ఆలోచన అలానే వుండిపోయింది.

అతను సాయంకాలం పొలంనుంచి వచ్చాక స్నానంచేసి కూలీల్ని పిలవడానికి వెళ్ళాడు.

తిరిగి వచ్చేటప్పటికి బాగా పొద్దుపోయింది అది వెన్నెల కాలం బియ్యపుపిండిని ఆకాశంలో దేవతలు చందమామ జల్లెడలో వేసి జల్లిస్తున్నట్టు వెన్నెల కురుస్తోంది. అక్కడక్కడా నక్షత్రాలు జల్లెడలో మిగిలిన రాళ్ళను విసిరేసినట్టు కనిపిస్తున్నాయి.

విస్తట్లో అన్నం వడ్డించాక "ఈ రోజు నా పుట్టిన రోజు" అంటూ రెండు జాంగరీలను వేసింది.

అతను ఆత్రుతతో వాటిని తినబోతుండగా "మరి పుట్టినరోజుకు నాకేమీ బహుమతి ఇవ్వనా?" అని అడిగింది. అలా అడుగుతున్నప్పుడు ఆమె కళ్ళల్లో కనిపించిన చిలిపితనం, ఆమె ఎదను పొంగించిన వయ్యారం అతను పసికట్టాడు అయినా ఏమివ్వగలడు? జేబులో పైసాలేని పేదవాడు. మరింకేమైనా ఇవ్వడానికి గుండెల్లో ధైర్యంలేని అర్భకుడు తన

స్థితి గుర్తొచ్చి సిగ్గుతో తలవంచుకున్నాడు.

"సరేలే -ముందు తిను- ఆ తరువాత" అంటూ లేచింది. అతను తిని విస్తరిమడుస్తున్నప్పుడు వెనక వేస్తున్న లైట్ ఆర్పేసింది.

అలివేలు అప్పటికే హాల్లో గుర్రుపెట్టి నిద్రపోతోంది. శంకర్రావు పడకటింట్లో పడుకుని వున్నాడు.

వాళ్ళిద్దరూ తప్ప మరెవరూ లేరక్కడ.

అతను విస్తరిపారేసి తన గదిలోకి వెళ్ళాడు.

ఆమె అతని వెనకే వెళ్ళి "పోనీ -పుట్టినరోజు బహుమతి నేనివ్వనా" అంటూ అతని జవాబుకోసం చూడకుండా ఆ గదిలో వెన్నెల చీకటి పెనవేసుకున్నట్టు అతన్ని గట్టిగా కౌగిలించుకుని అతని చాతికేసి నొక్కింది. ఆ తరువాత మెల్లగా ముఖాన్ని పైకెత్తి పెదవులపై పెదవుల్ని ఆన్చి, ఆ మాధుర్యం అతనికి తట్టేలోపు అతన్ని వదిలి ఇంట్లోకి వెళ్ళిపోయింది.

అతనలా ప్రతిమలా వుండిపోయాడు.

కౌగిలింతలు, ముద్దులతో శీలంపోదని ఆమె గట్టి నమ్మకం. శారీరకంగా ఇద్దరూ కలవనంతవరకు తప్పు చేయనట్టే ననుకుంటుంది. అందుకే అంత జరిగినా ఏమీ అలజడిలేకుండా భర్త పక్కన పడుకుంది.

అతను పడుకున్నాడుగానీ కనురెప్పలు వాలలేదు. ఆమె ఎద స్పర్శ అతని రక్తంలో దూరి చేయాల్సిన అలజడినంతా రేపుతోంది. నరాల మధ్యలో ఇనుపచువ్వల్ని దోసినట్టు అని నీలుక్కున్నాయి. గుండె ఐతే రక్తం తాగి తాగి విచ్చుకున్న పువ్వులా అయింది. ఆ రాత్రి అతనికి జాగారమే అయింది.

అప్పట్నుంచి ఆమె ఏమీ జాగ్రత్త పాటించలేదు. అన్నం వడ్డిస్తున్నప్పుడు మరి పైటదానంతట అది జారుతుందో, ఆమే అలా జారుస్తుందో తెలియదుగానీ ఆమె గుండెలు అతని కళ్ళల్లో గుచ్చుకుంటాయి. అతని కెదురుగానే చీరకుచ్చిళ్ళను పైకెత్తి పట్టుకుని నింపాదిగా కాళ్ళు కడుక్కునేది.

అలాంటప్పుడు అతనికి ఠక్కున ఆ రాత్రి ఇచ్చిన పుట్టినరోజు బహుమతి గుర్తొచ్చేది. అప్పుడు తగిలిన ఎద స్పర్శను రక్తం తిరిగి చప్పరిస్తున్నట్టు ఒళ్ళంతా ఏదోలా అయిపోయేది.

శ్రీదేవి అంటే వున్న అభిమానం పూర్తిగా తగ్గలేదుగానీ శ్రీదేవి కంటే నీలవేణి మరింత బావున్నట్టు అనిపించేది. ఎప్పుడైనా కొనుక్కున్న సినిమా మ్యాగజైన్లలో సినిమా నటీమణులు స్థానంలో నీలవేణిని అలాంటి డ్రస్సుల్లో

ఊహించుకునేవాడు.

అలానే ఓ రోజు రాత్రి సినిమాపత్రిక తిప్పుతున్నప్పుడు నీలవేణి వచ్చి ద్వారందగ్గర నిలుచుంది.

అతను ఠక్కున లేచాడు.

"ఆ సినిమా పత్రికలు ఏం చదువుతావు? ఇదిగో ఇది చదువ్" అని ఓ పుస్తకాన్ని అతని పైకి గిరవాటేసి వచ్చినంత వేగంగా వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళిపోయాక ఆ పుస్తకం తెరిచాడు. అందులోని బొమ్మలు, కథలు -అతని నరాల్ని పగిలిపోయేలా చేశాయి. అందులోని నగ్న చిత్రాలను చూసి కళ్ళు పేలిపోయాయి. భరించలేక పుస్తకం మూశాడు.

నీలవేణి ఎద, పాదాలు, నడుం చివరికి బొడ్డు కూడా కళ్ళముందు కదలాడుతున్నాయి.

కోరిక గుండెను గిలకొడుతోంది.

రక్తమంతా ఎక్కడో గూడు కట్టుకుంటోంది.

తన అలవాటు మేరకు అంతకుముందు తను చూసిన బొమ్మల్లో నీలవేణిని వూహించుకున్నాడు.

మరుసటిరోజు ఆమెను చూశాడుగానీ, ఆ చూపుల్లో వెనకటి భయం స్థానంలో కోరిక నిలువెత్తున పొంగుతోంది. అయితే ఆమె మాత్రం ఇదేమీ గుర్తులేనట్టు, తమ మధ్య ఏం జరగనట్టు తన పనేదో తాను చూసుకుంటోంది. పైపెచ్చు పైటను భుజాలనిండా కప్పుకుని బిగదీసుకుని దోపుకుంది. చీరకుచ్చిళ్ళను మరింత కిందకి జార్చడంవల్ల కనీసం కాలివేళ్ళు కూడా కనిపించడంలేదు.

అతను ఆమె ప్రవర్తన చూసి గింజుకుపోయాడు. ఎవరో గుండె చుట్టూ గుండుసూదులు గుచ్చుతున్నట్లు విలవిల్లాడిపోయాడు. పొలం దగ్గరికి వెళ్ళినా మనసు నిలవడంలేదు. దేనిమీదా ఇంట్రెస్టు లేకుండాపోయింది ఇప్పుడామె అతన్ని పసివాడిలాగానే చూస్తోంది. పొలంనుంచి వచ్చినప్పుడు కూడా చిరునవ్వు అయినా చిందించడంలేదు.

అంతసడన్ గా ఆమె ఎందుకు మారిపోయిందో అర్థంకావడంలేదు. ఆమెను ఆమె ఇష్టానికి వదిలి తన పనిలో తాను నిమగ్నమయ్యే స్థితిలో లేడు గంగాధరం.

ఈ ఆలోచనతో కాబోలు జ్వరం వచ్చింది.

కన్నుమూస్తే ఏవేవో కలలు, కలవరింతలు మూడు రోజులకి జ్వరం తగ్గిందికానీ మానసికంగా కోలుకోలేకపోయాడు. ఆమెలో మాత్రం ఏ మార్పూ రాలేదు. జ్వరం ఎలావుంది. అనికూడా అడగలేదు. మరిరెండు రోజులకు కొత్తగా ప్రవర్తించడం మొదలుపెట్టింది.

వెనకటిలాగే వడ్డించేప్పుడు, అతను చూస్తున్నప్పుడు పైటమీద ధ్యాస లేకుండా వుండడం ప్రారంభించింది. అతనిముందే చీర కుచ్చిళ్ళను పైకి ఎత్తి పెట్టుకుని అటూ ఇటూ తిరిగేది.

అయినా ముఖంలో మాత్రం అదే సీరియస్ నెస్. ఈ పరిస్థితి అతనికి మరింత ఘోరంగా తయారయింది.

ఆమె పైట తొలగించినప్పుడు ఆవురావురుమని అక్కడంతా కళ్ళను సాగదీసేవాడు నడుంనుంచి చీరను తప్పించినప్పుడు గుటకలేసేవాడు. నగ్నంగా పాదాలు కన్పించినప్పుడు పొంగుతున్న కోరికతో కళ్ళను కాగడా దీపాలు చసుకునేవాడు.
అయితే ఆమె మాత్రం అతను లేనట్టే వుండేది. ఎప్పుడయినా కళ్ళు - కళ్ళు కలిసినప్పుడు చురచురా చూసేది తన నడుం మడతల్లో అతని చూపులు పాకుతున్నప్పుడు కళ్ళల్లో కత్తుల్ని పెట్టుకున్నట్టు ముఖాన్ని కోపపుముద్దలా చేసేది.

ఇతని బాధ వర్ణనాతీతం. ఇలా కొన్ని రోజులు గడిచాయి. ఓ రోజు శంకర్రావు ఎవరిదో కర్మక్రియలని వూరెళ్ళాడు. గంగాధరం పొలం పనులన్నీ ముగించుకుని సాయంకాలం ఇంటికొచ్చాడు.

నీలవేణి కోసం అతను కళ్ళు గాలించాయి.

"నీకోసం స్పెషల్ గా చేశాను బూస్ట్" అని వంటింట్లోంచి వస్తున్న నీలవేణిని చూడగానే అతని గుండె గంతులేసింది. నమ్మకం కలగక ఆమె ముఖంలోకి పరిశీలనగా చూశాడు.

నువ్వు పౌడర్ ను పూసుకున్నట్టు మొఖాన్ని మరిపిస్తోంది. అభిమానంతో కళ్ళు మరింత తెల్లగా కనిపిస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఆమె ముందులా వుంది. పిసినారికి లంకెబిందెలు దొరికినంతగా అతను ఆనందంతో తబ్బిబ్బయిపోయాడు.

గ్లాసు తీసుకున్నాడు. జీవితంలో మొదటిసారి తాగుతున్న బూస్ట్ రుచి అతని నాలుక్కి తగలడంలేదు. ఆమె అభిమానం తప్ప మరేదీ మనసుకి తాకడంలేదు. అతను ఒక్కక్షణం కూడా వృధా చేయకుండా ఏ పని చేస్తున్నా ఆమెనే చూస్తున్నాడు.

ఆకాశంలో చందమామ పుట్టాడు. గాలి చల్లగా తగులుతోంది. చీకటి ఇళ్ళకింద, చెట్లకింద తల దాచుకున్నట్టు నీడలు నల్లగా పరుచుకుంటున్నాయి.

లోకంమీద తనకున్న ప్రేమనంతా తెలియజేస్తున్నట్లు చంద్రుడు వెన్నెలను కుమ్మరిస్తున్నాడు.

అతను స్నానంచేసి బట్టలు మార్చుకుని గది ద్వారం దగ్గర కూర్చున్నాడు.

నీలవేణి వెన్నెల బొమ్మలాగా అటూ -ఇటూ తిరుగుతోంది. ఆమె చీర, లంగా, జాకెట్టు భుజంమీద వేసుకుని బాత్రూమ్ కి వెళ్ళింది.

ఆ సమయంలో ఆమె స్నానం చేయడం చాలా అరుదు. మరెందుకు ఇవాళే స్నానం చేస్తూ వుందోనని ఆలోచించాడు గంగాధరం.

తన కోరిక తీర్చడానికే ఆమె తయారౌతూ వుందని ఎందుకో నమ్మకంగా అనిపించింది ఆ వూహకే అతని మనసు మాధుర్యంతో బరువెక్కిపోయింది. ఆమె లోపలికెళ్ళి తలుపేసుకుంది.

అతను తలుపువేపే చూస్తూన్నాడు. ఏవేవో వూహలు కళ్ళముందు కదులుతున్నాయి.

అంతలో..."గంగాధరం - ఈ అలివేలు ఎక్కడికెళ్ళిందో తెలియదుగానీ అదిగో వంటగదిలో సబ్బుంది పట్రా మరిచిపోయాను" అని అరిచింది.

అతను ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాడు.

ఆమె చెప్పినపని చేయడానికి పైకి లేచాడు.

కాళ్ళు వణుకుతున్నాయి, కళ్ళు తేలిపోయున్నాయి.

ఓ పక్క భయం మరోపక్క ఆనందం -రెండూ గుండెల్లోని నాలుగ్గదులను ఆక్రమించేసుకుని రక్తాన్ని బయటికి తరుముతున్నట్టుంది.

ఎక్కడో నిద్రలో లేచి నడుస్తున్నట్లు వంటగదిలోకి నడిచి సబ్బు తీసుకొని బాత్ రూమ్ దగ్గరకొచ్చాడు.

"సబ్బు" అని మెల్లగా అన్నాడు.

చిన్న స్టూలుమీద కూర్చుని నీలవేణి తలుపు తెరిచి...... "ఇటివ్వు" అంది.

అతను బాత్రూమ్ లోపలికి చూస్తూ ఒకడుగు వేసి చేయి ముందుకు చాచాడు.

వెన్నెల ఆమె శరీరంపైపడి నిశ్శబ్దంగా చిట్లుతోంది.

లంగాను ఎదమీదనుంచి మోకాళ్ళవరకు కప్పుకున్న ఆమెను గుడ్లప్పగించి చూస్తున్నాడతను.

దీపపువత్తిని ఎక్కించడానికి చిమ్నీకి వున్నట్టు తిరగలిలాంటిది చంద్రుడికే వుండుంటే, దాన్ని ఎంత బలాన్నయినా ఉపయోగించి ఆమె సౌందర్యాన్ని చూడటానికతి అతను ప్రయత్నించి వుండేవాడు.

కళ్ళు పొడుచుకుంటే మరికాస్త బాగా కనిపిస్తుందని ఎవరయినా అప్పుడు చెప్పుంటే అతను అలా చేసేందుకు క్షణమైనా జంకి వుండేవాడు కాదు.

ఆమె సబ్బు తీసుకుని  "ఇంకేం విశేషాలు?" అంది నవ్వుతూ.

ఆమె నవ్విందని అతనికెలా తెలిసిందంటే క్షణకాలం వెన్నెలవన్నె తగ్గింది కాబట్టి.

"ఈరోజు నా పుట్టినరోజు" అన్నాడు కలలో మాట్లాడినట్లు. నిజానికతను ఎప్పుడు పుట్టాడో అతనికే తెలియదు.

ఆమె గబుక్కున పైకి లేచింది.

వెన్నెల ఒక్కసారి వళ్ళు విదుల్చుకున్నట్టు అతను ఫీలయ్యాడు. ఆమె లేచి అతని ముందుకొచ్చింది.

అతను ఒకడుగు వేశాడు.

అప్పుడు పెట్టిందామె కేక.

మరుక్షణంలో అక్కడ జనం గుమికూడిపోయారు.

ఆమె వున్న స్థితిని, బాత్రుములో వున్న అతన్ని చూస్తూనే ఏం జరిగి వుంటుందో. ఆమె ఎందుకు కేక పెట్టిందో అర్థమైపోయింది.

అర్థంకానిది ఒక్క గంగాధరానికే.

అతన్ని ఎంతమంది కొట్టారో, ఎక్కడెక్కడ కొట్టారో ఎవరికీ తెలియదు.

"రాస్కెల్ -వాడ్ని బయటికి పంపండి" అని నీలవేణి విసురుగా లోపలికి వెళ్ళిపోయింది.

"రేయ్ -ఇంకొక్క ఐదు నిమిషాలు టైమిస్తున్నాం. వూరి పొలిమేరలు దాటిపోయావో బతికిపోతావ్." అని ఎవరో ఎరిచారు. ఇంకెవరో అతని ట్రంకుపెట్టెని రోడ్డుమీదికి విసిరారు.

అతను నిశ్శబ్దంగా దాన్ని అందుకున్నారు.

అనుమానం -బాధ -కోపం -నిస్సహాయత అన్నీ గుండెను కుదిపేస్తున్నాయి. ఒళ్ళంతా చీరుకుపోయిన మంట మనసును కోస్తోంది.

అతనికి ఠక్కున శ్రీదేవి గుర్తుకొచ్చింది.

ఇంటిలోంచేకాదు -తనపట్ల నిర్దయగా ప్రవర్తిస్తున్న మనుషుల నుంచి -అడుగడుగునా తమ దారిద్రాన్ని గుర్తుకు తెచ్చి కర్కశంగా వ్యవహరించే ప్రవపంచంనుంచి దూరంగా పారిపోవడానికి అద్భుతంగా పనిచేసే మంత్రం శ్రీదేవి. అందుకే అతను అప్రయత్నంగా శ్రీదేవిని తలుచుకున్నాడు.

* * *

గంగాధరం ఏ పరిస్థితుల్లో శ్రీదేవిమీద అంత ఇష్టం పెంచుకున్నాడో తెలిశాక పరిష్కారం ఏమిటో చంద్రరేఖకి తట్టింది. అయితే దాన్ని అమలు చేసేముందు రూప భర్త గురించి తెలుసుకోవాలని నిర్ణయించుకుంది. రూప విషయం ఇప్పటివరకు అంతుతెలియకుండా వుంది. పెళ్ళయి మూడేళ్ళు అవుతున్నా ఆమె కన్యగా వుండటం విడ్డూరంగా వుంది. శారీరకంగా ఆమెకి ఏ లోపమూ లేదని డాక్టర్ చెప్పింది.

మరి ఇక లోపం ఏదన్నా వుంటే ఆమె భర్తలోనే వుండాలి. అందుకే రూప భర్త ఆదికేశవుల్ని పరిశీలించడం మొదలుపెట్టింది చంద్రరేఖ.

ఇదంతా ఒక్కరోజులో జరిగే పనికాదు కాబట్టి రోజూ కొంత సమాచారాన్ని రాబట్టసాగింది. దాంతోపాటు గంగాధరానికి కూడా చికిత్స ప్రారంభించింది.

ఓ రోజు అతడ్ని ఇంటికి పిలిచింది.

అప్పుడు టైమ్ మధ్యాహ్నం రెండు గంటలైంది. మిట్టమధ్యాహ్నం ఎండ కాస్తంత చురుగ్గానే వుంది. సూర్యుడు కరెక్టుగా ఆకాశం పాపిట మధ్య పాపిట బిళ్ళలా వేలాడుతున్నాడు. గాలికి కూడా చెమట పట్టినట్టు జిడ్డు జిడ్డుగా తగులుతోంది.

అతను రాగానే "ఏమిటాంటీ రమ్మన్నావట. అవతల శ్రీదేవికి వంటనేర్పిస్తున్నాను" అన్నాడు.

"ఫరవాలేదులే అల్లుడూ... నేనూ శ్రీదేవి పనిమీదే రమ్మన్నాను" అని మంచంమీద అతనికి ఎదురుగా కూర్చుంది చంద్రరేఖ.

"శ్రీదేవి పనా!" అతని కళ్ళు వికసించాయి.

"ఆఁ శ్రీదేవి అంతగొప్ప నటి మనకింకెవరు వున్నారు? ఇక అందంలో అంటావా- అప్సరసలు కూడా ఆమె ముందు దిగదుడుపే" అంది.

గంగాధరంలాంటి రోగుల్ని ట్రీట్ చేయడంలో ఇదో పద్ధతి. అవతలవాళ్ళు ఇష్టపడుతూన్న వాళ్ళని మనమూ ఇష్టపడుతున్నట్లు మాట్లాడాలి.

"అవునాంటీ... పర్సనాలిటీ, యాక్షన్ ఒకదానితో ఒకటి పోటీ పడుతుంటాయి."

"చిన్నగా చెబుతావా ఆ మాట? వసంతకోకిలలో ఏం యాక్ట్ చేసింది! ముఖ్యంగా కుక్కపిల్లను "సుబ్రమణీ" అని పిలిచేటప్పుడు ఆమె ఎంత అమాయకంగా చేసింది. చివర్లో అయితే ఏడ్చాననుకో"

"అందులో శ్రీదేవి చిన్నపిల్లలా ఎంత అందంగా వుందో, నా దగ్గర ఆ సినిమా స్టిల్స్ కూడా వున్నాయి" గొప్పగా చెప్పాడు అతను.

"స్టిల్స్ దాచుకున్నావా?"

"ఆ, ఆమె సినిమాల వాల్ పోస్టర్లు కూడా నా దగ్గరున్నాయి" అన్నాడు గంగాధరం.

"వాల్ పోస్టర్లను ఎలా సంపాదించావేమిటి?"

"థియేటర్ కి సినిమా కెళ్ళినప్పుడు మా వూర్లో అంటిస్తాను, మంచి పబ్లిసిటీ అని చెబితే మేనేజర్లు ఇస్తుంటారు. వాటిని గోడలకు అతికంచకుండా భద్రంగా దాచిపెట్టుకుంటాను "అన్నాడు.

"అదన్నమాట విషయం. నాకు శ్రీదేవంటే చాలా ఇష్టమైనా నేనలా చేయను. ఎందుకో తెలుసా?"

ఎందుకన్నట్టు ఆమెవైపు చూస్తుండిపోయాడు.

"శ్రీదేవిమీద అభిమానం మన గుండెల్లో వుండాలి అంతేగానీ ఆ అభిమానం మన జీవితాల్ని దెబ్బతీసే విధంగా వుండకూడదు.

అతను కళ్ళార్పకుండా ఆమె మాటలు వింటున్నాడు.

"ఆమె మీద మరీ ఇష్టం పెంచుకున్నామనుకో -మన రొటీన్ పాడై పోతుంది. మనం చేయాల్సిన పనులు నిలిచిపోతాయ్. అందుకే అభిమానం అయినా హద్దులు దాటకూడదనేది" అన్నది చంద్రరేఖ.

అతను శ్రద్ధగా వింటున్నాడని తెలిసి తిరిగి చంద్రరేఖే ప్రారంభించింది. "ఉదాహరణకు నీలాంటి యువకుడే వున్నాడనుకుందాం. శ్రీదేవి అంటే మరీ అభిమానం పెంచుకున్నాడనుకో... చదువు దెబ్బతింటుంది. ఆమె ధ్యాసతప్ప మరొకటి వుండదు.

అప్పుడు క్లాసులో మిగిలిన విద్యార్థులకంటే చదువుల్లో వెనకబడిపోతాడు. నలుగురిలో అవమానం ఇంట్లో తల్లిదండ్రులు ఎంతో కష్టపడి అతని చదువుకోసం డబ్బు పంపిస్తుంటారు ఆ డబ్బుతో అతను సినిమాలు చూస్తూండడం ఎంత తప్పో ఆలోచించు"

అతను తల వంచుకున్నాడు.

"ఏదైనా సరే మోతాదు మించితే అనర్థం తెస్తుంది. జిలేబీలు బావున్నాయని అదేపనిగా తింటే ఏమౌతుంది. జిలేబీలకు ఏం కాదు. వాటిని తిన్న మనకు అజీర్ణం పట్టుకుంటుంది.అలానే అభిమానం కూడా. లిమిట్స్ లో వుంటేనే బావుంటుంది. లిమిట్స్ దాటితే శ్రీదేవికి ఏం కాదు. మనకే చాలా నష్టం వస్తుంది. చేసే పనిమీద ధ్యాస తగ్గిపోతుంది.

శ్రీదేవి సినిమా నూర్రోజులు ఆడకపోతే మనకేమిటి? ఎన్ని సెంటర్స్ లో ఆమె సినిమా ఎంత కలెక్టు చేసిందో మనకెందుకు? ఆమెగానీ, ఆ సినిమా ప్రొడ్యూసర్ గానీ మనకేమైనా డబ్బులిస్తారా?

ఆమెనే ఉదాహరణగా తీసుకో. తను చేసే వృత్తిపట్ల ఆమె ఎంత అంకితభావంతో పనిచేస్తుందో తెలుసా - ఒళ్ళు కాస్తంత లావు ఎక్కుతుందని తెలిస్తే తనకు చాలా ఇష్టమయిన పదార్థాలను కూడా తినదు. లావెక్కితే స్క్రీన్ మీద వికారంగా వుంటుందని.

మరి అలాంటప్పుడు ఆమె ఎంత నిజాయితీగా తన వృత్తిపట్ల పని చేస్తుందో మనమూ మన వృత్తిని అంత నిజాయితీతోనే చేయాలి"

ఆమె ఒక్కక్షణం ఆగి తిరిగి ప్రారంభించింది.

"పోనీ నువ్వే కరెక్టు అనుకుందాం. సినిమాల్లో శ్రీదేవి అంటే నీకిష్టం. ఇంకా ఎన్ని రంగాలున్నాయి. క్రికెట్, సంగీతం, పుస్తకాలు- ఇలా ఎన్నో వున్నాయి. ప్రతి రంగంలోనూ గొప్పవాళ్ళుంటారు. వాళ్ళనీ ఇలా శ్రీదేవిలాగా అభిమానించాలి. ఇలా అభిమానించుకుంటూ పోతే మనకి టైమ్ సరిపోతుందా?

సినిమాల్లో కూడా ఇంకా ఎంతోమంది కళాకారులున్నారు. మాధురీ దీక్షిత్, మనీషాకోయిరాలా, అనుపమఖేర్... ఎంతమందిని అభిమానిస్తావ్.

ఇలా వీళ్ళనంతా అభిమానించుకుంటూపోతే చివరికి నీ జీవితం నీకు మిగలదు. నీ హృదయమంతా ఇతరుల ఛాయాచిత్రాలతో నిండిపోతుంది.

నీ గొంతుక ఎప్పుడూ ఇతరుల సక్సెస్ లను చెప్పడానికే పలుకుతుంటుంది. నీ మెదడంతా వాళ్ళ ఆలోచనలతోనే నిండిపోతుంది. చివరికి నీదికాని బతుకును నువ్వు బతకాల్సి వస్తుంది.

అతనిలో అతనికి తెలియకుండా చిన్న కదలిక. జీవితంలో తొలిసారిగా తను చేస్తున్న తప్పు లీలామాత్రంగా మెదడుకు అందింది.

"ఇంటికెళ్ళి ఆలోచించు. నే చెప్పిన విషయంలో తప్పులున్నాయో, ఒప్పులున్నాయో" అంది.

అతను మెల్లగా పైకి లేచాడు. కలలో నడిచిపోతున్నట్లు అడుగులు వేశాడు. ఈరోజుకి ఈ మాత్రం చాలు. అతనిలో మార్పు రావాలంటే ఒక్కరోజు సరిపోదు! ఇలాంటి రోజులు చాలానే కావాలి.వాటికి ఇదినాంది మాత్రమే అనుకుంది.

గంగాధరం బయటికి వెళ్ళాడో లేదో చిట్టి లోపలికి వచ్చాడు. "తెలుసా ఈ దారుణం?" అని అడిగాడు వచ్చీ రావడంతోనే.

"ఏమైందిరా?"

"అనుపమను దామాచారి వేపమండల్తో బాదేస్తున్నాడు పాపం" అన్నాడు.

"అనుపమా? ఎవరామె?"

"ఈ మధ్యనే ఈ ఊరికి వచ్చిన కొత్తకోడలు నర్సమ్మ కొడుకు చంద్రయ్య భార్య"

"ఏమైంది?"

"ఏమో నాకేం తెలుసు? ఆ ఘోరం చూశ్కేక అక్కడ ఒక్క క్షణం నిలువబుద్ధి కాలేదు. వచ్చేశాను.

ఇక ఇంట్లో వుండలేకపోయింది చంద్రరేఖ. పరుగున చంద్రయ్య ఇంటికి చేరుకుంది.

ఆమె వెళ్ళేటప్పటికి ఆ ఇంటి వసారాలో జనం క్రిక్కిరిసి వున్నారు. ఇంట్లోపల జరుగుతున్న తతంగాన్ని అందరూ గుడ్లప్పగించి చూస్తున్నారు.

ఇంటి మధ్య ఎర్రటి ముగ్గువేసి వుంది. అది ఎర్రమట్టితో కాకుండా రక్తంతో వేసినట్టు భయంకరంగా వుంది. దానిచుట్టూ ఎనిమిది దిక్కుల్లో ఎనిమిది నిమ్మకాయలు మెరుస్తున్నాయి.

అప్పుడే కనుగుడ్లను తోడి, ఆ రక్తంతోపాటే అక్కడక్కడా వుంచినట్టు కుంకుమబొట్లు భయానకంగా కనిపిస్తున్నాయి. పసుపు ముద్దలు నిమ్మకాయలతో కలిసిపోయి ఏవి నిమ్మకాయలో, ఏవి పసుపు ముద్దలో తెలియకుండా వున్నాయి.

సాంబ్రాణి పొగ దట్టంగా పైకి లేస్తోంది ముగ్గు మధ్యలో అనుపమను కూర్చోబెట్టాడు దామాచారి. అతని చేతుల్లో వేపమండలు మంచి కొరడాల్లా వున్నాయి. అతనేదో చదువుతూ కర్పూరం వెలిగించాడు. కర్పూరం ఒక్కసారిగా భగ్గుమంది.

మండుతున్న దానిని తీసుకుని దామాచారి ఎదురుగావున్న గోడకేసి కొట్టాడు. అదీ అలా గోడకు అతుక్కుపోయి

మండుతోంది.

దీన్నంతా చూస్తున్న చంద్రయ్యకు ఒక్కసారి వెంట్రుకలు నిక్కబొడుచుకున్నాయి.

"దెయ్యం మహత్యం కాకపోతే కర్పూరం అలా గోడకు అతుక్కుంటుందా" అని మరోమారు మనసులో అనుకుని చేతులు రెండూ పైకెత్తాడు. ఇక చంద్రయ్య తల్లి నర్సమ్మ అయితే కళ్ళు ఆర్పకుండా కోడలువైపు, దామాచారివైపు చూస్తోంది.

దామాచారి ఏవేవో మంత్రాలు ఒక్కోసారి పైకి చదివి, ఇంకొన్ని సార్లు పెదవుల మధ్యనే చదివి చివరికి "నీ పెళ్ళాన్ని పట్టింది మామూలు దయ్యం కాదు. డబ్బు పిశాచి" అన్నాడు.

చంద్రయ్య, నర్సమ్మ ఒక్క క్షణంపాటు ఉలిక్కిపడి వెంటనే తేరుకున్నారు. "నువ్వే మంత్రంవేసో, తంత్రంవేసో ఆ పిల్లను బాగు చేయాలి" అన్నారు రెండు చేతులూ జోడించి

"అయితే వెంటనే ఓ నల్లటి కోడిపెట్టను బలి ఇవ్వాలి. వెళ్ళి పట్టుకురా" అన్నాడు దామాచారి.

"కోడినితిని ఎన్నిరోజులయిందో -ఏమైనా డబ్బులొస్తే మంచికోడిని పట్టుకురా" అని భార్య కోరిన కోరిక గుర్తు వచ్చింది అతనికి.
దాంతో చంద్రయ్య, నర్సమ్మ తలో దిక్కుకు పరుగెత్తారు కోడిని తేవడం కోసం.

వాళ్ళిద్దరూ వెళ్లిపోయాక తిరిగి మంత్రాలు చదవడం ప్రారంభించాడు దామాచారి.

ఎదురుగా కూర్చున్న అనుపమ తలవంచుకుని వుంది. తల స్నానం చేసి, జుట్టును అలా వదిలేయడంవల్ల వెంట్రుకలంతా ముఖాన్ని కప్పేశాయి.

నుదుటున అర్ధరూపాయి సైజులో ఎర్రనికుంకుమబొట్టు సూర్యుడ్ని తెచ్చి అతికించుకున్నట్టుంది దానిపైనున్న తెల్లనివిభూదిపట్టీలు మేఘాల దొంతరల్లా వున్నాయి. మెడలోని వేపాకుదండ గాలికి చేదుతనాన్ని అద్దుతోంది.

అలాంటి అలంకరణలోనూ ఆమె అందంగా వుంది. చామన చాయతో సెక్సీగా వుంది కళ్ళు డ్రీమ్ గా చూస్తున్నట్టు కాకుండా కలలు కంటున్నట్టు వున్నాయి. ముక్కు గాలి పీల్చుకోవడానికి కాకుండా అందం కోసం అతికించినట్టుంది.

పెదవులు లేత ఎరుపులో ముద్దుకోసమే వున్నట్టున్నాయి. ఇక ఆమె గుండెలు ఎలా వున్నాయో తెలియడంలేదు. అయితే ఛాతీ దగ్గర వేపాకుదండ లేచిన ఎత్తునుబట్టి ఆమ గుండెలు సమున్నతంగావున్నట్టు మాత్రం తెలుస్తోంది.

మంత్రాలు చదవడం ఆపాడు దామాచారి.

ఈసారి ఎదురుగా వున్న నిమ్మకాయను కత్తితో కోశాడు. అందులోంచి ఎర్రటి ద్రవం కారుతోంది.

చుట్టూవున్న జనంలో ఎవరో అరిచారు "రక్తం"

అందరూ అలా కళ్లార్పకుండా చూస్తున్నారు.

ముగ్గు మధ్యలో అనుపమకు ముందు ఓ బొమ్మ వుంది. అది గుడ్డలతో చేసిన బొమ్మ.

"ఈ బొమ్మకు ప్రాణం పోస్తున్నాను. అంటే మంత్రగాడి శక్తి అనుపమను పట్టిన దెయ్యాన్ని ఇప్పుడు ఇక్కడికి రప్పిస్తాను. ఆ సైతానుకి, ఈ మంత్రగాడికి యుద్ధం. ఇందులో ఎవరు గెలుస్తారో చూద్దాం" అన్నాడు దామాచారి జనాన్ని ఉద్దేశించి.

దెయ్యం వస్తుందని అతను అనగానే అందరి కళ్ళలోనూ భయం కదలాడింది.

తల్లులైతే తమ చంకన వున్న బిడ్డల్ని మరింత గాఢంగా గుండెలకు హత్తుకున్నారు.

"రేయ్ ఇంటి కెళ్ళండిరా" అని వృద్ధులు చిన్నపిల్లల్ని అదిలించారు. అయితే పిల్లలు మాత్రం ఒక్కడుగు కూడా కదపలేదు.

దామాచారి మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు. పెదవులు మాత్రం కదులుతున్నాయి.

కాసేపు అలా మంత్రాలు జపించాక "దెయ్యం వస్తుందనడానికి గుర్తేమిటి అని మీరు అడగాలనుకుంటున్నారు. కానీ అడగలేకపోతున్నారు నే చెబుతా వినండి. దెయ్యం వచ్చేది మీ కళ్ళకు తెలియదు. ఒక్క మంత్రగాడికి తప్ప దాని ఆచూకి పట్టదు.

అయితే అది వచ్చేప్పుడు గాలి ఆడదు ఉక్కపోస్తుంది. ఇదిగో ఈ బొమ్మ దగ్గరున్న కర్పూరం దానంతట అదే మండుతుంది. దెయ్యం వచ్చింది అనడానికి అదే గుర్తు" అన్నాడు దామాచారు.

అతన్ని అపరదేవుడిలా అక్కడ వున్న అందరూ భయభక్తుల్తో చూస్తున్నారు.

మళ్ళీ అతను కళ్ళు మూసుకున్నాడు. పెదవులు కదులుతున్నాయి. గాలి స్తంభించింది. అందరూ ఊపిరి బిగపట్టారు. సర్రున ఏదో వెలిగింది జనం దృష్టి అటు మరిలింది. కర్పూరం వెలుగుతోంది.

అంటే -దెయ్యం వచ్చిందన్న మాట. అందరూ కళ్ళు ఆర్పడం కూడా మరిచిపోయారు.

దెయ్యం వచ్చేసింది. ఇక మిగిలింది మంత్రగాడికి, దెయ్యానికి జరగబోయే యుద్ధమే.

ఒకవేళ మంత్రాలు పనిచేయకపోతే మంత్రగాడి రక్తాన్ని దెయ్యం తాగేస్తుంది.

అనుపమ తల మెల్లగా ఊగడం ప్రారంభమైంది. విరబోసుకున్న జుట్టు మరింతగా ముఖంపై పడుతోంది.

దామాచారి ఒక్కసారిగా చేతుల్ని విదిల్చాడు.

అతని చేతుల్లోని వేపమండలు ఆమెను తాకాయి. ఆమె ముఖం చీరుకుపోయి, రక్తం పైకిలేచింది. ఆమె తల ఊగడం మరింత ఎక్కువైంది.

దామాచారి చేతులు మళ్ళీ మళ్ళీ కదిలాయి.

ఆమె శరీరం నిండా రక్తపు మరకలు. అయినా ఆమె నొప్పికి అరవడంలేదు. ఆమె ఒంటిమీద ఆమెకే స్పృహలేదు. పైట పూర్తిగా తొలగిపోయింది.

కొందరు యువకులకయితే అక్కడే తమ కళ్ళను పాతేసినట్లు చూస్తున్నారు. ఆరోగ్యంతో, యవ్వనంతో బలంగా కనిపిస్తున్న ఆమె ఎద అంత గందరగోళంలోనూ వాళ్ళను రెచ్చగొడుతోంది.

"మొండి దయ్యేంగా వుంది ఎంత కొడుతున్నా వెళ్ళడంలేదు" జనంలో గుసగుసలు పోతున్నారు.

"ఎందుకు వెళ్ళదు?" దామాచారి ఆ గుసగుసలు కూడా వినపడినట్టు అలా అన్నాడు.

ఈసారి అతని చేతులు మరింత చురుగ్గా కదిలాయి.

వేపమండలు పడినచోట ఆమె శరీరం ఎర్రగా చిట్లుతోంది. అలా కొడుతూనే వున్నాడు దామాచారి.

అంతలో చంద్రయ్య, నర్సమ్మ వచ్చారు.

వారి చేతుల్లో కోడిపెట్టలేదు.

ఏమైంది అన్నట్టు కళ్ళతోనే అడిగాడు దామాచారి.

"నల్లది ఎక్కడ ప్రయత్నించినా దొరకలేదు" భయంగా చెప్పాడు చంద్రయ్య.

"దెయ్యానికి ఏదో సర్ది చెబుతానుగానీ ఏదో ఒక కోడిని పట్టుకునిరా. పుంజైనా ఫర్వాలేదు" అని దామాచారి సాంబ్రాణి మరికొంత వేశాడు అగ్గుల్లో. బుస్సుమని పొగ కమ్ముకుంది అక్కడ.

చంద్రయ్య ,నర్సమ్మ తిరిగి కోడి కోసం ఊర్లోకి పరిగెత్తారు. వాళ్ళు తిరిగొచ్చేవరకు అనుపమను వేపమండల్తో కొడుతూనే వున్నాడు.

మధ్యలో ఒకసారి ఆమె స్పృహతప్పి పడిపోయింది.

"ఇప్పుడు పడిపోయింది చంద్రయ్య భార్యకాదు. ఆమెను పట్టి పీడిస్తున్న దెయ్యం. ఈ దెబ్బతో ఇక తిరిగి చూడదు" అన్నాడు దామాచారి.

దెయ్యంతో పోరాడి గెలిచానన్న విజయగర్వం అతని ముఖంలో కదులుతోంది.

"తీసుకెళ్ళమ్మా నీ కోడల్ని! మరోసారి స్నానం చేయించు. పిశాచాలుగానీ, దెయ్యాలుగానీ మరి దగ్గరకు రావు" నర్సమ్మతో అన్నాడు అతను అదే నవ్వును కంటిన్యూచేస్తూ.

చంద్రయ్య తన చేతుల్లోవున్న కోడిని దామాచారికి ఎంతో కృతజ్ఞతతో అందించాడు.

"శెహభాష్ - కోడి బాగా వుంది" అంటూ అతను దాన్ని తన శిష్యుడికి ఇచ్చాడు.

శిష్యుడికి విషయం అర్ధమైంది.

"ఇప్పుడే వస్తాను" అని లేచి బయటికి పరిగెత్తాడు ఆ శిష్యుడు తన గురువుగారింటికి.

మధ్యాహ్నం ఇంటికి వెళ్ళేటప్పటికి కోడి కూర రెడీగా వుంటుందన్న ఆలోచనతో తృప్తిగా పైకిలేచాడు దామాచారి. దానికి ముందు చేయాల్సిన పని ఒకటుంది.

అందుకే "మరి దక్షిణ ఏది?" అని అడిగాడు దామాచారి చంద్రయ్యను.

అతను బొడ్లోంచి రెండు యాభై రూపాయల నోట్లను అందించాడు.

వాటిని తీసుకుని దామాచారి అవతల ఊర్లోవున్న కల్లు అంగడికి బయల్దేరాడు.

అతను బయటికి వెళ్ళగానే జనం చివర నిలబడ్డ చంద్రరేఖ ఒక్క ఉదుటున అనుపమ దగ్గరికి వెళ్ళింది.

అతను వేపమండల్తో బాదుతుంటే ఆమె ఎంతో బాధపడింది కానీ చేయగలిగిందికూడా ఏమీలేదు. మధ్యలో అడ్డుపడితే పూజాభంగం కలిగిందని. తప్పంతా తనమీదకు నెట్టేసే ప్రమాదముంది. గతంలో చంద్రరేఖకి అలాంటి అనుభవం కూడా వుంది. అందుకే అంతసేపు మెదలకుండా ఊరుకుండిపోయింది.

అనుపమ చేయి పట్టుకుని నాడి చూసింది. అది ఎక్కడో బలహీనంగా కొట్టుకుంటోంది.

"కాసిన్ని నీళ్ళు పట్టుకురా" అంది భయం భయంగా చూస్తున్న చంద్రయ్యతో.

"దెయ్యం -మంత్రం" అక్కడవున్న జనంలోంచి ఎవరోగొణిగారు.

దాంతో ఒక్కసారిగా దుఃఖం, కోపం కట్టలు తెంచుకున్నాయి చంద్రరేఖకి.

"బుద్ధుందా! కోడికోసం,నూర్రూపాయలకోసం వాడు దెయ్యం పేరు చెప్పి చక్కటి అమ్మాయిని చావబాదుతుంటే చూస్తారా? ఛీఛీ - ఇంతటి మూర్ఖత్వం, అజ్ఞానం వుండబట్టే ఎవరికి వారు వారికి తగ్గస్థాయి లలో మంత్రాలు, మహిమలు చూపిస్తున్నారు" అని జనంవైపు అసహ్యంతో చూసి ఆపైన చంద్రయ్యవైపు తిరిగి " నీ భార్యగానీ చచ్చిపోయిందా -నీ మీదా, ఆ దామాచారిగాడిమీదా పోలీస్ రిపోర్టు ఇస్తాను. అర్థమైందా?" అంటూ కళ్ళురుమింది.

దాంతో భయపడిపోయాడు చంద్రయ్య. లేచివెళ్ళి మంచినీళ్ళు తీసుకొచ్చాడు. నీటిని కొద్దిగా తాగించి, మరికొన్ని ముఖంమీద చిలకరించింది.

అనుపమ కొద్దిగా కదిలింది.

కళ్ళువిప్పి చూసింది.

"ఉదయంనుంచి ఏమైనా తిన్నదా?" నర్సమ్మను అడిగింది చంద్రరేఖ.

"లేదు -దామాచారి ఉపవాసం వుండమన్నాడు"

"అందుకే కళ్ళు తిరిగి పడిపోయింది. ముందు తినడానికి ఏమైనా పట్రండి" అని జనాన్ని చూస్తూ "ఇంకా కాలక్షేపం కావాలా? ఉదయం నుంచి ఒక మనిషిని హింసించడం చూస్తున్నారుగా. ఇంకా తృప్తి కలగలేదా" అని అరిచింది.

ఆమె అలా కేకలు పెట్టడంతో జనం ఒక్కొక్కరే బయటికి నడవడం మొదలుపెట్టారు. ఈలోగా నర్సమ్మ ప్లేటులో కొంత అన్నం, పులుపు పోసుకొచ్చింది.

"అనుపమా -అనుపమా" ఆమె ఈ లోకంలోకి వచ్చినట్లు తల ఆడించింది చంద్రరేఖ పిలవగానే.

"ఇదిగో ఈ అన్నం తిను" అని ప్లేటు ముందుకు తోసింది. మెల్లగా ఆమె తింటూ వుంది.

"ఇంతకీ ఏమిటి సమస్య?" చంద్రయ్యను చూస్తూ అడిగింది చంద్రరేఖ.

"రా అత్తా చెబుతాను" అంటూ గదిలోకి తీసుకెళ్ళాడు అతను.

లోపలికెళ్ళాక అతను చెప్పాడు "నాకు పెళ్ళయి నెలే అయింది. ఆ వి,యం నీకూ తెలుసు. మొదట్లో బాగానే వుండేది అనుపమ.

ఆ తర్వాతే మార్పు వచ్చింది. డబ్బు కనబడితేచాలు శివాలెత్తి పోతుంది. కోపం వచ్చేస్తుంది. డబ్బును తీసుకుని అవతలికి విసిరికొడుతుంది.

తొలుత్తైతే నేను బిత్తరపోయాను అప్పట్నుంచీ అదే తంతు. డబ్బు కనిపిస్తే చాలు విసిరిపారేస్తుంది. నేనా పేదవాడ్ని. అలా డబ్బు విసిరికొడుతూంటే ఏం చేయాలి? అప్పటికీ దానికి కనపడకుండా డబ్బు దాచేవాడ్ని . అలా దాచుకున్న డబ్బు
దాదాపు వేయి రూపాయలదాకా అయింది.

నిన్న ఎలా కంటపడిందో తెలియదుగానీ ఆమెకు ఆ డబ్బు కనిపించింది. నోట్లన్నీ చించేసి ఇవతల పారేసింది. అనారోగ్యం అయితే డాక్టర్ దగ్గరికి తీసుకెళ్ళచ్చు కానీ ఇది కాదే. అందుకే దామాచారి దగ్గరికి వెళ్ళాను" అంతా

చెప్పాక బాధతో తలదించుకున్నాడు అతను.

"దానికి ఏమంటాడు దామాచారి?"

"ధనపిశాచి పట్టిందన్నాడు. మొదట్లో ధనపిశాచి ఇలానే ప్రవర్తిస్తుందట. అందుకే మంత్రంవేసి తాయెత్తు కట్టాలన్నాడు. ఈ రోజు చేసిందదే"

"అంటే దెయ్యం పోయిందన్నమాట"

ఆ మాటల్లోని వ్యంగ్యం అతను గుర్తించాడు అందుకే ఏమీ మాట్లాడలేకపోయాడు.

"సరే -నేవస్తాను. దామాచారి మంత్రాలవల్ల నీ భార్య బాగుపడితే అంతే చాలు కానీ బాగవదు. ఎందుకంటే అది దెయ్యమూకాదు, భూతమూ కాదు గనుక. ఆమె కోలుకునేవరకు ఇంకేం చిత్రహింసలు పెట్టకు.. ఏమైనా అయ్యిందా పోలీసు రిపోర్ట్" అని చంద్రరేఖ అక్కణ్ణుంచి లేచి వచ్చేసింది.

వారం గడిచిందిగానీ అనుపమకు బాగవలేదు. డబ్బు కనిపిస్తే చాలు "ఛీఛీ వెదవ డబ్బు" అని విసిరికొడుతుంది.

'కోడికి కోడి పోయె -డబ్బుకు డబ్బూ పోయె -జబ్బు మాత్రం పోదాయె' అని ఆమె భర్త బాధపడిపోయాడు.
చివరికి మిగిలింది చంద్రరేఖే. అందుకే ఓ సాయంకాలం ఆమె దగ్గరికి పరుగెత్తాడు.

అప్పుడే ఆమె స్నానం చేసింది. సబ్బువాసన ఆమె శరీరంలోంచి ఆవిరై గాలికి ఘుమఘుమంటూ సువాసనలు అద్దుతోంది. మంచి చీర కట్టుకుంది. ముఖానికి లైట్ గా పౌడర్ అద్దుకుంది నుదుటున పావలా సైజులో గుండ్రంగా తిలకం దిద్దుకుంది. సాధారణంగా వివాహిత స్త్రీలు సాయంకాలంపూట అంత శుభ్రంగా తయారవరు.

ఎప్పుడూ వుండే మొగుడేకదా అనేది వాళ్ళ ఉద్దేశ్యం కావచ్చు. లేదూ పని ఒత్తిడివల్ల కావచ్చు.

"ఏది ఏమైనా సాయంకాలమయ్యేసరికి వేసవికాలంలో మల్లెపందిరి లాగా సువాసనలతో, అలంకరణతో దద్దరిల్లి పోవాలి ఇంటికి భర్త రాగానే మన అందంచూసి సన్నజాజులదండ సిగలో వేలాడినట్టు అతని పెదవులపై చిరునవ్వు సాగాలి" అని అప్పుడప్పుడూ అంటూ వుంటుంది చంద్రరేఖ.

ఆమెకి భర్త లేకపోయినా ఎప్పుడూ అందంగా, శుచిగా వుంటుంది. "మనకు జీవితం మీద ఎంత మమకారం వుంటుందో మన అలంకరణ తెలియజేస్తుంది" అని అంటూ వుంటుంది.

అయితే చుట్టుపక్కలున్న స్త్రీలు ఆమె చెప్పే మాటల్ని తిరగేస్తుంటారు. "మాకూ మొగుడూ మొద్దులు లేకపోతే అంత అందంగానే వుండే వాళ్ళం" అంటుంటారు -మొగుడు వుండడంవల్లే తామంత దరిద్రంగా కనిపిస్తున్నట్టు.

"ఏమిటి చంద్రయ్యా ఇటొచ్చావ్?" అని అడిగింది చంద్రరేఖ అతన్ని చూస్తూనే.

"ఏం చెప్పమంటావ్?" అని ప్రారంభించి తనకొచ్చిన కష్టం గురించి చెప్పాడు.

"మరి దామాచారి దగ్గర మంత్రాలు వేయించావ్, తాయెత్తులు కట్టించావ్ ఏమైంది?"

"వాడిమాట నా దగ్గర ఎత్తకు. కోడికోసం, డబ్బుకోసం వాడు నాటకాలాడాడు అంతే."

"పొరపాటు తెలుసుకున్నావన్న మాట. కానీ రేపు బాగయ్యాక వేపమండలతో తనను బాధించిన భర్తను అనుపమ ప్రేమిస్తుందా? మగాళ్ళు నువ్వనే ఏమిటి -అందరూ -తాము చెత్తగా ప్రవర్తించి, భార్య అభిమానం పోగొట్టుకున్నాక తమని భార్య ప్రేమించడంలేదని ఏడుస్తుంటారు. మగాడి ఔన్నత్యం చూసే భార్య ప్రేమిస్తుంది. అది తెలుసుకోకుండా భార్య తనపట్ల నిర్దయగా ప్రవర్తిస్తోందని అందరిదగ్గరా చెప్పుకుంటూ వుంటారు" అన్నది చంద్రరేఖ.

"నాకూ బాధగా వుంది" అంటూ తల దించుకున్నాడు చంద్రయ్య.

"ఇంతకీ భార్య ఎప్పటినుంచి ఇలా ప్రవర్తిస్తోంది?" అని అడిగింది అతన్ని ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక.

"పెళ్ళయ్యాక - పదహారు రోజుల పండుగనాడనుకుంటాను. ఇద్దరం కలిసి వాళ్ళ ఊరు వెళ్ళాం. ఇంటికెళ్ళాక చొక్కా తీసి తగిలించాను. అర్ధరాత్రి నాకు సిగరెట్ తాగాలనిపించి అగ్గిపెట్టె జేబులో వుంటే తీసివ్వమన్నాను. అనుపమ జేబు తడుముతూ డబ్బులాగింది. చేతుల్లోకి వచ్చిన డబ్బుతీసి వికారంగా ముఖంపెట్టి "ఛీఛీ" అంటూ అవతలికి గిరవాటేసింది అప్పట్నుంచీ అదే వరస."

"పెళ్ళికి ముందు ఇఁటిదగ్గర అలా చేసేదా?"

"లేదు......మా అత్తా మామగారిని అడిగాను. ఎప్పుడూ ఇలా చేయలేదని వాళ్ళూ ఆశ్చర్యపోయారు"

"అయితే వస్తున్నాను పద" అని బయలుదేరింది చంద్రరేఖ.

సాయంకాలం కొంగుపట్టుకుని నడిచివస్తున్నట్టు రాత్రి కొద్ది కొద్దిగా అలముకుంటోంది.

అక్కడక్కడా వెలుగుతున్న కిరోసిన్ దీపాలు రాత్రి అంచుకు అద్దాల ఎంబ్రాయిడరీ చేసినట్టు మెరుస్తున్నాయి. ఆకాశంలో నక్షత్రాలు తోడులేక చలికి వణుకుతున్నట్టు మిణుకు మిణుకుమంటున్నాయి అప్పుడు పుడుతున్న చంద్రవంక పిడి వూడిపోయిన వెండికొడవలిలా వుంది.

చంద్రరేఖ వెళ్ళేటప్పటికి అనుపమ వంట చేస్తోంది.

ఇద్దరికీ కొద్దిగా పరిచయం.

"రా అక్కా - చాలా రోజులకి మా యింటికొచ్చావ్" ఆహ్వానించింది అనుపమ.

"ఏదీ నువ్వు పిలిస్తేగా రావడానికి!"

- అని సరాసరి వంటగదిలోకే వెళ్ళి కింద చాప పరుచుకుని కూర్చుంది చంద్రరేఖ.

అవీ ఇవీ మాట్లాడుకోవడం మొదలుపెట్టారు.

డబ్బుచూస్తే విసిరికొట్టడం మినహా ఇక ఏ రోగ లక్షణాలూ లేవు ఆమెకి చక్కగా మాట్లాడుతుంది. ఎంచక్కా హుందాగా ప్రవర్తిస్తుంది.

అలాంటి చక్కటిపిల్లకు దెయ్యం పట్టిందని, వేపమండల్తో చావబాదిన దామాచారంటే చంద్రరేఖకి అసహ్యమేసింది. ఎప్పుడయినా సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధిచెప్పాలని అనుకుంది. దామాచారి కొట్టిన దెబ్బలు ఇంకా మానినట్టులేవు అనుపమకి. అక్కడక్కడా నల్లటి గీతలు కనిపిస్తున్నాయి.

మరో అరగంటకి వంట పూర్తయింది.

"నేను సైగచేస్తాను......నువ్వూ, నీ తల్లీ ఎక్కడికయినా వెళ్ళండి. ఇంట్లో వుండకండి. గంట తరువాత తిరిగి రండి" అని ముందే చెప్పి వుంచింది చంద్రరేఖ.

అందుకే వంట పూర్తయి అనుపమకు ఇక పని ఏమీలేదని అనిపించాక ఆమె చంద్రయ్యను చూసి బయటికి వెళ్ళమని కళ్ళతోనే చెప్పింది.

చంద్రయ్య, నరసమ్మ వెళ్ళిపోయారు.

వాళ్ళు అటు వెళ్ళగానే అనుపమతో తిరిగి కబుర్లు ప్రారంభించింది. ఆ కబుర్లలో ఏమీ తెలియలేదు.

తను డబ్బుని చూసి ఎందుకిలా రియాక్ట్ అవుతుందో -అనుపమ చెప్పలేకపోయింది.

ఇక మిగిలింది హిప్నాటైజ్ ఒక్కటే.

అందుకే అనుపమను బల్లమీద పడుకోబెట్టి కణతలమీద వేళ్ళు వుంచి హిప్నటైజ్ చేసింది.

మెల్లగా అనుపమ ట్రాన్స్ లోకి వెళ్ళిపోయింది.

అనుపమను తన గొలుసుకట్టు ప్రశ్నలతో గతంలో తిప్పుతోంది చంద్రరేఖ. పెళ్ళీ తరువాత -పెళ్ళికి ముందు - యవ్వనం - బాల్యం చివరికి తనకు కావాల్సిన సమాచారం దొరికింది.

పదిహేను సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనలు ఇప్పుడు అనుపమ ప్రవర్తనకు కారణం.

ఇన్నేళ్ళ తరువాత తిరిగి ఆ జ్ఞాపకాలు ఆమెను వేధించడం వింతే. కానీ బాల్యంలో బలంగా ముద్రపడిపోయిన విషయాలు కొన్నేళ్ళ తరువాత జీవితం మీద ప్రభావం చూపుతుంటాయి.

అనుపమది అలాంటి కేసే.

తల్లీ తండ్రీ చనిపోవడంతో అయిదేళ్ళప్పుడు ఆమె బాధ్యత స్వీకరించాడు ఆమె మేనమామ గురుమూర్తి. "ఎందుకీ లంపటం? రేపు మనకు పిల్లలు పుడితే వాళ్ళ నోళ్ళుకొట్టి ఈ పిల్లకు పెట్టాలి" అంది ఆయన భార్య తార.

తార పేరుకు తగ్గట్టే అమావాస్య ఆకాశంలో మెరిసిపోయే నక్షత్రంలా వుంటుంది.

లోపల కొన్నివందల నక్షత్రాల్ని పెట్టి శరీరంలో పొట్లంలా కట్టినట్లు ఆమె కాంతిలీనుతుంటుంది.

సెక్సీతనం మెరుపు మెరిసినట్టు ఆమెలో అంతర్లీనంగా కలిసిపోయింది. పెద్దకళ్ళు, పెద్ద ఎద, సన్నటి నడుం - ఇవన్నీ ఆమె ఎసెట్స్. తనలో అందంకంటే సెక్సీతనమే ఎక్కువని తెలిసిన ఆమె ఆ భాగాల్ని మరింత ఎక్స్ పోజ్ చేస్తుంటుంది.

అందుకే ఆమెను చూడగానే ఏ మగాడికయినా నరాల్లో డైనమేట్ పేలినట్టు అదిరిపడతారు.

"అలా అనకు, మా అక్కకూతురు ఆ పిల్ల. తల్లిలేదు - తండ్రీ లేడు మనం తీసుకోకపోతే ఆ పిల్ల వీధులపాలవుతుంది.

నా మాట ఈ ఒక్కటి విను చాలు. -అందులోనూ ఆడపిల్ల, నీకు పనీపాటలో తోడుగా వుంటుంది" అని సర్దిచెప్పాడు ఆయన.

చివరివాక్యం నచ్చింది తారకి.

"అయితే స్కూలూ గీలూ అనకండి. ఇంటిపట్టునే వుంటుంది" కండిషన్ పెట్టింది.

"ప్రయివేటుగా ఏవో నాలుగు ముక్కలు చదువుకుంటుంది"

అలా అనుపమ మేనమామ ఇంట్లో చేరింది.

అప్పుడు ఆయన పిచ్చాటూరులో స్కూల్లో టీచరు, మరుసటి సంవత్సరం ఆయనకి ఆ పక్కనున్న పల్లెటూరుకి ట్రాన్స్ ఫర్ అయింది.

అక్కడే ఆయన జీవితం ఊహించని కుదుపులకి లోనైంది. ఆ ఊర్లో అతనితోపాటు మరో టీచర్ వుండేవాడు, పేరు ప్రసాదరావు.

స్కూల్లో జాయినయిన రోజునుంచి వాళ్ళిద్దరి స్నేహం ప్రారంభమైంది. కొన్ని రోజులకే వాళ్ళిద్దరూ మంచి ఫ్రెండ్స్ అయిపోయారు.

ప్రసాదరావుకి ఒక సమస్య వుంది అప్పుడప్పుడూ దాన్ని గురుమూర్తికి చెప్పి బాధపడేవాడు.

ప్రసాదరావుకి ఆ ఊరు ట్రాన్స్ ఫర్ కాగానే కాపురం వుండడానికి ఓ ఇల్లు చూసుకున్నాడు. ఆ ఇంటికెదురుగానే ఓ కుర్రవాడు వుండేవాడు. ఆ కుర్రవాటి పేరు కమలాకరం. వయసు చిన్నదే అయినా అప్పటికే పెళ్ళి అయిపోవడం, పెళ్ళాన్ని పుట్టింటికి తరిమేయడం జరిగిపోయాయి. అతను ఆ ఊర్లో రౌడీ. చిన్నప్పుడెప్పుడో అతను ఒకతన్ని కత్తితో నరకడంవల్ల ఎవరూ అతని జోలికి వెళ్ళేవాళ్ళుకారు.

అలాంటి వ్యక్తితో ప్రసాదరావు భార్య మమతకు స్నేహం కలిసింది.

"నేనేం తక్కువ చేశాను? దానికి కావాల్సింది క్షణంలో అరేంజ్ చేస్తున్నాను. మరి అలాంటప్పుడు దానికి వాడితో స్నేహం ఏమిటి?" అని గురుమూర్తి దగ్గర ప్రసాదరావు వాపోయేవాడు.

ఆయన భార్యను కంట్రోల్ చేయలేకపోయాడు. ఆయన నెమ్మదస్తుడు. కాస్తంత గొంతు పెంచి మాట్లాడడం కూడా

ఆయనకి ఇష్టం వుండదు.

మమతది ఒక రకమైన మనస్తత్వం. ఆమెకెప్పుడూ గందరగోళంగా వుండాలి. జీవితం కూడా అలాగే వుండాలి. ప్రశాంతంగా బతకడం ఇష్టం వుండదు. మగాడంటే రౌడీగా వుండాలని ఆమె అభిప్రాయం.

మగాళ్ళలాగే ఆడవాళ్ళలోనూ రకరకాల హత్యలు చేయడమే హాబీగా వున్న ఆటోశంకర్ లాంటి వ్యక్తిని కూడా ప్రేమించి, పెళ్ళి చేసుకుని, అతడితోపాటు జీవించే స్త్రీలు వున్నారంటే కారణం ఇదే.

అందుకే మమత కమలాకరంతో స్నేహం ప్రారంభించింది. నెమ్మదిగా, ప్రశాంతంగా వుండే తన భర్తతో గడపడంకన్నా కమలాకరం లాంటి వాడితో చాటు మాటు సరసాలాడ్డం థ్రిల్లింగ్ గా ఫీలయిందామె.

ఈ వ్యవహారం అప్పటికే ఊరంతా తెలిసిపోయింది గురుమూర్తితో తన ఇంట్లో ఏ రోజు ఏం జరిగాయో చెప్పేవాడు ప్రసాదరావు.

ఓ రోజు తెల్లవారుజామున ఊరు ఊరంతా గందరగోళంతోనే నిద్రలేచింది.

కారణం ప్రసాదరావు చనిపోయాడు.

ఈ వార్త విని తట్టుకోలేకపోయాడు గురుమూర్తి. వెంటనే ప్రసాదరావు ఇంటికి పరుగెత్తాడు.

ప్రసాదరావు విషం తీసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని జనం చెప్పుకుంటున్నారు. అది నిజమనిపించలేదు గురుమూర్తికి.

కొంతమంది జనం కూడా గురుమూర్తిలాగానే అది ఆత్మహత్య కాదని, హత్యేనని నమ్మారు.

మొత్తానికి పోలీసుకేసు లేకుండానే ప్రసాదరావు అంత్యక్రియలు జరిగిపోయాయి.

ఈ సంఘటనతో గురుమూర్తిలో చాలా మార్పొలొచ్చాయి. ఎవరి తోనూ మాట్లాడేవాడు కాదు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తుంటాడు. భార్యతో అయినాసరే పదిమార్లు పిలిస్తే తప్ప పలకడం లేదు.

స్కూల్లో అయినా అంతే. ఏదో చెప్పమంటే చెప్పినట్లు పాఠాలు చెప్పేవాడు. ఆ కాసేపు పాఠం చెప్పేసాక ఇక అంతే. పిల్లలు కప్పు ఎగిరిపోయేలా గలాటా చేస్తున్నా ఆయనకి పట్టేదికాదు.

తన స్నేహితుడు మరణించడంవల్ల అలా అయిపోయాడని, త్వరలోనే కోలుకుంటాడని తార భావించింది. కానీ అది నిజం కాదు.

ఆయన ప్రవర్తనకు కారణం వేరే వుంది.

ప్రసాదరావులానే తనూ టీచర్! మమతలాగానే తన భార్య కూడా అందంగా వుంటుంది. కాబట్టి తన తార కూడా వేరే వ్యక్తితో స్నేహం చేసి, తనను చంపేస్తుందని ఆయనలో భయం దూరింది. అదే -ఆ ఆలోచనే విడవకుండా రావడంవల్ల ఆయన మెదడు దెబ్బతింది. మానసిక రోగి అయిపోయాడు.

ఈ కారణం తెలియని తార భర్తను తీసుకుని ఓ వారంరోజుల పాటు పుట్టింటికి వెళ్ళి వచ్చింది ప్లేసు మారిస్తే అయినా ఆయన కుదుట పడతాడని ఆమె నమ్మకం. కానీ గురుమూర్తికి బాగవలేదు.

ఎప్పుడూ ఒంటరిగా వుండేవాడు. ఎప్పుడయినా నోరువిప్పితే ఏదేదో మాట్లాడేవాడు. ఒకదానికి ఇంకొకటి సంబంధం వుండేదికాదు. ఆయన్ని బాగుచేయాలని చాలారోజులు ప్రయత్నించాక ఆ తరువాత పట్టించుకోవడం మానేసింది తార.

గురుమూర్తికి ఎప్పుడయితే మనసు చెదిరిందో అప్పట్నుంచీ భార్య ధ్యాస లేకుండా పోయింది.

ఆమెతో ఒక్క మాట కూడా మాట్లాడక, ఎప్పుడూ మౌనంగా వుండేవాడు, రాత్రుల్లో అయితే ఇంకా ఘోరం. ఆమె హాల్లో వుంటే వరండాలో నిద్రపోయేవాడు వరండాలో వుంటే హాల్లో పడుకునేవాడు.

వయసులో వుండే తారకు ఇది కష్టంగా వుండేది. ఎన్ని రోజులని ఒంటరిగా కాలం గడపడం?

ఆమెకూ నిద్రపట్టడంలేదు. అదిగో అలాంటి సమయంలో ఆ ఊరికి సురేష్ వచ్చాడు.

అతనిది నాయుడుపేట. అతని తండ్రికి బంగారు నగల వ్యాపారం వుంది. కొడుకు ఎదిగొచ్చాక ముత్యాల వ్యాపారం అప్పగించాడు.

పిచ్చాటూరు ప్రాంతం సస్యశ్యామలం ఆన ప్రదేశం. పంటలు బాగా పండుతాయి. రైతుల దగ్గర బాగానే డబ్బు ఆడుతుంది.

అందుకే ముత్యాల వ్యాపారానికి సురేష్, అతని తండ్రి పిచ్చాటూరును ఎన్నుకున్నారు.

సురేష్ పిచ్చాటూరులో చిన్న కొట్టు అద్దెకు తీసుకున్నాడు. ఓ పాత టి వి ఎస్ -ఫిఫ్టీ బండి తీసుకున్నాడు. నెలకోమారు నాయుడుపేటకు వెళ్ళి ముత్యాలు తీసుకొచ్చేవాడు. ముత్యాల ఖరీదును వాయిదాల పద్ధతి మీద తీసుకునేవాడు.

ఇలా ఓ రోజు అతను గురుమూర్తి ఊరికి వచ్చాడు.

గురుమూర్తి పక్కిల్లు సుశీలది. ఆమెది మిడిల్ క్లాసే అయినా జమీందార్లులాగా ప్రవర్తించేది!

తనకున్నన్ని నగలు, చీరలు ఊర్లో ఇంకెవరికీ వుండకూడదనేది ఆమె తాపత్రయం.

వాయిదాల పద్ధతీమీద చీరలుగానీ, నగలుగానీ వస్తే వదలదు. అందుకే సురేష్ ని ఇంట్లోకి పిలిచింది. టివి ఎస్ ఆగగానే చుట్టుపక్కలున్న స్త్రీలంతా గుమిగూడారు తార కూడా వచ్చింది.

"విడిగా ముత్యాలు కావాలన్నా యిస్తాను ఈ ముత్యాలకు మీరు బంగారంగానీ, వెండిగానీ చుట్టుకోవచ్చు. లేదా ముత్యాలు సెలక్టు చేసుకుని నాకిస్తే నేను నాయుడుపేటకు వెళ్ళి బంగారం చుట్టి తెస్తాను. నీటి ఖరీదు మీరు నెలనెలా వాయిదాల్లో ఇచ్చెయ్యాలి" అని తన బ్యాగ్ లోంచి ముత్యాలుతీసి చూపించడం ప్రారంభించాడు సురేష్.

అతడు బాగా మాటకారి. అతని వ్యాపారం అలాంటిది మరి. మాటలు కూడా ముత్యాలనుకుంటే అసలు ముత్యాలు సేల్ కావు.

అందుకే ఫ్రీగా మాట్లాడేవాడు.

మామూలుగా పెళ్ళికాని స్త్రీలతో మాట్లాడడానికి జంకుతారు. కానీ అందుకు విరుద్ధంగా అతను గలగలా మాట్లాడడం గొప్పే మరి.

సుశీల కొన్ని ముత్యాలు సెలక్టు చేసుకుని "మద్రాసులో అయితే మంచి బంగారం దొరుకుతుంది. నేను అక్కడే కట్టించుకుంటాను" అని రెండు పేట్ల చైన్ కు సరిపడా ముత్యాల్ని తీసుకుంది.

వాయిదాల్లో ఇస్తానంటే ఆమె ఏనుగునయినా సరే కొని యింటిముందు కట్టేస్తుంది.

సుశీల తీసుకున్నాక మరో ఇద్దరు చైన్ లకు ఆర్డరిచ్చారు. తారకూ కొనాలని వుందిగానీ భర్త అలాంటి పరిస్థితుల్లో వున్నప్పుడు తనకెందుకులే షోకులు అని విరమించుకుంది అందులోనూ ఈమధ్య  డబ్బుకు వెనులుబాటు వుండడంలేదు.

ఇక ఊరకే చూడడం ఎందుకు అని వెళ్ళబోతుంటే "ఏమండీ" అని అతను పిలవడంతో ఆగింది.

"ఏమీ కొనకుండా వెళ్ళిపోతున్నారే" అని అడిగాడు.

"ఒద్దు" అంది ముక్తసరిగా తార.

"మీలాంటి అందమైనవారు కొనకుంటే ముత్యాలు ఏడుస్తాయి. అసలు ముత్యం ఆలిచిప్పలో పడగానే ఏమనుకుంటుందో తెలుసా? అప్సరసలాంటి అమ్మాయిల ఎదమీద అలా ఠీవిగా కదులుతుండాలని కలలు కంటుంది" అని ఆగాడు.

అంతమందిలో అతను అలా పొగడడం కొత్తగా వుంది తారకి కొత్త వ్యక్తి అందులోనూ యువకుడు అలా మెచ్చుకుంటూ వుంటే ఓ విధమైన గర్వంలాంటిది గుండెల్ని పొంగించింది.

ఆ పొంగు కనపడకుండా పైటను సర్దుకుంది.

ముత్యాలు కొనాలని అనుకుంది. కానీ ధైర్యం చాలలేదు. అందుకే "అప్పుడు వద్దులే. ఈసారి తప్పకుండా తీసుకుంటాను" అంది.

వెంటనే అతను రియాక్టయిపోయాడు.

"మీరలా అనకండి. మీరలా ఎందుకు వెనకడుగు వేస్తున్నారో తెలియడంలేదు. మీరు ముత్యాలు కొనాల్సిందే. మీలాంటి చక్కని వాళ్ళు ముత్యాలు వేసుకుంటే ఊర్లో మిగిలిన స్త్రీలు కూడా కొంటారు.

ముత్యాలవల్లనే మీరింత అందంగా అనిపిస్తారని అనుకుంటారు. కానీ నిజానికి మీవల్లే ముత్యాలకు అంత అందం వచ్చిందని తెలుసుకోరు.

దాంతో నాసేల్స్ పెరుగుతాయి. ముందు మీరిలారండి -ముత్యాలు సెలక్ట్ చేసుకుందురుగానీ" అంటూ ముత్యాలున్న బ్యాగ్ ను తెరిచి కొన్ని ముత్యాలను ఆమె ముందు పరిచాడు.

"డబ్బు కట్టడం ఇబ్బందేమో" అంది సుశీల. ఆమెను అతను పొగడడం ఆమెకి కష్టంగా వుంది. ఏదో విధంగా ఆమెను అవమానించాలనే ఆట్లాగంది.

"డబ్బుది ఏంవుందిలెండి మీరు ఎప్పుడిస్తే అప్పుడు తీసుకుంటాను" అన్నాడు నిజానికి అతను వ్యాపారంకంటే హృదయపరంగానే ఆమె అందాన్ని చూసి ఎగ్జయిట్ మెంట్ కు గురవుతున్నాడు.

ఇక తప్పలేదు తారకి. తనను అంత ఇదిగా పొగడడం -అందులోనూ సాటి స్త్రీలముందు తనని గొప్ప చేయడం - అందంగా వున్నావని పదే పదే అనడం ఎంతో మత్తునిస్తోంది.

ఎప్పుడూ ఏదో లోకంలో వుంటూ పరధ్యానంగా గడుపుతూ భార్యను కూడా పట్టించుకోలేని భర్తతో కాపురం చేస్తున్న ఆమెకు చాలా రోజుల తరువాత బతికున్నానన్న ఫీలింగ్ కలిగింది.

ఈ అనుభూతికి కారణమైన సురేష్ ను ఆమె కళ్ళనిండా చూసింది. అతను మరింత అందంగా, రొమాంటిక్ గా కనిపించాడు. ఆమె చాలా రోజుల తరువాత మగవాడి ముందు సిగ్గుపడింది.

ఆ సిగ్గు అడుగులకు అడ్డు వస్తున్నట్లు మెల్లగా అతని ముందుకు నడిచింది.

అతను రకరకాల ముత్యాలను ఆమె ముందు పరిచాడు. అవి కేవలం ముత్యాలుగా కాకుండా తన అందానికి మెచ్చిన అతను ఇచ్చే కానుకల్లాగా అనిపించాయి.

ఆమె ఓ రకాన్ని సెలక్ట్ చేసుకుంది.

"ఓహ్ బ్రహ్మాండం. మీ అందానికి తగ్గదే మీ టేస్ట్ కూడా, మంచి ముత్యాలను ఎంచుకున్నారు" అన్నాడు.

ఆ కాంప్లిమెంటును ఎన్నిసార్లు విన్నా బోరుకొట్టడంలేదు ఆమెకి. పైపెచ్చు అది విన్న ప్రతిసారీ ఆనందం రెట్టింపవుతూ వుంది.

"మరి బంగారం మీరే చుట్టుకుంటారా?" అన్నాడు.

"లేదు -నువ్వే చుట్టివ్వు. ఎంతయితే అంత ఇచ్చేస్తాను" అంది. తనకంటే చాలా చిన్నవాడిగా కనిపిస్తున్న అతన్ని ఏకవచనంతోనే పిలిచింది.

"ఓకే -మంచి బంగారంతో రెండు పేటల చైను చేసుకువస్తాను" అన్నాడు సురేష్.

"డబ్బు చెల్లించాల్సింది వాయిదాల్లోనేకదా" ఆమెకి ఇంకానమ్మకం చిక్కలేదు.

"డబ్బు గురించి ఇబ్బంది పడకండి. మీరు ఎప్పుడిస్తే అప్పుడు తీసుకుంటాను" అన్నాడు.

"ఏమయ్యా సురేషూ....నీ కన్ను తారమీద పడ్డట్టుంది. కన్నేశావా" అంది సుశీల నవ్వుతూ.

"కాకా పడుతున్నానని అనుకోకండి...... అందమైన స్త్రీ మెడలో నా ముత్యాలు వేలాడుతుండటం నాకు కూడా గర్వకారణం కాదూ" అని తారవైపు క్రీగంటితో చూశాడు. ఆమెకి అతన్ని చూడాలని వున్నా సిగ్గు తెర అడ్డం నిలబడిపోయింది.

"మరో వారం రోజుల తరువాత మీ చైన్ మీ చేతుల్లో వుంటుంది" అని సర్దుకున్నాడు.

అందరూ తమ ఇళ్ళకు బయల్దేరారు.

తార చాలా ఏళ్ళ తరువాత భూమ్ీద కాకుండా మేఘాలమీద నడుస్తున్నట్టు అడుగులేస్తోంది.

అతను బయటికి వచ్చి టివీఎస్ స్టార్టు చేశాడు.

తిరిగి చూడాలని వున్నా నిగ్రహించుకుంది.

టీవీఎస్ శబ్దం ఎక్కువై తన పక్కకు వచ్చి ఆగినట్టు అనిపించడంతో తల తిప్పి చూసింది.

నవ్వుతూ అతను.

ఏమిటన్నట్టు క్షణంపాటు ఆగింది.

"అంతమందిలో చెప్పలేకపోయాను. మిమ్మల్ని వదిలిపోవాలనిపించడంలేదు. నేను మనిషిగా కాకుండా ముత్యాలై పుట్టివుంటే -ఎంచక్కా ఎప్పుడూ మీ గుండెలమీద అలా ఊగుతూ వుండే అదృష్టం దక్కేది" అన్నాడు.

ఆమెకి ఏం చెప్పాలో పాలుపోలేదు.

అథను టీవీఎస్ ని రైజ్ చేశాడు. అది ముందుకు దూసుకెళ్ళింది.

సురేష్ వెళ్ళిపోయినా అతను వెళుతూ అన్న మాటలు పదేపదే గుర్తొస్తున్నాయి తారకి. గత కొన్ని నెలలుగా భర్తవున్నా ఆమెను చుట్టుకుంటున్న ఏకాంతం ఇప్పుడిప్పుడే సురేష్ తలపులతో కరగడం ప్రారంభించింది. ఏదో కొత్త

ఉత్సాహం ప్రవేశించింది.

ఏ మనిషికయినా తను బతికున్నానన్న ఫీలింగ్ వుండాలి. ఎప్పుడూ ఒంటరిగా తనలో తాను ఏదేదో మాట్లాడుకుంటూన్న భర్తతో ఏ స్త్రీ మాత్రం అలాంటి భావనను పొందగలుగుతుంది?

గురుమూర్తి పరిస్థితి మరింత దిగజారింది ఈ మధ్య. తన బార్య కూడా ఎవరితోనన్నా స్నేహం కట్టి ప్రసాదరావులాగా తనను చంపేస్తుందన్న భయం ఆయనను పిచ్చివాడ్ని చేసింది.

ఈ పరిస్థితుల్లో తనను ఓ యువకుడు పొగడడం తారకి తిరిగి జీవితాన్ని ఇచ్చింది. ఏదో గర్వంలాంటి ఫీలింగ్ ఆమెను ఉత్తేజ పరుస్తోంది.

అతన్ని చూడాలన్న ఆరాటం ఎక్కువైంది.

వీధిలో స్కూటర్ శబ్దం వినిపించినా అతను వస్తున్నాడేమోనన్న ఆతృతతో వీధి వరండాలోకి వచ్చి చూసేది. వచ్చింది అతను కాకపోయే సరికి నిరాశ మనిషినంతా కుంగదీసేది.

ఇలా వారం రోజులు గడిచాయి.

ఓ రోజు మధ్యాహ్నం భోజనాలై పోయాక తార కాసేపు విశ్రాంతి తీసుకుందామని పడుకుంది.

అనుపమ ఎక్కడో తన ఈడు పిల్లలతో ఆడుకోవడానికి బయటికి వెళ్ళింది. అదిగో అప్పుడు స్కూటర్ శబ్దం వినబడింది తారకి.

మగత ఆ శబ్దానికి పారిపోయినట్లు ఆమె లేచింది అయితే బయటికి వెళ్ళి చూడడానికి శరీరం ఒప్పుకోవడంలేదు. సోమరిగా శరీరం తిరిగి పడుకోమంటోంది. స్కూటర్ తన ఇంటిముందే ఆగినట్టనిపించింది. ఈసారి శరీరం కూడా ఉత్సాహాన్ని పీల్చుకుంది.

ఒక్క ఉదుటున లేచి బయటికి వచ్చింది.

అతను తన టీవీఎస్ ఫిఫ్టీని ఆపి స్టాండ్ వేస్తున్నాడు. ఆమెను చూడగానే "హలో ! బావున్నారా?" అంటూ పలకరించాడు. బావున్నానంటూ తల వూపింది.

అతను తన మోపెడ్ ను లాక్ చేసి క్యాష్ బ్యాగ్ తీసుకుని లోపలికి వచ్చాడు. ఆమె అతన్ని హాల్లోకి ఆహ్వానించి

అక్కడున్న కుర్చీని చూపించింది.

అతను అందులో కూర్చోని "నిజానికి ఇన్ని రోజులు మిమ్మల్ని చూడకుండా వుండడం మహా ఇబ్బంది అయిపోయింది. కాని మీ ముత్ ాయల చైన్ పూర్తికానిదే మీకు కనిపించకూడదని నిర్ణయించుకున్నాను" అన్నాడు ఈ మాటలు మాట్లాడుతున్నప్పుడు అతను తన మాటల్ని నవ్వుకు గుదిగుచ్చినట్టు అలా నవ్వుతూనే వున్నాడు.

తనకు చైన్ వచ్చిందనో లేక అతని మాటలో ఏది తనని ఇంత పరవశానికి గురిచేస్తోందో ఆమెకి అర్థంకాలేదు. అతని మటాలకు శరీరమంతా చెవులై పోయినట్టు ఆమెకి అనిపించడం మాత్రం నిజం.

తనలోని ఈ సంచలనమంతా అతను గుర్తించడం ఇష్టంలేక. "ఉండు....కాఫీ పట్టుకొస్తాను" అని వంట గదిలోకి పారిపోయింది.

అతను ఎదురుగా లేకపోయినా శరీరమంతా ఏదో మత్తులో మూలుగుతూనే వుంది. మనసైతే ఊహల రెక్కల్ని తగిలించుకుని ఎక్కడెక్కడో తిరుగుతోంది. తన ఎద పొంగడం అతను గమనిస్తాడేమోనని పైటంతా పూర్తిగా కప్పుకుని వచ్చింది.

అతను కాఫీ తీసుకుంటూ "థాంక్స్" అన్నాడు

"కాఫీ బావుందా?" అంది అతను ఓ సిప్ చేశాక.

"మీరెంత అందంగా వున్నారో అంత బాగా వుంది కాఫీ....." అన్నాడు సురేష్.

ఆమె ముఖంలోకి సిగ్గు ఎగబాకి ఎర్రగా మెరిసి ఆ తర్వాత మాయమైంది. అతను కాఫీ తాగాక ఎర్రటి పొట్లాన్ని ఒకదాన్ని బ్యాగ్ లోనుంచి తీశాడు.

ఆ ఎర్రటి కాగితంలో ముత్యాలదండ మందారం పూలమధ్య మల్లెమొగ్గల నరంలా కన్పించింది.

"ఇదుగోండి" అంటూ ఆమె చేతికి అందించాడు.

నిజంగానే చాలా బావుంది దండ. బంగారం కూడా మంచిదే వాడాడు. అందుకే బంగారపు దారానికి ముత్యాల్ని గుదిగుచ్చినట్లు వుంది. మబ్బులమధ్య సాగిన మెరుపులా అనిపించిందామెకి.

"ఇదిగోండి! ఈ దండకు మీరు వేసుకోవడం మూలాన ఎంత అందమొచ్చిందో చూస్తాను" అన్నాడు.

కానీ అతను అలా ఆడడంతో దాన్ని అక్కడే వేసుకోవడానికి సిగ్గు అడ్డమొచ్చింది. అయినా ఇక తప్పదనిపించింది అటు తిరిగి దండ వేసుకుని ఇటు తిరిగింది.

"నేను ఇప్పటికి కొన్ని వేల ముత్యాలు అమ్మివుంటాను. అన్నిట్లోకి ఈ ముత్యాలే ఎంతో పుణ్యం చేసుకున్నాయని అన్పిస్తోంది. మీ అంత అందగత్తెకి ఇంతవరకు నేను ముత్యాలు అమ్మలేదు"

అతను నిజంగా అంటున్నాడా అన్న అనుమానం కలిగింది. అందుకే అతన్ని నిశితంగా చూసింది.

అతను గుండెల్లోంచి మాట్లాడుతున్నాడని అతని ముఖమే చెబుతోంది.

"ఊరికే పొగిడేస్తున్నావ్" అంది కాసేపయ్యాక.

"మీ మీద ఒట్టు. ఈ పొగడ్తలన్నీ మీ అందం ముందు దిగదుడుపే" అన్నాడు.

ఆమె ఇక ఏమీ మాట్లాడలేకపోయింది.

పరవశంలాంటిది శరీరమంతా పాకుతోంది.

అతన్నిమరికొంత సేపు చూడాలంటే అలా వూరకే వుంటే కుదర్దు ఏదో ఒకటి మాట్లాడాలి.

"ఇంతకీ ఎంతయిందేమిటి?" అనడిగింది.

"మీ ఇష్టం వచ్చినంత ఇవ్వండి. నాకయితే మీరు ఒప్పుకుంటే బహుమతిగా ఇచ్చెయ్యాలనుంది"

"ఒద్దొద్దు. వ్యాపారస్తుడివి. నావల్ల ఎందుకు నష్టపోతావ్?" అంది తార.

అతనికి ఆమెతో మాట్లాడాలని వుందిగానీ మరింత సేపు వుంటే బావుండదని లేచాడు.

అతనేదో చెప్పబోయేంతలో అనుపమ వచ్చింది తన యింటిలో ఎవరో కొత్త వ్యక్తి వుండడంతో బెరుకుగా తార వెనక్కు వెళ్ళి నిలుచుంది.

అతను తిరిగి ఏదో చెప్పబోయాడు.

అది గమనించి తార 'ఇక ఇప్పుడేం చెప్పద్దు. చిన్న పిల్ల వింటుంది' అన్నట్లు సైగచేసింది.

అలా తమ మధ్య ఓ రహస్యం వున్నట్టు ఆమె సైగ చేయడంతో ఆమె తనపట్ల ఎంతో కొంత యిష్టాన్ని పెంచుకుందని అర్థమయింది అతనికి.

ఆ వూహే అతన్ని వూపేసింది దాన్నంతా గుండెల్లోనే అణుచుకుంటూ "మరి వస్తానండి వచ్చేవారం మళ్ళీ కనబడతాను. ఈ వూళ్ళో మొదటివాయిదా డబ్బు వసూలు చెయ్యాలి" అని బయల్దేరాడతను.

అతను బయటికొచ్చి మోపెడ్ ను స్టార్ట్ చేసేంతవరకూ వుండిపోయింది.

అనుపమ గనుక అక్కడ లేకుంటే వాళ్ళిద్దరూ అలా విడిపోయి వుండరు. ఆ సన్నివేశం ఇంత చప్పగా వుండేది కాదని ఇద్దరికీ తెలుసు. కానీ తనమధ్య ఏర్పడిన అభిమానం చిన్నపిల్ల ఐనాసరే అనుపమ కనిపెట్టకూడదని వాళ్ళిద్దరూ అనుకున్నారు. అందువలనే ఇద్దరిలోనూ డిస్సప్పాయింట్ మెంట్ లేదు.

ఇదంతా ఒకరికొకరు కళ్ళతోనే చెప్పుకున్నారు.

అతను వెళ్ళిపోయాక ఆమె గబగబా అద్దం ముందుకెళ్ళి నిలబడింది. విచిత్రమేమిటంటే ఆమెకి ముత్యాలదండకన్నా సురేష్ అద్దంలో కన్పించాడు.

అతను తనను పొగడుతున్నట్టు అతని పెదవులు కదుల్తున్నాయి. ఆమెకి ఒక్కసారిగా గుండెల్లోంచి ఆనందం ముఖంలోకి చిమ్మింది.

తన అత్త అలా అద్దంలో చూసుకుంటూ నవ్వుకోవడం మొదటిసారి చూసిన చిన్నపిల్ల అనుపమకు ఏమీ అర్దంకాలేదు. మామయ్యకులాగే అత్తమ్మకూ పిచ్చి పట్టిందేమోనన్న అనుమానం ఆ చిన్నారిలో ఓ రకమైన భయం కలుగజేసింది.

అందుకే అంతవరకు అత్తమ్మ చీరకొంగు పట్టుకున్న ఆ పిల్ల రక్కున చేతుల్ని వదిలేసింది.

ఇదంతా గమనించని తార ముత్యాలదండను చూసుకుంటూ ఆ అద్దంముందే గడిపింది.

ఇక అప్పట్నుంచీ ఆమెకి సురేష్ ధ్యాసతప్ప మరో ఆలోచన లేకుండాపోయింది. అంతకుముందు తన భర్త అలా అయిపోయాడన్న దిగులుతప్ప మరేమీ వుండేదికాదు. ఇప్పుడు ఆ దిగులు పోవడంతో పాటు కొత్త ఆనందం గుండెల్లో

ప్రవేశించింది.

నిద్రలేచింది మొదలు అతనే గుర్తువచ్చేవాడు. మెడలో ముత్యాలదండ కదిలినప్పుడల్లా అతని వూహలే మెదిలేవి. చిలిపిగా అతను తన గుండెలమీద వేళ్ళతో రాస్తున్నట్టు ఉలిక్కిపడేది. తన ఆలోచనలకు తనే నవ్వుకునేది. అతను ఎప్పుడొస్తాడా అన్న ఆత్రుత మొదలయింది. ఆమెకు క్షణాలు యుగాల్లాగా గడవడం అంటే ఏమిటో అర్ధమయ్యింది మొదటిసారిగా.

అన్నం వండుతూ గిన్నె కాలినపుడు అతను వెన్నలాగా చల్లగా గుర్తువచ్చేవాడు. ఇల్లు వూడుస్తూ ఏమరుపాటుతో తల గోడకు కొట్టుకున్నపుడు అతను హాయిగా గుర్తువచ్చేవాడు. చీరకు ఎంబ్రాయిడరీ చేస్తూ సూది వేలికి గుచ్చుకుని, రక్తం కారుతున్నప్పుడు అతను తనను నవ్వించడానికి ఒళ్ళంతా కితకితలు పెట్టినట్టు తోచేది. బోర్గా ఏమీ తోచనపుడు అతను గుర్తువచ్చి జాతర మధ్యన తను వున్నానన్న ఫీలింగ్ కదిలి బోర్ పటాపంచలయ్యేది. ఇంతటి సంచలనానికి గురౌతున్న తార అతనికోసం ఎదురుచూస్తున్నదంటే ఆశ్చర్యపడనక్కరలేదు.

వారం రోజుల తర్వాత అతను వచ్చాడు.

వచ్చీ రావడంతో తార ఇంటికి వెళ్ళాడు. సడన్ గా అతన్ని చూసేటప్పటికి అతన్ని ఎలా ఆహ్వానించాలో, ఎలా రిసీవ్ చేసుకోవాలో తెలీక గిలగిల్లాడిపోయింది. అతను ఏం అడుగుతున్నా తలను వూగిస్తుందే తప్ప మాటలు రావటంలేదు.

"సాయంకాలం వరకు పనుంది ఇక్కడ. మధ్యాహ్నం భోజనానికి వస్తాను మీకేం అభ్యంతరం లేదుగదా! నేను ఇక్కడికి వచ్చినప్పుడల్లా భోజనం పెట్టండి. భోజనానికి పదిరూపాయల చొప్పున ఇచ్చేస్తాను" అన్నాడు సురేష్ కుర్చీలోంచి లేస్తూ.

దీనికామె సమాధానం చెప్పలేకపోయింది.

అలానే అన్నట్లు తలూపింది.

అతను వెళ్ళిపోయాడు.

అతని ముందర తను ఎందుకు మాట్లాడలేకపోయిందో ఎంత ఆలోచించినా కారణం తెలియడంలేదు. ఈసారి అలా జరగకూడదని అతను వున్నట్టే వూహించుకుని మాట్లాడటం ప్రాక్టీసు చేసింది.

ఆ తర్వాత మునక్కాయ సాంబారు, కోడిగ్రుడ్డు తాళింపు, రసం, పెరుగు సిద్దం చేసింది.

గురుమూర్తి మధ్యాహ్నం వచ్చి భోజనంచేసి తిరిగి స్కూలుకెళ్ళి పోయాడు.

ఆయన వెళ్ళిన మరో అరగంటకి సురేష్ వచ్చాడు.

"ఏమిటింత ఆలస్యం? వేడిగా తినుంటే బావుండేదికదా" అంటూ బాత్రూమ్ చూపించింది.

అతను ముఖం కడుక్కుని వచ్చాడు.

వడ్డన ప్రారంభించింది. అతను ఆమె వండిన ప్రతిదాన్నీ మెచ్చుకుంటూ తింటున్నాడు.

చివరికి వచ్చాడు. ఇక మిగిలింది మజ్జిగ అన్నమే.

ఆమె అన్నం వడ్డిస్తుంటే చాలన్నట్టు చేయి అడ్డం పెట్టాడు. ఆమె ఒప్పుకోలేదు, మరింత వడ్డిస్తోంది.

అన్నం మరీ ఎక్కువైపోయింది. అందుకే అతను ఆ కంగారులో ఆమె చేయి పట్టుకుని ఆపాడు.

మంత్రించినట్టు ఠక్కున ఆగిపోయింది.

అతని చేతిపట్టులో ఆమె చేయి.

రక్తం పరుగులు పెట్టడం ప్రారంభమైంది. శరీరమంతా మధురంగా మూలిగింది.

చలికాలంలో చల్లటి నీల్ళు పైనపడ్డప్పుడు పులకరించినట్టు చిన్న జర్క్ ఇచ్చింది.

ఈ సమయంలో తన చేయిని లాక్కోవాలన్న ధ్యాస కూడా రాలేదు. అలాగే వుండిపోయింది.

ముందు తేరుకున్నది అతనే.

చేయి వదిలిపెట్టాడు.

మజ్జిగన్నం తినాలనిపించలేదు మనసంతా ఆమెను కౌగిలించుకోవాలని తొందరపెడుతోంది.

అతను లేచాడు.

బాత్రూమ్ లో చేతులు కడుక్కున్నాడు.

ఆమె టవల్ తో సిద్ధంగా వుంది.

అతను టవల్ తీసుకోవాలనుకున్నాడు. కానీ టవల్ ని విప్పదీసి పట్టుకోవడంవల్ల ఆమె చేతులు ఎక్కడున్నాయో తెలియడంలేదు.

ఈసారయినా జాగ్రత్తగా వుండాలని ఆమె చేతులు వుండవనుకున్న చోట పట్టుకున్నాడు.

ఏదయితే చేయకూడదో అదే చేశాడు.

ఆమె రెండు చేతుల్నీ పట్టుకున్నాడు. తమ చేతుల మధ్యనున్న టవల్ ను అతను జరిపాడో లేక ఆమె తొలగించిందోగానీ టవల్ కిందపడి పోయింది. ఇప్పుడు ఒకరి చేతుల్లో మరొకరి చేతులు.

ఒకరి ఒంట్లోంచి మరొకరికి విద్యుత్ ప్రవహిస్తున్నట్టుంది. అతని కైతే రక్తం స్థానే మత్తులాంటిది ఏదో ఒళ్ళంతా పాకుతోంది. శరీరమంతా నరాలమయం అన్నట్టు స్టిఫ్ గా తయారవుతోంది. కండరాలన్నీ అదో తిమ్మిరితో మూలుగుతున్నాయి.

ఆమె ఎప్పుడయితే అతను తన చేతుల్ని పట్టుకున్నాడో వెంటనే కళ్ళు మూసుకుంది, కళ్ళు తెరిస్తే ఆ అద్భుతమంతా మాయమైపోతుందేమోనన్నట్టు కనురెప్పల్ని మరింత గట్టిగా మూసింది.

ఎప్పుడో అలవాటైన సుఖానికి ఒళ్ళంతా విచ్చుకుంటోంది. ఎదమరింత పొంగి పైటను చీల్చుకొస్తున్న భావన. బ్రా పిగిలిపోతుందేమో నన్న అనుమానం. చీరకుచ్చిళ్ళు పైకి ఎగబాకుతున్నట్టు ఫీలింగ్. నడుంమరో శరీరానికి అంటుకుపోవాలన్న తొందరతో మరింత సన్నబడింది.

ఆమె అలా కళ్ళు మూసుకునే తన శరీరాన్ని మరింత ముందుకు తోసింది.

ఇప్పుడామె ఎద అతనిలో దిగబడిపోతోంది.

ఆ స్పర్శకు అతని నరాలు చిట్లుతున్న చప్పుడు. గుండెరక్తంతో కాకుండా అనుభూతితో కొట్టుకుంటున్నట్లు అలజడి. పరువంతో, కోరికతో ఎగిసిపడుతున్న ఏదో ఆమె ఎదను అతని చేతులు అడ్డుకుంటున్నాయి. అలానే ఆమెమీదకు

ఏదో ఆమె ఎదను అతని చేతులు అడ్డుకుంటున్నాయి. అలానే ఆమెమీదకు వాలి పెదవుల్ని పెదవులతో అందుకున్నాడు.

అమృతం తాగుతున్న భావన అతన్ని మరింత ముందుకుతోసింది. ఈసారి అతని పెదవులు మరింత ముందుకు వెళ్ళి ఆమె నోటిని మూశాయి.

ఆమె అతని పెదవుల్లోంచి ఒలుకుతున్న పంచామృతాన్ని తనివితీరా జుర్రుకోవాలన్నట్టు నోటిని తెరిచింది. అతని పెదవులు అందులో తగులుకుపోయి, పెదవుల్లోని తడి గుండెకు తెలుస్తోంది.

అతను అక్కడినుంచి తప్పించుకుని తలను ఆమె వక్షస్థలంపై ఆన్చాడు. వయసుతో, తమకంతో పొంగిన ఆమె ఎద గట్టితనం మృదుత్వం సంగమంలా తోస్తోంది. అతను ఇంకాస్త కిందకు దిగుతుంటే సిగ్గు అందుకు ఒప్పుకోక అతన్ని పైకిలేపి, అతనికి నిరాశ కలగకూడదన్నట్లు పెదవుల్ని పెదవులకు ఆన్చింది.

అతను అంతటితో సరిపెట్టుకోక జాకెట్టు పైభాగాన, కంఠానికి దిగువున ఇసుక మైదానంలా పరుచుకున్న ఆమె శరీరంమీద పంటితో నొక్కాడు చురుక్కుమన్న బాధ శరీరపు పులకింతలో ఆమెకు తెలియకుండా పోయింది.

అతను మరింత ఫోర్స్ తో దొరికినచోటల్లా పంటితో నొక్కుతున్నాడు . తన ఆవేశాన్నంతా అలా ఆమె ఒంటిమీద రాస్తున్నట్టు కొరికిన చోట్ల పళ్ళు గుర్తులు పడుతున్నాయి.

అతను సున్నితహృదయుడేగానీ పడకలో చాలా ఫోర్స్ గా ప్రవర్తించేవాడిలాగా వున్నాడని అర్ధమైంది తారకి. అతను ఆవేశంతో మరింత నొక్కుతుంటే ఆమె దానిని ఎంజాయ్ చేస్తోంది. తనను చూసి ఓ వ్యక్తి ఆపుకోలేని తమకంతో ప్రవర్తించడం ఒక విధమైన గర్వంలాంటిది కలగజేస్తోంది ఆమెలో.

అతను అచ్ఛాదనలేని ప్రదేశాల్లో నఖక్షతాలతో తన కోరిక గాఢత్వాన్ని తెలియజేస్తున్నాడు.

పగడం పలకంమీద ముత్యాల్ని పరిచినట్టు పళ్ళగాట్లు, నఖక్షతాలు కనిపిస్తున్నాయి.

ఆమె ఒంటిరంగు మరింత ఎరుపుకి తిరిగింది.

ఇక అతను అంతటితో ఆగలేక వున్న బంధాల్నితొలగించే ప్రయత్నంలో పడ్డాడు.

కానీ వీలుపడలేదు.

పొంగిన ఆమె ఎదను జాకెట్టు మరింత గట్టిగా పట్టుకుంటోంది. సిగ్గు తనలో కలిసిపోయినట్టు బ్రా కూడా బిగుసుకుంది.

"ముత్యాలమ్మడం అంత ఈజీకాదు" అంది అతన్ని ఉద్దేశించి.

ఆమె ఆ మాట ఎందుకు ఆనిందో అర్థమై మరింత పట్టుదలతో కృషి చేస్తున్నాడు.

కానీ ఒక్కటీ ఊడిరావడంలేదు.

ఇక అతన్ని ఇబ్బందిపెట్టడం ఇష్టంలేక గుండెల్నిండా ఒకసారి గాలి పీల్చుకుంది. ఇప్పుడు కాస్తంత వెసులుబాటు రావడంతో మొదటి బంధం ఊడింది.

అతను దానికే సంబరపడిపోయాడు.

అతను మరొకదాని పని పట్టడానికి పూనుకున్నప్పుడు తలుపు దగ్గర ఏదో చప్పుడయింది.

ఠక్కున ఆమె అతనినుంచి విడిపడి నిల్చుంది.

తలుపు తోసుకుని లోపలికి పరుగెత్తింది అనుపమ.

ఇద్దరూ షాకై నిలుచుండిపోయారు.

"ఏమిటే ఇప్పుడొచ్చావ్?" గద్దించినట్లడిగింది తార.

అలాంటి సమయంలో ఆ పిల్ల రావడం మహా ఇబ్బందిగా వుంది ఆమెకి.

కానీ ఆ పిల్ల అలా రావడంవల్ల ఒక విధంగా మంచిదైందని సంతోషించింది. తలుపు వేయకపోవడంవల్ల ఆ పిల్ల రాగలిగింది. ఆ పిల్ల బదులు ఇంకెవరయినా వచ్చుంటే ఏమిటి గతి? తలుపు వేయలేదన్న పొరపాటు అలా తెలిసొచ్చింది.

"అత్తమ్మా! సుధ నన్ను ఆటలోనికి రానివ్వడంలేదే" ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పింది అనుపమ.

మధ్యాహ్నం భోజనాలయ్యాక చుట్టుపక్కలున్న అమ్మాయిలంతా కలిసి చింతచెట్టు దగ్గర తొక్కుడుబిళ్ళ ఆట

ఆడుకుంటూ వుంటారు.

అందుకే అనుపమ వస్తుందని తారకు తట్టలేదు.

"వెళ్ళి ఆడుకో" బుజ్జగిస్తూ చెప్పింది తార.

"నేను వెళ్ళను. సుధ కొడుతుంది" అనుపమ అక్కడినుండి వెళ్లేట్టులేదు.

ఇది మహా ఇబ్బందిగా వుంది తారకీ, సురేష్ కీ.

మరి ఆ అమ్మాయికి ఏం చెప్పి ఎలా వదుల్చుకోవాలో తెలియడం లేదు.

"సరే ఇదిగో ఈ రూపాయి తీసుకుని ఏదయినా కొనుక్కుని తిను" అంటూ అతను జేబులోంచి రూపాయి కాయిన్ తీసిచ్చాడు.

ఆ పిల్లను వదుల్చుకోవడానికి అదే సరయిన ఉపాయమని ఆ సమయంలో అతనికి అనిపించింది.

తినుబండారాలు కొనుక్కోమని అన్నారు గనుక సుధతో అంతకు ముందు పడిన గలాటా అంతా మరిచిపోయి అనుపమ రూపాయిని తీసుకుంది.

"ఊర్లో అంగళ్ళకు వెళ్ళకు. రోడ్డులో కొట్లున్నాయి దా .అక్కడి కెళ్ళి కొనుక్కో" అంది తార.

రోడ్డు దాదాపు ముప్పాతిక కిలోమీటరు దూరముంటుంది. అక్కడికి వెళితే తిరిగి రావడానికి దాదాపు గంట పడుతుంది. వాళ్ళకి కావాల్సింది అదే.

అనుపమ తలవూపుతూ వెళ్ళిపోయింది.

ఆ పిల్ల అటు వెళ్ళగానే తార తలుపు వేసి వచ్చింది.

ఇక ఆ ఇద్దరినీ ఎవరూ డిస్టర్బ్ చేయలేరు.

వాళ్ళ శరీరాలు సుఖాలలో మత్తెక్కి విశ్రాంతికోసం సర్దుకుంటున్న సమయంలో అనుపమ తిరిగి వచ్చింది.

ఇక అప్పట్నుంచీ సురేష్ ఆ ఇంటికి తరచూ రావడం ప్రారంభించాడు.

ఓ రోజు యధాప్రకారం వాళ్ళిద్దరూ ఒకరితో ఒకరు కలిసిపోవడానికి తంటాలు పడుతున్నప్పుడు అనుపమ వెళ్ళింది. అప్పుడు తారను అతను తన కౌగిలిలో ఊపిరాడకుండా చేస్తున్నాడు.

వాళ్ళిద్దరూ ఎందుకలా కౌగిలించుకున్నారో ఆ చిన్నారికి అర్థం కాలేదు.

వాళ్ళు తనను చూసి తప్పు చేసిన వారిలా ఒకరి నుంచి ఒకరు విడిపోవడం చూస్తే ఏదో జరగరానిది వాళ్ళిద్దరి మధ్యా జరుగుతున్నట్టు అనిపించింది.

"ఎందుకత్తా మీరిద్దరూ అలా కొట్టుకుంటున్నారు?" అని అడిగింది అనుపమ వారిద్దర్నీ ఎగాదిగా పరిశీలించి చూస్తూ.

"ఇది కొట్టుకోవడం కాదే. ఒకరికొకరం ఎవరు పొడుగో చూసుకుంటున్నాం. నాకంటే ఈ అబ్బాయి గుప్పెడు పొడుగుకదూ. అవును ఎందుకొచ్చావ్ ఇప్పుడు?" అని అడిగింది తార.

"డబ్బులిస్తే రోడ్డుకు వెళ్ళి మిఠాయిలు కొనుక్కుంటాను" అంది అమాయకంగా.

ఈసారి అతను రెండు అర్ధరూపాయి బిళ్ళలను అనుపమ చేతిలో పెట్టాడు.

ఆ పిల్ల వెళ్ళడానికి అటు తిరిగిందో లేదో తొందరలోవున్న అతను తారమీద చేయివేసి దగ్గరకు లాక్కున్నాడు. వెళుతున్నానని అత్తమ్మకు చెబుదామని తిరిగిన ఆ చిన్నారికి వాళ్ళిద్దరూ ఒకరిమీద ఒకరు వాలిపోవడం కనిపించింది.

తనని ఎందుకు తరిమేస్తున్నారో అస్పష్టంగా అర్థమైంది. గుప్పెట తెరిచింది. అందులో వున్న రెండు అర్ధరూపాయిల బిళ్ళలవేపు అసహ్యంగా చూసింది ఆ అమ్మాయి.

* * *

ఎప్పుడో కొన్ని ఏళ్ళ క్రితం జరిగిన సంఘటనలు తిరిగి ఇంత కాలానికి మనిషిమీద ప్రభావం చూపించడం ఆశ్చర్యంగానే వుంటుంది, కానీ అనుపమ విషయంలో అది నిజం.

అత్తమ్మ, మరో యువకుడు కలుసుకుంటూ చిన్నపిల్లను అడ్డు తొలగించేందుకు ఆమె చేతిలో డబ్బు పెట్టేవాళ్ళు. ఎప్పుడో చిన్నతనం లోని ఆ సంఘటనలు అనుపమను ఇప్పుడు ఇబ్బంది పెడుతున్నాయి.

అప్పుడు తనకు డబ్బు ఎందుకిచ్చారో అయిష్టంగానే అర్థమైనప్పటికి దాని తాలూకు ప్రభావం ఆమెమీద బలంగానే వుంది. ఆ తరువాత తార సురేష్ లేచెళ్లిపోయారు. ఆ ఊర్లో ముత్యాల డబ్బు వసూలయ్యేవరకు ఆగి అతను తనతోపాటు తారను కూడా తీసుకెళ్ళిపోయాడు.

తార వెళ్లిపోగానే గురుమూర్తికి సడన్ గా బాగయింది. ఆయనకి జబ్బు ఎందుకొచ్చిందో తెలియని జనం ఎలా బాగయిందీ కూడా తెలుసుకోలేకపోయారు. ఆయనకి జబ్బు పట్టుకుంది భార్యవల్ల. తన భార్య తన కొలీగ్ భార్యలాగే ఎవరితోనో స్నేహంచేసి, తనని చంపిస్తుందని ఆయన భయపడ్డాడు. తనకు వచ్చిన ఊహను నిజమని గాఢంగా నమ్మాడు. అందువల్లే పిచ్చిపట్టింది.

ఎప్పుడైతే తన భార్య వెళ్ళిపోయిందో భయం కూడా పోయింది. దేనివల్ల ప్రమాదముందని భయపడతామో ఆ ప్రమాదంలేదని తెలిస్తే రిలాక్స్ అయిపోతాం. అలానే గురుమూర్తి బాగయ్యాడు.

మేనకోడలు అనుపమను పెంచి పెద్ద చేశాడు. చంద్రయ్య కిచ్చి పెళ్ళి చేశాడు.

తన అత్తమ్మ మామయ్యకు దూరం కావడానికి కారణం డబ్బేనని ఆమె నమ్మింది. తనకు డబ్బిచ్చి తనను ఎలా బయటికి పంపారో అలాగే తన అత్తమ్మ కూడా మోసపోయి వుంటుంది. అందుకే ఆమె డబ్బుని అసహ్యించుకోవడం ప్రారంభించింది.

పూర్తిగా కారణాలు తెలిశాక ఆమెను బాగుచేయడం పెద్ద కష్టమేమీ కాలేదు చంద్రరేఖకి.

అనుపమను హిప్నటైజ్ చేశాక అన్నీ సవివరంగా వివరించింది చంద్రరేఖ. "మీ అత్తమ్మది ఏమీ తప్పుకాదు. మనం ఎవర్నీ తప్పు పట్టకూడదు. కట్టుకున్నవాడు ఎవరో ఒకర్ని చూసి భయపడడం ఆమెకు సంబంధంలేని విషయం. భర్త మతిస్థిమితం తప్పి తన దగ్గరకు చేరకుండా, తన గురించి పట్టించుకోకుండా ఎప్పుడూ శూన్యంలోకి చూస్తుంటే ఏ ఇల్లాలయినా ఎంతకాలం వూరుకుంటుంది?

ఆ సమయంలో ఆమెకి సురేష్ తో పరిచయమైంది. అతను ఆమెను లాలించాడు. దగ్గరకి తీసుకున్నాడు. ఆమె కోల్పోయిన ప్రేమను పంచి ఇచ్చాడు.

ఇక నీ విషయానికివస్తే ఎవరయినా సరే అలాంటి పరిస్థితుల్లో ఏం చేయగలరు? నువ్వు చిన్నపిల్లవు, ఇవన్నీ తెలిసే జ్ఞానం నీకు లేదు. వాళ్ళిద్దరి ఏకాంతానికి నువ్వు అడ్డు. నిన్ను బయటికి పంపించేందుకు నీకు డబ్బిచ్చేవాళ్ళు. తినుబండారాలను కొనుక్కోమని బయటికి పంపేవాళ్ళు. అంతకంటే నిన్ను బయటికి పంపే మార్గమూ లేదు మరి.

పోతే మీ అత్తమ్మ డబ్బుకోసం అతనితో వెళ్ళలేదు. ఏ మనిషికయినా తన ఉనికి ఇతరులు గుర్తించాలని గాఢంగా కోరుకుంటారు. కానీ మీ మామయ్య తను సృష్టించుకున్న భయంతో తను కూరుకుపోయాడు.

మరి ఆమెకి ఎమిటి గతి? అందుకే ఆ ప్రేమకోసమే మీ అత్తమ్మ అతనితో వెళ్ళిపోయింది. ఇక డబ్బు పాపిష్టిదికాదు, మన అవసరాలు తీర్చేది అది.

నువ్వు నీ ఇంట్లో వూరికే తినడంలేదు. ఉదయం నుంచి ఇంటిచాకిరీ అంతాచేసి తింటున్నావు. ఈ ఇంట్లోని డబ్బుమీద అందరిలాగే నీకు అధికారముంది.అది నీ సొంతం. నీ కష్టార్జితంతో నువ్వు సంపాదించుకుంటున్నావు. అంతేగానీ ఎవరో జంట తాము కలుసుకోవడానికి నీకు డబ్బు ఇవ్వడంలేదు. నువ్వు ఇక ఎప్పుడూ డబ్బును పారెయ్యవు" అంటూ సజెషన్ ఇచ్చింది చంద్రరేఖ.

భర్తతోకానీ, అత్తఇంట్లోకానీ ఏమీ అసంతృప్తులు లేవు అనుపమకి అందుకే త్వరగా బాగై పోయింది.

అనుపమను బాగుచేశాక గంగాధరాన్ని కలిసింది చంద్రరేఖ. ఈమధ్య ఆమె అతనికి సమస్య రేషన్ లైజ్ చేసి చెప్పాక కొద్దిగా మార్పు వచ్చింది.

ఆమెను కలవగానే శ్రీదేవి వూసెత్తలేదు అతను. అయినా చంద్రరేఖ అతన్ని అంతటితో వదల్లేదు. పిచ్చి అభిమానం మనిషి జీవితాన్ని ఎలా చిన్నాభిన్నం చేస్తుందో మరీ మరీ చెప్పడం ప్రారంభించింది.

ఇలా ఆమె అతన్ని బాగుచేస్తున్నప్పుడు హార్లీ్స హిల్స్ లో ఏదో సినిమా షూటింగ్ కోసం శ్రీదేవి వస్తున్నట్లు తెలిసింది. అక్కడికి గంగాధరాన్ని తీసుకెళితే మరింత ప్రయోజనముంటుందని తెలుసు చంద్రరేఖకి. అందుకే ఆ రోజు గంగాధరం కలిసినప్పుడు, "రేపు మనిద్దరం హార్సీ్లి హిల్స్ కి వెళుతున్నాం, ఖర్చులన్నీ నావే" అంది.

శ్రీదేవిని డైరెక్టుగా చూడడం అంటేనే అతను గంతేశాడు. ఎంత అణుచుకుందామన్నా ఎగ్జయిట్ మెంట్ లోపల్నుంచి తన్నుకొస్తోంది.

కొన్నిసంవత్సరాల ఆరాధన తన మాటలతో సులభంగా పోదు, అందుకే అతను చిన్న పిల్లాడిలా గెంతడం ఆశ్చర్యం కల్గించలేదు ఆమెకు. మరుసటి రోజు ఉదయమే చంద్రరేఖ, గంగాధరం మదనపల్లెకు బయలుదేరారు.

అక్కడి నుంచి హార్లీ్స హిల్స్ కి ఒకే బస్సు వెళుతుంది.

దాన్ని పట్టుకుని అక్కడికి వెళ్ళేసరికి మధ్యాహ్నం పన్నెండు అయింది.

శీతాకాలం కావడంవలన ఎండవున్నా చలిగా వుంది. చెట్లమీద బస్కున్నా చల్లగా తగులుతోంది.

బస్సు దిగాక షూటింగ్ ఎక్కడ జరుగుతూందో ఎవర్నీ అడిగే అవసరం లేకపోయింది వాళ్ళిద్దరికి.

దూరంగా ఓ కొండవాలులో జనం పిచ్చిమొక్కలు మొలిచినట్టు కన్పిస్తున్నారు.

వాళ్ళను చూడగానే గంగాధరంలో మరింత ఉత్సాహం ప్రవేశించింది.అతను యింటి దగ్గర బయలుదేరినప్పట్నుంచి ఉత్సాహంగానే వున్నాడు.

తనకున్న మంచి బట్టలు అనిపించే ప్యాంటూ, షర్టూనూ రాత్రికి రాత్రే వుతుక్కున్నాడు. అలా ఆరగానే చెంబు ఇస్త్రీ పెట్టుకున్నాడు. తలకు మంచి నూనె పెట్టుకున్నాడు. ఆ రాత్రి అతనికి నిద్ర రాలేదు. తన అభిమాన కథానాయికను చూడబోతున్నాన్న ఆనందం నిద్రాదేవిని సవతి లాగా తరిమేసింది.

చంద్రరేఖకంటే ఓ పది అడుగుల ముందు నడుస్తున్నాడతను. దారిపొడవునా జనమే.

వేసవికాలంలో కూడా అంతమంది జనం వున్నారక్కడ. షూటింగ్ అనేసరికి చుట్టుపక్కల వూరిలోంచే కాకుండా టౌన్ల నుంచి చాలామంది వచ్చారు.

అక్కడికెళ్ళేసరికి చాలా గందరగోళంగా వుంది. జనం తోసుకుంటూ ఎవరికి వాళ్ళు ముందు లైన్ లో వుండటానికి ప్రయత్నిస్తున్నారు.

నలుగురు కానిస్టేబుల్స్, ఓ ఎస్ ఐ కాబోలు జనాన్ని అవతలికి నెట్టేస్తున్నారు.

వీళ్ళతోపాటు లోకల్ రౌడీగ్యాంగ్ కూడా పోలీసులకు తనవంతు సహాయపడుతోంది.

గంగాధరం ముందుకెళ్ళడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడు. ఒక అడుగు ముందుకేస్తే రెండడుగులు వెనక్కి నెట్టేస్తున్నారు పైన సూర్యుడు తలమీద మొట్టికాయలు వేస్తున్నట్టు తీక్షణంగా వున్నాడు.

శ్రీదేవి, మిగిలిన యూనిట్ వాళ్ళు గొడుగులకింద వున్నారు. వాళ్ళకి, జనానికి మధ్య దాదాపు ముప్పై అడుగుల దూరం వుంది. అందుకే స్పష్టంగా కన్పించడంలేదు. యూనిట్ తన గొడవలో తానుంది. రిఫ్లెక్టర్లను సర్దుకోవడం. కెమెరా ప్లేస్ మెంట్ లను మార్చుకోవడం, షాట్ తీయడంతో బిజీగా వుంది.

చెమటలు కారిపోతున్నాయి జనానికి. మరో పక్క పేగుల్లోకి ఆకలి దూరి ఇబ్బంది పెడుతోంది.

అయినా గంగాధరం కదల్లేదు.

"శ్రీదేవి వస్తోంది" ఎవరో రెండు -మూడు గొంతులు అరిచాయి. దాంతో జనం తొక్కిసలాట మరింత ఎక్కువయింది. తన జీవితాన్ని కొన్ని ఏళ్ళపాటు ఆక్రమించుకున్న తన అభిమాన నటిని చూడటానికి గంగాధరం తన బలాన్నంతా ఉపయోగించాడు.

కానీ వీలయింది కాదు. శ్రీదేవి తలకు చుట్టుకున్న మఫ్లర్ మాత్రం కనిపించింది. ఎవరో తన గుండెను బయటకు పెకిలించి కాళ్ళకింద పడేసి తొక్కేస్తున్నట్టు గిలగిల్లాడిపోయాడు.

ఆమె నేరుగా వేళ్ళి క్లోజ్డ్ డోర్స్ కారులో కూర్చుంది. జనం అక్కడికి దుమికారు. వాళ్ళలో అతను కూడా ఒకడు. ఆమె కూర్చోగానే కారు స్టార్టయి ఒక్క ఉదుటున ముందుకు దూకింది.

నల్లద్దాలవలన ఆమె ముఖమైనా కన్పించలేదు.

కారు లేపిన దుమ్ము కళ్ళలో పడటంవలనో, లేక శ్రీదేవిని చూడలేకపోయానన్న దిగులో తెలియదుగానీ అతని కళ్ళలో నీళ్ళు వూరాయి.

"శ్రీదేవి ఇక రాదట. నేరుగా కారులో బెంగుళూరు వెళ్ళి. అక్కడ్నుంచి విమానంలో ముంబాయి వెళ్ళిపోతుందిట" ఎవరో అభిమాని తనకి తెలిసిన సమాచారాన్ని గొప్పగా చెబుతున్నాడు.

చంద్రరేఖ మెల్లిగా వచ్చి అతని భుజంమీద చేయివేసింది. ఆ స్పర్శ అతన్ని ఓదారుస్తున్నట్టుంది.

"చూడు ఆంటీ -ఆ శ్రీదేవి ఇంతమంది జనం ఆమెకోసం వుంటే కనీసం ఒక్కమాటైనా మాట్టాడకుండా వెళ్ళిపోయింది" బాధా, కోపం మిళితమై కంఠంతో ఫిర్యాదు చేశాడు.

"అందుకే మీ అభిమానులంతా పిచ్చోళ్ళు, రా, వెళదాం" అంటూ అతన్ని చిన్నగా నడిపించుకుంటూ బస్టాండ్ కి బయలుదేరింది చంద్రరేఖ.

"నువ్వు నీ పరంగానే ఆలోచిస్తున్నావ్ కానీ ఆమె వేపునుంచి ఆలోచించు. ఆమె తప్పేంలేదని నీకే తెలుస్తుంది" అని ప్రారంబించింది చంద్రరేఖ. శ్రీదేవి ప్రవర్తనను విశ్లేషించి మరీ వివరంగా చెబుతోంది.

"ఒక స్థాయికి వచ్చాక వాళ్ళ టైము వాళ్ళకి సరిపోదు. నీలాంటి వాడికి, నాలాంటిదానికి పనులు ఏమున్నాయో

చెప్పు. అందుకే మన ఎదురయిన ప్రతివాడితోనూ హస్క్ కొడుతుంటాం. కానీ శ్రీదేవి మనలాగా తీరికగా మాట్లాడగలదా? ఆమెదిబిజీ షెడ్యూల్ ఇప్పుడు హార్స్లీ హిల్స్, లో షూటింగ్, రేపు ముంబాయిలో, ఎల్లుండి లండన్ లో. ఉదయం లేచినప్పటి నుంచీ పని - పని తీరిగ్గా తినడానికి, హాయిగా నిద్రపోవటానిక్కూడా తీరిక వుండదు.

మనం నిద్రలేస్తూనే పళ్ళు తోమేందుకు పుల్లను నోటిలో వేసుకుని గంటవరకు అలా పుల్లను నములుతుంటాం. కానీ శ్రీదేవి పరిస్థితి అలా కాదు.

డబ్బులు ఖర్చుపెట్టే నిర్మాత త్వరగా షూటింగ్ ముగిసిపోవాలని ఉదయం ఏడున్నరకే షెడ్యూలు మొదలు పెడుతుంటాడు. దీంతో నిద్రలేస్తూనే ముఖం కడుక్కుని మేకప్ కి రెడీ అయిపోవాలి.

ఏడున్నరకి షూటింగ్ మొదలవుతుంది. కళ్ళను పొడిచేసే రిఫ్లెక్టర్లకింద యాక్షన్ చేయాలి. మధ్యలో బ్రేక్. ఏదో కొంత తిన్నామంటేతిన్నామని లేవాలి. తన షూటింగ్ అయిపోగానే తిరిగి కారులో ప్రయాణం. అక్కడికి చేరుకోగానే వరలా షూటింగ్.

నీటి మధ్యలో వ్యాపార లావాదేవీలు, వృత్తిపరమైన పోటీలు, మరియిలాంటి ఆర్టిస్టు అభిమానులు కదా అని మీ దగ్గరకొచ్చి ఏదో హస్కు కొట్టే తీరిక చేసుకుంటుందా? ఆమెను అలా మాట్లాడమని అడగటం కూడా ఎంత దారుణమో ఆలోచించు" అన్నది.

గంగాధరం నోరు విప్పలేదు. మెల్లగా అడుగులో అడుగేసుకుంటూ నడుస్తున్నాడు.

మళ్ళీ చంద్రరేఖే మాట్లాడడం ప్రారంభించింది.

"అభిమానుల్లో రకరకాలు. వీళ్ళు తమ అభిమానంతో ఆయా తారలకు ఎంతో ఇబ్బంది కలిగిస్తుంటారు. కొందరు పాదాభివందనం చేస్తుంటారు.

ఇంకొందరు వీరావేశంతో రక్తతిలకం దిద్దుతుంటారు. మరి కొందరు ఇళ్ళకుపోయి గంటల తరబడి కాసుక్కూర్చుంటారు. ఇంకొందరు గాఢంగా ప్రేమిస్తున్నామని ఉత్తరాలు రాస్తారు.

ఇంకొందరు చేయి పట్టుకుని ముద్దు పెట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. ఇలాంటి చేష్టలు ఎన్నో శ్రీదేవికి నువ్వొక్కడివే అభిమాని అయితే ఆమె కూడా నిన్ను ఇంటికి పిలిపించి, హాపీగా భోజనం పెట్టి గంటల తరబడి కబుర్లు చెప్పి పంపించేది.

కానీ నీ దురదృష్టంకొద్దీ, ఆమె అదృష్టంకొద్దీ దేశంలోనేకాక ప్రపంచవ్యాప్తంగా ఆమెకి లక్షల సంఖ్యలో

అభిమానులున్నారు. మరి వీళ్ళందరితో తీరిగ్గా మాట్లాడటానికి ఎంత టైము కావాలో ఆలోచించు.

అభిమానుల విషయంలో తారల తప్పేమీ లేదని నేనను. ఆర్టిస్టుగా పరిచయం అయిన రోజుల్లో వాళ్ళు అభిమానులకోసం పరితపిస్తారు. తనను గుర్తుపట్టి జనం గుమిగూడితే సంతోషిస్తారు. షూటింగ్ లో తను దయాస్ ఎక్కగానే జనం కొట్టే చప్పట్లకు ఛాతీ కనీసం అంగుళం వరకు పొంగుతుంది.

ఆ తర్వాత వాళ్ళు ఆర్టిస్టు స్థాయినుంచి స్టార్ వరకు ఎదుగుతారు. అభిమానులు పెరుగుతారు. తమకొచ్చిన క్రేజ్ వలన తాము ఇబ్బందులు పడుతున్నామన్న స్పృహ వస్తుంది. ఇంట్లో తప్ప మరెక్కడా ప్రైవసీ దొరకదు. కనీసం సాయంకాలంపూట షాపింగ్ చేయడానికి కూడా కుదరదు.

జనం గుర్తుపట్టడం, గుమిగూడడం, చప్పట్లు చరచడం లాంటివి మామూలై, కిక్కు ఇవ్వడం మానేస్తాయి. దాంతో అభిమానులంటేనే ఏవగింపు కలిగే స్థాయికివస్తారు. అంటే తమకు కావాల్సినప్పుడు జనం రావాలి. వద్దనుకున్నప్పుడు వుండకూడదు. సినిమా వాళ్ళకే కాదు రాజకీయ నాయకుల దగ్గర్నుంచి చోటా పబ్లిక్ ఫిగర్స్ వరకు వున్న దుర్లక్షణం ఇదే"

ఆమె చెప్పడం ఆపింది. గంగాధరం ఆలోచనలన్నీ ఆమె చెప్పిన విషయాల చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి. ఈ విషవలయం నుంచి బయటపడాలి. తన జీవితాన్ని తను జీవించాలి. కానీ ఎవరికోసం బతకాలి? ఈ గుండెల్లోని ప్రేమని ఎవరికి పంచాలి? ప్రేమకోసం తపించిపోతున్న తనను ఏ స్త్రీ మూర్తి లాలనతో ఒడిలోకి చేర్చుకుంటుంది?

ఆ ప్రశ్నలకి మాత్రం అతనికి జవాబు దొరకలేదు.

అందుకే అతను బస్సెక్కాకకూడా చంద్రరేఖతో మాట్లాడలేక పోయాడు! అతను ఏం ఆలోచిస్తున్నాడో, ప్రస్తుతం అతని బాధ ఏమిటో కూడా ఆమె సులభంగానే ఊహించగలిగింది కరక్టే. గుండెల్లో పేరుకు పోయిన ప్రేమను పంచగలిగేందుకు, తనను ప్రేమించేందుకు అతనికి ఓ వ్యక్తి కావాలి.

ఆమె కళ్ళముందు రూపాదేవి మెదిలింది.

రూపాదేవి భర్త గోపాల్ జన్మపరమైన లోపంతోనే పుట్టాడు. అతను దాంపత్యసుఖానికి పనికిరాడు.

ఈ విషయం అతనికి తెలుసు.

కానీ ఇంట్లోవాళ్ళకి అతని లోపం ఏమిటో తెలుసుకునే జ్ఞానం గానీ, చదువు సంధ్యలుగానీ లేవు.

పెళ్ళిచేస్తే అంతా చక్కబడుతుందని వాళ్ళు నమ్మారు. ఆ సమయంలోనే సీతాపతి వరుడ్ని వెదుక్కుంటూ ఆ ఇంటికి వెళ్ళాడు. గోపాల్ ని చూశాడు. ఎక్కడో డిఫరెన్స్ వుందని అనిపించిందిగానీ అదేమిటో ఆయనా తెలుసుకోలేకపోయాడు. దీంతో తన కూతురు రూపాదేవిని ఇచ్చి పెళ్ళి చేశాడు.

కోటి కోర్కెలతో పెళ్లి పీటలమీద కూర్చున్న ఆమెకి చీకటి పడగానే పడగ్గదిలో తన జీవితంలోనే చీకట్లు కమ్ముకున్నాయని అర్థమైంది.

అప్పటికి మనసుకి పరి పరివిధాల సర్దిచెప్పుకుంది. రెండో రోజు తనే చొరవ తీసుకుంది. తనని చూస్తేనే ముఖంలో రంగులు మారుతున్న భర్తను మాటల్లో పెట్టింది. ఆ రాత్రి అతను ఫ్రీగా మాట్లాడే స్టేజీకి తీసుకొచ్చింది. ఇది తన నిజయమని, ఆ రోజుకి నిద్రపోయింది. అతను ఫ్రీగా మాట్లాడుతున్నాడుగానీ ఒంటిమీద చేయి వేయడంలేదు. ఇలా వారం రోజులు గడిచాయి. పదహారు రోజుల పండక్కి భర్తతోపాటు పుట్టింటికి వచ్చింది రూపాదేవి.

"ఏమిటే! రంగుతేలావ్ మీ ఆయన తన ఒంటిరంగును నీకూ కాస్తంత పూసినట్లున్నాడే"

"కన్నెచెర వదిలించుకున్నావ్. భర్తను సంపాదించుకున్నావ్. అందులోనూ శీతాకాలంలో పెళ్ళి చేసుకున్నావ్. దుప్పటి అవసరంలేదు, ఎంచక్కా వెచ్చగా భర్తనే దుప్పట్లా కప్పుకోవచ్చు."

"వచ్చే ఈ నాటికి మగబిడ్డను అందివ్వాలి"

ఇలా స్నేహితురాళ్ళు తనను ఆటపట్టిస్తుంటే ఆమెకి ఏడుపొచ్చింది ఎంత కంట్రోల్ చేసుకున్నా కళ్ళల్లోంచి నీళ్ళు బయటికి దుమికేశాయ్.

వాళ్ళు షాక్ తిన్నారు. ఏమైందని ఎంత అడిగినా వాళ్ళకి ఏం చెప్పలేదు. చెప్పడానికి ఏముంది? ఉన్న విషయాన్ని సిగ్గువిడిచి ఎలా చెప్పడం?

ఆ రాత్రి అటో ఇటో తేల్చుకోవాలనుకుంది. చీకట్లో పడడంతోనే భోజనాలు పెట్టేయమంది. "ఏమిటే భోజనాలంటున్నావ్. మరీ అంత తొందరగా వుందా?" వదిన వరసయ్యేవాళ్ళు ఆట పట్టించారు.

కానీ రూప అవేమీ పట్టించుకోలేదు.

తన కళ్ళముందు ఒకే లక్ష్యం వుంది. సిగ్గూ ఎగ్గూ గురించి ఆలోచించలేదు. అతను ఏమనుకుంటాడో అన్న సందేహం లేదు. విషయమేమిటో తేల్చెయాలి. వారం రోజులుగా కొనసాగుతున్న సస్పెన్స్ డ్రామాకు తెర దించెయ్యాలి.

భోజనం కాగానే తమ గదిలోకి దూరింది.

మరో పావుగంటకి గోపాల్ వెళ్ళాడు.

లోపలికి అడుగుపెట్టి గడియవేసి అటు తలతిప్పిన అతను శిలా ప్రతిమలా నిలబడిపోయాడు. మంచంమీద నగ్నంగా ఆమె.

అతనికి ఏం చేయాలో చప్పున తోచలేదు. ఆ తరువాత వచ్చిన ఐడియా ఒకటే.

గొళ్ళెం తీసుకుని బయటికి పరుగెత్తాలన్న ఆలోచనను బలవంతాన అణుచుకున్నాడు.

ఆమె ఏమీ సిగ్గుపడలేదు.

రా రమ్మన్నట్టు చేతులు చాపింది. అతను దగ్గరికి వచ్చాడుగానీ ఆమె చేతుల్ని పట్టుకోలేదు.

తను ఇంత నగ్నంగా పడుకున్నా అతను ఒకడుగు దూరంలోనే ఎలా కూర్చోగలుగుతున్నాడు? మీదపడి రక్కెయ్యడం లేదు. గోళ్ళతో గిచ్చెయ్యడం లేదు. తనలో కలిపేసుకోవడంలేదు. మగవాడికి యిలా దూరంగా వుండడం సాధ్యమయ్యే పనేనా?

అతను చిన్నగా, తల వంచుకుని చెప్పలేక చెప్పలేక ఒక్కొక్క మాటా చెప్పాడు. "ఏమీ అనుకోవద్దు రూపా. నేను నిన్ను ఏమీ చేయలేను"

అప్పటికి అర్ధమైంది ఆమెకి. ఆకాశం తనమీద పడిపోయినట్లు, భూమి తొలుచుకుంటూ పోయి తను అందులో కూరుకుపోతున్నట్లు పిచ్చి పట్టినదాన్లా చూసింది. పదహారు రోజుల పండుగనాడు అలా భర్త గురించి పరమసత్యం తెలిసిపోయింది.

"కాపురం మా ఊర్లో వద్దు. నేనేమిటో అక్కడ అందరికీ తెలుసు. నిన్ను మాటల్తో కాకుల్లా పొడుస్తారు. భరించలేవు. అందుకని ఈ వూర్లోనే సెటిల్ అయిపోదాం" అన్నాడతను. ఆమె కళ్ళనుంచి నీళ్ళు అదేపనిగా కారిపోతున్నప్పుడు. ఆ షాక్ నుంచి ఆమె ఎప్పటికి తేరుకోలేకపోయింది.

అతనే కాపురాన్ని రామాపురానికి మార్చాడు.

అప్పటినుంచి రూపాకి ఏదో ఒక జబ్బు. మొదట్లో కలల్లో భయపడి లేచి అరిచేది. ఆ తరువాత కాళ్ళనొప్పులు. కొన్ని రోజులు కడుపు నొప్పి. మరికొన్ని రోజులు తలనొప్పి. మధ్య మధ్యలో స్పృహతప్పి పడిపోయేది. చంద్రరేఖ రూపాదేవి హిస్టరీ అంతా తెలుసుకుంది. గోపాల్ తో కూడా మాట్లాడింది.

శారీరకంగా వున్న లోపం కాబట్టి ఏమీ చేయలేమని అతన్ని వదిలేసింది. మరి తను చేయని తప్పుకు శిక్ష అనుభవిస్తున్న రూపను ఎలా వదిలేయడం?

అలా గంగాధరం, చంద్రరేఖ ఎవరికి వారు తమ ఆలోచనలతో పక్కన ఓ వ్యక్తి వున్నారన్న స్పృహ అయినా లేకుండా ఊరికి చేరుకున్నారు.

బస్సు దిగేటప్పటికి చీకట్లు పడ్డాయి. అమావాస్య రోజులు కాబోలు ఆకాశం కాటుక డబ్బాలా వుంది. అక్కడక్కడా వున్న నక్షత్రాలు మాత్రం మరింతగా మెరిసిపోతున్నాయి. గాలి దారి వెదుక్కుంటూ సాగిపోతున్నట్లు మెల్లగా వీస్తోంది.

గంగాధరాన్ని శ్రీదేవినుంచి దారి మళ్ళించడానికి ఇంతకుమించిన సమయం మరొకటి వుండదు. గుండెల్లో పొంగి ప్రవహిస్తున్న ఆ పేదవాడి ప్రేమకి ఓ ఆలంబన కావాలి. నేనున్నానంటూ వెచ్చగా భుజంమీద చేయివేసి దగ్గిరకు తీసుకునే తోడుకావాలి.

"గంగాధరం" ప్రేమగా పిలిచింది.

"ఊఁ"

"నీకో విషయం చెప్పాలోయ్"

ఏమిటి అని అతను అడగలేదు.

కానీ చంద్రరేఖ చెప్పింది. "మన ఊర్లో రూపాదేవి అదే గోపాల్ భార్య ఎప్పుడూ నిన్ను గురించే అడుగుతుంటుంది. బహుశా నువ్వంటే ఆమెకి అంత ఇష్టమేమో" అతను రక్కున చూశాడు.

తన కోసం ఓ స్త్రీమూర్తి పరితపిస్తూ వుందని వినడం జీవితంలో అదే మొదటిసారి అతనికి.

గుండె పగిలిపోతుందేమోనన్న ఆనందం.

అతను దాన్ని కంట్రోల్ చేసుకోవడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది.

లోకాన్ని చలి కొరుక్కుతింటోంది. సగం కాలిపోయిన వైట్ పేపర్ లాగా చందమామ ఆకాశంలో వేలాడుతోంది. ఫ్రిజ్ లోంచి వస్తున్నట్టు గాలి చల్లగా తగుల్తోంది.

అందుకే కాబోలు రచ్చబండమీద కూర్చున్న యువకులు మరీ పక్క పక్కన కూర్చుని మాట్లాడుకుంటున్నారు.

"మొత్తానికి ప్రకాష్ కి పొగరు అణిగిందన్న మాట" యోగీంద్ర అన్నాడు.

"ఆం..... ఒకే దెబ్బకు మూడు పిట్టలన్న మాట. వాడి అహాన్నంతా అణిచివేశాడు వెంకటరమణ" ఆకాశవాణి సుబ్బారావు అందర్నీ చూస్తూ అన్నాడు.

"ఇంతకీ ఆ ఇన్సిడెంట్ ఎలా జరిగింది? డిటైల్స్ వదలకుండా చెప్పు" అని అడిగాడు రంగడు.

అతనికి ప్రకాష్ అంటే కాస్తంత కడుపుమంట వుంది.

ప్రకాష్ కీ అక్కడ గుమికూడిన యువకుల వయసే అయినా అతను వాళ్లతో చేరడు.

"అక్కడ చేరేవాళ్ళంతా సోమరిపోతులు. సేద్యం చేయడంరాదు. ఓ పిల్లను వలలో వేసుకోవడంరాదు. ధైర్యంగా ఓ పనిచేసి ఊర్లో చెప్పుకునే గట్స్ లేవు" అంటూ ఎద్దేవా చేసేవాడు ప్రకాష్.

ఊర్లో తను తిరుగులేని మగాడు అనిపించుకోవాలన్న యావ బాగానే వుంది ప్రకాష్ కి. అందుకే వ్యవసాయం అందరికంటే ముందు పూర్తిచేసేవాడు. ఎప్పుడూ ఏదో ఒక ఆడపిల్లతో రొమాన్స్ నడిపేవాడు. వీటితోపాటు మంచి ధైర్యస్తుడు అని నలుగురూ అనుకోవాలని ఆరాటపడేవాడు

ఎప్పుడయినా వూర్లో దొంగలుపడ్డారని ఎవరయినా అరిస్తే చాలు దొంగల్ని పట్టుకోవడానికే పరుగెత్తేవాడు. ఇలా అన్నిట్లో తను ముందుండాలన్న కోరికతోపాటు అందుకు శ్రమించే గుణమూ వుంది.

మెల్లగా అతను అనుకున్నది సాధించాడు కూడా. ఇప్పుడు వూర్లో పెద్దలు తమ పుత్రుల్నో, తమ్ముళ్ళనో కేకలేసేప్పుడు ప్రకాష్ రెఫ రెన్స్ తెచ్చేవాళ్ళు.

"నువ్వెందుకు పనికొస్తావ్? ఆ ప్రకాష్ ని చూడు. అందరూ దుక్కలు దున్నేప్పుడు అతను పైరు నాటేస్తాడు" అని తిట్టేవాళ్ళు.

ఏ యువకుడయినా "రాత్రికి పైరు దగ్గరికి నేను కావలి పోలేను, నిన్న రాత్రి మంచంమీద పడుకున్నాను. అలా కళ్ళు మూశాను.

ఒకవేళప్పుడు ఠక్కున మెలకువ వచ్చింది. లేచి చూస్తే హోరుగాలి, గాజులశబ్దం, ఊపిరి పీల్చడం కూడా మరిచిపోయాను. గాజుల శబ్దంతో పాటు అమ్మాయి నవ్వు ఎవరని అరిస్తే జవాబులేదు.

ఈసారి నవ్వుల్తోపాటు 'రా రా' అంటూ పిలుపులు. చెమటలు పట్టేశాయ్. అంతలో బావిలో ఏదో పడినశబ్దం. గుండెలు జారిపోయాయనుకో.

తర్వాత నిద్రొచ్చుంటే ఒట్టు. తెల్లవారేవరకు జాగారం "అని అంటే పెద్దవాళ్ళు నవ్వేవాళ్ళు.

"అదే ప్రకాష్ అయితే నీలాగా జడిసిపోడు. అతను ఒక్కడే పొలం దగ్గరికి వెళతాడు. అర్ధరాత్రయినా సరే జంకడు. అసలయిన మగాడంటే అతనురా" అనేవాళ్ళు.

ఇలా ప్రకాష్ ఎవర్నీ కేర్ చేసేవాడు కాదు. పైపెచ్చు గడ్డిపరక కింద తీసిపారేసేవాడు.

తన ఈడువాళ్ళతో చేరేవాడు కాదు. ఎప్పుడయినా చేరితే తేలిగ్గా తీసిపారేసినట్లు మాట్లాడేవాడు. అమ్మాయిల వ్యవహారంలోనూ అంతే.

"ఎందుకురా అలా భయపడిపోతావ్? ఆడపిల్లల్ని మనం అలా మేనేజ్ చేయగలగాలి. ఏదైనా ప్రాబ్లమ్ వస్తే మాటల్తోనో, చేతల్తోనో లొంగదీసుకుని పరిష్కరించుకోగలగాలి. అయినా ఆడపిల్లల్ని ఎలా బురిడీ కొట్టించాలో మీకేం తెలుసులేరా" అంటూ ఎద్దేవా చేసేవాడు. దీంతో ఆ ఊర్లోని యువకులందరికీ అతనంటే -ఒళ్ళుమంటగా వుండేది.

అతను ప్రతి విషయంలో ముందుంటే ఈర్ష్యపడే మనస్తత్వం అక్కడున్న యువకులకి లేదు. కానీ "మీరంతా ఎందుకూ పనికిరాని దద్దమ్మలు - నాకంటే ఎప్పుడూ వెనకబడే వుంటారు" అని ప్రకాష్ ఎగతాళి చేయడమే వాళ్ళకి కోపంగా వుండేది.

వెంకటరమణయితే ప్రకాష్ ను చూస్తేనే చిర్రెత్తుకొచ్చేది. దానికి కారణం వుంది.

ఈ మధ్య వెంకటరమణ చేరుకు నాటాడు. చెరుకును ప్యాక్టరీకి తోలాలంటే ఫ్యాక్టరీనుంచి కటింగ్ ఆర్డర్ తెచ్చుకోవాలి. వెంకటరమణ ఫీల్డ్ ఆపీసర్ దగ్గరికి ఎంత తిరిగినా ఫలితం లేకపోయింది. కటింగ్ ఆర్డర్ సంపాదించుకోలేకపోయాడు.

అయితే ప్రకాష్ వెంకటరమణకంటే వెనక చెరుకునాటినా కటింగ్ ఆర్డర్ సంపాదించుకుని చెరుకు నరకడం ప్రారంభించాడు.

తనుక కటింగ్ ఆర్డర్ ఇవ్వని ఫీల్డ్ ఆపీసర్ ప్రకాష్ కి ఎలా ఇచ్చాడో అర్ధంకాలేదు వెంకటరమణకి.

అదే మాట అడిగాడు ప్రకాష్ ని.

"నీలాంటివారివల్ల ఏమౌతుంది? దేనికయినా చాకచక్యం కావాలి. నీకంటే వెనక చెరుకు నాటినా నేను నీకంటే ముందుగా నరికి తిరిగి నీకంటే ముందు చెరుకు నాటుతాను చూడు -పందెం" అన్నాడు. దీంతో తలకొట్టేసినట్టు ఫీలయ్యాడు వెంకటరమణ.

అంతకుముందు ఇలాంటిదే మరొకటి జరిగింది. వెంకటరమణకు ఓ అమ్మాయితో స్నేహం వుండేది. ఏదో వాళ్ళిద్దరి మధ్యా పొరపొచ్చాలొచ్చాయి. అది వీధుల్లోపడి, అందరికీ తెలిసిపోయింది.

అటూ యిటూ ఇంట్లోవాళ్ళకి తెలిసిపోయి వెంకటరమణ బాధపడుతున్నప్పుడు ప్రకాష్ అది పనిగా ఇంటికొచ్చి "ఇలాంటి చాటుమాటు వ్యవహారాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా వుండాలి ఆడపిల్లల్ని ఎప్పుడూ మనగుప్పిట్లో పెట్టుకుని వుండాలిగానీ మన జుట్టు వాళ్ళ చేతుల్లో వుంచకూడదు. నువ్వు ఒట్టి దద్దమ్మవిలే. అదే నన్ను చూడు. ఊర్లో మరే మగాడు మెయిన్ టెయిన్ చేయని విధంగా నవాలక్ష మందితో వున్నాను. కానీ ఎప్పుడైనా నీలాగా వీధిలో పడ్డానా? చాకచక్యమంటే అదే...." అన్నాడు.

దీంతో వెంకటరమణకి మరీ మండుకొచ్చింది. ఎలాగైనా ప్రకాష్ ని దెబ్బతీసి తగినవిధంగా బుద్ది చెప్పాలని నిర్ణయించుకున్నాడు.

" ఈ నేపధ్యంలో జరిగిందిది" అంటూ ఆకాశవాణి సుబ్బారావు చెప్పడం ప్రారంభించాడు.

సేధ్యం తనే అందరికంటే ముందు చేస్తాను.

తనకంటే ధైర్యవంతుడు మరొకడు లేడు

ఆడపిల్లల్తో తనంత చాకచక్యంగా ఆ ఊళ్ళో మరెవరూ డీల్ చేయలేరు.

ఈ మూడు విషయాల్లో తనే అందరికంటే గొప్ప అని విర్రవీగే ప్రకాష్ ని ఎలాగయినాసరే బోల్తా కొట్టించాలనుకున్న వెంకటరమణ చాలా రోజులనుంచే ఓ పథకం వేశాడు.

వర్షాకాలం ప్రారంభమైంది.

ఆకాశం చిల్లులుపడిపోయినట్టు ఒకటే వాన.

వర్షం నిలిచిపోవడంతోనే సేద్యం ప్రారంభించాలని ప్రకాష్ అన్నీ అరేంజ్ చేసుకుంటున్నాడు.

పడమటి తాలూకాలకు వెళ్ళి వేరుశనగకాయలు తీసుకొచ్చాడు. వర్షంతో లోకం తడిసి ముద్దయిపోతున్నా ఇంట్లో వాళ్ళ చేత శనక్కాయలు వలిపించాడు. వర్షం ఆగగానే శనక్కాయల్ని విత్తెయ్యాలని, ఊర్లోకి తనే మొదట వేరుశనగకాయల్ని వేశానన్న పేరు రావాలని అన్ని పనులూ చకచకా చేస్తున్నాడు.

"వర్షం ఆగగానే చివరిసారి ట్రాక్టర్ తో దున్ని శనక్కాయల్ని వేసెయ్యాలి. పప్పు వేసేందుకు ఓ పదిమందిని పిలువ్" అని ముందే జయకి చెప్పాడు.

జయది పక్కనుండే ఆంనేయపురం

ప్రకాష్ పొలాలు ఆ ఊరికి దగ్గర. కాబట్టి కూలీల్ని ఆ ఊరునుంచే పిలుచుకునేవాడు.

అలా జయతో పరిచయం.

జయ చాలా యాక్టివ్ పలకా బలపం పట్టుకుని బడికి పోకపోయినా ప్రపంచాన్ని చదివిన పిల్ల.

ఆ పిల్లకు పెళ్ళయిందిగానీ రెండు రోజులకంతా తిరుగు టపాలో వచ్చేసింది.

"నా కష్టంతో నేను బతుకుతున్నాను. మొగుడైతే మాత్రం అంత అధికారం చెలాయిస్తే నే ఒప్పుకోను" అని పోయినరోజే మొగుడికి ఎదురు తిరిగింది.

మూడు నెలలకంతా పుట్టింటికి చేరిపోయింది. ఆ సమయంలో ప్రకాష్ పరిచయమయ్యాడు.

ఇద్దరికీ స్నేహం కుదిరింది. ప్రకాష్ విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాడు వెంకటరమణ

వర్షాలు ఆగిపోయాయి. ఇంకా చెమ్మ ఆరకపోయినా ప్రకాష్ హడావిడిగా దున్నడం ప్రారంభించాడు.

ఆ సాయంకాలం జయ దగ్గరికి వెళ్ళాడు.

"కూలీలు రెడీగా వున్నారా? రెండు రోజుల తరువాత పప్పు వేయాలి" అన్నాడు.

"కూలీల కథ తరువాత చూద్దాం. ముందు నా కథ తేల్చు" అంది జయ.

"నీ కథ ఏమిటి?"

"ఈ నెల మిస్ అయింది. నాకేదో అనుమానంగా వుంది" అంది మెల్లగా.

ప్రకాష్ గుండెల్లో రాయిపడింది.

"ఈ మెల మిస్ అయిందా? కారణం?"

"ప్రతి సాయంకాలం వెచ్చగా నీ పక్కన పడుకున్నాను గదా అదీ కారణం. ఏమీ తెలియనట్టు నంగనాచిలా అడక్కు"అంది.

ఏం చేయాలో ఒక్క క్షణం పాలుపోలేదు ప్రకాష్ కి.

"పగిడీపండు తిను! ఆ వేడికి గర్భం పోతుంది" తనకు తెలిసిన సలహా చెప్పాడు.

"అలాంటి నాటువైద్యం ప్రారంభిస్తే ఏం జరుగుతుందో తెలుసా? మా పక్కింటి ఆదిలక్ష్మి ఆ పనిచేసే ప్రాణం మీదకి తెచ్చుకుంది. చివరికి ఎలాగో బయటపడిందిగానీ పీనుగులాగా తయారైంది"

"మరెలా?"

"అది నువ్వే చెప్పు."

ప్రకాష్ ఏం మాట్లాడలేకపోయాడు.

జయ అందరిలాంటి పిల్ల కాదు. రెండు మాట్లాడితే ఎక్కువ ఒకటి మాట్లాడితే తక్కువ.

కాబట్టి ఆచితూచి అడుగెయ్యాలి.

"శనగపప్పు అలా పొలంలో పడిపోనీ. తరువాత ఆలోచిద్దాం" అన్నాడు తెలివిగా.

"పొలంలో విత్తనాలు వేసేవరకూ ఆగితే ఇక అంతే సంగతులు"

"మరిక ఏం చేద్దాం?"

"పెళ్లిచేసుకుందాంలే అని అనడంలేదు గదా నువ్వు?"

ప్రకాష్ అదిరిపడ్డాడు. అది అతను ఊహించని విషయం. కూలీ నాలీ చేసుకుని పొట్టపోసుకునే పిల్ల. కులంరీత్యా కూడా ఎంతో కిందవున్న పిల్ల. అలా అడుగుతుందని అతను అనుకోలేదు.

అందుకే షాక్ తిన్నాడు.

"ఏం ఈ కులం తక్కువ పిల్ల -అందునా రెండో మనువు పిల్ల ఇలా అడుగుతోంది, పిచ్చిగానీ పట్టలేదుకదా అని అనుకుంటున్నావా? ఏం నాతో పడుకునేటప్పుడు మాత్రం మా కులం గుర్తురాదా" అని నిలేసినట్లు కటువుగా అడిగింది జయ.

ఏం చెప్పాలో పాలుపోలేదు అతనికి.

అలా చూస్తుండిపోయాడు.

"ఏం తక్కువ నాకు. ఏదో మీరు కులంరీత్యా గొప్పగానీ మాకు లేనిదీ -మీకున్నదీ ఏమిటి? నేను పనికిరానా పెళ్ళాంగా? చెప్పు. మీ కులం ఆడవాళ్ళను చూస్తూనే వున్నానుగదా. వాళ్ళకంటే నేనే బావుంటాను" అంది అతను ఏం మాట్లాడలేకపోయినా.

అతనికి కళ్ళు తిరుగుతున్నాయి.

నెల తప్పింది తనకా? జయకా? అన్న అనుమానం వచ్చింది లేకపోతే తనకు కళ్లు తిరగడం ఏమిటి?

"సరే నే వెళ్ళొస్తాను. ఇంట్లోవాళ్ళు వేరుశనక్కాయలు వలుస్తున్నారు వెళ్ళాలి" అన్నాడ ఇక అక్కడ ఒక్కక్షణం వుండలేక.

"వెళ్ళు - నే వద్దన్నానా? మరి నన్ను ఏం చేయమంటావో చెప్పి వెళ్ళు."

"చెప్పడానికేం వుంది? వేరుశనగపప్పు వేసెయ్యనీ -తరువాత టౌన్ కి తీసుకెళ్ళి డాక్టర్ కి చూపిద్దాం"

"అంటే కడుపు పోగొట్టేస్తానంటావ్ గానీ పెళ్ళిచేసుకోవన్నమాట" నిష్టూరంగా అంది.

"అలా అనికాదు - పెళ్ళికైనా కడుపు వుంచాలా? దానిపాటికి అది దీనిపాటికి ఇది. కడుపు పోగొట్టుకుని నిదానంగా ఆలోచిద్దాం" బుజ్జగింపు ధోరణిలో అన్నాడు.

"నిదానంగా ఆలోచించడానికేముంది? ఇద్దరం ఏ గుడికో వెళ్ళామా -మూడుముళ్ళూ వేసుకుని వచ్చేశామా?" అన్నది జయ.

"నువ్వలానే మాట్లాడతావ్. నీకేంటి పూర్తిగా మునిగిపోయినదానివి నాకు అలా కాదే. కన్నవాళ్ళున్నారు, పెంచినవాళ్ళున్నారు, అక్కలున్నారు బావలున్నారు, అన్నదమ్ములున్నారు. నువ్వు పిలవగానే నీ మెడలో తాళి బొట్టు కట్టేస్తే వాళ్ళు ఏమైపోతారు? నన్నూ,నిన్నూ ఇంట్లోకి రానిస్తారా?" ప్రకాష్ ఈసారి కాస్తంత సీరియస్ గా అన్నాడు. పైకి కూల్ గా వున్నాడుగానీ లోపల ఉడికిపోతున్నాడు.

"అంటే నేనేనా అలా ఒంటరిగా వీధిలో నిలబడి వున్నది. నాకూ నీలాగే తల్లీ దండ్రీ వున్నారు. తోడబుట్టినవాళ్ళున్నారు. నాకు తెలియక అడుగుతాను - పెళ్ళన్నప్పుడే ఇన్ని మాటలు మాట్లాడుతున్నావ్. మరి రాత్రయితే పొలంగట్లుమీద నాతో దొర్లినప్పుడు మీ అమ్మా నాన్న గుర్తు రాలేదా? అక్కలూ బావలూ గుర్తుకురాలేదా? అప్పుడు గుర్తుకురానివాళ్ళు ఇప్పుడు మాత్రం ఎలా గుర్తొచ్చారు?" ఆమెకూడా అతనికంటే ఏం తగ్గలేదు.

జయ కథ అతనికి బాగా తెలుసు. మగాడికంటే ఏం తగ్గదు. ఆమె. అందుకే జాగ్రత్తగా ఈ విషయాన్ని డీల్ చేయాలనుకున్నాడు.

అందుకే తన విసుగునీ, కోపాన్నీ లోపలే దాచుకుని పైకిమాత్రం నవ్వుతూ. "ఎంతకంత ఆవేశపడిపోతావ్. ముందు జరగాల్సింది చూద్దాం. మొదట నీకొచ్చిన సమస్యను పరిష్కరించుకుందాం. ఆ తర్వాత సమయం చూసి నేను మా ఇంట్లో విషయం కదుపుతాను. వాళ్ళు ఒప్పుకుంటే సరి. లేకుంటే ఎటో వెళ్ళి గుళ్ళో పెళ్ళిచేసుకుందాం, సరేనా!

అంతేగానీ ఇప్పుడే - ఈ క్షణంలోనే విషయం తేల్చేయ్యమంటే నేనేం చేయాలో చెప్పు" అన్నాడు.

అప్పటికి ఆమె శాంతించింది.

"సరే నీ మాటమీద నమ్మకంతో ప్రస్తుతానికి ఒప్పుకుంటున్నాను. ఆ తరువాత ఏమైనా ఆటలు ఆడావా నేను అలాంటి ఇలాంటి ఆడదాన్ని కాను. మీ ఊరు రోడ్లు ఉరేసుకుని, నా చావుకి కారణం నువ్వేనని చీటి రాసిపెట్టి ఛస్తాను" అంది.

"ఛీఛీ అలాంటి మాటలనకు" అన్నాడు.

కాసేపు అవీ ఇవీ కబుర్లు ఆడాక ప్రకాష్ తిరుగుముఖం పట్టాడు. కానీ దారంతా ఒకటే ఆలోచనలు. జయను ఎలా వదుల్చుకోవాలో అర్థం కావడంలేదు. ఏదో మొగుడ్ని వదిలేసినపిల్ల కదా అని స్నేహం చేశాడు. అంతేతప్ప పెళ్ళిచేసుకుందామన్న తలంపు ఏ కోశానాలేదు. జయ అన్నట్టు ఆమెకి ఏం తక్కువకాదు. అంత అందమైన పిల్ల ఆంజనేయపురంలో లేదు. ముక్కుసూటిగా వయ్యహరించే మనిషి.

కానీ కులంకూడా ఎలాగో సర్దుకోవచ్చుగానీ రెండో మనువుపిల్లను ఎలా చేసుకోవడం?

ఇంట్లోవాళ్ళు అసలు ఒప్పుకోరు.

మరి జయను ఎలా కన్విన్స్ చేయాలో అర్థంకావడంలేదు. తెలిసి తెలియని ఊబిలో ఇరుక్కున్నానన్న భయం పట్టుకుంది.

నిజానికి ఇలాంటి సమస్యలు అతనికి కొత్తేంకాదు. చాలామంది ఆడపిల్లలతో అతను స్నేహం చేశాడు. కానీ ఏ ఆడపిల్ల దగ్గరా ఇలా తగులుకుపోలేదు.

ఊరి దగ్గరికొచ్చేటప్పటికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది ఆకాశమంతా నల్లటి మబ్బులు కమ్ముకున్నాయి. గాలి చల్లగా తగుల్తోంది.

ఇంటికొచ్చాడో లేదో వర్షం ప్రారంభమైంది.

ఆ రాత్రంతా వర్షం కురుస్తూనే వుంది.

వర్షంవల్ల మరో వారంవరకు వేరుశనగ విత్తనం కుదరదు. అటు జయ సమస్య, ఇటు వర్షం సమస్యా అతన్ని నిద్రకు దూరం చేశాయి.

ఉదయానికి వర్షం తగ్గింది.

ఇక ఎలానూ వారం పనులులేవు గనుక జయను టౌన్ కి పిలుచుకు వెళితే మంచిదనుకున్నాడు.

కానీ ధైర్యం చాలడంలేదు.

వ్యవసాయం అయితే బాగా చేయగలడుకానీ డాక్టర్ దగ్గరికి ధైర్యంగా వెళ్ళి నా గర్ల్ ఫ్రెండ్ కి అబార్షన్ చేయి అని అడగలేడు. అందుకే ఈ రోజు రేపు అంటూ వాయిదా వేసుకుంటూ వచ్చాడు.

పొలం దగ్గరిక్కూడా వెళ్ళడం మానుకున్నాడు.

అక్కడికి వెళితే జయ కనిపిస్తుందని భయం.

ఇలా రోజుకొక యుగంలా గడుపుతున్నాడు.

ఆ రోజు శనివారం.

మరో రెండు రోజులకు వేరుశనగ విత్తనం వేయాలి. విత్తనం వేయాలంటే రేపటినుంచి పొలం వెళ్ళాలి. ఓసారి మొత్తం దున్నించాలి. కానీ పొలం వెళ్ళాలంటే జయ కనిపిస్తుందని భయంగా వుంది.

ఏం చేయాలో పాలుపోక నిద్రరావడంలేదు.

అటూ ఇటూ పడకమీద దొర్లాడుగానీ కళ్ళు మూతలు పడడంలేదు. ఇక లాభంలేదు - ఒంటరిగా ఇలావుంటే పిచ్చి పడుతుందని చెప్పి జాన్ కి సెకండ్ షోకి వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు.

అప్పుడు టైమ్ రాత్రి తొమ్మిది గంటలయింది.

అకాశం తన ఒంటికంతా చీకటి పూసుకున్నట్టు కళ్ళు పొడుచుకున్నా ఏమీ కనిపించడంలేదు.

లుంగీమీద షర్ట్ వేసుకుని సినిమాకి బయల్దేరాడు.

థియేటర్ చేరుకునేటప్పటికి పదయింది.

టికెట్లు ఇస్తున్నారు. సినిమా ఏమిటో తెలియజేసే వాల్ పోస్టర్ కూడా చూడలేదు.

లోపలికెళ్ళి కూర్చున్నాడు. సినిమా మొదలయింది.

అది కన్నడం సినిమా డబ్బింగ్.,

మాయలు, మంత్రాలు, దయ్యాలు పరమ భయంకరంగా వుంది సినిమా. చలికాలం - అందునా వర్షంవల్ల జనం పలచగా వున్నారు. థియేటర్ లో కూర్చుని ఆ సినిమా చూడడం నరకంగా వుంది.

మొదటిసారి అతను భయం భయంగా సినిమా చూస్తున్నాడు. ఇంటర్వెల్ లో థియేటర్ లోనే షోడా తాగాడు. చలికాలంలో కూడా దాహం వేసిందంటే తను ఎంత భయపడ్డాడో తెలిసింది.

మధ్యలో వెళ్లిపోదాం అనుకున్నాడుగానీ అప్పుడయితే ఊరికి ఒంటరిగా వెళ్ళాలి. సినిమా వదిలాక ఎవరయినా తోడు వుండే అవకాశం వుంది.

అందుకే ఇంటర్వెల్ తర్వాత ఊరికివెళ్ళే ప్రయత్నం మానుకుని లోపలికివెళ్ళి కూర్చున్నాడు.

ఇంటర్వెల్ తర్వాత సినిమా మరింత భయానకంగా వుంది. ఓ ఆడపిల్ల దెయ్యంగామారి తనను రేప్ చేసి చంపేసిన నలుగురు కుర్రాళ్లని రకరకాలుగా చంపడం సినిమా ఇతివృత్తం.

ఎందుకనో ప్రకాష్ కి జయ గుర్తొచ్చింది. తన సమస్య చెప్పినా వారం రోజులుగా కనపడటం మానేశాడు. ఏమనుకుంటోందో? కొంపదీసి ఆత్మహత్య చేసుకుంటుందా? ఆ ప్రమాదం లేకపోలేదు.

ఒకవేళ ఆత్మహత్య చేసుకు చచ్చిపోతే తనతో చెప్పినట్లు పోలీసులకు చీటీ రాసి పెడుతుందా? అలా చేస్తే తనపై పోలీసుల కేసు - కోర్టుశిక్ష. అలా కాకుంటే ఈ సినిమాలోలాగా దెయ్యమైతనను పీక్కుతింటుందా ఏం చేస్తుంది?

ఈ ఊహలతో అతనికి నుదుటంతా చెమటలు పట్టేసింది. లుంగీతో తుడుచుకున్నాడు. కానీ చెమట ఆగడంలేదు. ఒంట్లో నీరంతా ఆవిరైపోతున్నట్లు నాలుక రబ్బరు ముక్కలా అయిపోతోంది. పెదవులయితే ఎండుటాకుల్లా తగులుతున్నాయి.

ఆ సినిమా చూళ్ళేక మధ్యమధ్యలో కళ్లు మూసుకున్నాడు, మొత్తానికి సినిమా అయిపోయింది.

గేటు దగ్గరికి వచ్చి తమ ఊరివాళ్ళు ఎవరయినా వున్నారేమో చూశాడు. కానీ విధి వక్రించింది.

ఎవరూ కనిపించలేదు.

ఏదో తెలియని భయం గుండెల్లో దూరి పిట్టలా చిన్నగా అరుస్తున్నట్టు ఫీలయ్యాడు.

ఇక అక్కడే వుంది చేసేదేమీ లేదు.

చెక్ పోస్టుకు వచ్చి టీ తాగాడు. సిగరెట్లు అలవాటు లేకపోయినా ఓ సిగరెట్ తీసుకుని వెలిగించాడు.

రెండు కిలోమీటర్లు చలిగాలిలో అంత రాత్రిపూట ఊరికి నడవడానికి భయమేసింది.

జ్వరం వచ్చేసిన ఫీలింగ్.

లారీలు ఆపి, ఊరివరకు ఎక్కించుకోమని బ్రతిమిలాడాడు. ఏ డ్రయివరూ కనికరించలేదు. మరికాసేపు వెయిట్ చేద్దామంటే చలి మనిషినంతా చుట్టేస్తోంది. అందుకే మొండి ధైర్యంతో బయలుదేరాడు.

రోడ్డుపక్కనున్న ముళ్ళపొదలు పద్మాసనం వేసుక్కూర్చున్న దెయ్యాల్లా వున్నాయి. ఎవరయినా మనిషి కనిపిస్తే చాలు కాళ్ళు అతనికి తెలియకుండానే వణుకుతున్నాయి. కళ్ళు మూతలు పడుతున్నాయి. భయం రివ్వున పైకి ఎగురుతున్న పావురాయి రెక్కలు శబ్దంలా గుండెను తడుతోంది.

పళ్ళు బిగువున నడుచుకుంటూ వస్తున్నాడు.

ఊరు దగ్గర పడుతోంది. దూరంగా ఎలక్ట్రిక్ లైట్లు చీకటి చర్మం మీద లేచిన పళ్ళులా వున్నాయి.

కాళ్ళకు ఏదో అడ్డం వచ్చినట్లు నడుస్తున్న వాడల్లా తగ్గాడు . రోడ్డు పక్కగా తెల్లగా ఎవరో కూర్చున్నట్టున్నారు. పంచె కప్పుకున్న మగవాడా? లేక చీర కట్టుకున్న స్త్రీనా? ఎవరక్కడ వున్నది.

నాలుక దాహంతో పిడచకట్టుకుపోతోంది. భయం గుండెల్ని అణిచేస్తోంది. తలలో ఆ ఒక్క ఆలోచన తప్ప మరొకటిలేదు. కళ్ళు చిట్లించి చూశాడు.

ఆ ఆకారం కదలడంలేదు. "ఎవరూ?" అంటూ అరిచాడు. జవాబు లేదు. ధైర్యం తెచ్చుకుని మెల్లగా రెండు అడుగులు వేశాడు.

ఇప్పుడు బాగా కన్పిస్తోంది. అది మైలురాయి.

"ఛీఛీ వెధవ సినిమాకు పోయాను" అనుకుంటూ ఉర్లోకి వెళ్ళే రోడ్డులోకి తిరిగాడు.

అక్కణ్నుంచి ఊరు మరో ముప్పాతిక కిలోమీటరుంది. అక్కడ మామిడితోపులు వుండడంవల్ల చీకటి మరింత గాఢంగా వుంది. రోడ్డు పక్కనున్న దిరశన మాన్లు చీకట్లో భయంకరంగా కనిపిస్తున్నాయి.

కనుచూపు మేరలో ఓ చెట్టుకు ఏదో తెల్లగా వేలాడుతుండడం కనిపించింది. ఠక్కున ఆగాడు.

శ్వాస ఆడనంత భయం శరీరాన్ని చెమటలో ముంచెత్తుతోంది. కళ్ళు చిట్లించి చూశాడు.

ఏదో ఆకారం చెట్టుకొమ్మకు వేలాడుతోంది.

అది ఖచ్చితంగా మనిషేననిపించింది.

అలా అన్పించడంతోనే మొత్తం శరీరానికే పక్షవాతం వచ్చినట్లు నీరసించిపోయాడు. భయం గుండెల్ని అతిదారుణంగా చీల్చేస్తున్నట్లుంది.

నోటమాట రావడంలేదు.

కొంపదీసి జయ ఉరేసుకు చావలేదుకదా.

ఆ ఆలోచనే అతన్ని వణికిస్తోంది.

ఒకడుగు ముందుకు వేశాడు. ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. అది మనిషే.

చెట్టుకు వేలాడుతోంది మనిషే అనిపించాక మరింత భయపడి పోయాడు ప్రకాష్. బేరుపంపులాగా శరీరంలోంచి చెమటను తోడుతోంది భయం. మరో అడుగు వేశాడు.

చెట్టుకు వేలాడుతోంది స్త్రీ అన్న అనుమానం వచ్చింది. పూలపూల తెల్లచీరలా అనిపించింది. ఉరేసుకుని అరగంట కూడా కానట్లు కాళ్ళు కొద్దిగా వూగుతున్నట్టు కూడా అనిపించింది.

తను కనపడకపోయేసరికి జయ గర్భం ఎలా పోగొట్టుకోవాలో తెలియక, పెళ్ళి చేసుకుంటానన్న నమ్మకం పోయాక ఉరేసుకుని చచ్చిపోయిందా? ఏదో వికారం కడుపునంతా కలబెట్టినట్టుంది.

వాంతి రాబోతుంటే అణుచుకున్నాడు.

వేలాడుతోంది జయ అయితే ఏమిటి చేయడం? తెల్ల వారే సరికల్లా ఊరికంతా ఈ విషయం తెలిసిపోతుంది. చేతుల్లోనో, జాకెట్లోనో వుంచుకున్న చీటీ పోలీసులచేత చిక్కుతుంది.

పోలీసులు తనను పట్టుకుపోయారు. ఊర్లో తనకున్న పేరంతా తుడిచిపెట్టుకుపోతుంది. వ్యవసాయం మూలపడిపోతుంది తను ఎంత ధైర్యవంతుడో జనానికి అర్ధమైపోతుంది. ఆడపిల్లను మేనేజ్ చేయలేని చవట దద్దమ్మకింద అందరూ జమ కట్టేస్తారు.

ఎలా? ఇప్పుడేమిటి చేయడం?

అతని మెదడంతా భారంగా తయారయింది. చెమటలో ముంచి లేపినట్టు శరీరం చల్లగా తగులుతోంది.

అతను మరో అడుగు ముందుకేశాడు.

కళ్ళు సాగదీశాడు.

సందేహం లేదు. వేలాడుతోంది మనిషే.

ఇక ఒక్కక్షణం ఆలస్యం చేయలేదు.

పరుగు లంకించుకున్నాడు. ఆకారం వేలాడుతున్న చెట్టును క్రాస్ చేస్తూ అటు చూడకూడదనుకుంటూనే ఓ క్షణంపాటు కళ్ళను అటు తిప్పాడు.

స్త్రీ శవం నిస్తేజంగా వేలాడుతోంది.

పరుగు మరింత పెరిగింది.

వెనక్కైనా తిరిగి చూడలేదు.

లుంగీ ఊడిపోతుంటే నిలబడి కట్టుకోనైనాలేదు. అలా అంచుల్ని చేతుల్లో కుక్కుకున్నాడు -అంతే.

ఊరు సమీపించినా పరుగు ఆపలేదు.

రెండు మూడు కుక్కలు వెంటపడి ఆ తర్వాత అతని వేగం అందుకోలేక వెనకపడిపోయాయి.

అని ఊరు ఊరునంతా తట్టి లేపుతున్నట్టు మొరగడం మాత్రం ఆపలేదు.

ఎలా వచ్చాడో అతనికేమాత్రం గుర్తులేదు.

ఇంటికొచ్చి తిన్నెమీద వాలిపోయాడు.

ఇంట్లో వాళ్లని లేపబుద్ధి కాలేదు.

అలానే పడుకుండిపోయాడు.

ఒళ్ళంతా తేలిపోతోంది. జ్వరం వచ్చిన ఫీలింగ్. లోపలున్న కండరాలన్నీ ఉడికిపోతున్నట్టు సెగ పైకి కొడుతోంది. తల బద్దలయి పోతోంది.

కళ్ళు మూసుకున్నాడు. మగత కమ్మేస్తోంది.

ఏవేవో దృశ్యాలు కళ్ళముందు తోలుబొమ్మల ఆటలోలాగా కదులుతున్నాయి.

లోపలున్న వేడి పైకి చిమ్ముతున్నట్లు భావన.

జ్వరంలో ఏదో కలవరింతలు, పిచ్చిపిచ్చిగా అరుస్తున్నాడు. ఈ శబ్దాలకు కాబోలు ఇంట్లో వాళ్ళు లేచి బయటికి వచ్చారు.

తిన్నెమీద అలా పడిపోయిన ప్రకాష్ ని చూసిన వాళ్ళకు ఏం జరిగిందో ఊహకు అందలేదు.

అతన్ని తట్టి లేపారు.

"ఏమైంది? ఒళ్ళిలా కాలిపోతోంది. కలవరిస్తున్నావ్ -ఏం జరిగింది?" అని అడిగారు.

ప్రకాష్ ఏదో చెప్పాలని నోరు తెరిచాడుగానీ ఏమీ చెప్పలేక పోతున్నాడు.

కళ్ళలోంచి నీళ్ళు కారిపోతున్నాయి.

"ఏమైందిరా?" వాళ్ళు అతన్ని కుదుపుతూ అడిగారు, అతని వాలకం చూస్తుంటే కంగారుగా వుంది.

"సినిమా -మధ్యలో....." అంతవరకు మాటలు వచ్చాయిగానీ ఆ తరువాత గొంతు మూగబోయింది.

"మధ్యలో " వాళ్ళు అందిస్తున్నారుగానీ అతను అందుకోలేక పోతున్నాడు.

మధ్యలో భయపడ్డాడని వాళ్ళకి అర్ధమైంది. లోపలికి లాక్కెళ్ళి పడుకోబెట్టుకున్నారు.

మరుసటిరోజు నుంచి జ్వరం బాగా ఎక్కువైంది. మూసిన కళ్ళు తెరవలేకపోయాడు.

కాళహస్తికి తీసుకెళ్ళి పెద్ద మంత్రగాడిచేత మంత్రాలు వేయించారు. తాయెత్తులు కట్టించారు, డాక్టర్ చేత ట్రీట్ మెంట్ ఇప్పించారు

ప్రకాష్ తిరిగి మామూలు మనిషి అయ్యేటప్పటికి పదిహేను రోజులకు పైగానే పట్టింది.

అప్పటికి విషయం ఊరంతా తెలిసిపోయింది. సినిమా నుంచి వస్తూ ఊరకనే జడుసుకున్న ప్రకాష్ ని ఊరు జనమంతా ఆట పట్టించారు. ధైర్యస్థుడని పొగిడిన నోళ్ళే పిరికిపంద అని ఎగతాళి చేశాయి. అతను కనిపిస్తే చాలు దీన్ని గుర్తు చేసి ఆట పట్టించారు.

ప్రకాష్ అందరికంటే చివరన వేరుశనగ విత్తనాలు వేశాడు. జయ ఓ దులుపు దులిపేసింది. ఇష్టం వచ్చినట్టు తిట్టింది. ఊరు ఊరంతా ప్రకాష్ ఎంత మోసగాడో పబ్లిక్ గా వివరించి మరీ చెప్పింది.

"అయ్యయ్యో ఆడపిల్లను ఎలా మేనేజ్ చేయాలో తెలియనిచవట" అని వెంకట రమణ నుంచి అందరూ తన ఈడువాళ్ళు ప్రకాష్ పరువు తీసేశారు.

"ఇలా ప్రకాష్ తిక్క కుదిరింది" అని చెప్పడం పూర్తి చేశాడు సుబ్బారావు.

"ఇంతకి ఆ రోజు చెట్టుకు వేలాడింది ఎవరు?" యోగీంద్ర అడిగాడు.

"అది ఇప్పటివరకూ సీక్రెట్. అది తెలిస్తే మొత్తం తిరగబడి పోతుంది. అదంతా కేవలం ప్రకాష్ భ్రమ అని జనం నమ్మితేనే ప్రకాష్ పిరికివాడన్న బిరుదును అలా వుంచేస్తారు. కాబట్టి నాది ఎంత లూజ్ టంగ్ అయినా ఇది మాత్రం చెప్పనుగాక చెప్పను" అన్నాడు ఆకాశవాణి సుబ్బారావు.

"వెంకటరమణ కదూ" రంగడు తన సందేహాన్ని బయటకు చెప్పాడు.

"మీరు ఎవరనుకున్నా నాకేం అభ్యంతరంలేదు" అంటూ లేచాడు సుబ్బారావు ఇంటికి వెళ్ళడానికి.

అతన్ని అందరూ అనుసరించారు.

"వాళ్ళంతా వెళ్ళిపోయారు" అని కుర్రకారంతా రచ్చబండ దగ్గర నుంచి బయలుదేరాక వచ్చి చెప్పాడు చిట్టి.

అక్కడ వాళ్ళు వున్నారనే ఆగిపోయింది చంద్రరేఖ. ఆమె అరగంట క్రితం వాసూ దగ్గరకు వెళ్ళడానికి బయలుదేరింది. కానీ రచ్చబండ దగ్గర యువకులంతా కబుర్లాడకుంటున్నారని చిట్టి చెప్పడంతో ఆగిపోయింది.

వాళ్ళ ముందు నుంచే శివాలయానికి వెళ్ళాలి.

అంత రాత్రిపూట తను వెళుతున్నానంటే కుర్రకారు ఊరకుండరు. ఎక్కడికి వెళుతున్నానో అని ఆరాలు తీస్తుంది. వాసూ వ్యవహారం బయట పడుతుంది. అతను పెద్దింటి అల్లుడు. అతని బలహీనత నలుగురికి తెలియడం అంత మంచిది కాదు.

అందుకే చిట్టిని పిలిచి -

"నువ్వు రచ్చబండకు దూరంగా వుండు. వాళ్ళు ఇళ్ళకు వెళ్ళగానే నాకొచ్చి చెప్పు" అని పంపించింది.

అరగంట క్రితం వెళ్ళిన చిట్టి ఇప్పుడే వచ్చాడు.

"మరైతే నేనలా వెళ్లొస్తాను" అని టార్చ్ తీసుకుని బయల్దేరింది చంద్రరేఖ. గోధుమ రంగు కాటన్ చీరలో ఆమె మెరిసిపోతుంది. ఆమె తెల్లటి పెద్దకళ్ళు చీకటికి మరింత చిక్కదనాన్ని తెచ్చిపెడుతున్నాయి. గంజిపెట్టి ప్రెస్ చేయడంతో స్టిఫ్ గా వున్న కాటన్ చీర ఆమె వంపుసొంపుల్ని మరింత బహిరంగపరుస్తున్నాయి. అదే రంగు జాకెట్టు ఆమె ఎదను మరింత ఎత్తి చూపుతోంది. దానికిందనున్న బ్రా రెండు పెద్ద గుండ్రటి వస్తువుల్ని మింగేసిన కొండచిలువలా కనిపిస్తోంది.

ఆమె మెల్లగా నడుస్తోంది.

ఆమె ఒంటినుంచి వస్తున్న సుగంధాల పరిమళం గాలి సాంద్రతను పెంచుతోంది.

ఆమె శివాలయం చేరుకుంది.

ఆమెను దూరం నుంచే పసిగట్టాడు వాసూ.

అప్పటికింకా నిద్రపోలేదతను. సిగరెట్టు తాగుతున్నాడు. అయితే మునుపటిలా అతను దాన్ని కుతితో, స్పీడ్ గా తాగడంలేదు. నిదానంగా ఒక్కో పఫ్ లాగుతూ పూర్తిగా ఎంజాయ్ చేస్తున్నాడు.

అదంతా చంద్రరేఖ ట్రైనింగే.

"ఏ పనైనా సరే పదినిముషాల్లో పూర్తయ్యేది ఇరవై నిముషాల్లో ముగించు" అని పదే పదే చెప్పింది.

దాంతో అతను ఆమె చెప్పినట్లే ప్రాక్టీస్ చేయడం ప్రారంభించాడు. ఉదయం నిద్రలేచింది మొదలు ఆమె చెప్పినట్లే చేసేవాడు.

బెడ్ కాఫీ అంతకు ముందైతే ఎవరో వెనుక తరుముతున్నట్లుగా రెండు గుక్కల్లో గబగబా తాగేసేవాడు. బలవంతాన ఆ తొందరంతా పోగొట్టుకున్నాడు.

"నువ్వు ఏ పని చేస్తున్నా దాన్ని ఎంజాయ్ చేసే విధంగా నిదానంగా చెయ్" అని చంద్రరేఖ చెప్పింది గుర్తుకు తెచ్చుకునేవాడు. కాఫీ రుచి నాలుకంతా కమ్మేసుకున్నాక మరో సిప్ చేసేవాడు.

ఇదంతా శశి గమనిస్తోంది. తన భర్తలో కలుగుతున్న మార్పులను ఆమె పసిగట్టింది.

ఇంతకు ముందులా భార్యను చూస్తే అతను ముభావంగా వుండడం లేదు. ఆమె అడిగిన దానికి ఎంచక్కా ఓపిగ్గా సమాధానాన్ని చెబుతున్నాడు అయితే ఇంకా అతను భార్యను దగ్గరకు తీసుకునే స్థాయికి రాలేదు.

ఎప్పటికప్పుడు అతని ప్రోగ్రెస్ గురించి తెలుసుకుంటూనే వుంది చంద్రరేఖ.

వీలైనప్పుడు, అవసరమైనప్పుడు అతనితో మాట్లాడుతూనే వుంది.

ఇప్పటికి సంతృప్తి చెందింది చంద్రరేఖ. అతనిలో తొందరంతా పోయింది. ఇక మిగిలింది అతనికి పడకలో ఎలా నిదానం పాటించాలో నేర్పాలి. ఆ టెక్నిక్ కూడా నేర్పిస్తే అతను పూర్తిగా బాగుపడ్డట్టే.

అతను తను చెప్పినట్టు తనలో వుండే తొందర పోగొట్టుకోవడంతో అతనికివ్వాల్సిన బహుమతి ఇవ్వాల్సింది. అందుకే ఆమె ఇప్పుడు అతన్ని వెదుక్కుంటూ వచ్చింది. అతను బాగై పోతే శశికి ఆటోమేటిక్ గా బాగయిపోతుంది.

"రా ఆంటీ -చాలా రోజులైందే కనిపించి" అన్నాడు ఎంతో ఆనందంగా వాసు.

చంద్రరేఖంటే ఇష్టంతోపాటు గౌరవం కూడా కలుగుతోంది ఇప్పుడు అతనికి.

"ఏం చేయను వాసూ నీలాగా ఎందరో, అందర్నీ బాగుచేయాలి కదా" అంది.

ఆ మాటలు కూడా ట్రీట్మెంట్ లో ఒక భాగమే. మానసికంగా దెబ్బతిన్నది తను ఒక్కడే కాదని, తనలాగా చాలామంది వున్నారని తెలియడంవల్ల పేషెంట్ ఇదంతా తన ఒక్కడి సమస్యే కాదని అనుకుంటాడు.

ఆమె అతని పక్కగా కూర్చుంది.

దేవాలయం ముందు భాగాన వున్న ఎలక్ట్రిక్ లైట్ కాంతి అక్కడంతా మసగ్గా పరుచుకుంది.

ఆకాశంలోంచి తన కోసమే దిగిన అప్సరసలా వున్న ఆమెను కళ్ళు ఆర్పకుండా చూస్తున్నాడు.

"శశి ఎలా వుంది?" అని అడిగింది. ఈ మధ్య శశి వివరాలు ఏమీ తెలియవు ఆమెకి.

"అలాగే వుంది. అయితే మునుపటికన్నా కొద్దిగా మెరుగు. ఈ మధ్యన శుభ్రంగానే బట్టలు కట్టుకుంటోంది" అతను బాధతో చెప్పాడు.

"నువ్వేమీ దిగులుపడకు. ఆమె జబ్బు తాత్కాలికమే. ఆమె బాగవ్వాలంటే ముందు నువ్వు బాగుపడాలి. ఆమెకి మగతోడు కావాలి. అదీ భర్తే కావాలి. కోరికలు తీరకపోవడంవల్ల వచ్చిన జబ్బు మాత్రమే. నీతో ఇప్పుడు ఎలా వుంటుందో?"

"బాగానే మాట్లాడుతోంది. ఇంటి దగ్గరే పడుకోవాలని రోజూ బలవంతం చేస్తోంది"

"మరి పడుకోపోయావా?"

"అదీ.....అదీ" అతను అంతకుమించి చెప్పలేకపోతున్నాడు. ఆ విషయంలో ఇంకా అతనికి కాన్ఫిడెన్స్ రాలేదు. స్త్రీ అంటే ఇంకా భయం పోలేదు. తను అక్కడ మిగిలిన విషయాల్లాగే తొందరపడకుండా ఉండగలడా? అదే అనుమానం పీకుతోంది. అతన్ని. అందుకే ధైర్యం చేయలేకపోతున్నాడు.

"అలా నీళ్ళు నమలకు. భార్యని సుఖ పెట్టడమంటే అదేదో గొప్ప విద్య అని అనుకోకు" అంది.

అతను ఏమీ మాట్లాడలేకపోయాడు.

కారణం అది అతని దృష్టిలో బ్రహ్మవిద్యే. అలా అతను పెళ్ళి కానప్పట్నుంచీ అనుకుంటున్నాడు. అలా అతను అనుకోవడానికి అతని స్వంత ఊర్లో వున్న కోదండం ప్రధానమైన కారణం.

ఎప్పుడయినా సాయంకాలం నలుగురు గుమిగూడినప్పుడు ఈ టాపిక్ వచ్చేది.

"ఆడదంటే తమాషా అని అనుకుంటున్నారు మీరు. స్త్రీకి మగాడి కన్నా అరవై రెట్లు ఎక్కువగా కోరిక వుంటుంది. మన పురాణాల్లో అంతా ఇదే చెప్పారు. అందుకే స్త్రీని బయటికి పంపకూడదనేది పెద్దలు" కోదండం అలా చెప్పేవాడు.

అప్పుడతనికి నలభయ్ ఏళ్ళుండేవి.

యువకులంతా చుట్టూ చేరినప్పుడు అతను మరింత విజృంభించేవాడు.

"మగాడు పడక విషయంలో చాలా వీక్. స్త్రీ ఎంతో పవర్ ఫుల్. ఆమెను సుఖపెట్టాలంటే మగాడికి గుండె ధైర్యం వుండాలి. ఆమెకి ఏదయినా అసంతృప్తి కలిగితే ఇక భర్తనయినా సరే ఖాతరు చేయదు.

అడ్డదార్లు తొక్కుతుంది. అందుకే మన ఇళ్ళల్లో స్త్రీలను అదుపాజ్ఞల్లో పెట్టేది" ఇలా కోదండం చాలా అబద్ధాలన్నీ చెప్పేవాడు. అతనికి శాస్త్రీయమైన అవగాహన ఏంలేదు. అంతా గాలి కబుర్లే.

"స్త్రీని సుఖపెట్టడమనేది జరగని పని. ఎంతమంది మగవాళ్ళనైనా ఆమె భరించగలదు. మరి మగాడు. ఆవేశం తగ్గిపోయాక రంభ మీదపడ్డా చేతులెత్తి నమస్కారం పెట్టేయ్యాల్సిందే" ఇలా కోదండం మాటలన్నీ వాసూలో బలమైన ముద్రవేశాయి.

స్త్రీని సుఖపెట్టలేమన్న భయం పట్టుకుంది. స్త్రీ ఒక పట్టాన తృప్తి చెందదన్న నమ్మకం పెరిగింది.

కోదండం తన చెత్త వాదనలతో చెడగొట్టిన యువకుల్లో వాసూ ఒకడు.

అలాంటి అర్ధంలేని భయాలు గుండెల్లో గూడుకట్టుకుపోయాయి. అటువంటి సమయంలో అతనికి శశితో పెళ్ళయింది.

మొదటిరోజు పడకటింటికి వెళ్ళేటప్పుడు అతనికి కోదండం మాటలే గుర్తొచ్చాయి. అందునా శశి చెయ్యెత్తు మనిషి. ఆమె ఒడ్డూ పొడవుతో ఆరోగ్యంగా కనిపిస్తున్న తన భార్యను చూడగానే అతనికి చెమటలు పట్టాయి. అతని భయం పోలేదు. ఆ భయంతో ఎన్ని తప్పులు చేయాలో అన్నీ చేశాడు.

అతని తప్పిదాన్ని శశి చెప్పలేకపోయింది తనకు ఏం కావాలో తన ఇష్టాలు ఏమిటో కూడా తెలిసేటట్లు ప్రవర్తించలేకపోయింది.

"పడకటింట్లో స్త్రీని సుఖపెట్టే బాధ్యత మగవాడిదే" అనుకోవడం వల్ల చాలామంది స్త్రీలు ఉలకరు, పలకరు. భర్త చేతుల్లో వాళ్ళు బొమ్మల్లా అయిపోతారే తప్ప రక్తమాంసాలున్న మనుషుల్లా వుండరు తమకు ఏది ఇష్టమో, ఎలా ఇష్టమో, తన టెంపర్ మెంట్ ఏమిటో నోరు తెరిచి చెప్పరు. అలా మూగెద్దులా వుండిపోతారు.

భర్తతో అయినాసరే -పడకలో మాట్లాడకూడదు. పతివ్రతల లక్షణం అదే అని అమ్మలక్కలు చెప్పడంవల్ల ఏ ఆడపిల్లా పడకటింట్లో ఫ్రీగా వుండదు.

శశికూడా అంతే! ఇలా ఇద్దరూ అర్ధంలేని వాటిని అనుసరించబోయి దారుణంగా ఫెయిలయ్యారు.

"మనసులో ఎలాంటి సంతోషాలు లేకుండా సహజంగా వుంటే చాలు. శరీరాలు వాటంతట అవి సుఖపడతాయి" అంది చంద్రరేఖ అతను ఎంత సేపటికి ఏం మాట్లాడలేకపోవడంతో.

"శశి మరీ రిజర్వ్ డ్ గా, మూడీగా వుంటుంది" ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పాడు.

"పడకటింట్లో భర్తవైపు పూర్తిగా కళ్ళెత్తి చూడడం కూడా మహా పాపం అని బోధించే మనదేశంలో ఆడపిల్లలు అలానే వుంటారు. మనమే వాళ్ళని మార్చుకోవాలి. శశికి నేను చెబుతాలే. ముందు నువ్వు నీ బలహీనతను పోగొట్టుకోవాలి. నీ గురించి అంతా తెలుసుకుంటూనే వున్నాను. నీలో మునపటి తొందరంతా పోయింది. కంగ్రాచ్యులేషన్స్" అంది.

అతను పొంగిపోయాడు! ఆమె అలా పొగడడంవల్ల నూతనోత్సాహం వస్తోంది" థాంక్స్ ఆంటీ" ముద్దు ముద్దుగా సిగ్గుపడుతూ చెప్పాడు.

"నువ్వు త్వరగా ఇంట్లో పడుకునే రోజులు వచ్చేస్తున్నాయి. అయితే ఇంకా కొంత ట్రైనింగ్ అవసరం. సరేనా" అన్నది చంద్రరేఖ.

ఆ ట్రైనింగ్ ఏమిటో అతను వూహించలేకపోయాడు. తనకీ అక్కడా ఇక్కడా పడుకోవడం ఇబ్బందిగానూ, అవమానకరంగానూ వుంది.

ఎంతో హాయిగా భార్యతో నిద్రపోవాలని అతనికీ ఆరాటం ప్రారంభమైంది.

"నువ్వు తొందరగా పోగొట్టుకున్నావు గనుక నీకో బహుమతి ఇవ్వాల్సి వుంది" అంటూ అతనికి ఎదురుగా తిరిగి కూర్చుంది చంద్రరేఖ.

అవునాంటీ అని చెప్పాలనుకున్నాడు. కానీ ఏదో మొహమాటం అడ్డొచ్చింది.

ఇంతకీ ఆ బహుమతి ఏమిటన్న ఆలోచన మొదలయింది ఎంత ఆలోచించినా ఏమీ తట్టడంలేదు.

వాళ్ళిద్దరి మధ్యా నిశ్శబ్దం తెరలా పరుచుకుంది.

ఆమె నవ్వుతూ అతనివైపు చూస్తోంది.

ఎర్రటి పెదవులమీద సాగిన చిరునవ్వు సాయం సంధ్యలోంచి పుడుతున్న చంద్రవంకలా వుంది.

"నేనిచ్చే బహుమతి..." అంతవరకే అని ఆపైన డీటైల్స్ అనవసరం అన్నట్లు అతని చేతుల్ని తీసుకుని తన భుజాలపైన వేసుకుంది అతనికి ఆమె ఇస్తున్న బహుమతి అర్ధమైంది.

చిన్నతనం - బాల్యంలోంచి చొచ్చుకువస్తున్న యవ్వనం - జమునారాణి బాత్రూమ్ లో ఆమె బుజాలమీద తమ చేతులు వేయడం - అవి మెల్లగా కిందకి దిగడం - అన్నీ ఫ్లాష్ లాగా వెలిగాయి అతనిలో.

ఆమె అపురూపమైన బహుమతి ఇస్తున్నట్లు అతను థ్రిల్లింగ్ గా ఫీలయ్యాడు.

ఏ సంఘటనతో తాను తొందర నేర్చుకున్నాడో అదే సంఘటన తిరిగి రిపీట్ అవుతోంది. అయితే అప్పుడు తను ఏమీ తెలియని చిన్న పిల్లవాడు. ఇప్పుడు పెద్దవాడయ్యాడు.

జమునారాణి కళ్ళముందు కదులుతోంది.

బొద్దుగా, ముద్దుగా , కళ్ళల్లో ప్రమిదలు పెట్టుకున్నట్లు మెరిసిపోయే కళ్ళతో, అందంగా, ఆకర్షణీయంగా, అమాయకంగా కనిపించే జమునా రాణిని అతను గుండెలనిండా నింపుకున్నాడు.

చిన్నతనంలో తన నరాలను మెలితిప్పిన అనుభవం ఇన్నేళ్ళ తరువాత తన చేతుల్లోకి వచ్చింది.

"జమునా......జమునా..." అంటూ అతను ఏదో ట్రాన్స్ లో వున్నట్లు కలవరిస్తున్నాడు.

తన చిన్ననాటి చెలి - ఇంతకాలానికి తిరిగి నన్ను ఆనందంలో ఊయల ఊపడానికి వచ్చింది.

"జమునా....జమునా" అతను అదోలాంటి తన్మయత్వంతో పిలుస్తున్నాడు.

"నువ్వు దూరమయ్యాక ఈ చిట్టిదేహం నీకోసం ఎంత కృశించిపోయిందో నీకు తెలుసా?

నీ వియోగాన్ని భరించలేక ఈ చిన్ని గుండె ఎన్ని ముక్కలైపోయిందో నీకెరుకా?

"జమునా! నా కోసం మళ్ళీ తిరిగివచ్చావా అంటూ - అతని హృదయం చెబుతున్న మాటలు అతనికి మాత్రమే వినిపిస్తున్నాయి.

అతని చేతులు చంద్రరేఖ భుజాలమీదనుంచి మెల్ల మెల్లగా జారి ఆమె ఎదమీదకి చేరాయి.

అతని చేతుల పట్టు బిగుసుకుంది.

అతని వేళ్ళు లయబద్ధంగా కదులుతున్నాయి

అయితే అప్పటికి ఇప్పటికీ ఒకటే తేడా.

అప్పుడున్న తొందర ఇప్పుడు లేదు.

అతని వేళ్ళు నెమ్మదిగా రహస్యాన్ని శోధిస్తున్నాయి.

"చిన్నప్పటి ఈ అలవాటును నువ్వు మానుకోవాలి. ఆడపిల్ల ఎదురుగా వుంటే భుజాలమీద చేయి వేయద్దు. అలా వేశావనుకో -ఇక నువ్వు ఆగలేవు, భార్య దగ్గర నువ్వు బలహీనమైపోవడానికి కారణం అదే. చిన్నప్పుడు వున్న

అలవాటుని నువ్వు అంత ఈజీగా వదులుకోవు. అందుకు స్ట్రాంగ్ డిటర్మేషన్ కావాలి" తనమీద చేతులు వేసిన వాసూతో అంది చంద్రరేఖ.

అతను రక్కున చేయి తీసేశాడు.

"జమునారాణి వేరొకరి భార్య. ఆమె మీ ఇంట్లో పనిమనిషి. నువ్వప్పుడు చిన్నపిల్లాడివి ఎదో సరదాగా నువ్వు అఆడుకునే ఆటగా భావించింది.

ఆమె కేమీ ఇంట్రెస్ట్ వుండి వుండదు. అందుకే కేవలం నీకోసమే ఆ కాసేపు ఆమె అలా నులుచుండేది. ఇది ఎవరికైనా తెలిస్తే తన పని పోతుంది. అందుకే తొందరపడేది అన్నది చంద్రరేఖ..

అవునన్నట్టు తల ఊపాడు అతను.

"ఇప్పుడు నీకు పెళ్ళయింది. భార్యతో గడపడానికి నీకు ఎంతో తీరుబడి వుంటుంది.

అందుకే నువ్వు భుజంమీద చేతులు వేసేదానితో శృంగారాన్ని మొదలుపెట్టకు. ఇది నువ్వు వెంటనే ఆచరించాల్సిన మొదటి పాయింట్.

"అలానే ఆంటీ" అన్నాడు వాసు. అతనిలో తప్పు సరిదిద్దుకుంటానన్న భావన వుంది.

"భార్యాభర్తల మధ్య శృంగారం చిన్న నీటిఊటలా మొదలవ్వాలి. మధ్యలో బలం పుంజుకుని కొండలమీదనుంచి దూకే జలపాతం కావాలి. కిందకి దూకిన తరువాత మెల్లగా ప్రవహించే కాలువలాగా ఇద్దరూ తన్మయత్వంతోసాగిపోవాలి"

అతను శ్రద్ధగా వింటున్నాడు.

"మొదట పడకటింట్లో దూరంగానే ఆ యావను ప్రదర్శించుకు. తనంటే నీకెంత ఇష్టమో .,తను ఎదురుగా లేనప్పుడు ఆమె పట్ల నీకు కలిగే ఆలోచనలన్నీ చెప్పు, గుండెను చీల్చితే ఆమె బొమ్మే కనిపిస్తుందన్న రీతిలో అభిమానంతో మాట్లాడు.

ఇదంతా నటనగా వుండకూడదు.నటనైతే ఎక్కడో ఒకదగ్గర పట్టుబడిపోతావ్.

అందుకే నిజంగానే గుండెలు పగిలిపోయేంతగా ఆమెను ప్రేమించు. ప్రేమించడంతోనే సరిపోదు. ఆ ప్రేమకుసరిగా

ఎక్స్ ప్రెస్ చేయగలగాలి. అద్భుతంగా మాట్లాడగలగాలి. మాటలకు మంత్రశక్తి వుంటుందంటారు అందువల్లే ఎదుటి వ్యక్తి ఆ మాటలకు పడిపోవాలి. అలా మాట్లాడగలగాలి."

ఆమె ఓ క్షణం ఆగి తిరిగి ప్రారంభించింది.

"ఎప్పుడూ వుండే భార్యేకదా అని చులకనగా చూడకు. ఆమె కనపడితేనే నీ గుండెలయ మారాలి. ఒళ్ళంతా తీయగా మూల్గాలి. ఆమె నవ్వే నీలో శతకోటి ప్రకంపనాలు సృష్టించగలగాలి. ఇది ఎప్పుడు జరుగుతుందంటే నువ్వు ఆమెను బానిసలా కాకుండా స్నేహితుల్లా, నీ నెచ్చలిలా చూసినప్పుడే.

ఆమెకి నన్ను చూసినప్పుడు అలాంటి స్పందనలే కలగాలి. ఇది సాధ్యం కావాలంటే నీ అంత మంచివాడు, గొప్పవాడు ప్రపంచంలో లేడని నువ్వు నీ ప్రవర్తనతో రుజువు చేసుకోగలగాలి"

"నువ్వు చెబుతున్నది అక్షరాలా నిజం ఆంటీ"

"ఒకరిమీద ఒకరికి ఇలాంటి గొప్ప భావనలుంటేనే శృంగారం బావుంటుంది. భార్యాభర్తల మధ్య ఇలాంటి అనుబంధం వుండాలి. ఇక చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఎప్పుడూ మీరిద్దరూ ఒకరంటే ఒకరికి కొత్తగా, అపురూపంగా వుంటారు"

"ఆ జాగ్రత్తలు కూడా చెప్పు ఆంటీ"

ఆమె చెప్పడం ప్రారంభించింది.

"ఎప్పుడంటే అప్పుడు శృంగారంలోకి దిగిపోకూడదు ఇక వదిలి పెట్టడం వీలుకాదన్న ఫీలింగ్ కి ఇద్దరూ వచ్చేంతవరకూ కలుసుకోకూడదు. కొంతమంది అయిదు నిముషాల సమయం చిక్కితే చాలు తలుపుకు గొళ్ళెం పెట్టేస్తుంటారు. ఇది తప్పు.

ఇలా చేయడంవల్ల తొందరలో ఇద్దరికీ శరీరాలు సంతృప్తి చెందుతాయేమోగానీ మనసులు మాత్రం ఏదో చక్కని భావనలో బడిపోతాయి. కాబట్టి ఇద్దరూ వీలైనంత గేప్ ఇచ్చుకోవాలి. కావాల్సినంత ఏకాంతం వుందనిపిస్తేనే గదిలో దూరాలి. లేకపోతే మనసెంత తొందరపెడుతున్నా నిగ్రహించుకోగలగాలి.

రాత్రికి కలుసుకోవాలని ఇద్దరూ ఉదయమే నిర్ణయించుకోవాలి. ఇక అప్పట్నుంచీ మీ మనసులూ, శరీరాలు రెండూ రాత్రి ఎప్పుడౌతుందా అన్న ఆరాటంలో పడిపోతాయి. కొన్ని గంటలపాటు ఇలా ఈ ఆత్రుతతో గడపడం బావుంటుంది.

రాత్రికి కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు గనుక సాయంకాలానికి ఇంటికి చేరుకో. స్నానంచేశాక వీలైనంత స్థాయిలో సుగంధాలను ఒంటికంతా రాసుకో. నువ్వు నడిచి ఆమె దగ్గరికి వెళ్ళినప్పుడు గంధం చెక్క దగ్గరికి వచ్చినట్టు ఎదుటివ్యక్తి ఫీల్ కాగలగాలి.

చాలారోజులైంది కదా అని మీద పడిపోకూడదు. మాట్లాడడం ప్రారంభించాక చదరంగంలో రాజును కట్టెయ్యడానికి ఎత్తులు వేస్తాంకదా అలా శృంగారంలో దించే చిన్న ఆటలు ప్రారంభించు.

ఉదాహరణకు ఇద్దరూ బెడ్ మీద చేరిపోయాక ఫిలప్ ది బ్లాంక్స్ అనే ఆట ఆడుకోవచ్చు.ఒక పదాన్ని ఎత్తివేసి నువ్వోలైన్ చెబుతావు. మిస్ చేసిన పదం ఏమిటో ఆమె చెప్పగలగాలి. ఆమె ఓడిపోయిందనుకో నువ్వు నీ యిష్టం వచ్చినచోట
ముద్దుపెట్టుకోవచ్చు ఈ కండిషన్ ముందే పెట్టుకోండి.

ఇలా చేయడంవల్ల మీ శరీరాలు రెండూ శృంగారానికి కరెక్టుగా ట్యూన్ అయిపోతాయి. ఆ ఫిలప్ ది బ్లాంక్స్ ఆట కూడా శృంగారభరితంగా వుండాలి.

ఇలా అయిదు పది నిమిషాలు గడపాలి. మాటలకి ఓ పది నిముషాలు, కరిగిపోయాయన్న మాట. ఇంత జరిగాక నువ్వు వదిలే గాలికి కూడా చేతులుండి గిలిగింతలు పెట్టినట్టు నీ ఊపిరి తగలగానే ఆమె పులకించిపోవడం ప్రారంభిస్తుంది.

ఇలాంటప్పుడు మరీ నిగ్రహం కావాలి. డైరెక్టుగా ఎదీవద్దు. ముద్దులతో ప్రారంభించు. బెడ్ లో ఎదుటి వ్యక్తికి ఏమిష్టమో మాటలప్పుడే తెలుసుకోవాలి. ఆ వ్యక్తికి ఏదిష్టమో దాన్ని నువ్వు ఆచరించాలి. సాధారణఁగా ఏ ఆడపిల్లా చెప్పదు. ఎందుకంటే చెబితే మొగుడు ఏం అనుకుంటాడోననే భయంచేత.

అందుకే నువ్వు ఎప్పుడూ భర్త అన్న ఫీలింగ్ కలగనివ్వద్దు. ఏం చెప్పినా ఆయనేమీ అనుకోడన్న భావన కలిగించినప్పుడే ఆమె తనకు ఏం ఇష్టమో చెబుతుంది. ఆ వాతావరణం నువ్వు కలిగించగలగాలి.

అంతేతప్ప ఆమె నాకు సహకరించడంలేదని తప్పు ఆమెమీద నెట్టేయకు. ఇలా ఆమెకి, ప్లస్ నీకూ ఇష్టమైనవి చేస్తూ ఇక అసలు సంగతిలోకి వచ్చేయ్. ఇప్పుడు ఆవేశం పనికిరాదు.

మరీ ఆవేశం తట్టుకోలేనప్పుడు ఒకటినుంచి ఇరవైవరకు లెక్క పెట్టుకో. లేదూ మరో విషయం గురించి ఆలోచించడం మొదలుపెట్టు. ఇలా మైండ్ ని డైవర్ట్ చేయడంవల్ల వచ్చిన నష్టం ఏమీలేదు.

అప్పటికి నీ శరీరం నీ కంట్రోల్ లోకి వస్తుంది. తిరిగి నీ మనసుని శృంగారానికి మళ్ళించు. ఈసారి లెక్క పెట్టుకోవడం ఇష్టం లేకపోతే నీ తొడమీద నువ్వే గిల్లుకో. లేదూ ఉదయం నుంచి నువ్వేం ఆలోచించావో గుర్తుతెచ్చుకో. ఆమె ముఖం తృప్తితో వెలిగిపోయినప్పుడు, ఆమె శరీరం ముఖంలో కొట్టుకుపోతున్నప్పుడు నీ ఆనందం నువ్వు వెతుక్కో"

ఆమె చెప్పడం ఆగింది.

కాసేపయ్యాక "అర్ధమైందా?" అన్నట్లు చూసింది.

అతను అర్ధమైనట్లు తల ఊపాడు.

ఆమె మళ్ళీ ప్రారంభించింది.

"ఆ తరువాత వెంటనే మంచం దిగి వెళ్ళిపోతు. అంత సుఖం ఇచ్చిన వ్యక్తికి కృతజ్ఞతలు చెబుతున్నట్టు మరింత అభిమానంగా వుండు.

అంతేతప్ప నువ్వు కేవలం శృంగారంకోసమే దగ్గరికి చేరినట్టు ఆ వ్యక్తికి అన్పించకూడదు.

ఇక ఎప్పుడూ ఆ గదిలోనే గడపకండి. వీలైనంతవరకు ప్లేస్ లు మార్చేయండి. ఏ రోజు ఏ ప్లేస్ లో గడపాలో, ఆ రోజు ఏం బట్టలు వేసుకోవాలో, ఎలా అలంకరించుకోవాలో అనే విషయాలన్నీ ఓ బుక్ లో రాసుకోండి. దీనికోసం ఇద్దరూ కలిసి కంబైన్డ్ గా ఓ నైట్ డైరీ మెయిన్ టెయిన్ చేయండి.

నా మొగుడే కదా అని ఆమె, ఎప్పుడూ వుండే చర్యే కదా అని నువ్వు ఎలా అన్పిస్తే అలా ప్రవర్తించకండి. ముక్కుకి జలుబు చేసినా పక్కకి వెళ్ళి శుభ్రం చేసుకోండి. అంతేతప్ప ఒకరి ఎదురుగా ఒకరు అలాంటి పనులు చేయకండి. బట్టలు మార్చుకోవడం కూడా ఒకరి ముందు ఒకరు చేయకండి.

ఇలా ఎప్పుడూ అన్నీ కన్పిస్తూంటే కలుసుకోవాలన్న రోజు ఏం థ్రిల్ వుంటుంది చెప్పు? అందుకే బెడ్ లో తప్ప మీ శరీరం ఎలా వుంటుందో ఎదుటి వ్యక్తికి చూసే ఛాన్స్ ఇవ్వకండి.

ఇలా జాగ్రత్తపడితేనే ఆమె పైట తొలగితే చాలు నీ నరాల్లో పేలుడు మొదలవుతుంది. నీ ఛాతీ కన్పిస్తే చాలు ఆమె రక్తప్రవాహంలో మార్పొస్తుంది.

ఇలా ఒకరి శరీరాలు మరొకరికి అపురూపంగా కన్పించాలి. అలానే అలంకరణ కూడా. చాలామంది స్త్రీలు, మగవాళ్ళు బయటికి వెళ్ళే టప్పుడు ట్రిమ్ గా వుండి ఇంట్లో దరిద్రంగా వుంటారు. అలాంటి దృక్పథం మారాలి, ఇంట్లో వున్నా నీట్ గా వుండాలి.

అలా అంటే ప్యాంట్ లో చొక్కా టక్ వేసుకుని టైకట్టుకుని ఉండమని కాదు. వీలయినంత శుభ్రంగా, అందంగా వుండమని. ప్రపంచానికంటే మన పార్టనరే మనకు ముఖ్యం కాబట్టి.

ఇక చివరిది, ముఖ్యమైనది మరొకరితో నీ పార్టనర్ ని పోల్చుకోవద్దు ఎవరికి వారు గొప్ప. ఏదీ వ్యక్తికీ పరిమితంకాదు. నీ స్థాయినిబట్టే నీకు పార్టనర్ లభ్యమౌతుంది. కాబట్టి ఇక అసంతృప్తులు వద్దు -మరొకరి జీవితంతో పోల్చుకోవద్దు.

చాలామంది మగవాళ్ళు తమ స్త్రీలు సినిమాతారల్లా లేరని బాధ పడుతుంటారు. సినిమా తారలు ఎప్పుడూ గ్లామర్ గా వుండాలి. ఎందుకంటే అది వాళ్ళ వృత్తి కాబట్టి. వంటలవాడిచేత ఎప్పుడూ చిల్లులు గరేట ఒకటుంటుంది. అది అతని వృత్తి కాబట్టి"

ఆమె ఆగింది. అతను ఇంకా ఏం చెబుతుందాని కళ్ళార్పకుండా చూస్తున్నాడు.

ఇలా చంద్రరేఖ శివాలయంలో వాసూకి గురోపదేశం చేస్తున్న సమయంలో భూపతిరెడ్డి, దామాచారి పొలాల్లోపడి నడుస్తున్నారు.

"ఇంతకీ ఎవరింట్లో నిప్పు పెట్టబోతున్నాం?" దామాచారి రహస్యంగా అడిగాడు.

"గోవిందు ఇంటిలో" భూపతిరెడ్డి సీరియస్ గా చూస్తూ జవాబు ఇచ్చాడు.

"ఎందుకు ఆ ఇల్లు ఎన్నుకున్నారు?"

"గోవిందు అయితే ఊర్లో మరింత గందరగోళం చెలరేగుతుంది. ఎందుకంటే ఈ ఊర్లో గోవిందు కులపువాళ్ళే ఎక్కువ కాబట్టి. అవసరమైన సమయాల్లోనే జనానికి తమ కులం గుర్తుకొచ్చేది"

"బేషైన ఐడియా" దామాచారి మెచ్చుకున్నాడు.

"ఇంతకీ చంద్రరేఖ ఇంట్లో లేదుగదా?"

"లేదు! ఇప్పుడే ఇంటికెళ్ళి కనుక్కొస్తున్నాను"

"ఎక్కడికి వెళ్ళిందట?"

"ఎక్కడికో -ఎవరితోనో గడపటానికి చెట్లంట, పుట్లంట వెళ్ళుంటుంది. దాని కథ తెలిసిందేగదా? మగాడు తోడు లేకపోతే దానికి నిద్రపట్టదు. ఊరి ఊరినంతా చెడగొట్టేస్తుంది"

"మరి నేనెందుకు దాని కంటికి అన్లేదు?"

"అదో పెద్ద ఘనకార్యమని కాబోలు. పొగరు - అంతే అంతకు మించిన కారణం మరొకటి కనబడదు"

"అందుకేగదా దానిమీదన నాకింత కసి. ఈ దెబ్బతో దాని చావు ఘడియలు దగ్గరపడ్డట్టే"

"అంతేకదా?"

"అయితే త్వరగా రా"

ఇద్దరూ పరుగులాంటి నడకతో పొలాల్లోంచి ఊర్లోకి వచ్చారు.

ఊరు ఊరంతా నిశ్శబ్దమై మొనమీద గుచ్చుకుపోయినట్టు ఎక్కడా అలికిడయినా లేదు.

దొంగలు వచ్చే సమయం మించిపోయిందని కాబోలు కుక్కలు నిద్రలోకి ఒరిగిపోయాయి.

కట్లు తప్పించుకున్న ఒక గేదె అటూ -ఇటూ నల్లటి కొండలా కదులుతోంది. చీకటినుంచి మొలకెత్తినట్టు అక్కడక్కడా ఓ దీపం వేలాడుతోంది.

ఇంకా నిద్రరాని పక్షులు మాత్రం గొంతుచించుకుని అరుస్తున్నాయి. జోరీగలు ఆ అరుపులకు శృతి చేస్తున్నట్టు గయ్ మంటున్నాయి.......

భూపతిరెడ్డి వీధి మొదట్లో ఎలక్ట్రిక్ స్థంభం వెనక పాకిన నీడలా నిలుచున్నాడు.

దామాచారి ముందుకు కదిలాడు.

గోవిందు ఇల్లు చీకటిలో మునిగిపోయినట్టుంది. అది పెద్ద అడ్డా ఇల్లు. ఆ ఇంటికి చిల్లుపడ్డట్టు వెనకభాగాన చిన్న కిటికీ వుంది. లోపలున్న దీపం ముసలాడి ప్రాణంలా మిణుకు - మిణుకుమంటోంది.

దామాచారి కిటికీ పక్కన నిల్చుని లోపలికి చూశాడు. గోవిందు నులక మంచంమీద గేదెకి మనిషి ముఖం అతికించినట్టు కనిపిస్తున్నాడు. అతనికున్న పెద్ద పొట్ట కదులుతూ ఆ మనిషి బతికున్నట్టు ప్రపంచానికి చాటుతోంది. పాము పట్టేసుకున్నపుడు కప్ప అరిచినట్టు గురక కీచుగా వినిపిస్తోంది.

అతని ఇల్లాలు మహాలక్ష్మి రాసేప్పుడు ఎవరో పెన్ ను కదిలిస్తే అక్షరం వంకర్లు పోయినట్టు అడ్డదిడ్డంగా పడుకుని వుంది. వయసు రాళ్ళను మొనలకు వేలాడదీసినట్టు ఆమె ఎద వికారంగా కనిపిస్తోంది.

వాళ్ళిద్దరి పిల్లలు ఒకరు నిలువుగా, మరొకరు అడ్డంగా చాపమీద నిద్రపోతున్నారు.

దామాచారి అటూ - ఇటూ చూశాడు. తనని ఎవరూ గమనించడం లేదన్న నిర్ధారణకొచ్చాక తన చేతికున్న కాగడాను అట్టించాడు. ఇంట్లో దండానికి ఆ ఇంటి పేగులు వేలాడుతున్నట్టు బట్టలున్నాయి.

కాగడాను లోపలికి తోసి వాటిని అంటించాడు. ఓ బట్ట అంటుకుంటూనే కాగడాను వెనక్కి తీసుకుని వడివడిగా అక్కట్నించి నడిచాడు.

భూపతిరెడ్డి దగ్గరికి వస్తూనే "పని అయిపోయింది"అని మెల్లగా అన్నాడు.

"మనం ఇక్కడొద్దు అటు వెళ్ళిపోదాం" అని ఇద్దరూ తిరిగి పొలాల్లోకి నడిచారు.

దామాచారి అంటించగానే అంటుకున్న బట్టలు మెల్లిగా మండుకోవడం ప్రారంభించాయి. క్షణంలో ఆ మంటలు మరింత పెరిగాయి.

గోవిందు శరీరం ఆ వేడికి అటూ -ఇటూ కదిలింది. మహాలక్ష్మి కళ్ళను ఆ కాంతి కెలకడంవలన ఆమె కనులు తెరిచింది. ఏం జరిగిందో ఆమెకో క్షణం అర్థంకాలేదు. అర్థంకాగానే కెవ్వున అరిచింది.

గోవిందు ఉలిక్కిపడి లేచాడు.

చిన్నపిల్లలు సైతం ఆ అరుపుకి జడుసుకుని పైకిలేచి ఏడుపు ప్రారంభించారు.

గోవిందు కళ్ళు నులుముకుని చూస్తే దండానికున్న బట్టలు కాలి పోతూ కనిపించాయి. ఠక్కున మంచంమీదనుంచి లేచాడు.

అప్పటికే మహాలక్ష్మి తలుపు తెరుచుకుని బయటికి నడిచి, అదే భయంతో కేకలు పెట్టింది.

చుట్టుపక్కల ఇళ్ళలోనివాళ్ళు నిద్రలేచి, అంతే హడావుడిగా అక్కడికి పరిగెత్తుకొచ్చారు.

"మా ఇంట్లో బట్టలు తగలబడిపోతున్నాయి" అని చెప్పి అంత లోనే నిద్రపోతున్న పిల్లలు గుర్తొచ్చి లోపలికి పరుగుపెట్టింది.

గోవిందు బిందెలోని నీళ్ళను మంటలమీద కుమ్మరిస్తూ కనిపించాడు.

ఆమె క్షణం ఆలస్యం చేయలేదు. పిల్లల్ని తీసుకుని బయటకు వచ్చింది.

మగవాళ్ళు లోపలికెళ్ళారు.

ఏం జరుగుతుందో అర్థమై "నీళ్ళు -నీళ్ళు" అంటూ తిరిగి బయటికి పరుగెత్తారు. ఎప్పుడయితే వాళ్ళు నీళ్ళని అరిచారో స్త్రీలు ఇళ్ళకి పరిగెత్తి నీళ్ళ బిందెలను తీసుకొచ్చి అందించారు.

ఈలోగా ఊరు ఊరంతా మేల్కొంది. ఒక్కొక్కరే అక్కడికి రావటం ప్రారంభించారు.

మరో పది నిమిషాలకి మొత్తం మంటల్ని ఆర్పేశారు. హమ్మయ్య అని అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

"దేవుడి దయ ఇల్లంటుకోలేదు"

"అర్ధరాత్రి లేచిన మంటలు సామాన్యంగా ఆరవు"

"గాలిలేదు. లేకుంటే మొత్తం ఊరు ఊరంతా భస్మీపటలం అయిపోయేది"

"ఇంతకీ బట్టలు ఎలా అంటుకున్నాయి?"

గుమిగూడిన జనం మాట్లాడుకుంటున్నారు.

"ఏమైందిరా?" భూపతిరెడ్డి జనం మధ్యలోంచి దూసుకుంటూ ముందుకొచ్చి అడిగాడు.

ఆయన్ని చూస్తూనే అందరూ అటెన్షన్ లోకి వచ్చారు. మాటలు ఆగిపోయాయి. ఆయన్ని చూస్తే ఆ ఊరి జనానికంత భయం మరి.

"దండెంమీద వేసిన బట్టలు అంటుకున్నాయయ్యా" గోవిందు ఆయన ముందుకొచ్చి వినయంగా చేతులు కట్టుకుని చెప్పాడు.

"ఎలా అంటుకున్నాయి?" ఆశ్చర్యం ప్రకటిస్తూ అడిగాడు ఆయన.

"అదే నాకూ అర్థం కావడంలేదయ్యా"

అంతలో మహాలక్ష్మి అక్కడికి వచ్చి -

"ఏం మాయ చేశారో, ఏం మంత్రం వేశారో, ఏ కుట్రపన్నారో తెలియదయ్యా. దండానికున్న బట్టలు వాటంతట అవే తగలబడి పోయాయి" అంటూ పెద్దగా శోకాలు ప్రారంభించింది.

"కిరసనాయిల్ దీపం అంటుకుందేమో"
"కాదయ్యా. ఎక్కడ వుంచిన దీపం అక్కడే వుంది"

"మరెలా జరిగింది?" భూపతిరెడ్డితోపాటు జనం కూడా ఆలోచనలో పడిపోయాడు.

"ఎలా జరగడమేమిటి? అంత క్లియర్ గా కళ్ళకు కట్టినట్లు కన్పిస్తుంటే. మొన్న ఇళ్ళు కాలిపోయాయి. ఈరోజు ఇంట్లోని బట్టలు మసైపోయాయి. రేపు మనుషులు భస్మమైపోతారు. ఇలా మనం బుర్రలు బద్దలు కొట్టుకుంటుంటే ఊరి ఊరికంతా ఉపద్రవం ముంచుకొచ్చేస్తుంది" జనంలోంచి బయటికివచ్చి ఆవేశంగా అన్నాడు రాజు.

ఆయన భూపతిరెడ్డి అంతరంగికుడు. ఆయన భూపతిరెడ్డి ఇంతకు ముందు ట్రైనింగు ఇచ్చినట్లే చెప్పాడు. ఆ మాటలు విన్న జనం ముఖాల్లో భయం ఆ మసక చీకట్లో కూడా తెలుస్తోంది.

"మొన్న తెల్ల వారుజామున మా దొడ్లో రెండు నిమ్మకాయలు కనిపించాయి. అవి మంత్రించిన నిమ్మకాయలు. కుంకుమబొట్లు కూడా పోలేదు. ఎవరో మా ఇంటిమీద చేతబడి చేసినట్టున్నారు" రాఘవరావు అన్నాడు.

ఆ పని చేసింది దామాచారే.

భూపతిరెడ్డి ఏమీ తెలియనివాడిలా "అలాగా" అని ఆశ్చర్యం ప్రకటించాడు.

ఇది వింటూనే జనం మరింత భయపడ్డారు. బిడ్డల తల్లులైతే తమ చంకనున్న పిల్లల్ని మరింత గట్టిగా తమ గుండెలకేసి అదుముకున్నారు.

"ఎవరు చేస్తున్నారీ పని? ఎవరికి ఈ ఊరు జనంమీద ఇంత కోపం? ఈ మంత్రాలు, మహిమలు ఏమిటి? అమాయకులమీద మంత్రాల ప్రయోగం ఏమిటి?అమాయకులమీద మంత్రాల ప్రయోగం ఏమిటి?" భూపతిరెడ్డి తనలో తాను అనుకుంటున్నట్లుగా గట్టిగానే అన్నాడు.

"మొన్నోరోజు ఏమైందో తెలుసా? నడి వీధిలో పిల్లా జెల్లా, ముసలీ ముతకా నడిచే బాటలో అక్షింతలు కన్పిస్తున్నాయి. అప్పుడు నాకేమీ అనిపించలేదుగానీ ఇప్పుడనిపిస్తోంది అవి మంత్రించిన అక్షింతలని" నాదముని అనే వృద్ధుడు చెప్పాడు.

అతను చెప్పింది నిజమే. దామాచారే అవి చల్లాడు.

భూపతిరెడ్డి, దామాచారి కలిసి ఆలోచించుకుని ఒక పథకం ప్రకారం ఇదంతా చేశారు.

జనం ఉలిక్కిపడ్డారు. అంటే తామంతా మంత్రించిన అక్షింతలను తమ కాళ్ళతో తొక్కామని తెలియగానే ఏదో భయం వెన్నుపూసలో కదిలిస్తోంది.

"ఊరినంతా నాశనం చేయడానికి మంత్రం ప్రయోగం చేస్తున్నారన్నమాట" అన్నాడు భూపతిరెడ్డి.

"అవును...... అవును" కొన్ని గొంతులు అది నిజమన్నట్టు అరిచాయి.

"మంత్ర ప్రయోగమైతే ఎవరు చేశారు?" భూపతిరెడ్డి జనాన్ని అడుగుతున్నట్లు ప్రశ్నించాడు.

గతంలో భూపతిరెడ్డి ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరయిన వాళ్ళకి మాత్రం చంద్రరేఖ మనసులో మెదిలింది. మిగిలినవాళ్ళకి దామాచారి, చంద్రరేఖ ఇద్దరూ కళ్ళముందు కనిపించారు.

"ఈ ఊర్లో మంత్రతంత్రాలు వచ్చింది ఇద్దరికే. వాళ్ళు ఎవరో నాకంటే మీకే బాగా తెలుసు. ఒకరు దామాచారి, మరొకరు చంద్రరేఖ"

జనం చలనం లేకుండా వూపిరి బిగపట్టారు.

వాళ్ళిద్దర్లో ఇప్పుడు మంత్రాలు ప్రయోగిస్తున్నది ఎవరు? అదే ప్రశ్న వాళ్ళకి కళ్ళముందు ఉరితాడులాగా భయంకరంగా వేలాడుతోంది.

దామాచారి మనవాడు. ఊరికంతా మేలు చేస్తున్నవాడు. ఎవరింట్లో ఏ దెయ్యం వాలినా వెళ్ళగొడుతున్నాడు. మన మధ్యే తిరుగుతున్నాడు. ఈ క్షణంలో కూడా వున్నాడు. మరి చంద్రరేఖ ఎక్కడ?

ఎక్కడ -ఎక్కడ -అని జనంకూడా చుట్టూ చూశారు.

ఆమె కనిపించలేదు.

"ఇక్కడెందుకుంటుంది? ఇంట్లోనో, శ్మశానంలోనో వుంటుంది" దామాచారి నమ్మకంగా అన్నాడు.

"శ్మశానంలోనా?" కొందరు ఆశ్చర్యాన్ని మనసులో అదిమి పెట్టలేక బయటికే అన్నారు.

"ఆc" దామాచారి మరింత దీర్ఘం తీశాడు.

"అయితే పదండి ఇప్పుడే వెళ్ళి చూద్దాం" జనంలోంచి ఎవరో అరిచారు.

అందరూ కదిలారు ప్రవాహంలాగా.

మొదట చంద్రరేఖ ఇంటికి వెళ్ళారు.

"చంద్రరేఖా..... చంద్రరేఖా" గుమ్మం దగ్గర నిలబడి కోపంగా పిలిచాడు రాఘవరావు.

చిట్టి ఆ అరుపులకి మేల్కొని బయటికి వచ్చాడు.

"ఏంరా- ఎక్కడ మీ చంద్రరేఖ?" దామాచారి కాస్త కరుకుగా ప్రశ్నించాడు.

"ఇంట్లో లేదు" భయం భయంగా చెప్పాడు చిట్టి. ఊర్లోని అంత మంది జనం తమ ఇంటికి ఎందుకొచ్చారో, అంత రాత్రిపూట ఎందుకు అడుగుతున్నారో అతని ఊహకు అందడంలేదు.

"మరెక్కడికి వెళ్ళింది?"

"ఎక్కడికంటే......" ఆపైన భూపతిరెడ్డి అక్కడ వుండడంవల్ల చెప్పలేకపోయాడు. వాసూ దగ్గరికి వెళ్ళిందంటే అంతమందిలో ఒక్కొక్కరు ఒక్కో విధంగా అనుకోగలరు అని మౌనం వహించాడు.

"శ్మశానంలోనే వుంటుంది. అక్కడికే వెళ్ళి చూద్దాం పదండి" రాఘవరావు భూపతిరెడ్డితో అన్నాడు.

అందరూ శ్మశానం కేసి కదిలారు.

సరిగ్గా ఆ సమయానికి వాసూతో అన్నీ చెప్పాక చంద్రరేఖ ఇంటికి బయల్దేరింది.

శివాలయానికి ముందు మామిడితోట వుండడంవల్ల అక్కడంతా గుబురుగా భయం గొలిపేలా వుంటుంది పామూ పుట్రా వుంటుందేమో నని అనుమానం పడిన చంద్రరేఖ శ్మశానం మైదానంలాగా వుంటుంది కాబట్టి ఆ దారిలో వస్తోంది.

వాసూకి, శశికి ఇక వచ్చిన సమస్యలేదు అన్న ఆనందంతో వస్తున్న ఆమె ఎదురుగా ఏదో కలకలంగా మనుషుల మాటలు విన్పిస్తుంటే ఎవరొస్తున్నారో తెలియక కళ్ళు చిట్లించి చూసింది.

ఎవరూ కనపడడంలేదుగానీ మాటలు మాత్రం మరింత దగ్గరవుతున్నాయి.

"అదిగో వస్తుంది" జనంలో ముందు నడుస్తున్న వాళ్ళలో ఎవరో అరిచారు.

"పదండి"

సరిగ్గా వాళ్ళు శ్మశానం నడిబొడ్డులో చంద్రరేఖకు ఎదురుపడ్డారు. అంతమంది జనం తనముందు నిలబడడంతో ఏం జరిగిందో అర్థంకాక చంద్రరేఖ వాళ్ళవైపు ప్రశ్నార్థకంగా చూస్తోంది.

అంత రాత్రిపూట అందరిముందు బ్లాంక్ గా అయోమయంగా చూస్తూ నిలబడిపోయింది చంద్రరేఖ.

జనమంతా పూనకం పూనినట్లు అదో ఉన్మాదంలో వున్నారు. అప్పుడు ఆమె చేస్తున్న సేవ ఎవరికీ గుర్తుకురాలేదు. ఇతరులకోసం ఆమె పడే తపన అసలే గుర్తుకురాలేదు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఆమె చేస్తున్న పోరాటం ఎవరి మనసుకీ తట్టలేదు. ఇతరుల కష్టాల్ని తనకొచ్చినట్టు భావించే ఆమె గురించి ఎవరికీ పట్టలేదు.

దామాచారి, భూపతిరెడ్డి వాళ్ళ గుండెల్లో అంత విషం నింపారు.

భూపతిరెడ్డి కనుసైగ చేస్తే చాలు వాళ్ళు ఆమెను ఏమైనా చేసేస్థితిలో వున్నారు. అయితే అయినంత తెలివితక్కువైనవాడు కాడు. ఆమెకు చిన్న చిన్న శిక్షలువేసి సంతృప్తిచెందే స్థితిలో లేడు. ఇంకా క్రూరంగా ఆలోచిస్తున్నాడు. అందువల్లే ఆయన ఏం మాట్లాడకుండా వున్నాడు.

ఇనుము ఇంకా కాలాలి. అప్పుడే వాత బాగా పడుతుంది. అదే ఆయనకి కావాల్సింది. అందుకే " చూశారుగా.... ఇక పదండి" అన్నాడు జనాంతికంగా.

జనానికి ఆ మాటలు రుచించలేదు. వాళ్ళకి ఆమెను కసితీరా తిట్టాలనివుంది. అయితే తమ రాజు అందుకు అనుమతించటంలేదు ఆయన చెప్పకుండా ఏ పని చేయడానికి వాళ్ళకి ధైర్యంలేదు. అందుకే ఒక్క మాటైనా మాట్లాడకుండా వెనుతిరిగారు.

అంతమంది జనం ఎందుకు అక్కడికి వచ్చారో చంద్రరేఖకి అర్ధం కాలేదు. ఏం జరిగిందో అడగాలని వున్నా ఎవరూ తనకు జవాబు చెప్పరని ఆమె వాళ్ళ ముఖాల్ని చూసే కనుక్కోగలిగింది. అందుకే మౌనంగా వాళ్ల వెనకే నడిచి ఇంటికి చేరుకుంది.

మరుసటి రోజు విషయం తెలిసింది.

జనానికి అప్పుడున్న కోపం ఇప్పుడు లేదు. అందుకే ఫ్రీగా ఆమెతో మాట్లాడడం లేదుగానీ అంతకంటే ఎవరూ ఆగ్రహాన్ని ప్రదర్శించలేదు.

చంద్రరేఖ అయితే దాన్నంత సీరియస్ విషయంగా తీసుకోలేదు. జనం కాలం గడిచేకొద్దీ నిజం తెలుసుకుంటారని ఆమె నమ్మకం.

ఇది జరిగిన వారం రోజుల తరువాత ఓ కుటుంబం ఆమెను వెతుక్కుంటూ వచ్చింది.

వాళ్ళు ముగ్గురు. భార్యా, భర్త, ఆమె తల్లి.

భార్యపేరు గౌతమి, భర్త పేరు ఈశ్వరరావు. ఆమె తల్లి భాగ్యవతమ్మ. వాళ్ళని చూసి ఎవరో పోల్చుకోలేకపోయింది. ఇంతకుముందు ఎక్కడా చూసినట్లు కూడా లేదు. తనకు బంధువులెవరూ లేరు.

మరి వీళ్ళెవరు? అదే ప్రశ్న వేసింది.

"టౌన్ లోని డాక్టరమ్మ పంపింది" అని అతను ఓ ఉత్తరాన్ని చంద్రరేఖకి ఇచ్చాడు.

రూపాదేవిని ట్రీట్ చేసిన లేడీ డాక్టర్ రాసిన ఉత్తరం అది. గౌతమి మానసిక రోగి. వాళ్ళది పేదకుటుంబం. టౌన్ లోకి సైకియాట్రిస్ట్ కి చూపించి గౌతమిని బాగుచేయించే స్థితిలోలేరు. ఈ వివరాలన్నీ రాసి "నాకు తెలిసినంతవరకు ఆడవాళ్ల జబ్బుల్ని నయం చేయడంలో నువ్వు ఫస్ట్. నీ ప్రావీణ్యత గురించి విన్నాను. స్వయంగా చూశాను. కాబట్టి గౌతమికి నయంచేసి పంపించే పూచీ నీది" అని రాసింది.

వానాకాలం చదువులాగా తను డాక్టర్ దగ్గర పనిచేసి కొద్దిపాటి అనుభవం సంపాదించింది. ఈ చిన్న పల్లెటూర్లో సైకియాట్రిస్ట్ లు, న్యూరాలజిస్ట్ లూ, సైకిలాజిస్టుల గురించి తెలియదు గనుక తను ఏదో తెలిసిన మేరకు వైద్యం చేస్తోంది.

ఇప్పుడు ఓ లేడీ డాక్టర్ తనకు ఓ కేసు రెఫర్ చేసిందని గర్వించాలో, అరవాకొరవా జ్ఞానంతో చికిత్స చేయడంకూడా ఓ పెద్ద క్వాలిఫికేషన్ గా ఆమె భావించినందుకు ఏడ్వాలో అర్థంకాకుండా పోయింది.

వాళ్ళని పరిశీలించి చూసింది.

వాళ్ళని చూస్తుంటే ఒకప్పుడు బాగా బతికి చితికిపోయిన కుటుంబం లోంచి వచ్చినవాళ్ళులా వున్నారు. ఎంత అందంగా, ఆకర్షణీయంగా వున్నారో అంత పేదగా, బేలగా కనిపిస్తున్నారు.

అందుకే వెళ్ళమని చెప్పలేకపోయింది.

"లోపలికి రండి" అని ఆహ్వానించింది.

చిట్టిని పిలిచి "వీళ్ళు మన గెస్ట్ లు. ఏ ఇబ్బందీ లేకుండా చూసుకో" అని చెప్పింది.

ఆమె మాటనే వేదంగా భావించే చిట్టి వాళ్ళకి అన్ని సదుపాయాలు కల్పించే బిజీలో పడ్డాడు.

వాళ్ళు వచ్చింది ఉదయం తొమ్మిది గంటలకి. ఇక అప్పుడు సెలవు చీటి పంపిస్తే మేనేజ్ మెంట్ ఉడుక్కుంటుంది, అందులోనూ గంటలోనో, అరగంటలోనో పరిష్కరించే కేసులా కనపడడంలేదు. అందుకే తీరిగ్గా సాయంకాలం పరీక్షిద్దామని భావించి చంద్రరేఖ ఫ్యాక్టరీకి వెళ్ళిపోయింది.

తిరిగి సాయంకాలం వచ్చేటప్పటికి వాళ్ళు రిలాక్స్ అయి ఫ్రీగా ఏదో చుట్టాలింటికి వచ్చినట్టున్నాడు.

గౌతమి ఒక్కతే ఈ లోకంతో సంబంధం లేనట్టు ఎటో చూస్తోంది. చుట్టూ ఏం జరుగుతూవుందో ఆమెకి ధ్యాసలేదు. మాట్లాడదు. ఏదయినా చెప్పినా వినదు. కళ్ళు తెరుచుకుంటుంది తప్ప ఈలోకంలో వుండదు. దీన్నే"ప్రపంచంతో సంబంధం తెగిపోవడం" అంటారు.

ఆమెకి పాతికేళ్ళుంటాయి. ఎర్రగా కనకాంబరం మొక్కలావుంది. కనకాంబరం మొక్కకి చివరలో తెల్లటి పద్మాలు కాలవైపరీత్యంవల్ల మరింత స్పష్టంగా చూపించడానికన్నట్టు పెదవులు ఎర్రగా, మందారాల పూలపొడిని నూరి పూసుకున్నట్టున్నాయి. ఇక ఆమె ఎదను చూస్తే ఎవరి కయినా గుడిగోపురంమీద వుండే రాగి కలశాలు గుర్తుకొస్తాయి.అంత పెద్ద ఎదను మోయడంవల్లే కృశించిపోయినట్టు నడుం మరింత సన్నగా అయిపోయింది.

అతనూ చూడడానికి బావున్నాడుగానీ అంత తెలివైనవాడుగా అనిపించడంలేదు. జీతాన్ని లెక్కవేసుకునేటప్పుడు తప్ప ఇక మరెప్పుడూ బుర్రను ఉపయోగించేటట్టులేడు. గౌతమి తల్లీ సాగా సీదా స్త్రీ. కూతురి అనారోగ్యమంతా తాను అనుభవిస్తున్నట్టు ఆమె దైన్యంగా వుంది.

"చిట్టీ అందరికీ కాఫీలివ్వు" అని మంచాన్ని కొబ్బరిచెట్టు కిందకి లాగింది చంద్రరేఖ. అక్కడినుంచైతే వీధి కనిపించదు. తడికెల చాటు వుంటుంది. మంచాన్ని వేశాక ఈశ్వరరావుని అక్కడికి రమ్మన్నట్టు సైగ చేసింది. అతను వచ్చాడు.

గౌతమి తల్లి వెనకాల కూర్చుని వుంది.

వాళ్ళిద్దరూ గడపకి అవతల కూర్చుని వీధిలోకి చూస్తున్నారు. చిట్టి వాళ్ళకి కాఫీలిచ్చి, మరో రెండు గ్లాసుల్ని కొబ్బరిచెట్టు దగ్గరికి తెచ్చాడు.

మంచం ఓ చివర చంద్రరేఖ కూర్చుని అటుచివర కూర్చోమన్నట్టు చేత్తో చూపిస్తూ "కూర్చో" అంది ఈశ్వరరావుతో. చిట్టి చేతుల్లోని గ్లాసుని అందుకుని ఒకటి అతనికిచ్చింది.

కాఫీ ఓ సిప్ చేశాక "ఈశ్వరరావ్! కొత్తంతా పోయిందిగదా..... ఇప్పుడు తీరిగ్గా మీ గురించి.... అంటే మీ భార్యాభర్తల సంసారిక జీవితం గురించి ఏదీ దాచుకోకుండా చెప్పు. నువ్వు చెప్పిన నిజాలమీదే నీ భార్య ఆరోగ్యం ఆధారపడి వుంటుందని గ్రహించు. గౌతమి ఏమీ చెప్పేస్థితిలో లేదు. ఏమీ పట్టనట్టు వుండే ఈ స్థితిలో సోషల్ విత్ డ్రాల్ అంటారు.

ఆమెని హిప్నటైజ్ చేసినా ప్రయోజనం వుండదు. ఇక మీ అత్తమ్మకు మీ సంసారిక జీవితం గురించి తెలిసే అవకాశం వుండదు. కాబట్టి నువ్వు ఎలాంటి అరమరికలు లేకుండా మీ గురించి చెప్పు" అంది.

"అలానే" అని తలాడించాడు.

ఆమె అడిగితే మొత్తం చెప్పాలని ముందే నిర్ణయించుకోవడంవల్ల కాఫీని చకచకా తాగేశాడు.

అతను చెబుతుంటే ఆమె శ్రద్ధగా వింటోంది.

ఈశ్వరరావుది అనంతపురం దగ్గర పల్లెటూరు. ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు. అప్పటికి వాళ్ళింటి పరిస్థితి బాగాలేదు. ఇక చదవడానికి అతనికి స్థోమత లేకుండాపోయింది. ఉన్న కొద్దిపాటి పొలంలో వచ్చే రాబడే జీవనాధారం.

ఆ పల్లెటూళ్ళు దరిద్రంతో తాండవించేవి. ఏ ఊరెళ్ళినా "అనంతపురమా -అక్కడంతా కరవుగదా" అని చిన్నచూపుగా అడిగేవాళ్ళు.

అందుకే వున్న ఊరునీ, కన్న తల్లిదండ్రుల్ని దూరంగా వదిలిపోవాలని నిశ్చయించుకున్నాడు. అనంతపురం జిల్లాను వదిలేస్తే తప్ప తన ఇన్ ఫిరియారిటి కాంప్లెక్స్ పోదనుకున్నాడు

అందుకే ఉద్యోగ ప్రయత్నాల్లో పడ్డాడు.

కాని ఇంటర్మీడియట్ కి ఏ ఉద్యోగం వస్తుంది. అయినా పట్టు వదల్లేదు. కనిపించిన ప్రకటనలన్నిటికీ అప్లై చేసేవాడు.

చివరికి నెల్లూరు జిల్లాలో ఇటు ఆంధ్రాకూ, అటు తమిళనాడుకూ బోర్డర్ లో వుండే తడ దగ్గరున్న ఓ ప్రైవేటు ఫ్యాక్టరీలో సెక్యూరిటీ ఆఫీసర్ ఉద్యోగం వచ్చింది.

జీతం తక్కువైనా జాయినైపోయాడు.

తల్లిదండ్రులు పెళ్ళి చేయాలని సంబంధాలు చూడడం మొదలుపెట్టారు. కానీ ఆ జిల్లాలో పెళ్లికూతుర్ని తెచ్చుకునేందుకు పూర్తిగా ఇష్టంలేదు.

అందుకే తనే పెళ్ళికూతుర్ని వెదుక్కోవాలని ఆ ప్రయత్నాలు ప్రారంభించారు.

చివరికి ఆ ఫ్యాక్టరీలో పనిచేసే ఓ వ్యక్తి నాయుడుపేట నుంచి సంబంధం తెచ్చాడు. తను ఎలాను తిరిగి తన స్వంత జిల్లాకు వెళ్ళాడు గనుక నాయుడుపేట సంబంధమే మంచిదనుకున్నాడు.

అందుకే ఆ సంబంధం చూడడానికి వెళ్ళాడు.

వాళ్ళు వుండేది నాయుడుపేట టౌనులోనే. ఇంటి యజమాని మునిరత్నం గ్యాంగ్ మాన్ గా వుండి రిటైరయ్యాడు. ముగ్గురు కూతుర్లు ఆయనకి. పెద్దవాళ్ళిద్దరికీ ఎలానో తంటాలుపడి పెళ్ళిళ్ళు చేసాడు. చివరి అమ్మాయి గౌతమి. పదవ తరగతి చదవుకుంది.

మునిరత్నం ఇల్లు తమ ఇంటికంటే దరిద్రంగా వుండడం మొదటి చూపులోనే గ్రహించాడు ఈశ్వరరావు. కరువు ప్రాంతాలవారీగా వుంటుంది తన జిల్లాలో ఎంతోమంది ధనమంతులున్నట్లే, ఈ జిల్లాలో చాలామంది పేదవాళ్ళున్నారు అన్న సత్యం బోధపడింది.

అయితే కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పడిన భావనలు అంత త్వరగా పోవుగనుక అవేమీ అసలు పట్టించుకోకుండా తను చూసిన సంబంధం గురించి తల్లి దండ్రులకు రాశాడు.

అటువాళ్లు ఇటు, ఇటువాళ్ళు అటు వెళ్ళివచ్చారు. రెండు పక్షాల వారికి అన్నీ నచ్చడంవల్ల ఈశ్వరరావుకి, గౌతమికీ పెళ్ళయిపోయింది.

కొత్త భార్యతో తడలో కాపురం పెట్టాడు.

ఇద్దరూ పేద కుటుంబాలనుంచి వచ్చినవాళ్ళే కావడంతో పొదుపుగా సంసారం చేసుకునేవాళ్ళు. హాయిగా గడిచిపోయేది కాలం.

మొదటి సంవత్సరం గడిచిపోయింది.

పిల్లలు పుట్టలేదు. సంవత్సరమే అయిందిగనుక ఆ విషయం మనసులో అసంతృప్తిని రేపుతున్నా పెద్దగా పట్టించుకోలేదు.

రెండో సంవత్సరంలో ఎందుకు పిల్లలు పుట్టలేదన్న అనుమానం బయల్దేరింది.

మూడో సంవత్సరం వచ్చేనాటికి తమకి పిల్లలు పుట్టరేమోనన్న సందేహం నాటుకుపోయింది. ఏదో తెలియని బాధ ఇద్దరి గుండెల్లోనూ చోటు చేసుకోవడంవల్ల అంతకుముందున్నంత హాయినా వుండలేకపోయాడు. వెలితి జీవితాన్ని ఆక్రమించేసింది.

ఒకరికొకరు సరిగా మాట్లాడుకోలేని స్థితికి చేరారిద్దరూ. తమమధ్య దూరం పెరిగిపోతోందని గ్రహించడానికి మరో ఆరు నెలలు పట్టింది.

పిల్లల్లేరన్న బాధ రక్తంలో వాళ్ళకు తెలియకుండానే కలిసిపోయింది. అదీకాకుండా చుట్టుపక్కల వాళ్ళు ఆ బాధని మరింత ఎగదోసే వాళ్ళు.

"మగాడంటే ఎలా వుండాలి? పెళ్ళయి నెల తిరక్కుండానే పెళ్ళాన్ని గర్భవతిని చేయాలి. నేనై తే పదిహేను రోజులకంతా సాధించా"

"ఇక పిల్లలు పుట్టరేమో, ఏమైనా లోపం వుందేమో డాక్టర్ల నడిగి తెలుసుకో"

నిన్న ఇంకా మగాడికిందనే నీ పెళ్ళాం జమ కడుతోందా?

ఇలాంటి మాటలు వినీ వినీ అతడికి తన మగతనంమీద తనకే అనుమానం కలగడం ప్రారంభించింది. తన వెనక అందరూ తన గురించే మాట్లాడుకుంటున్నట్టు ఫీలయ్యేవాడు.

దీనిని అధిగమించడానికి అతను తనకు తెలియకుండానే డిఫెన్స్ మెకానిజం నేర్చుకున్నాడు.

తనకు ఆడపిల్లల యావ ఎక్కువ వున్నట్టు, తను నూటికి నూరు శాతం మగవాడినని నిరూపించుకోవడానికి ప్రయత్నించేవాడు. ఆడపిల్ల కనిపిస్తేచాలు పక్కనున్న వాళ్ళతో ఆమె అంగాంగాలను వర్ణించేవాడు. ఆమెతో గడపడం ఎంత ఎగ్జయిటింగ్ గా వుంటుందో తనివితీరా చెప్పేవాడు.

మరికొంతకాలానికి కామెంట్లతో ఆగలేకపోయేవాడు. తనని ఒట్టి మాటలరాయుడని అనుకుంటారన్న భయంవల్ల కాబోలు తనతోపాటు పనిచేసే స్త్రీలతో అవసరానికి మించి మాట్లాడేవాడు

సక్రంగా, అసహజంగా, అశ్లీలంగా మాటలు కలిసేవాడు.

"ఏం చీర కట్టుకున్నారు? అదిరిపోయింది. మీ భర్త స్థానంలో నేనుంటే ఒక్క క్షణం కూడా వదిలిపెట్టేవాణ్ని కాను."

"మీరు జాకెట్టు ఎక్కడ కట్టించారు? ఎత్తులన్నీ అద్భుతంగా కనపడేటట్టు చాలా బాగా కుట్టాడు. ఆ టైలర్ టేప్ తో కాకుండా చేతుల్తో కొలతలు తీసినంత కరెక్టుగా స్టిచ్ చేశాడు"

ఇలా మాట్లాడేవాడు. కొంతమంది స్త్రీలు అతని నేచర్ అంతేనేమో నని సరిపెట్టుకునేవారు. ఏమైనా లేనిపోని

గలాటా అని మరికొందరు ఊరుకుండిపోయేవారు. మేనేజ్ మెంట్ కు రిపోర్టు చేస్తే ఉద్యోగం తీసేస్తే ఆ పాపం మనకెందుకులే అనుకుని మిగిలిన వాళ్ళు నోరు మెదిపేవాళ్ళు కారు.

ఇలాగా బిహేవ్ చేయడంవల్ల తనను మగవాడిగా లోకం గుర్తిస్తుందని అతని నమ్మకం. మరికొంతకాలానికి తను కేవలం స్త్రీలతో మాట్లాడడం వరకే ఆగిపోతానని అందరూ అనుకుంటారన్న భయం పట్టుకుంది. అందుకే స్త్రీలతో స్నేహం చేయాలని నిర్ణయించుకున్నాడు.

అదంత ఈజీకాదని తెలిసిపోయింది. పెళ్ళయినవాడ్ని, మరే ప్రత్యేకతా లేనివాడ్ని ఏ ఆడపిల్ల మోహిస్తుంది? అందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండాపోయింది.దాంతో తనమీద తనకే కసిలాంటిది బయలుదేరింది. డబ్బులిస్తే ఆడపిల్లల్ని కొనుక్కోవచ్చని ఎప్పుడో తెలిసిన విషయం పదే పదే జ్ఞాపకానికి రావడం మొదలుపెట్టింది.

ఓ రోజు ధైర్యంచేసి చెక్ పోస్ట్ దగ్గరికి వెళ్ళాడు. చీకటి మీద పుండ్లు పుట్టినట్టు రోడ్డుకి అటూ యిటూ గుడిసెలున్నాయి. తలుపుల దగ్గర చీరలను కుప్పపోసినట్టు అమ్మాయిలున్నారు.

వీధుల్లో మగవాళ్ళు అటూయిటూ తిరుగుతున్నారు. అప్పుడప్పుడూ దృశ్యాలు మాడుతున్నాయి.

చీరలూ, ప్యాంట్లూ మాట్లాడుకుంటున్నట్టుందే తప్ప చీకటివల్ల ముఖాలు తెలియడంలేదు. బేరం కుదరగానే ఇద్దరూ మాయమై చీకట్లో మునిగిపోయినట్లు మాయమై పోతున్నారు.

మరికొంత సేపటికి ఒడ్డుకు కొట్టుకొచ్చినట్టు ప్రత్యక్షమౌతున్నారు.

మొదటిరోజు కాబట్టి ఈశ్వరరావుకి ధైర్యం చాలడంలేదు. ఉత్తిగానే అటూ ఇటూ తిరిగి రాత్రిని కరిగించి తెల్లవారుజామున ఇంటికి చేరుకున్నాడు.

రెండోరోజు చీకటిపడగానే మనసు పీకింది. తన మగతనాన్ని తనే నిరూపించుకోవాలన్న మనస్తత్వం.

ఎనిమిది గంటలకు భోజనం ముగించి తొమ్మిది గంటల ప్రాంతాన చెక్ పోస్ట్ చేరుకున్నాడు.

దృశ్యాలు అవే...... ఏమీ మార్పులేదు. కాకపోతే పోలికలే మారుతున్నాయి.

ద్వారానికి ఆనుకుని వున్న అమ్మాయిలు మటన్ స్టాల్ లో వేలాడదీసిన జీవాల్లా వున్నారు. కరెన్సీ నోట్లు మటన్ ను కట్ చేసే కత్తుల్లా కనిపిస్తున్నాయి.

ఈశ్వరరావు ధైర్యంచేశాడు. స్నేహితులు చేసే ఎగతాళి చెవుల్లో హోరుమంటోంది చుట్టుపక్కలున్నవాళ్ళ పరిహాసాలు ముందుకు తోస్తున్నాయి.

ఓ ఇంటి ముందు ఆగాడు.

ఒక అమ్మాయి రమ్మనట్టు చేయి ఊపింది. ధైర్యం కాస్త పుంజుకుంది.

దగ్గరికెల్లాడు..... పౌడర్ వాసనతో కలిసిపోయిన చెమట వాసన ముక్కుల్ని బరువెక్కిస్తోంది. పాత నైలాన్ చీర కట్టుకున్నట్టు కాకండా కప్పుకున్నట్టుంది. ట్రాన్స్ పరెంట్ జాకెట్ లోంచి కనిపిస్తున్న బ్రా పట్టీలు గోడకు పట్టుకుని పాకుతున్న బల్లుల్లా వున్నాయి. బొడ్డు పాత సీసా బిరడాలా కమిలిపోయి కనిపిస్తోంది.

"వస్తావా? వీధుల్లో నడిచెళితే కాళ్ళు నొప్పులు పుడతాయిగానీ ఒంటి తిమ్మెర ఏమన్నా తీరుతుందా? మగవాడెవడూ ఎదురుగా స్త్రీని పెట్టుకుని ఆలోచించడు" అంది ఆ అమ్మాయి,

గొంతులో కూడా ఏదో కల్తీ వున్నట్టు స్పష్టంగా లేదు. తను మగవాడే. ఇది ఇతరులకంటే తనే ముందు నిరూపించుకోవాలి. డాన్ జులాన్ మన స్తత్వం.

"ఎంత?"

ఆమె చెప్పింది

జేబు తడిమి చూసుకున్నాడు. కప్పను మింగిన పాము కడుపులాగా అది ఉబ్బి వుంది జీతాలు వచ్చి రెండు రోజులే అయింది మరి.

నోట్లు చేతులు మారాయి.

తల వంచుకుని ఇంట్లోకి వెళ్ళింది.

అతనూ అనుసరించాడు.

లోపల మట్టిగోడలు మాసిపోయి అదోరకమైన వాసనేస్తున్నాయి. చింకిచాప భూమికి దిగ్గొట్టిన పాత ఇనుపరేకులా వుంది. ఓ మూలనున్న కిరసనాయిల్ దీపం చీమూ నెత్తురు తినే చిన్న పురుగులా గాలికి అటూ ఇటూ తిరుగుతోంది.

ఆమె వెళ్ళి చాపమీద కూర్చుంది.

వచ్చి కూర్చోమన్నట్టు సైగచేసింది.

అతను మౌనంగా వెళ్ళి కూర్చున్నాడు.

తన స్నేహితుల పరిహాసాలు, చుట్టుపక్కల స్త్రీల చులకన చూపులు గుర్తుకొచ్చాయి.

కసి పెరిగింది. తనకు తాను మగాడ్నని నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

బలంగా ఆమె ఎదమీద చేయి వేశాడు.

ఆమె అతనికి అనుకూలంగా సర్దుకుంది.

అయినా అతనికి చేతులు వణుకుతున్నాయి. రక్తంమాత్రం ఎక్కడికెక్కడికో ప్రవహిస్తోంది.

ఆమెకి తొందరగా వుంది. ఇది త్వరగా ముగిసిపోతే మరో ఇరవై రూపాయలు చేతుల్లోవచ్చి పడతాయి. అందుకే ఆమె పైటను తీసింది.

కిరసనాయిల్ దీపం వెలుగు అక్కడ పడింది. ఆమె ఎద జాకెట్టుకంటే పెద్దదిగా వుంది. అందుకే సగభాగం జాకెట్టు పైకెక్కి కనిపిస్తోంది.

అతను ముద్దుపెట్టుకోబోయాడు.

ఆమె చివుక్కున తల పక్కకు తిప్పుకుంది.

"ఏమైంది?"

"అలాంటివేమీ వద్దు" ఆమె ఖచ్చితంగా చెప్పింది.

ఇంకేమీ మాట్లాడలేకపోయాడు. మగాడిగా నిరూపించుకోవాలంటే ముద్దులూ మురిపాలూ అక్కర్లేదు.

అందుకే ఆమెను అతను ఆక్రమించుకున్నాడు.

ఓ అయిదు నిముషాల పెనుగులాట అనంతరం అతను అలసిపోయాడు.

ఆమెను అనుభవించానన్న తృప్తికంటే తను మగవాడ్నని తనకు తాను నిరూపించుకున్నానన్న ఆనందం ఎక్కువగా వుంది.

ఆమె లేచి బయటికి వచ్చింది.

వస్తూ ఆమెకు టాటా చెప్పాలన్న కోరిక మొదలైంది. అప్పటికే ఆమె మరొకతనితో బేరం సెటిల్ చేసుకుంటోంది. అతను తన పక్కనున్నాడన్న ధ్యాసకూడా ఆమెకి లేదు. టాటా చెప్పాలన్న కోరికను మనసులోనే తొక్కేసి ఇంటికి వచ్చేశాడు.

మరుసటిరోజు ఆఫీసులో తన కొలీగ్స్ కి రాత్రి తాను ఎంత అద్భుతంగా ఓ అమ్మాయితో గడిపిందీ వివరించి చెప్పాడు. అయితే ఒకటే మార్పు. ఆమె వెలయాలని మాత్రం చెప్పలేదు.

"రాత్రి తొమ్మిది గంటలకి ఆపిల్ పళ్ళు కొనాలని బజారుకి వెళ్ళాను. ఓ పిల్ల - అచ్చం ఆపిల్ పండులావున్న అమ్మాయి ఆపిల్ పళ్ళు అమ్ముతోంది. నన్ను చూస్తూనే పళ్ళికిలించిది. నేనూ నవ్వాను. ఆపిల్ వళ్ళు కొనాలన్న మిషమీద దగ్గరికెళ్ళాను. పావుగంటకి విషయం సెటిలై పోయింది. ఇంటికి తీసుకెళ్ళింది" అని చెప్పి ఇక అక్కణ్నుంచి వేశ్యతో గడిపిన అనుభవాన్ని ఆధారం చేసుకుని దానికి చిలువలు పలువలు అల్లి చెప్పాడు.

ఇక అప్పట్నుంచీ అదే తంతు.

రాత్రి ఓ వేశ్యతో గడపడం, ఉదయం ఆఫీసులో దాన్ని వివరించి చెప్పడం. ఓరోజు ఆపిల్ పల్ళు అమ్మే అమ్మాయి, మరో రోజు  బస్సు మిస్సయి ఒంటరిగా బస్టాండ్ లో నిలిచిపోయిన పల్లెటూరి అమ్మాయి. తన ఊహకు ఎవరుతోస్తే వాళ్ళని చెప్పేవాడు.

ఓరోజు యధాప్రకారం చెక్ పోస్టుకి వెళ్ళాడు.

అక్కడ ఓ అమ్మాయితో గడిపి టీ అంగడికి వచ్చి టీ తాగుతున్నాడు.

'తన మగతనాన్ని నిరూపించుకోవాలని తాను రోజుకొక అమ్మాయిని కొనుక్కుంటున్నాడు. మరి తన భార్య కూడా తన స్త్రీత్వాన్ని నిరూపించుకోవడానికి తనలాగే వేరే ఎవరన్నా మగవాళ్ళను రప్పించుకుంటోందా?' ఈ ఊహకు

ఒళ్ళంతా ఫివరింగ్ వచ్చినట్టు ఊగిపోయాడు.

క్షణంలో ఆ అనుమానం మనసంతా కమ్మేసింది.

నిజమేమిటో తెలుసుకోవాలని వడివడిగా ఇంటికేసి నడవడం మొదలుపెట్టాడు.

ఇంటికెళ్ళి డైరెక్ట్ గా తలుపు తట్టలేదు. కిటికీలోంచి దొంగతనంగా చూశాడు.

లోపల కనిపించిన దృశ్యాన్ని చూసి అలా కొయ్యబారిపోయాడు.

కిటికీకి బయట నిలబడ్డ ఈశ్వరరావుకి లోపల తనేం చూస్తున్నాడో అర్థంకాలేదు. వెలుగుతున్నది జీరో క్యాండిల్ బల్బే అయినా గౌతమి నగ్నత్వం మెరుపు వేయిక్యాండిల్స్ బల్బ్ కి దీటుగా వుంది.

అప్పుడే స్నానం చేసినట్టుంది. నీటిచెమ్మ వెండి తొడుగులా కనపడుతోంది. జఘనభాగంనుండి బయల్దేరిన చీకటిరేఖ ముందుకి కొండల్లా పరుచుకుంది. వెన్నెముక వంపు సెలయేటిపాయలా వుంది.

ఆమె గటుక్కున కిందకు వంగి అక్కడున్న చీరను తీసుకుని కట్టుకుంటోంది.

ఇప్పుడే స్నానంచేసి తయారవుతోందని అర్థమై మనసు కుదుట పడింది ఈశ్వరరావుకి. అతను ఆ కొన్ని క్షణాల్లోనే ఏవేవో వూహించుకున్నాడు.

మగతనం గురించి తనకు తనే నిరూపించుకోవాలని వేశ్యల దగ్గరికి వెళుతున్నట్టు తన భార్య తన స్త్రీత్వాన్ని తనకు తనే భార్య తన స్త్రీత్వాన్ని తనకు తనే నిరూపించుకోవడానికి ఎవరయినా మగవాళ్ళతో గడుపుతూ వుందేమోనన్నది అతనికి మొదట వచ్చిన అనుమానం.

తను తప్పుగా వూహించుకున్నానని అనిపించాక మనసు శాంతించింది. గుండె అదురుపాటు తగ్గింది. తలుపు దగ్గరికివచ్చి తలుపు తట్టాడు.

గౌతమి తలుపు తెరిచి భర్తను చూసి నవ్వింది.

ఆ నువ్వు సిగ్గులో ముంచి లేపినట్టుంది.

"మీ కోసమే చూస్తున్నాను" అంది అతను లోపలికి రావడానికి పక్కకి తొలుగుతూ.

ఈశ్వరరావుకి ఎందుకో అలసటగా వుంది.

అంతకుముందు ఏదో తప్పు చేస్తున్నానన్న భావన కలుగుతోంది. వాటినన్నింటినీ కడిగేసుకోవడానికన్నట్టు బాత్రూమ్ లో దూరాడు.

అతను వచ్చేటప్పటికి గౌతమి బెడ్ రూంలోంచి హాల్లోకి అటూ ఇటూ తిరుగుతోంది. తన భర్త ఎప్పుడెప్పుడు బెడ్ రూమ్ లోకి అడుగు పెడతాడా అని ఎదురుచూస్తోంది. దానికి కారణం వుంది.

ఆరోజు మధ్యాహ్నం ఆమెను ఓ స్నేహితురాలు జ్యోతిష్యం చెప్పేవ్యక్తి దగ్గరికి తీసుకెళ్ళింది.

ఆయన ఆ లెక్కలూ, ఈ లెక్కలూవేసి సంతానయోగం త్వరలో వుందని, తాను చెప్పిన రోజులలో భర్తతో కలవమని చెప్పాడు. ఆయన చెప్పిన రోజులలో ఆ రోజు కూడా ఒకటి.

ఆమెకి ఈమధ్య పిల్లలపిచ్చి ఎక్కువయింది. ఆ ఆలోచనతప్ప మరొకటి రావడంలేదు. తన అక్కయ్యలకి ఇద్దరేసి పిల్లలు పుట్టారు. వాళ్లు హాయిగా తన పిల్లల్తో వున్నట్టు, తనొక్కతే గొడ్రాలిగా నరకం అనుభవిస్తున్నట్టు తోస్తుంది. అందుకే ఆమె ఎవరేం చెప్పినా తు.చ. తప్పకుండా ఆచరిస్తోంది. వ్రతాలు చేస్తోంది. దేవాలయాలకు ప్రదక్షిణాలు కొడుతోంది. దేవుళ్ళకు పొర్లుదండాలు పెడుతోంది.

జ్యోతిష్కుడు చెప్పినట్టు చంద్రోదయం కాకముందే భర్తతో గడపాలి. అలాగని భర్తతో డైరెక్టుగా చెప్పడానికి సిగ్గు అడ్డం వస్తోంది. కనుకే ఒక్కచోట నిలబడక అటూ ఇటూ తిరుగుతోంది.

ఈశ్వరరావు స్నానం చేశాక గదిలోకి వచ్చాడు అతని వెనకే వెళ్ళిన గౌతమి చటుక్కున తలుపు మూసింది. ప్రేమగా భర్త పక్కనే పడుకుని "ఏమండీ" అంటూ పిలిచింది.

జ్యోతిష్కుడు చెప్పినదంతా చెప్పి అనురాగంతో చేయి మీద వేసి అతని ఛాతీని తన గుండెలకు అదుముకుంది. అతను రక్కున వెనక్కి తగ్గాడు.

ఇప్పుడు మళ్ళీ అంటే కుదిరేపని కాదు. ఏం చెప్పాలో తెలియడం లేదు.

"వద్దు గౌతమి. ఆరోగ్యం బాగాలేదు" అన్నాడు ఆమె చేతుల్ని తనమీదనుంచి తీసివేస్తూ.

అప్పటికి ఆ అబద్ధం చెప్పి తప్పించుకున్నాడు.

ఆమె చివుక్కున తలెత్తింది.

అప్పటికే ఆమె కళ్ళల్లో నీళ్ళు ఊరాయి. ఏదో అపశకునం ఎదురైనట్టు ఖంగుతింది.

ఇప్పుడెలా? జ్యోతిష్కుడి మాటను జవదాటుతోంది. తను ఒక్కతైతే అదెంత కష్టమైనా చేసేది. ఇది ఒక్కర్తో జరిగేదికాదు. తన భర్త సహకారం కావాలి. కానీ ఆయనకీ ఆరోగ్యం బాగాలేదు. ఇప్పుడెలా? ఈ సహకారం కావాలి. కానీ ఆయనకి ఆరోగ్యం బాగాలేదు. ఇప్పుడెలా? ఈ తప్పుక్షమించమని ఆమె దేవుళ్ళనందర్నీ మొక్కుకుంది. కానీ మనసు ఆగడంలేదు. ఏదో వెలితి మనసంతా ఆక్రమించుకున్నట్టు బరువుగా తోస్తోంది.

అతను మాత్రం నిద్రలోకి జారిపోయాడు.

ఆరోజే కాదు జ్యోతిష్కుడు చెప్పిన రోజులలో ఎప్పుడూభర్తతో గడపలేకపోయినది.

సంఘం తనని మహవాడిగా గుర్తించాలని ఈస్వరరావు చెక్ పోస్ట్ కు పోతూనే వున్నాడు. భార్యకు ఏదో సాకు చెప్పి తప్పించుకుంటూనే వున్నాడు.

ఆమెకి అదే వేదన అయిపోయింది. దేవుళ్ళంతా తనమీద కక్ష కడుతున్న భావన మొదలై తనకింక పిల్లల్ని ప్రసాదించరేమోనన్న అనుమానం కలుగుతోంది. ఆ భయం, బాధవల్ల ఆమె గతి తప్పుతోంది. ఒక్కక్షణం ప్రశాంతంగా వుండలేకపోతోంది. ఏవేవో ఆలోచనలు మనసును పీక్కుతింటున్నాయి.

అతనికి తన భార్య పరిస్థితి అర్ధమవుతోందిగానీ ఏంచేస్తే తమ జీవితాలు గాడిన పడతాయో అర్ధంకావడంలేదు. అథను తన మగతనాన్ని నిరూపించుకోవడంలోనే నిమగ్నమైపోతున్నాడు.

భర్త ఇలా అయిపోవడంతో గౌతమి ఒంటరితనంతో బిక్కుబిక్కుమంటోంది. భర్త ఎప్పుడొస్తాడో తెలియదు. వచ్చినా ఎందుకంత మూడిగా వుంటాడో అర్ధంకాదు. తన పక్కన పడుకోవడానికి ఎందుకంత బాధపడిపోతున్నాడో తెలియదు.

ఆ పరిస్థితుల్లో ఆమెకి తల్లిదండ్రుల దగ్గరికి వెళ్ళాలన్న తపన మొదలైంది.

తన భార్య  ముభావంగా వుండడంతో అతను ఆమెకి మరీ దూరమవుతున్నాడు తప్ప దగ్గరవడంలేదు.

తనని మగవాడు కాదంటున్న బయటి జనాన్ని ఎదుర్కోవడం లోనే అతను తన శక్తి యుక్తుల్నంతా ఖర్చుచేయవలసి వస్తోంది. తను నూటికి నూరు శాతం మగవాడ్నేనని నిరూపించుకోవడానికి రోజుకోరకం పద్ధతిని అనుసరించాల్సి వస్తోంది.

ఇక - అతనికి భార్యతో ముచ్చటించే తీరిక ఎక్కడిది? ఆమె ఓ రోజు "నేను మా పుట్టింటికి వెళ్ళొస్తాను" అని పర్మిషన్ అడిగింది.

ఎందుకనో అతనికీ ఆమె వెళ్ళిపోతే బావుండుననిపిస్తోంది. అందుకే వెంటనే వెళ్ళి రమ్మన్నట్టు తల ఊపాడు. ఆమె రెండో రోజే నాయుడుపేటకు వెళ్ళిపోయింది. ఉన్న ఆ అడ్డంకి తొలగిపోవడంతో ఈశ్వ రరావుకి ఎదురే లేకపోయింది.

డ్యూటీ వదలగానే ఇంటికి వెళ్ళి శుభ్రంగా తయారై చెక్ పోస్టు దగ్గరికి వెళ్ళేవాడు.

దారిలో ఎవరైనా ఎదురుపడితే ఏమీ దాచుకోకుండా "పెళ్ళాం పుట్టింటికి వెళ్ళింది ఆకలైతే హోటల్ కి వెడతాం. అలాగే ఇదీను" అని చెప్పేవాడు.

డబ్బునీ, ఆరోగ్యాన్నీ నాశనం చేసుకుని ఇంత వెధవపనిచేస్తున్నా తన గురించి నలుగురూ ఎగతాళిగానే చెప్పుకుంటున్నారన్న విషయం ఓ రోజు అతనికి అర్ధమైంది. ఆ రోజు అతను టీ బ్రేక్ సమయంలో క్యాంటీన్ కి వెళ్ళాడు. అప్పటికి అందరూ టీ తాగేసి వెళ్ళిపోయారు. ఇద్దరు మాత్రం వున్నారు.

వాళ్ళిద్దరూ అటు తిరిగి కాఫీ తాగుతుండడంతో ఈశ్వరరావుని గమనించలేదు. వాళ్ళిద్దరూ అప్పుడు అతన్ని గురించే మాట్లాడుకుంటున్నారు.

"మన ఈశ్వరరావు రాత్రయితే చాలు చెక్ పోస్టు గుడిసెల్లో దూరి పోతున్నాడట" అని తనకు తెలిసిన విషయం చెప్పాడు ఒకతను.

దానికి రెండో అతను "ఆఁ నేనూ విన్నాను. ఏం ఫలితం లేదని పెళ్ళాం దగ్గరికి చేరనివ్వడు కాబోలు. వీడు ఇలానే తిరుగుతుంటే ఆ పిల్ల ఎవర్నో ఒకర్ని పర్మినెంటుగా సెటప్ చేసుకుంటుంది" అన్నాడు.

ఒక్కసారిగా భూమంతా కదులుతున్నట్లనిపించింది ఈశ్వరరావుకి. ఏ గౌరవం అయితే సంఘంలో తను కోరుతున్నాడో అది రావడంలేదు. పై పెచ్చు కొత్త భయం పట్టుకుంది. తనని చేతకాని వాడికింద భార్య జమకడితే ఏం జరుగుతుందో గ్రహింపుకొచ్చింది. దాంతో కొత్త భయం కడితే ఏం జరుగుతుందో గ్రహింపుకొచ్చింది. దాంతో కొత్త

భయం గుండెల్లో దూరింది. టీ తాగకుండా గిరుక్కున వెనక్కి తిరిగి వచ్చేశాడు.

డ్యూటీ అయిపోయాక ఇంటికి తిరిగివచ్చాడు కానీ చెక్ పోస్టుకి వెళ్ళబుద్ధి కాలేదు. ఇలా తను భార్యకి దూరమైతే ఏం జరుగుతుందో తన మిత్రులు చెప్పనే చెప్పారు. ఉధయం క్యాంటీన్ లో వాళ్ళిద్దరూ మాట్లాడుతున్న విషయం చెవుల్లో ప్రతిధ్వనిస్తోంది.

వెంటనే ప్యాంటూ షర్టూ వేసుకుని పెళ్ళాంకోసం నాయుడుపేటకి వెళ్ళాడు.

అతను వెళ్ళేటప్పటికి గౌతమి అకకయ్యల పిల్లలతో ఆడుకుంటోంది. ఆ పిల్లల అల్లరి, మాటలు, చేష్టు చూస్తుంటే తను ఏం కోల్పోయిందో మరింత స్పష్టంగా తెలుస్తోంది. పసిపిల్లల్తో ఆడుకుంటూ వున్నానన్న ఆనందంకంటే తనకు పిల్లల్లేరన్న వేదన ఎక్కువగా వుంది.

అలాంటి సమయంలో భర్తను చూడగానే ఆమెకు ఏడుపొచ్చింది. ఎలానో కంట్రోల్ చేసుకుని అతన్ని ఆహ్వానించి నీళ్ళిచ్చింది.

భోజనాలు పూర్తిచేసి తామిద్దరే వుండగా తన మనసులో మాట చెప్పింది. "నేనిక తడకి రాను. ఇక్కడే కాపురం పెడదాం. అక్కయ్యల పిల్లల్తోనైనా ఆడుకుంటూ వుంటాను" అంది. అతనికీ అవుననక తప్పలేదు.

ఆ విధంగా ఈశ్వరరావు, గౌతమి నాయుడుపేటలో కాపురం పెట్టారు. రోజూ తడకు వెళ్ళి డ్యూటీచేసి తిరిగి నాయుడుపేట చేరుకునే వాడు ఈశ్వరరావు.

నెల గడిచిందో లేదో అతనికి పర్మనెంట్ గా నైట్ డ్యూటీ వేశారు మేనేజ్ మెంట్.

ఇదీ ఒక విధంగా మంచిదే అనుకున్నాడు అతను. పగలు అంతా దూరం ప్రయాణం చేయడం కష్టంగా వుంది. రాత్రయితే చల్లగా వుంటుంది. తోటిసిబ్బంది ఎగతాళి మాటలు తప్పుతాయి.

మొదటిరోజు నైట్ డ్యూటీ చేశాడు.

తెల్లవారుజామున మూడు గంటలకు డ్యూటీ ముగిసింది. తన రిలీవర్ వచ్చాక తడ రైల్వేస్టేషన్ కి వచ్చాడు. ఆ టైమ్ లో నాయుడుపేటకు పార్శిల్ సర్వీసు అనే ప్యాసింజర్ రైలుంది.

రైలు ప్రయాణఁ ఆనందంగా వుంది.

ఇంటికి నాలుగ్గంటల ప్రాంతాన చేరుకున్నాడు. ఎంత రైలు ప్రయాణం అయినా ఎనిమిది గంటలపాటు డ్యూటీ చేయడంవల్ల ఒళ్ళంతా పులిసిపోయినట్టుంది. స్టేషన్ లో దిగగానే ఆకలేసింది. ఎప్పుడో రాత్రి ఎనిమిది గంటలకు తిన్నది నిద్ర మేల్కొని వుండడంవల్ల ఆకలి దంచేస్తోంది. అప్పుడే టీ అంగళ్ళు తెరుస్తున్నారు. రెండు బన్ లు తిని టీ తాగాడు. ఒళ్ళంతా విశ్రాంతి కోరుకుంటోంది.

కాళ్ళంతా నొప్పులు. బలవంతంగా కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి చేరుకున్నాడు.

గౌతమి నిద్రకళ్ళతో వచ్చి తలుపు తెరిచింది.

భార్యతో అయినా ఏం మాట్లాడాలనిపించడం లేదు. మంచం కనిపిస్తే చాలు వాలిపోదామన్న తొందర. కానీ మంచం ఎక్కడా కన్పించలేదు.

"మంచం ఎక్కడ?" అడిగాడు ఈశ్వరరావు,

"నులకంతా వచ్చేసి లూజుగా అయిపోయింది కదా. అందుకే తిరిగి అల్లమని ఇచ్చాను" అని చెప్పింది గౌతమి. భర్తను చూడగానే ఆమెకి నిద్ర ఎగిరిపోయింది. అదీగాక అప్పటివరకు బాగా నిద్రపోయింది కాబట్టి ఇక నిద్రొచ్చే అవకాశం లేదు.

అతను లుంగీ కట్టుకుని హాల్లో పడుకున్నాడ. ఆమె అతని పక్కనే పడుకుంది.

రాత్రంతా ఒంటరిగా గడపడంవల్ల భర్త రాగానే ఆమెకి అతనికి చేరువవ్వాలన్న ఆతృత మొదలైంది ఆమెలో. భర్త తనకు తానే దగ్గరవుతాడని ఎదురుచూసిందిగానీ అతను అటు తిరిగి పడుకున్నాడు. అందుకే నిద్రలో వేసినట్టు ఆమె అతనిమీద చేయివేసి తన ఎదనంతా అతని వీపుకేసి నొక్కింది.

అలా నొక్కడంవల్ల ఒళ్ళంతా హాయిహాయిగా మూల్గింది.

అతనిలో చలనం లేదు.

అందుకే చీరపైటను తొలగించి మరికాస్తంత గట్టిగా వత్తింది.

ఏదో మత్తులాంటిది శరీరమంతా ప్రవహిస్తున్నట్లయింది. రక్తానికి బదులు కోరికను గుండె ప్రతి అవయవంలోకి పంప్ చేస్తున్నట్లు ఒళ్ళంతా తీపులు" ప్రారంభమయ్యాయి.

అతను కదల్లేదు. ఇలా లాభం లేదని ఆమె తనకు తానే జాకెట్టు బంధనాలను విప్పింది. నిద్రలో కదిలినట్లు తన పై అందాలన్నింటినీ అతని శరీరానికి చూపిస్తున్నట్టు నొక్కింది.

అంత చేశాక నిద్రపోవడమనేది జరగదుగనుక అతను ఆమె వైపుకి తిరిగి "నిద్ర వస్తోంది" అని విసుక్కుని అటు తిరిగి పడుకున్నాడు.

కోరికతో మండిపోతున్న శరీరంమీద చల్లటినీళ్ళు చిలకరించినట్లు ఆమెలో ఆవేశమంతా ఠక్కున తగ్గిపోయింది. తాబేలు శరీరంలాగా ఏదో కావాలన్న ఆరాటం గుండెల్లోనే ముడుచుకుపోయింది.

మళ్ళీ నిద్రపోవడానికి బలవంతంగా కళ్ళు మూసుకుంది. ఏడు గంటల ప్రాంతాన మెలకువ వచ్చింది. ఇల్లంతా శుభ్రంచేసి కాఫీ పెట్టి భర్తకు ఇచ్చింది.

"కాఫీ వద్దు పదకొండు గంటల ప్రాంతాన లేపు. అప్పటివరకు డిస్టర్బ్ చేయకు" అని ఈశ్వరరావు దుప్పటిని పూర్తిగా తన మీదకి లాక్కున్నాడు.

తనొక్కతే టిఫిన్ చేయడం ఇష్టంలేక ఆ ప్రయత్నం మానుకుంది ఒకేసారి భోజనం చేస్తే సరిపోతుందని వంటపనిలో పడింది.

"భోజనం రెడీ. స్నానం చేసి రండి. నేనూ టిఫిన్ చేయలేదు ఇద్దరం కలిసి భోజనం చేద్దాం" అంది టూత్ బ్రష్ అందిస్తూ.

మరో గంటకు ఇద్దరూ బోజనం ముగించారు.

సాయంకాలం వరకు ఇద్దరికీ పనిలేదు.

భోజనం చేశాక ఇద్దరూ పడుకుని పిచ్చాపాటి మొదలుపెట్టారు. రాత్రి డ్యూటీనుంచి రాగానే తన భార్య ప్రవర్తన గుర్తొచ్చింది అతనికి. అప్పుడు నిద్ర కాబట్టి -ఆమె కోరికను తీర్చలేకపోయాడు. ఇప్పుడు అలాంటి సమస్య లేదు కాబట్టి కోరికను నరాల్లోకి తెచ్చుకుని ఆమెను తన వేపుకి తిప్పుకున్నాడు.

మరో అరగంట వరకు వాళ్ళకి ఈ లోకంతో పని లేకుండా పోయింది. వాళ్ళిద్దరూ తమకు తామే ఓ ప్రపంచాన్ని సృష్టించుకున్నారు. అందులో వాళ్ళు తప్ప మరెవరూ లేరు. ప్రతిదీ తమలో కోరికను రెచ్చగొట్టడానికే వున్నాయి. వాళ్ళెంత సుఖపడింది వాళ్ళ ముఖాల్లోని చెమటే చెబుతోంది.

"వూరు మారాం. ఇకనైనా పిల్లలు పుడతారంటారా?" ఆమెకు సమయం చిక్కితే చాలు ఆ మాటలు తప్ప మరొకటి మాట్లాడదు. కారణం ఆ సమస్యే ఆమెను మానసికంగా బాధపెడుతోంది.

ఆ విషయంలో అతనేం గ్యారంటీ ఇవ్వలేడు కదా. అందుకే సింపుల్ గా "చూద్దాం మన అదృష్టం ఎలా వుందో" అని తేల్చేశాడు.

సాయంకాలం అయిదు గంటలకల్లా ఈశ్వరరావ్ బయల్దేరి డ్యూటీకి వెళ్ళిపోయాడు.

ఆమె పక్కింట్లో గాయత్రి అనే ఒకామె వుంది.

ఆమెకి ముప్పై అయిదేళ్ళుంటాయి. మనిషి మోడరన్ గా వున్నా భావాలన్నీ పాతకాలం నాటివి.

ఆమె అలాంటి వాతావరణంలో పెరిగింది మరి.

మెల్ల మెల్లగా గౌతమికి ఆమెతో స్నేహం కుదిరింది.

కాస్తంత క్లోజ్ అయ్యాక తన మనసులోని బాధంతా చెప్పుకుంది గౌతమి.

"పిల్లల్ని దేవుడిచ్చినా మన ప్రయత్నమూ వుండాలి. అందుకే ఇప్పటివరకు నేను ఆపరేషన్ చేయించుకోలేదు. నాకు ఆరుగురుపిల్లలు కదా. నేనెప్పుడూ పిల్లల్ని భారం అనుకోలేదు. అన్నయ్యను చూస్తే బాగానే వున్నాడు కదా. మరి మీకెందుకు పిల్లలు కలగడంలేదు? ఎందుకయినా మంచిది డాక్టర్ దగ్గరికి వెళదాం.

నాకు తెలిసిన ఓ లేడీడాక్టరుంది. సాయంకాలం అన్నయ్య డ్యూటీకి పోయాక మనం ఆమె దగ్గరికి వెళదాం" అంది గాయత్రి.

మరుసటి రోజు ఇద్దరూ డాక్టర్ దగ్గరకి వెళ్ళారు.

గౌతమిని పరిశీలించాక -

"నీలో ఏ లోపమూ లేదు. నీ భర్తను ఒకసారి తీసుకురా. పరీక్షించాలి" అంది డాక్టర్.

తనలో ఏ లోపమూ లేదన్నందుకు ఆనందపడిపోయింది గౌతమి. తన భర్త కూడా పర్ ఫెక్టుగా వుంది. తమకు

పిల్లలు కలగాలని ఆమె తనకు తెలిసిన దేవుళ్ళందర్నీ వేడుకుంది. రెండు రోజుల తరువాత భర్తను బలవంతంగా డాక్టర్ దగ్గరికి తీసుకెళ్ళింది.

ఆమె అన్ని పరీక్షలు చేసి "వారం తరవాత రండి. రిజల్ట్స్ చెబుతాను. ఈ పరీక్షల రిజల్ట్స్ రావడానికి అంత టైమ్ పడుతుంది" అని చెప్పింది.

ఇద్దరూ ఇంటికి చేరుకున్నారు.

ఓ రోజు వాళ్ళిద్దరూ ఇంట్లో వుండగా గాయత్రికి పంచదార అవసరమై వచ్చింది.

తలుపువేసి వుండడంవల్ల తలుపు తట్టింది.

మరో అయిదు నిముషాలకు గౌతమి తలుపు తెరిచింది. ఆ సమయంలో ఆమె ఏ అవస్థలో వుండి తలుపు తెరిచిందో గ్రహించింది గాయత్రి.

ఆ రోజు సాయంకాలం ఇద్దరూ పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నప్పుడు "మధ్యాహ్నం తలుపు తీయడానికి అంతసేపు పట్టిందేమిటి?" అని అడిగింది గాయత్రి. గౌతమికి ఏం సమాధానం చెప్పాలో తోచలేదు. అందుకే ముసిముసిగా నవ్వింది.

"నేను అదే అనుకున్నాను" గాయత్రి కూడా అంత గుంభనంగానే. నవ్వి "కానీ ఒక్క విషయం అలా పగటిపూట భర్తతో గడపకు. దయ్యాలు చూస్తుంటాయట. అవి మిమ్మల్ని పట్టుకుని జడిపిస్తాయి" అంది రహస్యం చెబుతున్నట్లు.

ఆ మాటలకి గౌతమి భయపడిపోయింది.

తామిద్దరూ గడుపుతున్నప్పుడు దయ్యాలు చుట్టూచేరి గుడ్లప్పగించి చూస్తున్న దృశ్యం కళ్ళముందు ఫోటోలా వేలాడుతోంది.

దయ్యాలు అలా చుట్టుముట్టేయడంవల్లే తమకు పిల్లలు కలగలేదన్న అభిప్రాయం మొదలైంది.

గాయత్రి దగ్గర్నుంచి వచ్చేసినా ఆ మాటలు చెవుల్లో వినిపిస్తూనే వున్నాయి.

ఆ రాత్రి ఆమెకి నిద్ర కూడా పట్టలేదు. దండానికి బట్టలు వేలాడుతున్నట్లు దయ్యాలు ఇంటి పైకప్పు మీదనుంచి వేలాడుతున్నట్లు తోస్తూనే వుంది.

రెండోరోజు భోజనాలయ్యాక ఈశ్వరరావు యథాప్రకారం భార్య మీద చేతులు వేశాడు.

ఆమె ఒక్క ఊదుటన అతన్ని తోసేసింది.

"ఏమైంది?" అతను కంగారుగా అడిగాడు.

"పగలొద్దు, దయ్యాలు చూస్తుంటాయి" అని గాయత్రి చెప్పినట్టు కాకుండా తనకే కొత్తగా విషయం తెలిసినట్టు చెప్పింది.

"దయ్యాలా!" అతను ఆశ్చర్యపోయాడు.

అతను ఎంత కన్విన్స్ చేసినా ఆమె ఒప్పుకోలేదు. ఇక చెప్పే ఓపికలేక అటు తిరిగి పడుకున్నాడు.

ఆ రాత్రి అతను డ్యూటీనుంచి వచ్చాక పక్కన చేరింది కానీ అతను దగ్గరికి చేర్చుకోలేదు. అలసట, ఆకలి, నిద్ర - ఈ మూడూ అతన్ని నిద్రకి లాగుతున్నాయి తప్ప శృంగారానికి పురికొల్పడంలేదు.

ఆమె మరింత దగ్గరకు చేరి అతన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నించింది. ఒకానొక స్టేజీలో అయితే మొత్తం నగ్నంగా తయారై అతన్ని వాటేసుకుంది. కానీ అతను సుముఖంగా లేకపోయాడు.

దీంతో మొదటిసారి ఆమెకి అసంతృప్తి బయల్దేరింది. అతను దీనిని పసిగట్టలేకపోయాడు.

ఆ రోజునుంచి ఇదే తంతు అయిపోయింది.

అతనేమో పగలు ఆమెను దగ్గరికి తీసుకుంటాడు. ఆమె రెజెక్ట్ చేస్తుంది. రాత్రేమో ఆమె అతని పక్కన చేరుతుంది. కానీ అతనేమో ఓపికలేక ఆమెతో సహకరించడు. రోజురోజుకి ఆమెలో ఓ విధమైన అసంతృప్తి తీవ్రస్థాయికి చేరుకుంది.

ప్రేమ లేనప్పుడు ఎదుటివ్యక్తి, ఉనికిని సైతం భరించలేం. అతను ఎంత అభిమానంగా పలకరించినా విసుక్కుంటాం. అతని ప్రేమ కూడా ఏదో సుత్తి కొడుతున్నట్టు అనిపిస్తుంది

ఆమె కూడా ఆ స్టేజీకి వచ్చింది.

కొంతలో కొంత నయం.

పగలంతా అతను నిద్రపోవడంవల్ల ఆమెకి హాయిగా వుంది! లేకుంటే విసుక్కునేది.

అప్పటికి వాళ్ళిద్దరూ బెడ్ ను పంచుకొని చాలా రోజులే అవుతోంది. ఆమెకి రాత్రయితే కోరిక శరీరం పైకెక్కి స్వారీ చేస్తోంది.

కానీ భర్తం అందుబాటులో లేడు.

అక్కడికి దాదాపు డెబ్బైకిలోమీటర్లకావల అతను ఆ సమయంలో డ్యూటీ చేస్తుంటాడు.

ఒక్కోసారి మరీ తట్టుకోలేనప్పుడు కోరికనంతా చంపుకోవడానికి చన్నీళ్ళస్నానం చేస్తోంది!

ఎప్పుడంటే అప్పుడు చన్నీళ్ల స్నానం చేయడంవలన మాటిమాటికి జ్వరం వస్తోంది!

జ్వరంలో కలవరింతలు, పీడకలలు!

తమ మధ్య ఏం వుండటంలేదు గనుక ఇక పిల్లలు పుట్టరేమోనన్న దిగులు కూడా ఎక్కువయింది.

ఆ దిగులు మొత్తం ఆమెనంతా ఆక్రమించేసుకోవడంతో ఆకలి వేయడం మానేసింది నిద్ర రావటంలేదు -ఎవరితో మాట్లాడాలనిపించడం లేదు.

ఒంటరిగా వుండడం ఒక్కటే. గౌతమి మనసును కొంతవరకూ కుదుటపరుస్తోంది. చివరికి తోడబుట్టిన వాళ్ళు వచ్చినాకూడా ఆమె మౌనంగా వుంటోంది తప్ప అంతగా మాటలు కలపడంలేదు.

ఒకరోజున ఠక్కున డాక్టర్ గుర్తొచ్చి రిజల్ట్స్ తెలుసుకోవడానికి వెళ్ళింది.

డాక్టర్ ఓ గోధుమరంగు కవర్ లో రిపోర్టులన్నీ పెట్టి చేతికిస్తూ "నీ భర్తవల్ల పిల్లలు పుట్టరు. మందులు వాడినా ప్రయోజనం వుండదు" అంది.

పిడుగు నెత్తిమీదపడి పాతాళంలో కూరుకుపోతున్నట్లు గిలగిల్లాడిపోయింది.

'తన భర్తవల్ల పిల్లలు పుట్టరు. అందునా తామిద్దరూ కల్సుకోవడం లేదు -మరెలా?'

ఆమెకి మొదటిసారి మరో ఆలోచన వచ్చింది. అయితే అటువంటి ఆలోచన వచ్చినందుకే ఆమె వణికిపోయింది.

భర్తతో పిల్లలు కలగరన్న వాస్తవం తెలిశాక ఘర్షణ ప్రారంభమైంది గౌతమికి. పిల్లలకోసం వేరేయువకుడ్ని తన జీవితంలోకి ఆహ్వానించాలా? లేక ఇలాగే అక్కయ్యల పిల్లల్ని ఆడించుకుంటూ శేష జీవితాన్ని గడిపెయ్యాలా?

పిల్లలు లేకుండా బతుకు ఎంత నిస్తేజంగా వుంటుందో ప్రస్తుతం అనుభవిస్తోంది. జీవితమంతా శూన్యంలా తోస్తోంది!

తెలియని వెలితి బతుకుమీద మమకారాన్ని పోగొడుతోంది అలాగని మరొకర్ని ఆహ్వానించడానికి మనసు ఒప్పుకోవడంలేదు. చిన్నప్పటి నుంచీ నేర్చుకున్న నైతిక విలువలు 'అది తప్పని' హెచ్చరిస్తున్నాయి.

మనసును తోసిరాదని ఆ తప్పుచేస్తే తర్వాత కలిగే క్షోభను తను భరించగలదా? ఏ నుయ్యో- గొయ్యో చూసుకోవాల్సి వస్తుంది. ఈ మానసిక ఘర్షణ ఏదో ఒక గంటో -ఒక రోజో అయితే ఫరవాలేదు. ఇరవై నాలుగ్గంటలూ ఇదే సమస్య ఆమె మనస్సును తొలిచివేయడం ప్రారంభించింది.......

దీంతో ఆకలి చచ్చిపోయింది.

శరీరమంతా నిస్సత్తువ కమ్ముకునేది!

ఎప్పుడూ పిల్లల్లేరన్న ధ్యాసే!

ఏ గత్యంతరమూలేక ఒకసారి తప్పుచేయడానికి ఆమె అంత మధనపడిపోయింది.

అదే ఆమె భర్త ఈశ్వరరావు ఎంచక్కా దర్జాగా అదే తప్పును కొన్ని పదులమందితో చేశాడు.

కారణం మగాడికి శీలం అనేది లేకపోవడమే!

ప్రతికట్టడీ, ప్రతి ఆంక్షా కేవలం స్త్రీలకే. ఆ కట్టుబాట్లు తప్పాల్సి వచ్చినప్పుడు ఆ ఆంక్షలను ఉల్లంఘించుకున్నప్పుడు స్త్రీలకు ఈ ఘర్షణ తప్పదు. అందుకే మానసిక జబ్బులు పురుషుల్లోకంటే స్త్రీలలోనే ఎక్కువ కలుగుతుంటాయి.

గౌతమికి దీనికి తోడు సంసార సుఖంకూడా లేకపోయింది. భర్త ఎప్పుడూ రాత్రి డ్యూటీలో వుంటాడు. ఇంటిదగ్గర పగలే వుంటాడు.

పగలు భర్తతో గడితే ఇంటికి అరిష్టమని ఎవరో చెపితే నమ్మింది ఆ నమ్మకంవలన పగలు అతనితో గడపలేకపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో ఆమె జబ్బు మరింత ముదిరింది.

ఎవరితోనూ మాట్లాడేదికాదు. ఒంటరిగా యింట్లో ఏ మూలో కూర్చునేది. స్వంత అక్కయ్యలు వచ్చినా ఆమెలో ఏ మార్పూ వుండేదికాదు.

ఈశ్వరరావుకి భార్యతో వచ్చిన మార్పులు అంత త్వరగా అర్థం కాలేదు. మొదట్లో ఏదో మూడీగా వుందిలే అనుకునేవాడు పిల్లల్లేరన్న దిగులుతో అలా వుందేమోననుకున్నాడు.

తన కూతురికి ఏదో అయిందన్న విషయం మొదట ఆమె తల్లి గుర్తించింది.

"గౌతమికి ఒళ్ళేం బావుండడంలేదు ఏం చేయాలో పాలుపోవడం లేదు" దిగులుపడుతూ అంది ఓ రోజు ఆమె ఈశ్వరరావుతో.

"డాక్టర్ దగ్గరకు తీసుకుపోదాం" అన్నాడతను. అంతర్గతంగా ఆమె మనసులో ఏం వుందో ఎవరికి మాత్రం ఎలా తెలుస్తుంది?"

ఆ రోజే డాక్టర్ దగ్గరికి తీసుకెళ్ళారు.

డాక్టర్ అంతా పరీక్షించాక "శారీరకంగా ఏ జబ్బూ లేదు. మనసుకే ఏదో కష్టం వుండాలి" అంది.

దాంతో తిరిగి ఇంటికొచ్చేశారు.

గౌతమి తల్లి అంతటితో ఆగలేదు.

మంత్రాలు వేయించింది. తాయెత్తులు కట్టించింది. ఎక్కడో భయపడి వుంటుందని శాంతులు చేయించింది కానీ లాభం లేకుండా పోయింది.

మళ్ళీ డాక్టర్ దగ్గరికి తీసుకెళ్ళారు.

ఇది ఖచ్చితంగా మానసికమైన జబ్బని గౌతమిని చంద్రరేఖ దగ్గరకు పంపించింది డాక్టరమ్మ.

ఏమీ దాపరికం లేకుండా ఇదంతా పూసగుచ్చినట్టు చెప్పాడు ఈశ్వర్రావు చంద్రరేఖతో. మొత్తం విషయమంతా విన్నాక మూడు పాయింట్లు నోట్ చేసుకుంది చంద్రరేఖ!

గౌతమికి భాగవ్వాలంటే త్రీపాయింట్ ఫార్ములాను అమలు చేయాలని నిర్ణయించుకుంది. మొదట ఆమెకి పిల్లల్లేరన్న లోటు తీర్చాలి.

ఇందుకున్న ఏకైక మార్గం ఆమె అక్కయ్యల పిల్లల్లో ఎవర్నో ఒకర్ని దత్తత ఇప్పించడం.

రెండు -పగటిపూట భర్తతో గడిపినా ఎలాంటి దుష్ఫలితాలు కలగవని నమ్మించడం.

మూడు -భర్త ప్రేమగా చూసుకునేలా చేయడం.

అందుకే చంద్రరేఖ గౌతమిని తన యింట్లోనే వుంచి గౌతమి తల్లిని, ఈశ్వరరావును తీసుకుని నాయుడు పేటకు వెళ్ళింది.

ఆమె అక్కయ్యలతో మాట్లాడింది. తమ పిల్లల్లో ఒకర్ని దత్తత ఇవ్వడానికి పెద్దక్కయ్య ఒప్పుకుంది.

అక్కణ్నుంచి వచ్చేశాక గౌతమికి ట్రీట్ మెంట్ ప్రారంభించింది. కొన్ని డ్రగ్స్ ని ఇవ్వడం ప్రారంభించింది. హిప్నటిజంతోనో, మరే రకమైన థెరపీతోనో లొంగనీ జబ్బులకు డ్రగ్స్ ఇవ్వడం పరిపాటి.

అవి ఇచ్చాక క్రమక్రమంగా కోలుకోవడం ప్రారంభించింది. గౌతమి. ఆమె ఈ లోకంలోకి వచ్చి పరిసరాలకు రెస్పాండ్ అవడం మొదలవగానే దత్తత తీసుకునే ప్రపోజల్స్ పెట్టింది. "పిల్లల్ని ప్రేమించ గలగాలేగానీ వాళ్ళు మన పిల్లలే అయివుండాల్సిన అవసరంలేదు.

మనకు పుట్టిన పిల్లల్నే ప్రేమించడంలో ఒకరకమైన స్వార్థం వుంటుంది పిల్లలు ఎవరయినాసరే వాళ్ళను ప్రేమించడంలో స్వార్థం వుండదు. స్వార్థచింతన లేకపోవడంతో ఆ ప్రేమ మరింత ఆనందాన్ని యిస్తుంది. యూనివర్సల్ లవ్ అంటారే అదే ఇది.

ఇప్పుడు నువ్వు దత్తత తీసుకోబోయేది ఎవర్నో కాదు -స్వయంగా నీ అక్కకూతురే పరాయిపిల్ల అన్న భావన కూడా వుండదు. సరేనా" అని గౌతమిని ఒప్పించింది.

నాయుడు పేటలోనే ఓ సుముహూర్తంలో దత్తత పుచ్చుకునే ఏర్పాట్లు చేసింది.

ఈ కార్యక్రమం పూర్తయ్యాక గౌతమి ఒంటరిగా వున్నప్పుడు రెండో సమస్యను పోగొట్టింది. "పగలు భర్తతో గడపవద్దని నీతో ఎవరు చెప్పారో ఖచ్చితంగా ఆమె పరమ మూర్ఖురాలయి వుంటుంది. సృష్టి కార్యానికి పగలు, రాత్రీ అనే భేదం ఏమీలేదు.

పగలు పడుకుంటే అరిష్టమని, లైట్లు వేసుకుంటే మహాపాపమని, నగ్నంగా వున్నప్పుడు చూస్తే దరిద్రమని - ఇలా చాలామంది అనుకుంటూ వుంటారు. ఇలా అనుకోవడమే కాకుండా ప్రచారం కూడా చేస్తుంటారు. వాటిని నమ్మకు. ఆరోగ్యానికి హాని చేయని దేన్నయినా పడకటింట్లో మనం అనుభవించవచ్చు.

ఏ నియమమైనా మన అవసరాలకు తగ్గట్టు మనం పెట్టుకొనేదే. వీలుకానప్పుడు వాటిని నిస్సంకోచంగా మార్చుకోవచ్చు. అంతేతప్ప దానివల్ల ఏదో అవుతుందని భయపడడం అనవసరం.

నీ భర్తకు ఎప్పుడూ నైట్ డ్యూటీనే. పగలు తీరిగ్గా ఇంటి దగ్గర వుంటాడు. కాబట్టి హాయిగా పగలే ఎంజాయ్ చేయండి ఏమీ ఇబ్బంది కాదు"

గౌతమి అంతా అర్థం చేసుకున్నదని అనిపించాక చివరగా ఈశ్వరరావుతో మాట్లాడింది. "ఏ క్షణంలో అయితే నువ్వు పెళ్ళి పీటలమీద ఓ స్త్రీతో జీవితాన్ని పంచుకుంటావో ఆ క్షణం నుంచి ఆమె తప్ప మరొకరు మనసులో కూడా మెదలకూడదు. కష్టమైనా, సుఖమైనా ఆమె తోనే పంచుకోవాలి. అంతేగాని నిన్నేదో ఎవరో అంటున్నారని, నిన్ను మగవాడిగా అనుకోవాలని వేశ్యల కొంపలచుట్టూ తిరగడం ఎంత దారుణమో ఆలోచించు.

నీలాగే నీ భార్య ప్రవర్తించి వుంటే నీ పరువు ఏమయ్యేదో వూహించు. ఆమె ఆ తప్పు చేయలేకే జబ్బును తెచ్చుకుంది. ఆమెకున్న నైతిక విలువల్లో నీకు కొంచెం వున్నా నువ్వు ఇంత పతనమై వుండవు. ఈ సమయంలో నీ ప్రేమ ఆమెకి చాలా అవసరం. పిల్లల్లేరన్న బాధ ఆమెను అంతగా కుదిపేయడానికి కారణం పెళ్ళాన్ని ఎలా చూసుకోవాలో నీకు తెలియకపోవడమే. ఆమెని ఎంత అభిమానంగా చూసుకుంటే అంత త్వరగా బాగయిపోతుంది"

ఈశ్వరరావుకి తన తప్పు తెలిసొచ్చింది. అలాగేనన్నట్టు తల వూపాడు. అలా అన్నీ చక్కబరిచాక చంద్రరేఖ తన ఊరికి వచ్చేసింది.

ఈ సంగతులన్నీ ఠంచనుగా ఎప్పటికప్పుడు భూపతిరెడ్డికి తెలుస్తూనే వున్నాయి.

ఇంకొన్ని రోజులకి చంద్రరేఖ జిల్లాలోనే పెద్ద ఫిగరైపోతుంది. ఆ స్థాయికి ఎదిగిపోతుంది. ఎప్పుడయితే ఆమె పేరు ప్రతిష్టలు ఊరిపొలిమేరలు దాటుతాయో తన కుట్రను అమలుచేయడం అంత కష్టమైపోతుంది. అందుకే తను చివర పావును కదపాలి. చంద్రరేఖకు 'చెక్' చెప్పెయ్యాలి అని నిర్ణయించుకున్నాడు.

ఇందుకోసం ఆయన ముహూర్తం కూడా నిర్ణయించుకున్నాడు.

ఇవేమీ తెలియని చంద్రరేఖ, గంగాధరం, రూప బతుకుల్ని బాగు చేయడానికి పూనుకుంది వాళ్ళిద్దర్నీ కలపడానికి ఓ పద్ధతి ప్రకారం ఆమె తన ప్రయత్నాలను ప్రారంభించింది.

మానసిక రోగుల్లో చాలామంది ఎప్పుడూ ఆ జబ్బుకు లోనై వుంటారు. అప్పుడప్పుడూ ఆ లక్షణాలు బయటపడుతుంటాయి.

రూపకు జబ్బు లక్షణాలు లేకుండా మామూలుగా వున్నప్పుడు చంద్రరేఖ ఆమె ఇంటికి వెళ్ళేది.

ఆమెతో సన్నిహితత్వం పెంచుకుంది.

కొన్ని రోజులకే రూప చంద్రరేఖను బాగా అబిమానించడం ప్రారంభించింది. ఆ సమయంలోనే గంగాధరంతో చెప్పినట్టే రూపకి చెప్పింది.

"గంగాధరం అనే కుర్రాడు తెలుసా? అతను చాలా మంచివాడు. కానీ ఏం లాభం? నీ విషయం వచ్చేటప్పటికి అతను మామూలుగా వుండలేక పోతున్నాడు. నువ్వంటే చాల ఇష్టమట"

రూప మొదటిసారి ఆ మాటలు విన్నప్పుడు భయంలాంటిది ఒంట్లో పాకినా లోపల ఎక్కడో సంతోషం నీటిబుగ్గలా చిమ్మింది.

శరీరాన్ని చల్లటిగాలి ఓసారి స్పృశించి వెళ్ళిపోయినట్టు ఝల్లుమంది. మనసంతా సప్తరంగుల్లో ముంచి లేపినట్టనిపించింది. జీవితంలో తొలిసారి ఆమె చెప్పలేనంత పరవశానికి గురయింది.

అప్పట్నుంచీ ఆమె మనసంతా గంగాధరమే నిండిపోయాడు. తనను ఎవరో ఒకరు ప్రాణప్రదంగా ప్రేమిస్తున్నారంటే జీవితం మీద ఇంట్రెస్ట్ పెరుగుతుంది. చివరికి పెరట్లో వుండే మల్లెపూలు కూడా తన కోసమే వికసిస్తున్నట్టు అనిపించింది.

సాయంకాలమయ్యేటప్పటికి అందంగా తయారయ్యేది. గంగాధరం కనిపిస్తాడేమోనని వీధంతా తన చూపుల్ని వలలా పరిచేది. ఎవరు వీధి చివరలో కనపడ్డా అతను గంగాధరమేనని పొరబడేది.

గుండె వేగం హెచ్చేది. రక్తం మరింత ఎరుపెక్కేది. పులకరింత శరీరంలో విచ్చుకునేది.

చివరికి మసక చీకట్లు లోకంమీద పరుచుకుంటున్నప్పుడు గంగాధరం అటొచ్చేవాడు.

సిగ్గు కనురెప్పలకి అడ్డంపడేది. కోరికను పీల్చుకున్న ఎద భారంగా తోచేది బ్రా జారిపోకుండా మరింత గట్టిగా పట్టుకున్నట్లు బిరుసెక్కేది. మనసు మోహనరాగాన్ని ఆలపిస్తున్నట్లు తోచేది.

ద్వారాన్ని ఆసరాగా చేసుకుంటేతప్ప నిలబడలేనట్లు అలా విల్లులా వయ్యారంగా నిలుచునేది.

అతను అలా వీధిలోపోతూ పూలచెండ్లను ఆమెమీదకి విసిరేసినట్టు కొంటెగా చూసేవాడు.

కళ్ళదాష కళ్ళకే అర్ధమైనట్టు ఆమె కళ్ళను టపటప లాడించేది. తన ఇష్టాన్నంతా చూపుల్లోకి తర్జుమా చేసినట్లు ఆమె ఫీలయ్యేది.

అలా చూస్తూ వెళ్ళేవాడు.

ఆ చూపులు తన శరీరానికి చుట్టేసుకున్నట్టు ఆమె పులకరించేది. ఆ మధురిమ ఇగిరిపోని గంధంలా మరుసటిరోజు సాయంకాలం వరకు అలానే వుందిపోయేది. ఓ రోజు ఇందుకు భిన్నంగా జరిగింది.

ఆ రోజు తెల్లవారుజామున రూప నిద్రలేచింది. రాత్రంతా కలల్ని నేసిన కళ్ళు అలసటతో ఇంకా పూర్తిగా మెలకువలోకి రాలేదు.

ఇంటిముందు కళ్ళాపు చల్లడానికి ఆమె బయటికి వచ్చింది. నీళ్ళు చల్లబోతూ అక్కడ ముగ్గుపిండితో ఎవరో అక్షరాలు రాసినట్టు వుండడంతో ఆగింది.

నిద్ర ఎగిరిపోయింది.

నిర్మలమైన కళ్ళను సాగదీసి చూసింది. తెల్లగా 'ఐ లవ్ యూ' అన్న అక్షరాలు మెరుస్తున్నాయి.

ఆమె ఉలిక్కిపడి తల పైకెత్తింది. పదడుగుల దూరంలో ఎదురుగా గంగాధరం. అని ఎవరు రాశారో అర్ధమైంది.

భూమినంతా తెల్లటి పేపర్ లా చేసుకుని అతను తన మనసంతా అక్కడ పరిచినట్టు అనిపించింది ఆమెకి. భావోద్వేగం కళ్ళనీళ్ళయి కొట్టుకొస్తోంది. ఏదో ఆవేశం మనిషినంతా ఊగిస్తోంది. పరుగున వెళ్ళి అతన్ని కౌగిలించుకుని భోరున ఏడ్వాలనిపించింది ఆమెకి. బలవంతాన నిగ్రహించుకుంది.

అతను మనసంతా కళ్ళలో ప్రదర్శిస్తున్నట్టు చూసి మౌనంగా అడుగులో అడుగేసుకుంటూ వెళ్ళిపోయాడు.

ఆమె ఆ రోజు ఎలా ఫీలయ్యిందో, ఏమేం చేసిందో ఎవరూ ఊహించలేదు. భూమినీ, సముద్రాలన్నీ కలిపేచోట ఆమె మనసు విహరించింది.

రెండోరోజు నుంచి ఒకరంటే ఒకరికి కొత్తగా కనిపించడం ప్రారంభించారు. ఎంతసేపు చూసుకున్నా తనివితీరడంలేదు.

అందుకే ఎవర్నో ఒకర్ని తోడుగా పిలుచుకొచ్చి ఆమె ఇంటిముందు వుండిపోయేవాడు. అతను.ఇద్దరూ మాట్లాడుతున్నట్టు నటించేవాళ్ళు.

అంతసేపూ కూడా అలా తన చూపుల్ని వీధి గుమ్మానికి తగిలించేది. వాళ్లంత గాఢంగా ఒకర్నొకరు కోరుకుంటున్నప్పుడు పౌర్ణమి వచ్చింది.

ఆకాశంలో చంద్రుడు వెలిగిపోతున్నాడు. వెన్నెల ప్రపంచాన్ని పాలసముద్రం కింద మార్చేసింది. గాలి ప్రపంచాధిపత్యం తనదే అన్నట్టు ధీమాగా వస్తోంది.

సాయంకాలం అరగంటపాటు చూసినా తనివి తీరని గంగాధరం భోజనాలయ్యాక అలా నడుచుకుంటూ వచ్చాడు.

పౌర్ణమిరోజు, అందులోనూ వేసవికాలం కాబట్టి నిద్ర టైమ్ అయ్యేవరకు పిల్లలూ, పెద్దలు అందరూ రకరకాల ఆటలు వీధుల్లో ఆడుకునేవాళ్ళు.

రూప వాళ్ళింటిదగ్గర ఆడవాళ్ళంతా ఏదో ఆట ఆడుకుంటున్నారు. దగ్గరికి వెళ్ళి చూస్తే తొక్కుడుబిళ్లాట.

రూప భర్త వీధి మొగదల యువకులంతా కబడి ఆట ఆడుతుంటే చూస్తున్నాడు.

భర్తలు కబడీ ఆట దగ్గరికి వెళ్ళడంతో చుట్టుపక్కలున్న నలుగురు స్త్రీలు కలిసి సరదాగా తొక్కుడుబిళ్ళ ఆడడం ప్రారంభించారు.

పదిమంది పిల్లదాకా చుట్టూ గుమిగూడి చూస్తున్నారు.

రూప కూడా వాళ్ళతో కలిసి ఆడుతుండడంతో గంగాధరం అక్కడే ఆగిపోయాడు.

పిల్లల్లో ఒకడిగా కలిసిపోయి చూస్తున్నాడు.

రూప వంతు వచ్చింది.

చాక్ పీస్ తో గీచిన గళ్ళల్లో పెంకుబిళ్ళను వేసింది. దానిని ఒంటి కాలితో వెళ్ళి తొక్కాలి.

అందుకే చీర కుచ్చిళ్ళను కొద్దిగా పైకెత్తి దోపుకుంది. పాలలో ముంచి లేపినట్టు పాదాలు వెన్నెల్లో మరింత మెరుస్తున్నాయి.

కాళ్ళకున్న బంగారుపట్టీలు పాలమీద లేచిన మీగడ పాయల్లాగా వున్నాయి.

అప్పటివరకూ వెనకనున్న అతను రక్కున ముందుకు వచ్చి నిలుచున్నాడు.

బిళ్ళ ఎక్కడుందో చూడడానికి తల పైకెత్తిన ఆమెకి అతను కనిపించాడు.

అంతవరకు చల్లగా అనిపించిన వెన్నెల ఒక్కసారిగా వేడెక్కి నట్టనిపించింది ఆమెకి.

అతని చూపులు తన పాదాలను తరుముతున్నట్టనిపించి రక్కున చీర కుచ్చిళ్ళను దించింది.

"ఆ- కానివ్వవే" అంటూ పక్కనున్న ఆమె తొందర చేయడంతో అలానే ఒంటికాలుమీద గెంతుతూ బిళ్ళను తొక్కబోయింది.

చీర కుచ్చిళ్ళు ఆమె కాళ్ళకు అడ్డంపడ్డాయి. ఆమె ముందుకి పడబోతుండగా ఆమెనే గమనిస్తున్న అతను రక్కున ముందుకురికాడు.

క్షణంలో ఆమెను పడిపోకుండా పట్టుకున్నాడు.

అంతమంది మధ్యలో ఆమెను పట్టుకుంటున్నానన్న ధ్యాసకూడా అతనికి లేదు.

అతను పట్టుకున్న పొజిషన్ లో క్షణంలో వెయ్యో వంతు టైమ్ అలానే వుండిపోయింది ఆమె. అతని మోచేతులకు కరెక్ట్ గా ఆమె ఎద ఆనుకుంది.

ఆ స్పర్శ ఆమెలో కాగడాలై లేచినట్టు ఒళ్ళంతా వేడెక్కింది. పూలదండలతో ఒళ్ళంతా రాసినట్టు జలదరింపు

పాకింది. గిలిగింతలతో నడుం వూగింది.

అంతలో తేరుకుని అతనినుంచి విడిపోవడానికి సుతరామూ ఇష్టపడని శరీరాన్ని బలవంతంగా బయటికి లాక్కుంది.

అతని పరిస్థితి కూడా అంతే. కలలో ప్రేయసిని పట్టుకున్నట్టు చేష్టలుడిగి చూస్తున్నాడు.

"గంగాధరం - థాంక్యయ్యా -మా రూపాదేవిని పడిపోకుండా పట్టుకున్నావ్" పక్కింటి కాంతమ్ మెచ్చుకుంది.

తన కృతజ్ఞతంతా కళ్ళమీదే రాసి చూపిస్తున్నట్టు చూసింది రూప. అక్కడ ఓ క్షణం వుంటే తను ఏమైపోతాడో అనిపించి అక్కణ్నుంచి కదిలాడు.

ఆ రాత్రి గంగాధరం, రూపలకి నిద్రపట్టలేదని వేరే ప్రత్యేకించి చెప్పక్కర్లేదు.

రెండో రోజునుంచీ వాళ్ళిద్దరూ కొత్త అర్థంతో కలుసుకుంటున్నట్టు చూపులు మారిపోయాయి.

ఇది జరిగిన వారంరోజులకి వాళ్ళిద్దరూ ఏకాంతంగా కలుసుకునే అవకాశం చిక్కింది.

ఆ రోజు చీరాలతిప్ప తిరణాల

రామాపురానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉత్తరంవైపున ఓ పెద్ద కొండ వుంది.

దాన్నే చీరాలతిప్ప అని అంటారు.

కొంత శిఖరాన నాలుగు బండలతో గదిలాంటిది వుంటుంది. అందులో చిన్నరాయి పాతి వుంటారు. దాన్ని చీరాలమ్మ దేవత అంటారు.

సంవత్సరానికి ఓ రోజు అక్కడ తిరుణాల జరుగుతుంది. ఆ చుట్టుపక్కల నివాసముంటున్న గ్రామస్తులు తమకు కష్టాలొచ్చినప్పుడు ఆ దేవతకు మొక్కుకుంటారు. కష్టాలు తొలగిపోయినవాళ్ళు తిప్పకివెళ్ళి ఆ రాత్రి కోళ్ళను బలి ఇచ్చి, వండుకుతిని తిరిగి తెల్లవారి వస్తారు.

ఆ సంవత్సరం రూపకు మామ వరసయ్యే నరసయ్య మొక్కు తీర్చుకోవాల్సి వుంది. బంధువులు గనుక ఆయన రూప దంపతులిద్దర్నీ పిలిచారు.

పది సంవత్సరాలకు ముందే చీరలతిప్ప తిరణాల చాలా గొప్పగా జరిగేది.

కానీ ఈ మధ్యకాలంలో అక్కడికెళ్ళేవాళ్ళు గణనీయంగా తగ్గిపోయారు. మొత్తం కలిపితే ఓ రెండువందల మందైనా వెళ్లడంలేదు.

ఇష్టం లేకపోయినా రూప బయల్దేరింది. నరసయ్య భార్య బలవంతం చేయడంతో ఆమెకి తప్పలేదు.

రూప భర్త బయల్దేరాడుగానీ వూర్లోని కుర్రకారంతా కలిసి సినిమాకు బయల్దేరితే ప్రోగ్రామ్ మార్చుకుని సినిమాకు వెళ్ళిపోయాడు.

కుర్రకారు సినిమాకు బయలుదేరితే తన భర్త ఖచ్చితంగా వాళ్ళతో పాటు వెళతాడు. అలా ఎందుకు వెళతాడో రూపకు అర్ధంకాదు.

రూప తిప్పకు వెళుతోందని తెలియడంతో గంగాధరం కూడా అక్కడికి బయల్దేరాడు.

నరసయ్య దంపతులు, మరో నలుగురు స్త్రీలూ, గంగాధరం, రూప సాయంకాలం ఆరు గంటల ప్రాంతాన తిప్పకు బయలుదేరారు.

కొండ దగ్గరికి చేరుకునేసరికి రాత్రయింది.

దట్టమైన గుబురుచెట్లతో నిండుగావున్న కొండ చీకట్లో పాతిన పెద్ద వృక్షంలా వుంది.

కొండ ఎక్కుతున్న జనం చేతుల్లోవున్న లాంతర్లు చీకట్లు మిణుకు మిణుకుమంటున్నాయి.

తిప్పమీద కూడా కరెంట్ లేదు.

జనం పలుచబడటానికి అదికూడా ఒక కారణం.

మొదట్లో రూప ఎంత డల్ గావుందో ఇప్పుడంత యాక్టివ్ గా వుంది. అలాగని ఆమె గలగలా మాట్లాడుతున్నట్టు కాదు. నిశ్శబ్దంగావున్నా ఆమెలో శతతంత్రుల వీణ మోగుతూనే వుంది.

గంగాధరం వస్తుండడంవల్లే ఈ మార్పు ఆమెలో.

"మీరు వెళుతున్నారని తెలిసే నేను బయలుదేరాను" అని మాటలు ప్రారంభించాడు అతను.

"మీరు అనకు, అంతదూరం భరించలేను" అంది ఆమె. అలా ఇద్దరూ మాట్లాడుకుంటూ కొండ ఎక్కడం ప్రారంభించారు.

నరసయ్య దంపతులు, మిగిలినవాళ్ళు వీరికి కొంచెం ముందు నడుస్తున్నారు.

కొండ చివరికి చేరుకోవాలంటే జారుతున్న రాళ్ళమీదగా చాలా దూరమే నడవాలి.

దానిరి సరయిన దారిలేదు.

పశువులు మేతకెళ్ళే దార్లే వున్నాయి.

అవి పాదమే పట్టేంత ఇరుగ్గా వున్నాయి.

ఆ ఒక్కరోజు తప్ప జనం నడవరు కాబట్టి సరయిన కాలిబాటు కూడా లేదు.

చుట్టూవున్న చెట్లు గాలికి వూగుతూ గుండెల్లో భయాన్ని ఊదుతున్నాయి.

అప్పుడప్పుడూ విన్పిస్తున్న నక్కల ఊళలు రాత్రిని శపిస్తున్నట్టున్నాయి.

లాంతరు పట్టుకున్న నరసయ్య ఒక్కడే హుషారుగా కొండ ఎక్కుతున్నాడు.

మిగిలినవాళ్ళు నీరసంగా ఎక్కుతున్నారు.

రూపకు అసలు వీలుకావడంలేదు.

ఆమెకి అప్పుడప్పుడూ విపరీతంగా కాళ్ళు లాగుతూ నొప్పెడుతున్నాయి.

అంతంత దూరం నడవడం ఆమెకి అలవాటులేదు. అందుకే, రూప, ఆమెతో పాటు నడుస్తున్న గంగాధరం బాగా వెనకబడిపోయారు.

అప్పుడప్పుడూ నరసయ్య వాళ్ళిద్దర్నీ తొందరగా రమ్మని కేక లేస్తున్నాడు గానీ వీలుపడడంలేదు.

మరో పది నిముషాలకి వాళ్ళిద్దరికి ముందుపోతున్న నరసయ్య చేతుల్లో వున్న లాంతరు కన్పించలేదు.

"మనం దారి తప్పినట్టున్నాం" చుట్టూ పరికిస్తూ అన్నాడు గంగాధరం.

ముందు సన్నటి కాలిదారుంది గానీ అందరూ వెళుతున్న దారిలా లేదు.

"ఫరవాలేదులే.... ఏ దారైనా కొండ చివరికి పోతుంది గదా" అంది ఆమె ఆయాసాన్ని అణుచుకుంటూ.

"ఇక నా వల్ల కాదుబాబూ" అంటూ కూర్చోబోతున్న ఆమెను కూర్చోనివ్వకుండా గంగాధరం ఆమె చేయి పట్టుకున్నాడు. ఆమె అలా అతని కళ్ళల్లోకి చూస్తోంది.

గంగాధరం, రూప దారితప్పాక కొంతదూరం నడిచారుగానీ ఆ తరువాత దారి మాయమైపోవడంతో నిలబడిపోయారు.

"కాసేపు ఎక్కడయినా కూర్చుందాం" రూప ఎగదన్నుకొస్తున్న ఆయాసాన్నంతా గుండెలోనే అణుచుకుంటూ చెప్పింది.

అతని పరిస్థితీ అంతే. కాళ్ళు నొప్పులు పుడుతున్నాయి. కాసేపు కూర్చుంటే బావుండనిపిస్తోంది. వాళ్ళు అటూ ఇటూ చూస్తున్నారు.

చివరికి ఓ చెట్టు మొదట కూర్చోవడానికి అనువుగా వుండడంతో అక్కడికెళ్ళి కూర్చున్నారు.

"మామూలు దారిలో కలవాలంటే మనం తిరిగి వెనక్కి వెళ్ళాలి" అన్నాడు గంగాధరం.

"ఒక్క అడుగయినా వేయలేను" అంది రూప.

అప్పటికి ఆయాసం తగ్గలేదామెకు.

దూరంగా కన్పిస్తున్నలాంతర్లు ఎర్రటి రెక్కలున్న పురుగులు గాలిలో ఎగురుతున్నట్టు కనిపిస్తున్నాయి. గాలికూడా అంత ఎత్తు ఎక్కి రావడానికి బద్ధకించినట్టు తక్కువగా వుంది. ఆకాశంలో అక్కడక్కడ కనిపిస్తున్న నక్షత్రాలు చేయి చాస్తే అదెంత దగ్గరలో వున్నట్టు తోస్తున్నాయి.

"ఏమైనా మాట్లాడు" అంది ఆమె.

అంత దగ్గరగా ఓ పురుషుడు వుండడం ఆమెకి కొత్త అనుభవం. ఆమె భర్త ఎప్పుడూ ఆమెకి దూరంగా వుంటాడేతప్ప దగ్గరికి వచ్చిన పాపాన పోలేదు.

అందుకే ఆమెకు ఏదో మత్తులాంటిది శరీరంలో కలిసిపోయినట్టు అనిపిస్తోంది.

అతనికి అంతే. ఆ ఏకాంతం, ఆ చీకటి -అన్నీ అతనిలో ఏదో మైకాన్ని కలుగజేస్తున్నాయి.

చేయిచాచి ఆమెను అందుకోవాలన్న కోరికను బలవంతంగా అణుచుకుంటున్నారు.

"ఇంత రాత్రి ఇలా మనిద్దరం వుండడం బావుంది" అన్నాడు ఆమె ముఖంలోకి చూస్తూ.

తను తొక్కుడు బిళ్ళ ఆట ఆడుతున్నప్పుడు పడిపోకుండా అతను పట్టుకున్న విషయం గుర్తొచ్చింది ఆమెకి.ఆ స్పర్శ ఇప్పటికీ తన ఒంటిని వదిలిపోనట్టు ఆ సంఘటన గుర్తుకురాగానే శరీరమంతా మధురమైన సంచలనం మొదలయింది.

జాకెట్టులోని అందాలు బరువెక్కాయి. మనసంతా దేన్నో కోరుకుంటోంది. ఆమె అతని వైపుకు జరగాలన్న కోరికను నిగ్రహించుకుంటోంది.

"నేనంటే చాలా ఇష్టమని చంద్రక్కతో అన్నావట కదా......ఎందుకంత ఇష్టం?" సంభాషణ పొడిగించడం కష్టంగా వుంది ఇద్దరికీ. మనసుల్ని మాటల్లోకి తర్జుమా చేయడం అంత సులభంకాదు మరి.

"ఎందుకంటే?" అని ఆగి "నువ్వంటే ఇష్టం గనుక" అన్నాడు గంగాధరం.

అనిర్వచనీయమైన అనుభూతితో తను ఒత్తిగిలినట్టు అటూ ఇటూ కదిలింది. ఆ కదలడంలోనే అతనికి మరింత దగ్గరగా జరిగింది.

ఎక్కడో నక్కలు ఊళలు పెడుతున్నాయి.

భయం కదిలింది ఆమెలో.

"నక్కలుంటాయా?" అడిగింది అతన్ని.

"ఏమో! అయినా అడవికదా. ఉన్నా ఆశ్చర్యపోనక్కర్లేదు" అన్నాడు గంగాధరం.

ఆమె అతనివైపు భయంగా చూసింది.

"నేనున్నాను. నీ ప్రాణానికి నా ప్రాణం అడ్డు" అని మరో ఆలోచనకు ఏ మాత్రం తావు లేకుండా తటాలున ఆమె చేయి పట్టుకున్నాడు.

అతనిలోంచి శతకోటి కాంతిపుంజాలు తనలోకి ప్రవహిస్తున్నట్టుంది ఆమెకి ఆ స్పర్శ. రక్తమంతా ఎక్కడికెక్కడికో పరుగులు తీస్తుండడం తనకు తెలుస్తూనే వుంది. ఆ సంచలనమంతా ఆపుకోవడానికన్నట్టు అతని చేతిని గట్టిగా పట్టుకుంది.

తామిద్దరూ ఎదురుచూస్తున్న సమయం ఆసన్నమైనట్టు తోచింది అతనికి. తన చేతిని విడిపించుకోవడానికి అతను ఏ ప్రయత్నమూ చేయలేదు.

తను పట్టు వదిలిపోతే తనకు దొరికిన పెన్నిధి చేజారిపోతుందేమోనన్న భయంవల్ల కాబోలు ఆమె అతని చేతుల్ని మరింతగా బిగిస్తోంది.

ఇలాంటివన్నీ ఎలా మొదలౌతాయో ఖచ్చితంగా చెప్పలేం. ఎటు వంటి ప్రిపరేషనూ లేకపోయినా సహజంగానే ఇద్దరు ఒకటయ్యేందుకు ప్రయత్నాలు మొదలవుతాయి. అందుకే కాబోలు అతను ఆమె వైపుకి తిరిగాడు.

అతను ఆమెకంటే కొంచెం కిందుగా వుండడంవల్ల అతనలా తిరిగేటప్పటికి ఆమె ఎద అతని ముఖానికి మరింత దగ్గరగా వుంది. ఆమె శ్వాస పీల్చేటప్పుడు ఎదముందుకు వస్తోంది. అందాలన్నీ తనముందు ఊరిస్తున్నట్టు తోస్తోంది గంగాధరానికి.

మళ్ళీ నక్క అరుపు వినిపించింది -ఈసారి మరింత దగ్గరగా.

ఆమె ఓ క్షణం భయపడి, ఆ కంగారులో ఏం చేస్తోందో తెలియక అతని చేతుల్ని ఎగిసిపడుతున్న తన గుండెలమీద పెట్టుకుంది.

అలా ఎంతసేపో ఊరకనే తన చేతుల్ని అక్కడ పెట్టుకోవడానికి సాధ్యంకాలేదు అతనికి.

ఆమెకి సిగ్గు ముంచుకొచ్చి వెంటనే తన రెండు చేతులతో ముఖం దాచుకుంది.

"సిగ్గా!" అని సిగ్గుతో లాంతరులాగా వెలుగుతున్న ఆమె ముఖాన్ని చూడడానికి అతను ఉబలాటపడ్డాడు. ఆమె మరింత సిగ్గుతో ఎర్రబడింది.

"రూపా" గత జీవితంలోంచి పిలుస్తున్నట్టు గాఢంగా పిలిచాడు గంగాధరం.

"ఊఁ" అంది. ఆ గొంతు అలా పలకడానికి ఎన్ని వంకర్లు తిరిగిందో ఆలోచిస్తున్నాడు.

"అయ్యో....ఏదో పురుగు" ఆమె కంగారుగా పైటను ఎదమీద నుంచి లాగి ముఖాన్ని కాస్తంత పైకెత్తి చూస్తోంది. చీకట్లో ఏమీ కనిపించడంలేదు.

"నేను దులిపేస్తానుండు" అని గంగాధరం తన చేతులకి పని చెప్పాడు.

ఎప్పుడైతే అతను తన వేళ్ళకు పని చెప్పాడో ఆమె పురుగును గురించి మరిచిపోయింది. తన హృదయంమీద అనుభూతితో నగిషీలు వేయడానికి అతని వేళ్ళు కదులుతున్నట్టు తోస్తోంది ఆమెకి.

ఊహ తెలిసినప్పట్నుంచీ తన ముఖం వాచేలా ఎదురు చూసిన అభిమానాన్నంతా ఆమెనుంచి పొందాలన్న ఆరాటంతో రక్కున ఆమెను దగ్గరికి లాక్కున్నాడు గంగాధరం. ఆ కుదుపుకు ఆమె ఎద మరింత గాఢంగా అతనికి వత్తుకుంది.

"గంగా" ఆమె మొట్టమొదటిసారి అతన్ని పేరుతో పిలిచింది. తామిద్దరిమధ్యా ప్రేమ తప్ప మరింకేమీ లేదన్నట్టు ఆమె భావిస్తోంది.

"రూపా" అతను విలువైన దానిని భద్రంగా పొదివి పట్టుకున్నట్టు చేతులు రెండూ బిగించాడు.

"పురుగు ఇంకా పోనట్టుంది" అంది తన ఎదమీద బట్టలుండడం ఇబ్బందిగా అనిపించి.

"ఎక్కడ చూడనీ" అని కళ్ళు సాగదీశాడు.

"చీకట్లో చేతులకే కళ్ళుంటాయి" అంది.

ఆమె అలా ఎందుకన్నదో అర్థమైంది. మెల్లగా చేతులు వేసి పురుగుకోసం వెదుకుతున్నాడు.

"నీ వల్ల కాదు -నేను చూస్తాను" అని ఆమె తన జాకెట్టుకున్న బంధాలను తొలగిస్తోంది.

విశ్వసౌందర్యం తలుపులా తెరుచుకున్నట్టు అతను గుడ్లప్పగించి చూస్తున్నాడు. చివరికి బ్రా ఒక్కటే శరీరానికి తెల్లటి పెయింట్ వేసినట్టు కనిపిస్తోంది అతని వేళ్ళు కదులుతున్నాయి గానీ అది రావడంలేదు.

"మాయలఫకీరు ప్రాణం చిలకలో వున్నట్టు దాని ప్రాణం దాని వెనకవుంది" అంది మెల్లగా రహస్యం చెబుతున్నట్టు.

అతని చేతులు వెనక్కి వెళ్ళాయి. ఎంత ప్రయత్నించినా ఎలాస్టిక్ ఊడి రావడంలేదు.

"జరాసంధుడి మొండెం అతుక్కున్నట్టు ఎలాస్టిక్ సాగుతోందే తప్ప రావడంలేదు"

"దానికి టెక్నిక్ కావాలి" అదేమిటో చెప్పకుండా చేతులు పోనిచ్చి తప్పించింది.

అతను దాన్ని తీసేస్తుంటే సిగ్గు కనురెప్పలమీద ఇనుప గుండులంత బరువుగా వాలిపోయింది.

అతను తన పెదవులతో కన్రెప్పలను ఎత్తాడు.

కళ్ళు తెరిచిందిగానీ అవి మూతలుపడుతున్నాయి తప్ప నిలబడడం లేదు.

పెళ్ళయి మూడు సంవత్సరాల తరువాత తనకు వచ్చిన మొదటి రాత్రిలా అనిపిస్తుంది ఆమెకి. తన భర్త తన దగ్గరికి వచ్చాడు. తను ఇంతకాలం పదిలంగా దాచుకున్న అందాలను కొల్ల గొట్టబోతున్నాడు.

అలా ఊహించుకోవడం వల్లే ఆమెకి తప్పుచేస్తున్నానన్న భావన కలగడంలేదు. ఎప్పుడైతే అలా అనుకుందో ఇక ఆమెకి ఏ సమస్యా లేకుండా పోయింది. సిగ్గు తప్ప మరేమీలేదు.

అతను తనను పూర్తిగా ఆక్రమించుకుంటే ఇంకా బావుంటుందన్న ఆలోచనలతో తన శరీరాన్నంతా అతని కేసి వత్తింది. అతను ముద్దులతో ఆమె శరీరాన్ని నానబెడుతున్నట్టు ఒళ్ళంతా తన పెదవుల తడితో ముంచేస్తున్నాయి.

నుదురునుంచి మొదలైన అతని పెదవులు మాధుర్యాన్నిబట్టి ఒక్కో అవయవం దగ్గిర ఒక్కో టైమ్ వరకు ఆగి జుర్రుకుంటున్నాయి.

ఆమె పెదవుల దగ్గర ఎక్కువసేపు ఆగిన తన పెదవులు ఎద దగ్గర ఇంకా ఎక్కువసేపు ఆగాయి. అతని చర్యలను ఆమె

అభ్యంతరం చెప్పే స్థాయిని దాటి చాలా సేపే అయింది.

ఆ ప్రణయాన్ని కళ్ళు సాగదీసుకుని చూస్తున్నట్టు నక్షత్రాలు మరింత కాంతివంతమయ్యాయి.

వాళ్ళిద్దరి తన్మయత్వాన్ని చూడడానికి ఓపిగ్గా కొండ ఎక్కుతున్నట్టు గాలి ఎక్కువైంది.

వాళ్ళిద్దరి నిట్టూర్పులకు శృతి చేస్తున్నట్టు జోరీగల రొద బాగా వినిపిస్తుంది. పడమటి ఆకాశంలో అప్పుడే పుడుతున్న చంద్రవంక సిగ్గుతో కుంచించుకు పోయినట్టు చిన్నదిగా కనిపిస్తోంది.

వాళ్ళిద్దరూ తేరుకునేటప్పటికి లాంతర్లు కొండచివర వెలుగుతున్న పెద్ద ప్రమిదలా చుట్టుకున్నాయి.

"అందరూ గుడి దగ్గరికి చేరుకున్నట్టుంది" చాలా సేపటికి అతను మాట్లాడాడు.

"ఆఁ" ఆమె ఇంకా ఆ మాధుర్యాన్నుంచి తేరుకున్నట్టు లేదు. లేకుంటే ఆమె అంతటితో మాట్లాడడం ఆపేసేది కాదు.

"రూపా"

"ఊఁ"

"వెళదామా?"

"నాకు ఇక్కణ్నుంచి వెళ్ళాలని లేదు"

"మనిద్దరం ఎప్పటికీ ఇక్కడే వుండిపోదాం" అతను పలకకపోయేసరికి ఆమె అంది.

"నాకూ అలానే అనిపిస్తుంది" అతను ఆమెమీద చేతులు వేశాడు. అయితే ఇప్పుడా చేతుల్లో మండించే కోరికలేదు. చల్లగా తగిలే ఆత్మీయత వుంది.

మరో అరగంట తరువాత ఇద్దరూ లేచారు. అంతసేపైనా వాళ్ళు ఒకరి చేతుల్ని మరొకరు వదల్లేదు.

ప్రపంచంలో తామిద్దరు తప్ప మరెవరూ లేరన్న భావనలో వున్నారు. ప్రేమకీ, అభిమానానికి కరువై, వాటికోసం కొన్ని సంవత్సరాలపాటు తమలో తాము పరితపించిన వాళ్ళిద్దరూ ఒకరికోసం మరొకరు అన్న ఫీలింగ్ తో వున్నారంటే ఆశ్చర్యపోనక్కర్లేదు.

వెనక్కి తిరిగివచ్చి మామూలు దారిలో నడవడం మొదలుపెట్టారు మరో అరగంటకి గుడికి చేరుకున్నారు. తాము దారితప్పి తిరిగి వస్తున్నట్టు చెప్పారు. బంధువులెవరికి అనుమానం రాలేదు.

దేవుడికి పెట్టాక కోడిని కోశారు.

అక్కడే దాన్ని వండి భోజనాలు పూర్తిచేసేటప్పటికి అర్ధరాత్రి దాటింది. కాసేపు రెస్ట్ తీసుకున్నాక తిరిగి ఊరికి బయలుదేరారు.

ఊరు చేరేటప్పటికి మొదటి కోడి కూసింది. గంగాధరం, రూప ఎవరింటికి వాళ్ళు వెళ్ళినా మనసులు మాత్రం పెనవేసుకునే వున్నాయి. తాము ఐక్యం అయిన అనుభవాన్నే తలుచుకుంటూ వుంటే అనుభూతి ఎక్కువవుతూ వుందేతప్ప తరగడంలేదు.

ఇద్దరూ తెల్లవారుతుండగా నిద్రలోకి జారుకున్నారు.

గంగాధరం మధ్యాహ్నం లేచి భోజనంచేసి తిరిగి పడుకుండిపోయాడు.

సాయంకాలం మెలకువ వచ్చింది. అంత తృప్తి, గాఒళ్ళు ఎరగకుండా నిద్రపోవడం అదే మొదటిసారి.

మెలకువ వస్తూనే అతనికి గుర్తొచ్చింది రూప మాత్రమే. వెంటనే చూడాలనిపించి వడివడిగా పడకమీదనుంచి లేచి తయారయ్యాడు.

స్నానం చేసి వీధిలో నడుస్తున్నాడు. రాత్రి జరిగినదంతా అబద్ధం కాదని చెప్పడానికే ఒళ్ళంతా తియ్యటి నొప్పులతో మూలుగుతోంది. అతనికోసమే ఆమె కూడా కాచుకుని కూర్చునట్టు ద్వారం దగ్గరే నిలబడి వుంది. వాళ్ళిద్దరి చూపులు ఒక్క క్షణం కలుసుకుని విడివడ్డాయి.

ఆ చూపులు ఏం మాట్లాడుకున్నాయో వాళ్ళిద్దరికే తెలియాలి.

ఆ ఇల్లు డాటాడో లేదో -

"గంగాధరం" అని వినపడడంతో తనను ఎవరు, ఎక్కణ్నుంచి పిలిచారో తెలియక నిలబడిపోయాడు.

అప్పటికే సందె చీకట్లు లోకానికి నలుపురంగు పూస్తున్నాయి.

"గంగాధరం" ఈసారి శబ్దం వస్తున్నవైపుకి చూశాడు.

వీధిపక్కన చంద్రరేఖ నిలబడి వుంది "ఆంటీ" అంటూ పరుగెత్తుకు వెళ్ళాడు.

"ఇక ఇలా వీధిలో నడుస్తూ చూసుకోవడాలూ, అంజేరప్ప తిప్ప మీద ఒకటవ్వడాలూ వద్దు" అంది.

ఆ మాటలు తన గుండెల్ని తూట్లు పెట్టినట్టు విలవిల్లాడిపోయి

"ఎందుకాంటీ?" ఆందోళనతోనూ, బాధతోనూ అడిగాడు.

"మీరిద్దరూ ఇకనుంచి విడివిడిగా వుండరుకనుక" అంటూ నవ్వింది చంద్రరేఖ.

అతను ఆనందంతో ఎగిరి గంతేశాడు.

అయితే చంద్రరేఖ మాటలు పూర్తిగా అర్థంకాలేదు. సగం మాత్రమే అర్థమయ్యాయి. అందుకే ఆనందాన్ని గుండెలోనే అణిచివేసి, "అంటే వివరంగా చెప్పు ఆంటీ" అని అడిగాడు.

"రేపు రాత్రే మీ ఇద్దరికీ పెళ్ళి"

ఒక నిముషంపాటు ఇద్దరూ మాట్లాడుకోలేకపోయారు. తరువాత నెమ్మదిగా చంద్రరేఖే అడిగింది.

"నీకేమైనా అభ్యంతరమా?"

"లేదు....లేదు" అతను కంగారుగా అన్నాడు రూపతో పెళ్ళి అతను ఊహించనిది, అది సాధ్యమవుతుందని అనుకోలేదు. కానీ సాక్షాత్తూ చంద్రరేఖే అలా చెబుతున్నదంటే తామిద్దరి పెళ్ళి జరిగిపోతుంది. అతనికి కావాల్సింది అదే.

రూప, తనూ దూరంగా బతకడం ఇక సాధ్యంకాదు. దొంగతనంగా కలుసుకోవడం కూడా ఎప్పుడూ కుదిరేపనికాదు. ఒక్క క్షణమంటే ఒక్క క్షణం తను రూపను చూడకుండా వుండలేదు.

"ఇలా దొంగతనంగా, తప్పుచేసిన వాళ్ళలాగా కలుసుకోవడం మంచిదికాదు. ఇది అన్నివిధాలా అనర్ధదాయకం. నేను రూపతో కూడా మాట్లాడాను ఒప్పుకుంది. అలాంటి భర్తతో బతకడం వ్యర్థం. విడిపోవడమే ఉత్తమం.

మనకు తెలియకుండా కొన్ని తప్పులు జరుగుతుంటాయి. వాటిని సరిదిద్దుకోవడమే తెలివైన వాళ్ళ లక్షణం అని నచ్చచెప్పాను. సరేనంది. పెళ్ళయిన ఆడదని నీకేమైనా అభ్యంతరమా?"

"లేదాంటీ.....నాకు రూప కావాలి"

"అయితే ఓ.కే. రేపు రాత్రి పదిగంటలకు రోడ్డు దగ్గరికి వచ్చేయ్"

"సరే ఆంటీ"

చంద్రరేఖ వెళ్ళిపోయింది.

ఏవేవో ఊహలు అతన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రేపు రాత్రికి తనూ, రూప భార్యాభర్తలౌతున్నామని అనుకోవడమే అతనికి ఎగ్జయిటింగ్ గా వుంది.

తామిద్దరూ పెళ్ళి చేసుకున్నామని తెలిస్తే వూరంతా ఏమనుకుంటుంది? తాము పెళ్ళి చేసుకున్నాక ఎక్కడికి వెళ్ళాలి? వూర్లోకే రావాలా? లేక ఇక ఎక్కడయినా కాపురం పెట్టాలా? పెళ్ళయిన తరువాత మొదటగా రూపతో ఏం మాట్లాడితే బావుంటుంది? తనతో రూప ఏం మాట్లాడుతుంది?

ఇలా అతను ఏవేవో వూహించుకుంటున్నాడు. ఒక్క క్షణం భయం మరుక్షణం ఆనందం -ఏ ఫీలింగూ లేకుండా మాత్రం అతను వుండలేక పోయాడు.

మరుసటి రోజుకూడా అంతే!

ఎప్పుడెప్పుడు చీకటౌతుందా అని ఎదురుచూస్తున్నాడు. ఎనిమిది గంటలప్పుడు భోజనానికి కూర్చున్నాడు గానీ ఏమీ తినబుద్ధికాలేదు.

ఎక్కడికి పోతున్నా ఇంట్లో చెప్పే అలవాటు లేదు. తన గురించి ఇంట్లోవాళ్ళు బెంగపడరు.

వస్తే తిండి పెడతారు. రాకుంటే ఓ మనిషి భోజనం మిగిలిపోయిందని సంతోషిస్తారు. కాబట్టి తన గురించి ఎవరూ ఏమీ అనుకోరు. మరి రూపగురించి భర్త వెదుక్కుంటాడా? అవసరం లేనిదివదిలిపోవడమే మంచిదనుకుంటాడు కాబోలు. తామిద్దరూ తిరిగి ఊరికి వస్తామనుకోవడం లేదు. ఎక్కడో ఇద్దరూ చిలకా గోరింకల్లా బతికిపోతారు.

భోజనం చేశానని అనిపించి లేచాడు.

ఓ చిన్న సంచిలో తనకున్న రెండు జతల మంచిబట్టల్ని సర్దుకున్నాడు ఎందుకయినా మంచిదని.

తొమ్మిది గంటలకల్లా ఊరు సద్దుమణిగిపోతుంది. ఆ తరువాత బయలుదేరితే ఎవరూ గమనించరు. తొమ్మిదయ్యే వరకు అటూ యిటూ తిరిగాడు. ఎదురింట్లోంచి ఇంగ్లీషు వార్తలు ప్రారంభమయ్యాయి. మరో ముప్పావుగంట తరువాత బయలుదేరితే ఖచ్చితంగా పదిగంటలకల్లా రోడ్డులో వుండవచ్చు అందువల్ల వీధి తిన్నెమీద కూర్చున్నాడు.

ఇంగ్లీషు వార్తలు ముగియడంతో టీ వీ ని కట్టేసినట్టున్నారు. ఎటు వంటి శబ్దాలూ రావడంలేదు.

మరో పది నిముషాలు అక్కడే గడిపి మెల్లగా ఇంట్లోకి వెళ్ళాడు.

సంచిని తీసుకుని బయలుదేరాడు. అతను రోడ్డు చేరేటప్పటికి పదైంది. కానీ అక్కడ ఎవరూ లేరు.

రాత్రి పదిగంటలవడంతో బస్టాండ్ నిర్మానుష్యంగా వుంది. గాలి కూడా ఎక్కడికో ప్రయాణం కట్టేసినట్టు చెట్లు ఆకుల రెపరెపలు లేవు. ఆకాశం చందమామ లేకపోవడంతో బోసిగా వుంది.

గంగాధరానికి ఏం చేయాలో పాలుపోవడంలేదు. చంద్రరేఖ, రూప ఎందుకు రాలేదో అతను వూహించలేకపోయాడు.
మనసంతా టెన్షన్ గా వుంది. ఏదో అర్థంలేని భయం గుండెల్లో కంబటి పురుగులా పాకుతోంది. కాళ్ళు వణుకుతున్నాయి. కళ్ళు తిరుగుతున్నాయి. ఒకదానికొకటి సంబంధంలేని ఆలోచనలు మనసుమీద దాడి చేస్తున్నాయి. రూప రాదేమోనన్న దిగులు క్షణక్షణానికి ఎక్కువవుతోంది.

బస్టాండ్ లో అంతకుముందున్న వారిని వూడ్చి అవతల పారేసి నట్టు భిక్షగాళ్ళు కూడా లేరు.

రూప, చంద్రరేఖ వస్తున్నారేమోనని గంగాధరం చీకట్లను చీల్చుకుని చూస్తున్నాడు. కానీ కనుచూపు మేరలో మనుషులు ఎవరూ అటువస్తున్న జాడలేదు.

అతను కూర్చోలేకపోయాడు. అంత టెన్షన్ లో వున్నాడతను. అప్పటికి అతను వచ్చి పావుగంటే అయినా పాతిక సంవత్సరాల నుంచి అక్కడే రూపకోసం నిరీక్షిస్తున్నట్టు తోస్తోంది.

మరో పదినిముషాలకు ఎవరో అటుగా వస్తున్నట్టు అతను పసికట్టాడు. ఎదురుగా పరుగెత్తికెళ్ళి చూడాలనిపించినా బలవంతంగా ఆ కోరికను నిగ్రహించుకున్నాడు.

ఆ వస్తున్నది రూప కాకపోతే ఇక్కడెందుకున్నావంటే ఏం చెప్పాలో రెండు మూడు వెర్షన్ లు తయారు చేసుకున్నాడు. సినిమా కెళుతున్నానంటే ఎవరికీ అనుమానంరాదని ఆ అబద్ధం చెప్పాలని నిర్ణయించుకున్నాడు. ఆ ఆకారాలు దగ్గరయ్యాయి.

వాళ్ళు రూప, చంద్రరేఖ కాదు.

ఎవరో ఇద్దరు మగవాళ్ళు, వాళ్ళు బలవంతంగా ఒక పొట్టేలును తోలుకొస్తున్నారు.

అంటే టౌన్ నుంచి వచ్చి పొట్టేలు కొనుక్కొని వెళుతున్న వాళ్ళు కావచ్చు వాళ్లయితే వచ్చిన ప్రమాదం ఏమీలేదు. అతను ఊహించినట్టే వాళ్ళు ఏం మాట్లాడకుండా టౌన్ వైపు సాగిపోయారు.

రూప ఇక రాదేమోనన్న అనుమానం మొదలైంది. తను వూహించనిది ఏదైనా జరిగుండవచ్చు.

తీరా బయలుదేరేటప్పటికి భర్తకి సందేహం వచ్చి కట్టడి చేసుండవచ్చు. లేదా ఇద్దర్నీ వూర్లో మరెవరయినా పట్టుకుని వుండచ్చు. కానీ చంద్రత్త అంత తెలివి తక్కువగా వ్యవహరించే మనిషి కాదు.

మరే కారణం అయి వుంటుంది?

అయినా ఇంతకీ తామెక్కడికి వెళ్ళాలి? ఎలా బతకాలి? తనకేదైనా చిన్న ఉద్యోగం వస్తే చాలు. తామిద్దరూ బతకడానికి ఎంత కావాలి? మహా అయితే వేయి రూపాయలౌతాయి.

కానీ వెళ్ళగానే పని దొరుకుతుందా? ఏం చేయాలి? ఇంతకీ రూప వస్తుందా?

అతను నిలబడలేకపోయాడు. అలాగని కూర్చోవాలని కూడాలేదు. అశాంతిగా అటూ ఇటూ తిరుగుతూ వుండిపోయాడు. మళ్లీ ఆశ మొదలయింది.

దూరంగా ఎవరో వస్తున్నట్టు తోచింది.

వాళ్ళు వచ్చేవరకు ఆగలేకపోయాడు.

ఎదురుగా నడవడం మొదలెట్టాడు.

పదడుగులు వేశాడోలేదో వస్తున్నది ఇద్దరు ఆడవాళ్ళుగా గుర్తించాడు. అందులో ఒకరు రూప అని తోస్తోంది. నడక వేగం హెచ్చించాడు.

"గంగాధరం" ఆ వస్తున్నవాళ్ళు పలికరించారు. అతని గుండె ఆనందంతో ఉబ్బింది. దాంతో గొంతు పెగల్లేదు. మాటలు రావడంలేదు.

ఎలానో "ఊఁ" అని మాత్రం అనగలిగాడు. గొంతునుబట్టి ఆమె చంద్రరేఖ అని కనిపెట్టాడు. రూప ఒకడుగు వెనకగా వస్తోంది. ఆమె పరిస్థితి తనలాగే వుంటుందని వూహించాడు.

ఆ ఇద్దరూ కలుసుకున్నారు. అంత చీకట్లో రూప ఎలా ఫీలవుతుందో చూడాలనిపించింది.

భయం, సిగ్గు, నరకం నుండి వెళ్ళిపోతున్న ఆనందం అన్నీ చీకట్లో రేఖా మాత్రంగా కనిపించాయి. వచ్చినందుకు కృతజ్ఞతతోనూ, ఆనందంతోనూ చూశాడు.

"ఎంతసేపైంది వచ్చి?" అడిగింది చంద్రరేఖ. ముగ్గురూ నడుస్తూ మాటల్లో పడ్డారు.

"ఓ పదినిమషాలయింది ఆంటీ"

"మాకు కొద్దిగా ఆలస్యం అయింది. నువ్వొచ్చి వెళ్ళిపోతావనుకుని భయపడ్డాను."

"ఎందుకు వెళ్ళిపోతానాంటీ సంవత్సరాలయినా ఇలానే మీ కోసం చూసేవాడ్ని"

ఆ సమాధానానికి చంద్రరేఖ సంతోషించింది. రూప అంటే ఎంత ఇష్టమో ఆమెకి అర్ధమైంది. ఇక భయపడవలసింది ఏమీలేదనిపించింది. రూప, గంగాధరం చక్కగా జీవిస్తారనిపించి సగం టెన్షన్ తగ్గింది.

ముగ్గురూ బస్టాండ్ చేరుకున్నారు. షెల్టర్ లోవున్న సిమెంట్ చప్టామీద అటువైపు రూపనూ, ఇటువైపు గంగాధరాన్ని కూర్చో పెట్టుకుంది చంద్రరేఖ.

"ఇంతకాలం మీ జీవితాలు ఎలా గడిచాయో మీకు తెలుసు. కొన్ని పొరబాట్లు, మరికొన్ని గ్రహపాట్లు తప్పలేదు. వాటిల్లో మీ తప్పు లేకపోవచ్చు. పరిస్థితులవల్ల కావచ్చు. మీ అజ్ఞానంవల్ల కావచ్చు.

ఇప్పుడు మీరు చేయాల్సిందల్లా గతంలోని మీ అనుభవాలు దృష్టిలో పెట్టుకుని, అలాంటి పొరపాట్లు జరక్కుండా భవిష్యత్తును సుఖమయం చేసుకోవడమే" చంద్రరేఖ ఆగి ఇద్దరివైపు చూసి తిరిగి ప్రారంభించింది.

"మీరేమీ తప్పు చేయడంలేదు. జరిగిన తప్పులను సరిదిద్దుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్నారు. అంటే - నీతి నియమాలుగాని, సంఘం కట్టుబాట్లుగానీ ఇవన్నీ మనం సుఖంగా వుండడానికి ఏర్పాటు చేసుకున్నవే.

అవే కట్టుబాట్లువల్ల, నీతి నియమాలవల్ల మనకు కష్టం కలిగినప్పుడు వాటిని చేదించుకుని బయటపడాలి. ఇందుకోసం ఎవరికీ భయపడనక్కర్లేదు"

వాళ్ళిద్దరూ శ్రద్దగా వింటున్నారు.

"సుఖంగా కాపురం చేసుకుంటున్న ఏ స్త్రీని నేను లేచిపొమ్మని చెప్పడంలేదు. సంసారంలో ఏ అపశృతో వినిపిస్తే దాన్ని సరిచేసుకొమ్మని చెబుతున్నానంతే. మీరు పొరబాటు చేస్తున్నారనో, పాపం మూటకట్టుకుంటున్నారనో ఫీల్ కాకండి.

మీ సుఖమయ జీవితానికి అదే బెస్ట్.

ఆ తరువాత మీరిద్దరూ ఎంత హేపీగా వుండచ్చో అది మీ చేతుల్లోనే వుంది. కాబట్టి ఒకరికొకరు అన్నట్టు హాయిగా వుండండి. స్త్రీ పురుషుల మధ్య వుండాల్సింది ప్రేమ ఒక్కటే అని నేను అనను.

అయితే అది వున్నప్పుడే సెక్స్ లాంటిది అద్భుతంగా వుంటుంది. పడకలో శరీరాలకంటే ముందు మనసులు సుఖపడాలి. ఇఖ కష్టాలూ, కన్నీళ్ళూ మామూలే. ఇప్పుడున్న వ్యవస్థలో ఏ ఒక్కవ్యక్తి సుఖంగా వుండలేడు. ఓ మిషన్ లో ఒక చిన్న పొరబాటు వుందనుకోండి. ఆ మిషన్ నుంచి వచ్చే ఏ ప్రొడక్టయినా ఆ లోపంతోనే వుంటుంది.

అందువల్ల బాదలు మీ ఒక్కరికే వస్తున్నాయని అనుకోకండి. ధైర్యం, మంచితనం అని రెండే మిమ్మల్ని ఎప్పుడూ రక్షిస్తూ వుంటాయి."

అప్రయత్నంగా గంగాధరం, రూపలిద్దరూ చంద్రరేఖ చేతులు చెరోపక్క పట్టుకున్నారు వారికి ఆమెమీదున్న అభిమానం చాటుకోవడానికి.

వాళ్ళిద్దరివైపు చూసి - "ఇదిగోండి అయిదువేల రూపాయలు. ఇక్కణ్నుంచి ఒంగోలు వెళ్ళండి. అక్కణ్నుంచి పొదిలికి చేరుకోండి.

ఆ ఊర్లో నాకు తెలిసిన ఓ లాయర్ వున్నారు. ఆయన పేరు కృష్ణ. తాను చదివిన 'లా' పీడితుల కోసమే అని నమ్మిన వ్యక్తి. ఆయనకి ఓ ఉత్తరం రాశాను. ఇది ఆయనకివ్వండి. బెసిక్ గా మీకు కావాల్సిన వాటిని ఆయన అరేంజ్ చేస్తాడు.

ఏమైనా ఇబ్బందులు వచ్చినా చూసుకుంటాడు" అని డబ్బూ, లెటర్ నూ గంగాధరం కిచ్చింది చంద్రరేఖ.

వాళ్లిద్దరూ ఆమె చూపిస్తున్న అభిమానాన్ని తట్టుకోలేకపోయారు. కళ్ళలోంచి నీళ్ళు వాళ్ళకి తెలియకుండానే జలజలా కారిపోతున్నాయి.

"రండి -అటువైపు వెళ్ళి నిలుచుందాం" ముగ్గురూ లేచి రోడ్డు కావలకి వచ్చారు.

అప్పుడే ఏదో వెహికల్ వస్తున్నట్టు లైట్ల ఫోకస్ వాళ్ళని ముంచేస్తోంది. చంద్రరేఖ చేయి అడ్డంపెట్టింది. అది పేపర్ వ్యాన్. మద్రాసు నుంచి వస్తోంది.

"ఇద్దరు -ఒంగోలు"

"ఒంగోలు వరకు వెళ్ళదు. కావలివరకే, కావాలంటే రండి...." చెప్పాడు వ్యాన్ లోని వ్యక్తి.

"కావలికి వెళ్ళి అక్కణ్నుంచి ఒంగోలు వెళ్ళటం సులబం కాబట్టి ఎక్కేయండి. ఇక్కడ మనం చాలాసేపు వుండడం ప్రమాదం" చంద్రరేఖ చెప్పడంతో రూప, గంగాధరం వ్యాన్ లో ఎక్కేశారు.

వాళ్ళిద్దరి కళ్ళు అప్పటికీ వర్షిస్తూనే వున్నాయి.

చంద్రరేఖ అలా మౌనంగా చేయి ఊపుతోంది.

ముగ్గురికి మాటలు అనవసరమనిపించింది. కళ్ళు చాలు. అవి మనసును అద్దంలా చూపిస్తాయి.

వ్యాన్ మెల్లగా కదిలి ఆ తరువాత వేగి పుంజుకుంది.

చంద్రరేఖ తిరిగి ఇంటికి బయల్దేరింది.

ఇప్పుడామెకు ఆనందంగా వుంది. రూప, గంగాధరం, సమస్య తీరిపోయింది. వాసూ, శశి ఇప్పుడు హాయిగా సంసారం సాగిస్తున్నారు. ప్రస్తుతానికి అందరూ హాయిగా వుండడం ఆమెకీ సంతోషంగా వుంది.

అయితే ఇవన్నీ తనకు తాను సాధించిన గొప్ప విజయాలుగా ఆమె భావించడం లేదు. తనకు చేతనయిన సహాయం చేసాననే అనుకుంటోంది.

అంతే తప్ప ఆమె ఏ కోశానా గర్వపడలేదు. అది ఆమె మంచితనం మరి.

ఇంటికొచ్చి బయట వాల్చివున్న మంచంమీద పడుకుంది. క్షణంలో నిద్రపట్టింది ఆమెకి.

ఉదయం ఐదుగంటలకి ఊరంతా గందరగోళంగా తయారయింది. సూర్యుడితోపాటు టెన్షనూ మోల్డ్ అయింది. కారణం రూప, గంగాధరం లేచిపోవడమే. వూర్లో రూపకీ, గంగాధరానికీ మధ్య మొదలయిన ప్రేమ గురించి తెలియకపోయినా కొంతమంది మేధావులు దీన్ని గురించి కూపీ లాగారు.

రూప, గంగాధరం ఇద్దరూ మిస్సయిన టైమ్ తదితర విషయాలను లెక్కగట్టి విషయం కనిపెట్టేశారు. దీనిమీద రకరకాలుగా చిలువలు పలువలు అల్లి చెప్పుకుంటున్నారు. టిఫిన్లు తినడంకంటే, పొలం పనులు చేయడంకంటే ఆ విషయం గురించి ముచ్చటించుకోవడమే ఆనందంగా వుంది జనానికి.

"ఇప్పు డ్నుంచే కాదు -ఎప్పట్నుంచో వాళ్ళిద్దరూ కలుసుకుంటున్నారట....."

"రూపకి ఈ మధ్య ఆసుపత్రికి వెళ్ళడం ఆరోగ్యం బాగాలేక కాదు. అబార్షన్ కోసమట. చంద్రరేఖ దగ్గరుండి ఆ పాడుపని చేయించిందట."

"రూప భర్తకి ఏం లోపం? కన్నొంకరా? కాలువంకరా? అంతా పిదపకాలం. గుట్టుగా సంసారం చేసుకోక ఏమిటీ వెధవపనులు? నేనైతే చచ్చిపోదునుగానీ వేరే కుర్రాడితో లేచిపోతానా?"

"ఆఁ ఎక్కడికెళతారు? ఏం పని చేసుకుని బతుకుతారు? మూడు రోజులాగండి. కడుపు మాడాక ఇద్దరూ ఇంటికి తిరిగొస్తారు."

"ఈ ప్రేమలు మూడురోజుల నిద్రతో ఆఖరు ఆ తరువాత ఒకరి కొకరు కొట్లాడుకుని ఛస్తారు"

"వాడిలో ఏం చూసి అది మోహించిందో నాకైతే అర్ధం కావడం లేదు. ఏం టేస్టూ ఆ పిల్లది?"

"వాడొక అర్భకుడు. ఆ పిల్లని ఏం సుఖపెడతాడు? రెండో రోజుకి మొహం మొత్తి ఆ పిల్ల తిరిగి ఇంటికి రాకుంటే నన్నడగండి"

ఇలా స్త్రీలు, పురుషులు -కొందరు ఈర్ష్యతో, మరి కొందరు కుళ్ళుతో, ఇంకొందరు అకారణద్వేషంతో రకరకాలుగా కామెంట్లు చేశారు.

ఇలా మాట్లాడిన స్త్రీలలో సగంమంది భర్తతో విసిగిపోయినవాళ్ళే . సమయమూ, సందర్భమూ కలిసొస్తే ఎంచక్కా కుర్రాళ్ళతో లేచిపోయే వాళ్ళే.

ఇక మగవాళ్ళలో మాత్రం మినహాయింపులేదు. రూపలాంటి పిల్లతో కాపురం పెట్టేసి, పెళ్ళాన్ని ఓ క్షణమైనా తలుచుకోకుండా గడిపే వాళ్ళే కానీ బయటికి మాత్రం అందరూ మహాపతివ్రతల్లాగ, శ్రీరామచంద్రుళ్ళాగా ఫోజు కొడుతున్నారు.

రూప భర్త, అతని బంధువులు కొందరు వెదకడానికి బయల్దేరారు. సాయంకాలానికి అందరూ తిరిగొచ్చారుగానీ వాళ్ళ జాడమాత్రం కనుక్కోలేకపోయారు. ఆ రోజంతా జనం ఆ విషయం తప్ప మరొక మాట మాట్లాడలేదు. చివరికి ఆ రాత్రి పెద్దమనుషులంతా భూపతిరెడ్డి దగ్గర చేరారు.

"అంతా విన్నాను. ఈ వూరికి ఏదో పోగాలం దాపురించింది" అని విచారంగా అంటూ భూపతిరెడ్డి వాలుకుర్చీలో జారగిలబడ్డాడు.

"అది మంత్రాలతోనే వూరుని వల్లకాడుగా మారుస్తుందనుకున్నాను. ఇలా నీతిమాలిన పనులతో భోగం కొంప చేస్తుందనుకోలేదు" దామాచారి తన అసహ్యాన్నంతా ఉమ్ములో చుట్టి ఊసినట్టు ఊశాడు.

"దానిపనే ఇదంతా. ఇన్ని రోజులూ వయసులోవున్న కుర్రాళ్ళనే చెడగొడుతుందనుకున్నాం. కానీ ఇప్పుడు ఆడవాళ్ళనీ చెడగొడుతోంది"

"వూరికి ఇలాంటి చెడ్డపేరొస్తే ఇక అంతే సంగతులు, బయటివాళ్ళు ఈ వూర్లో ఆడబిడ్డనివ్వరు, ఈ వూర్లోంచి ఓ ఆడబిడ్డను తీసుకోరు"

"ఈ పరిస్థితుల్లో ఏం చేయాలో మీరే నిర్ణయించండి. మంత్రాలతో ఇళ్ళు తగలబెడుతున్నా వూరుకున్నాం, ఇక మావల్ల గాదు"

అందరూ తలోరకంగా మాట్లాడుతుంటే భూపతిరెడ్డి ఆలోచనలో పడ్డాడు.

ఇక ఏం చేయాలో ఆయన చకచకా ఆలోచిస్తున్నాడు. ఇనుము బాగా కాలింది. ఆలస్యం చేయకుండా సాగ్గొట్టాలి. అందుకు ఆయన ఎప్పుడో ప్రిపేర్ అయిపోయాడు. ఇక కార్యంలోకి దిగడమే.

"ఎందుకు వూరుకోవాలి? గ్రామంకోసం ప్రాణాలైనా ఇవ్వడానికి సిద్దమే. ప్రాణాలు తీయడానికైనా సిద్దమే" ఆయన స్థిరంగా అన్నాడు.

"మరి ఎందుకూరుకుంటారు? పిలిచి పంచాయితీ పెట్టించండి. రూపని, గంగాధరాన్ని ఎక్కడికి పంపిందో కనుక్కండి" రాఘవరాజు అన్నాడు.

"పంచాయితీలకు లొంగే రకంకాదు అది. దాన్ని బుజ్జగిం.చో, బతిమిలాడితేనో లాభం వుండదు. దెబ్బకే దెయ్యం దిగేది" అన్నాడు భూపతిరెడ్డి.

" మరి ఏం చేయాలంటారు?" అన్నారెవరో.

"సమయం రానివ్వండి" అని భూపతిరెడ్డి లేచాడు. ఆయన లేవటంతో మిగిలిన వాళ్ళుకూడా లేచారు.

అందరూ తమతమ ఇళ్ళకు బయల్దేరారు.

భూపతిరెడ్డి, దామాచారి మాత్రం సపరేట్ గా నడవడం మొదలుపెట్టారు.

"ఇక ఆలస్యం చేయడం అనవసరం" భూపతిరెడ్డి ఆలోచనల్లోంచి మాట్లాడుతున్నట్టే అన్నాడు.

"అదే నాకూ అనిపిస్తోంది" అన్నాడు దామాచారి.

"మరి ఈ రాత్రికే మిగిలిన పని పూర్తి చేసెయ్"

"అలాగే" దామాచారి ఒప్పుకున్నాడు.

భూపతిరెడ్డిని ఆయన ఇంటిదగ్గర దింపి దామాచారి తన ఇంటికి వెళ్ళాడు.,

భోజనం చేసి బయట మంచం వేసుకుని పడుకున్నాడు నిద్రొస్తున్నా బలవంతంగా అణుచుకున్నాడు. చేయాల్సిన ముఖ్యమైన పని ఒకటుంది మరి.

అర్ధరాత్రి దాటిందనిపించాక అతను బయల్దేరాడు.

వీధిలో కాక పొలాల్లోంచి నడుస్తున్నాడు.

ఆకాశంలో చంద్రవంక మనిషి శవాన్ని తీసుకెళ్ళడానికి పూలతో అలంకరించిన రథంలా వుంది.

శవం వెనుక నాణేలను చల్లినట్టు నక్షత్రాలు మసగ్గా వెలుగుతున్నాయి.

శ్మశానంలో కాలుతున్న చితుల్లోంచి లేస్తున్న పొగలాగా మబ్బులు గుబురుగా వున్నాయి.

శవదహనం తరువాత చన్నీటి స్నానం చేసివచ్చినట్టు గాలి చల్లగా తగుల్తోంది.

దొడ్డిదారిగుండా ఓ ఇంటి ఆవరణలోకి ప్రవేశించాడు దామాచారి. పశువుల దొడ్డిలో దాదాపు పది గేదెలదాకా వున్నాయి. రెండు ఎద్దులు వాటికి కాస్తంత దూరంలోవున్న కొట్టాంలో వున్నాయి.

పశువులు నీళ్ళు త్రాగడానికి కట్టిన కుడితితొట్టె దగ్గరికి వెళ్ళాడు. అటూ ఇటూ చూశాడు.

తనను ఎవరూ గమనించడంలేదన్న నిర్ధారణకొచ్చాక బొడ్లో దోపుకుని వచ్చిన పెద్ద మాత్రల సీసా నొకదాన్ని బయటికిలాగి, కొన్ని మాత్రల్ని చేతుల్లోకి ఒంపుకుని కుడితినీళ్ళల్లో కలిపాడు.

మాత్రల్ని అందులో వేశాక అక్కణ్నుంచి కదిలాడు.

దొడ్డిదారిగుండా మరో ఇంటి పశువుల పాకలోకి వెళ్ళాడు అక్కడా కుడితినీళ్ళల్లో మాత్రలు వేశాక ఇంకో ఇంటికి వెళ్ళాడు. అలా రెండు వీధుల్లోనూ పశువులు ఎక్కువగా వుండే ఇళ్ళల్లోకి ప్రవేశించి నీళ్ళల్లో మాత్రలు కలిపాడు.

పనంతా పూర్తయ్యాక భూపతిరెడ్డి ఇంటికి వెళ్ళాడు. ఆయన పడక గది కిటికీ దగ్గరికి వెళ్ళి కిటికీ తలపులమీద మెల్లగా కొట్టాడు.

అతని కోసమే చూస్తున్న భూపతిరెడ్డి కిటికీ దగ్గరికి వచ్చాడు. "పని అయిపోయిందా?" అంటూ చిన్నగా అడిగాడు ఆయన.

అయిపోయినట్టే దామాచారి తలాడించాడు.

"అంటే రేపటినుంచి ఆ కుడితినీళ్ళు తాగిన పశువులు చచ్చిపోవడం మొదలవుతుంది ఇక అప్పటినుంచి చంద్రరేఖకు తుదిఘడియలు ప్రారంభమవుతాయి" ఆయన గుబురుమీసాల్లో ఓ భయంకరమైన నవ్వు మెరిసి మాయమైంది.

"అంతే - అంతే"

"ఇక నువ్వు వెళ్ళు"

దామాచారి అక్కణ్నుంచి ఇంటికి బయల్దేరాడు.

అయితే వాళ్ళు ఊహించినట్టుగా రెండో రోజు నుంచి కాదు గానీ మూడో రోజు నుంచి ఆ వూర్లో పశువుల చావులు మొదలయ్యాయి.

చేలల్లో కనుపు మేస్తున్న ఓ ఆవు తుపాకీగుండు తగిలినట్టు కింద పడి గిలగిలా కొట్టుకుని చనిపోయింది. మరొకటి ఏట్లో నీళ్ళు తాగుతూ నీళ్ళలోంచి బయటపడ్డ చేపపిల్ల లా గింజుకుని ప్రాణాలు వదిలేసింది. ఇలా ఆవులు, గేదెలు చచ్చిపోతుంటే జనం తమ స్వంత బిడ్డలు మరణిస్తున్నట్టు విలవిల్లాడారు.

ఏవో మంత్రాలు వేయించారు. దిష్టులు తీశారు.

వెటర్నరీ డాక్టర్లను పిలుచుకు వచ్చారు.

కానీ ప్రయోజనం లేకపోయింది.

పశువులు చచ్చిపోతూనే వున్నాయి.

ఎవరికీ ఏం చేయాలో తోచడంలేదు. ప్రతి ఒక్కర్లోనూ పశువులను పోగొట్టుకున్నామన్న బాధ వికృతంగా కనిపిస్తోంది. ఇక ఈ సమస్యని ఎలా పరిష్కరించాలో తెలియక వూర్లోని రైతులంతా తమ పెద్ద దిక్కైన భూపతిరెడ్డి శరణుజొచ్చారు.

"మీరేం చేస్తారో ఏమిటో మాకు తెలియదు. మాకింత బువ్వపెడుతున్న పశువుల్ని మాత్రం రక్షించండి" అని చేతులెత్తి వేడుకున్నారు.

ఆయన అందరూ చెప్పింది విన్నాడు.

కాసేపు ఆలోచనలోపడి ఆ తర్వాత మెల్లగా గొంతువిప్పి "ఇలా జరుగుతుందని నాకు ముందే తెలుసు. ఆ మంత్రగత్తె చంద్రరేఖ పనే ఇదంతా. మన ఊరుమీద ఏదో మనసులో పెట్టుకుంది.

మొన్నటికి మొన్న మంత్రాలతో ఇళ్ళను కాల్చేసింది. ఇప్పుడు పశువుల్ని పొట్టన పెట్టుకుంటోంది.

ఇంతవరకు ఆగిపోతే ఫరవాలేదు. కానీ నా అనుమానం ప్రకారం అయితే ఇంతటితో అది సంతృప్తి చెందదు.

పశువులయ్యాక అది తన ప్రతాపాన్ని మనుషులమీద చూపిస్తుంది. అలా అందర్నీ చంపేసి ఊరును శ్మశానంలా మార్చేస్తుంది. అఁదుకే మనం ఏదో ఒకటి చేయాలి" అన్నాడు.

"ఏం చేయాలో చెప్పండి చేద్దాం. ఊరికంటే, ఊరి బాగుకంటే అది గొప్పకాదు" రైతులు ముక్తకంఠంతో అన్నారు.

"ఏం చేయాలో -దాని ఆట ఎలా కట్టించాలో నాకు తెలుసు. కానీ అదంటే కుర్రకారుకి తగిన మోజే. మనం ఏం చేయాలన్నా వాళ్ళు అడ్డు వస్తారని నా అనుమానం. ఇక అప్పుడు అంతా రసాభాస అవుతుందితప్ప దాని పీడ విరగడవదు" తన సందేహం చెప్పాడు భూపతిరెడ్డి.

ఆయన అనుమానం నిజమే.

ఆ ఊర్లోని యువకులంతా చంద్రరేఖంటే గౌరవం, ప్రేమ. ఆమె మీద ఎవరు ఎలాంటి అఘాయిత్యం చేయబోయినా అడ్డుకుంటారు.

అదీ నిజమే! వాళ్ళు లేనప్పుడు మనం చేయాలనుకున్నది చేద్దాం" రాఘవరావు అన్నాడు.

"ఊర్లో యువకులు ఎప్పుడు లేకుండా వుంటారు. వాళ్ళకి పనాపాటా? ఎప్పుడూ ఆ దిమ్మమీద కూర్చుని కబుర్లాడుకుంటూ వుంటారు" దామాచారికి ఆలస్యం చేయడం ఇష్టంలేదు. అందుకే తన కసి అంతా యువకులమీద చూపిస్తూ అలా అన్నాడు.

నారాయణరావుకి ఏదో గుర్తుకొచ్చినట్టు అతని ముఖం వెలిగింది. "ఊర్లో కుర్రకారంతా గుడిమల్లాంలో జరిగే కబాడీ పోటీలకు వెళుతున్నారు" తనకు ఫ్లాష్ అయిన విషయం చెప్పాడు.

భూపతిరెడ్డి రక్కున తన సీట్లోంచి లేస్తూ "ఎప్పుడు పోటీలు" అని ప్రశ్నించాడు.

"ఎల్లుండే"

"అయితే ఆరోజే చంద్రరేఖ విషయం తేల్తేద్దాం" గంభీరంగా అన్నాడు భూపతిరెడ్డి.

తనకు లొంగలేదని చంద్రరేఖమీద కక్ష పెంచుకున్న ఆయన చిట్టచివరి అంకం చేరేందుకు కేవలం మరో నలభయ్

ఎనిమిది గంటల సమయం మాత్రమే మిగిలివుంది.

భూపతిరెడ్డి కుట్రలూ, కుతంత్రాలూ, తెలియని చంద్రరేఖ ఆరోజు యధాప్రకారం ఫ్యాక్టరీకి వెళ్ళి ఇంటికొస్తోంది.

ఆమె పుత్తూరోళ్ళ బావి దగ్గరికి వచ్చేటప్పటికి కుర్రకారంతా ఎదురయ్యారు. "ఎక్కడికి అంతా కలిసి వెళుతున్నారు? కొత్తసినిమా ఏదైనా రిలీజయ్యిందా?" అంటూ నవ్వుతూ పలకరించింది.

"లేదాంటీ గుడిమల్లాంలో కబాడీ పోటీలు జరుగుతాయిగదా....... అందుకే వెళుతున్నాం" యోగీంద్ర చెప్పాడు.

"అంటే ఈసారి కప్ మనూరికేనన్నమాట"

"ఖచ్చితంగా ఆంటీ. కప్ మనకి వస్తుందనడంలో ఏ మాత్రం సందేహంలేదు" రంగడు గొప్ప ఆత్మవిశ్వాసంతో నాటక ఫక్కీలో చెప్పాడు.

"మీరు కప్ గెలిస్తే మీరొచ్చినరోజు మీ అందరికీ మంచి టీపార్టీ ఇస్తాను" అంది చంద్రరేఖ.

"మీ టీపార్టీ కయినా కప్ గెలుస్తాం ఆంటీ" అన్నాడు రమణ తనకు భార్యతో ఎలా ప్రొసీడ్ కావాలో నేర్పించినప్పట్నుంచీ ఆమె అంటే అతనికి గౌరవం.

"ఇప్పుడెళుతున్నారేంటి? పోటీలు రేపుకదా?"

"ఉదయం లేచివెళ్ళడం కష్టం. అందుకే ఇప్పుడేవెళ్ళిపోతున్నాం. పొద్దుపోయేటప్పటికి గుడిమల్లాం చేరిపోతాం" అన్నాడు. "ఓకే! మరి క్షేమంగా వెళ్ళి లాభంగా తిరిగి రండి" ఆమె చేతులు ఊపుతూ వుంటే ఆ నీరెండలో గాలిలో కనకాంబరాల దండలు ఊగుతున్నట్టుంది.

అబ్బాయిలంతా ఆమెకి టాటా చెప్పాక కదిలారు.

చంద్రరేఖ ఇంటికొచ్చి స్నానంచేసి ఇంటిముందు మంచం వాల్చుకుని పడుకుంది.

సూర్యుడు పడమటి కొండల్లోకి వెళ్ళి తలుపులు వేసుకున్నట్టు సంధ్య కాంతికూడా మాయమైంది. గాలి ఫ్రెష్ గా ముకం కడుక్కుని వీధిలోకి వచ్చినట్టు చల్లగా తగులుతోంది ఆకాశపు దట్టంలో ముఖం చూసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్టు పొడవుగా పెరిగిన కొబ్బరిచెట్టు నిశ్శబ్దంగా వున్నాయి.

ఆకలికి కడుపులో పొగలు లేచినట్టు ఇళ్ళ కప్పుల్లోంచి పొగలు దట్టంగా పైకిలేస్తున్నాయి.

అమ్మాయిలు అందంగా తయారయి ద్వారాలకు బిగించిన తైలవర్ణ చిత్రాల్లా వున్నారు. అబ్బాయిలు అందాలను ఆస్వాదిస్తూ వీధుల్లో నడుస్తున్న సీతాకోక చిలుకలై పోతున్నారు.

అంత అందంగా వున్న ప్రకృతిలో అలజడి చెలరేగినట్టు కేకలు అరుపులు వినిపించాయి.

చంద్రరేఖ దిగ్గున లేచి కూర్చుంది.

జనం అప్పటికే వీధుల్లో గుంపులు గుంపులుగా పరుగులు పెడుతున్నారు. లోపల వంట చేస్తున్న చిట్టి కూడా బయటికి వచ్చాడు.

"ఏమైంది?"

"అదే తెలియడంలేదురా! నేను వెళ్ళి చూసి వస్తా" అంటూ చంద్రరేఖ బయటికి నడిచింది.

అందరూ పడమరవేపు పరుగులు తీస్తున్నారు.

చంద్రరేఖ పరుగెత్తకపోయినా వడివడిగా అడుగులు వేసింది. ఊరు దాటుకున్నాక ఫర్లాంగు దూరంలో గంగమ్మ గుడి వుంది.

జనమంతా అక్కడికే పోతున్నారని అర్థమైంది.

ఆమె వెళ్ళేటప్పటికి ఊర్లో జనం ముప్పాతికభాగం అప్పుడే చేరి పోయారు. వాళ్ళంతా దడి కట్టేసినట్టు గుంపుగా నిలబడడంతో అక్కడేం జరుగుతుందో ఆమెకి అర్థం కాలేదు.

"చెంచమ్మ దేవతయిపోయింది. అదిగో అటు చూడండి. గుడి గుమ్మంముందు అమ్మవారి విగ్రహంలా కూర్చునుంది" ఓ నడివయసు స్త్రీ జనం మధ్యలోంచి బయటికి దూసుకొస్తూ ఎవరూ ఆగకపోయినా తను చూసిన విషయం గట్టిగా అరిచి చెబుతోంది.

"చెంచమ్మంటే - గురవడి కూతురుగదా?" ఎవరో సందేహం తీర్చుకోవటానికి అడిగారు.

"ఆఁ"

"ఆ పిల్లే అయి వుంటుందని అనుకున్నాను, ఈ మధ్య ఆ పిల్ల ఎవరితోనూ మాట్లాడేది కాదట. అన్నమైనా తినేది కాదు. అప్పటికే గంగమ్మ తల్లి ఆ పిల్లలో దూరిపోయింది. లేకుంటే అన్నం తినకపోయినా ఆపిల్లలో వీసమెత్తు కళ తప్పలేదనుకో"

"అవునవును. నేనూ చూసాను. అమ్మవారిలా ఆ పిల్ల కళ్ళు ఎలా మెరిసిపోయ్యేవో?"

"మనల్ని ఉద్ధరించటానికే గంగమ్మతల్లి చెంచమ్మ రూపాన వచ్చింది"

"కాలం మారిపోయింది. వెనుకటి రోజుల్లో ప్రతిఏటా గంగమ్మ తల్లి జాతర చేసేవారట. ఇప్పుడవన్నీ పోయే. అందుకే ఆ తల్లే తిరిగి ప్రత్యక్షమై తను వున్నానని గుర్తు చేస్తోంది"

ఈ మాటలతో మొత్తం అర్థమైంది చంద్రరేఖకి. అప్పటికి జనం చూసినవారు చూసినట్టు వెనుకకు మళ్ళి, మిగిలినవారు చూడడానికి ఛాన్స్ ఇస్తున్నారు. వాళ్ళ ముఖాల్లో భక్తి నిరిగిన పాలల్లో గిడ్డలు తేలినట్టు వికృతంగా కనిపిస్తోంది.

ఎవరో వెనకనుంచి నెట్టడంతో చంద్రరేఖ తూలి పడబోయి తమాయించుకుంది.

ఆ తోపుడికి ఆమె ముందుకొచ్చేసింది. సర్దుకుని తల ఎత్తి చూస్తే చెంచమ్మ కనిపిస్తోంది.

ఆ పిల్లకు దాదాపు పాతికేళ్ళుంటాయి. సరయిన పోషణ లేక పోవడంవల్ల కాబోలు వయసుకు తగ్గ అందం సంతరించుకోలేదు. ఎప్పుడూ దిగులుపడడంవల్ల పెరుగుతున్న శరీరాన్ని కిందకు గుంజేసి నట్టు కురచబారిపోయింది. పంట నూర్పుళ్ళకు చెక్కేసిన నేలలాగా ఆమె ఎద చదరంగా వుంది కళ్ళు మాత్రం పెద్దవిగా, అందంగా వున్నాయి. ఆ అమ్మాయికి ఓ సమస్య వుంది. ఆమె తల్లిదండ్రులు సంవత్సరం క్రితం వచ్చి విషయం చెప్పారు చంద్రరేఖకి.

"మా కూతురు చెంచమ్మకు పాతికేళ్ళుదాకా వచ్చేశాయి. కానీ ఇంకా రజస్వల కాలేదు. ఎందువల్ల? మాకేదో భయంగా వుంది"

అలా ఆడపిల్ల ఎందుకవుతుందో చెప్పి - "అలా పెద్దమనిషి కాకుండా వుండడానికి చాలా కారణాలున్నాయి. మీరోసారి మీ అమ్మాయిని డాక్టర్ దగ్గరికి తీసుకెళ్ళండి" అంది చంద్రరేఖ చివరగా.

కానీ గురవడు తన కూతుర్ని ఏ డాక్టర్ దగ్గరికీ తీసుకెళ్ళలేదు. వాళ్ళు రోజూ కూలీచేసి బతికేవాళ్ళు. అందుకే డాక్టర్

దగ్గరికి వెళ్ళి చికిత్స తీసుకునే పరిస్థితి లేదు. దీనికితోడు అజ్ఞానం. దేవుడే దయపెట్టి తమ సమస్యను తీరుస్తాడన్న నమ్మకం.

దీంతోపాటు చుట్టుపక్కలున్నవాళ్ళు ఆమెకొచ్చిన లోపాన్ని దైవనిర్ణయంగా చెప్పుకొచ్చారు.

"ఇట్లా నూటికి కోటికి ఒక్కరికి జరుగుతుంది. లేకుంటే ఆడపిల్ల పెద్దమనిషి కాకుండా వుంటుందా? ఇలా చేసి తన మహిమల్ని ఇస్తారట దేవతలు"

"ఇదిగో - మీ బిడ్డ మామూలు అమ్మాయికాదు మూలకూర్చోవడానికి - దేవత. ఆ గంగమ్మ తల్లే మీ ఇంట వెలసింది"

ఇలా అమ్మలక్కలంతా చెబుతుంటే చెంచమ్మ కూడా అదే నిజమని నమ్మింది.

మొదట్లో అందరి అమ్మాయిల్లాగా తను రజస్వల కానందుకు బాధ పడేది. కొంతకాలానికి ఆ సమస్యనే ఆలోచించడంవల్ల మతిస్థిమితం తప్పింది. ఆ సమయంలో అమ్మలక్కలంతా తనను దేవత అని అనడంతో అదే నిజమని నమ్మింది. రోజు రోజుకీ ఆ భ్రాంతిని సత్యమని మనసా వాచా నమ్మింది. ఇప్పుడు ఏకంగా గుడి దగ్గరికి వచ్చి కూర్చుంది.

"నేను గంగమ్మను. ఈ ఊరి పెద్ద ఎవరు? రమ్మనండి" చెంచమ్మ అదో రకమైన ఉన్మాద స్థితిలో వుండి ఆజ్ఞ జారీచేసింది.

ఆ అమ్మాయి ఏ స్థితిలో వుందో అర్థమయ్యాక చంద్రరేఖ ఇక అక్కడ ఒక్కక్షణం వుండలేకపోయింది. అప్పటికే చాలామంది చెంచమ్మకు కుంకుమపెట్టి టెంకాయలుకొట్టి, పాదాలకు నమస్కారాలు చేస్తున్నారు. ఇదంతా చూసి తనకు కష్టమనిపించి చంద్రరేఖ వెనక్కి తిరిగింది.

జనం ఎక్కువయ్యారు తప్ప తరగడంలేదు.

అక్కడినుండి ఎలానో తప్పించుకుని బయటపడి ఇంటికి వచ్చేసింది ఆమె. చిట్టితోనయినా మాట్లాడకుండా అలా పడుకుండిపోయింది.

కానీ ఇంత మూర్ఖంగా జనం చెంచమ్మను దేవతను చేయడం. పూజాపునస్కారాలు ఆచరించడం బాధగా వుంది. కానీ ఊరు ఊరంతా చెంచమ్మని దేవతను చేస్తుంటే, తను ఒంటరిగా ఆ మాటన్నా విలువ వుండదు. పైపెచ్చు తాను దేవుళ్ళను నమ్మని నాస్తికురాలని ప్రచారం చేస్తారు. అది మరీ ప్రమాదం.

చంద్రరేఖ ఇలా ఆలోచిస్తూ వుండగా గుడిదగ్గర మాత్రం కోలాహలం మరింత ఎక్కువయింది.

భూపతిరెడ్డి రావడంతోనే చెంచమ్మకు కొబ్బరికాయ కొట్టి భక్తి శ్రద్ధలతో పూజించి, ఆ పిమ్మట చేతులు కట్టుకుని వినయంగా నిలుచున్నాడు.

"నువ్వేనా వూరి పెద్దవి?" చెంచమ్మ పూనకం వచ్చినట్లు తల వూగిస్తూ అడిగింది.

గంగమ్మతల్లే ప్రత్యక్షమై మాట్లాడుతున్నట్టు చుట్టూవున్న జనం తమకు తెలియకుండానే చేతులెత్తి దండం పెడుతూ వింటున్నారు.

అవునన్నట్టు తలూపాడు భూపతిరెడ్డి.

"అట్లా చెప్పుకోవడానికి సిగ్గూలేదూ! ఏం చేస్తున్నావ్ నువ్వు?" అన్నది ఉగ్రంగా.

"ఏం చేయమంటావు తల్లీ?"

"అదీ నన్నే అధుగుతావట్రా. నన్ను గురించి ఎవరయినా పట్టించుకున్నారా? అందుకే అలిగి వెళ్ళిపోయాను. సంవత్సరంగా ఈ గుళ్ళో నేను లేను"

జనమంతా ఆ మాటలుక ఆశ్చర్యపోయి, అపచారం జరిగిందని లెంపలు వేసుకున్నారు.

"పోనీలెమ్మని ఇప్పుడొచ్చాను"

భూపతిరెడ్డి ఈసారి లెంపలు వేసుకున్నాడు.

"నువ్వు ఇక్కడే వుండాలి తల్లీ. నీకేం కావాలంటే చెప్పు. అది చేస్తాం. బలులు కావాలా? రోజూ పూజలు కావాలా? చెప్పు తల్లీ" ఆయన పక్కన నిలుచున్న దామాచారి చెంచమ్మను అడిగాడు.

"ఆ రెండూ వద్దురా. నాకు ఈ సంవత్సరం జాతర కావాలి" చెంచమ్మ అదే ఉన్మాదంలో వుండి ఉగ్రంగా జవాబులు చెబుతోంది.

"జాతర! రేపే జాతరకు చాటింపు వేయిస్తాను తల్లీ" భూపతిరెడ్డి మరింత వినయంగా చెప్పాడు.

"ఆ పని చేయరా. జాతర జరిగాకే ఈ వూర్లోకి తిరిగివస్తాను. అంతవరకు ఈ గుడిలో వుండను"

జనమంతా దానికి ఒప్పుకోక - "అలా వద్దు తల్లీ. జాతర తప్పక జరిపిస్తాం. నువ్వు ఇక్కడే కొలువుతీరాల తల్లీ" అంటూ అరిచారు.

"మూర్ఖులారా మీరు చెబితే నేనుంటానా. నా ఇష్టంగానీ, చెప్పిన మాట ప్రకారం జాతర జరపకపోయారో ఈ ఊరుని వల్ల కాడుగా మార్చేస్తాను. జనాన్నంతా చంపుకు తింటాను" చెంచమ్మ గుద్దులిమింది.

"తప్పకచేస్తాం తల్లీ. ఇప్పటికే ఎన్నో ఘోరాలు జరిగిపోతున్నాయి. ఇళ్ళు కాలిపోతున్నాయి, పశువులు చచ్చిపోతున్నాయి" భూపతి రెడ్డి ఊరికొచ్చిన నష్టాన్ని ఈ రెండు వాక్యాల్లో చెప్పగలిగాడు.

చెంచమ్మను చూస్తూనే ఈ పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకోవాలని ఆయన నిర్ణయించుకున్నాడు. సాక్షాత్తు దేవత చెప్పిందని ఆ చంద్రరేఖ పని పట్టవచ్చు. అందుకే సంభాషణను ఆయన దారిలోకి మార్చుకున్నాడు.

"అవున్రా -ఇదంతా ఎవరిపనో తెలుసా?" చెంచమ్మ అలా అన్న వెంటనే భూపతిరెడ్డి మధ్యలో దూరాడు. 'అదంతా నా పనేరా' అని ఆదేవత అంటుందని ఆయనకి తెలుసు.

"ఇంత ఘోరం జరగడానికి కారణం మన ఊరిలోని మంత్రగత్తె అని కూడా తెలుసు తల్లీ"

"శోభాష్ - నిజం గ్రహించావురా బిడ్డా. దేవత ఊర్లో లేకుంటే మంత్రగత్తెలే రాజ్యమేలుతార్రా" చెంచమ్మ పళ్ళు పటపట కొరికింది.

"ఆ మంత్రగత్తె పీడ వదిలించుకుంటాం తల్లీ" భూపతిరెడ్డి ఐడియా గ్రహించాడు దామాచారి. అందుకే అలా అన్నాడు.

"అట్లానే బిడ్డల్లారా! మంత్రగత్తెలు వూర్లోవుంటే నేను రాను" చెంచమ్మ చెప్పింది.

"లేదు తల్లీ! నువ్వు రావాల. మమ్మల్నెప్పుడూ కాపాడుతుండాల" జనం అరిచారు.

"మంత్రగత్తె ఉనికే లేకుండా చేస్తాం. జాతర జరిపిస్తాం. నువ్వు మమ్మల్ని కరుణించాలి" భూపతిరెడ్డి ప్రార్థించాడు.

"అన్నీ అయ్యాకే వస్తాం. మీ పనులు మీరు చేయండి" అంది చెంచమ్మ.

"నీ ఆజ్ఞ అయిందికదా -ఇక చూడు మా ప్రతాపం" దామాచారి జనంవంక చూస్తూ అన్నాడు.

"మీ ఇష్టం. నేను చెప్పింది చేయకపోతే ఊరు వల్లకాడై పోతుంది" అని చెంచమ్మ మౌనం వహించింది.

జనం ఒక్కసారిగా ముందుకు ఉరికారు. గంగమ్మ తల్లి గుడి లోంచి వెళ్ళక మునుపే ఆమె పాదాలకు నమస్కరించాలన్న వారి కోరికతో అక్కడంతా తొక్కిసలాట ప్రారంభమైంది.

"ముందు మనం చేయాల్సిన పని ఒకటుంది" భూపతిరెడ్డి జనాన్నుద్దేశించి గట్టిగా అరిచాడు.

చెంచమ్మ పాదాలను తాకాలని ప్రయత్నిస్తున్న జనం అలా ఆగి పోయారు. అంతమంది ఉన్నా క్షణంసేపు నిశ్శబ్దం పేరుకుపోయింది.

"ఊరుకోసం -దేవత తిరిగి గుడిలోకి రావడంకోసం మీరు ఏం చేయమన్నా చేస్తాం" రాఘవరావు సైనికుడిలా ధృడచిత్తంతో అన్నాడు.

"అవును - అవును" జనం అరిచారు.

"ఆ మంత్రగత్తె పని పట్టాలి" దామాచారి కళ్ళు కసితో క్రూరంగా మెరుస్తున్నాయి.

"మనం చేయాల్సింది అదే" అన్నాడు భూపతిరెడ్డి.

ఉన్మాదంతో ఊరిగిపోతున్న జనం ఊర్లోకి బయల్దేరారు. రెచ్చిపోయిన జనాన్ని తమ గుప్పిట్లోనే ఉంచుకోవడానికి భూపతిరెడ్డి అరుస్తున్నాడు.

"ఇది ఇంతకాలం మనల్ని మోసం చేసింది. ఊరు ఊరునంతా శ్మశానం చేయడానికి పూనుకుంది. దానికి నీతిలేదు, నియమం లేదు, దేవుడు లేడు, పిశాచాలతోనే దాని స్నేహం, దెయ్యాలతోనే దాని సహవాసం. అది చేయని ఘోరంలేదు. ఇళ్ళను కాల్చేసింది, పశువుల్ని చంపేసింది. మనం ఇలా వదిలేస్తే ఊరికే చేతబడి చేస్తుంది."

ఎప్పుడైతే ఆయన చేతబడి అన్నాడో జనం మరింత కోపంతో పెట్రేగిపోయారు ఈ ఘోరాన్ని ఆపాలని వాళ్ళు పరిగెత్తడం ప్రారంభించారు. అదే సమయంలో చెంచమ్మను ఎలా బాగుచేయాలా అని ఆలోచిస్తున్న చంద్రరేఖ చిట్టి భోజనానికి పిలుస్తున్నా లేవకుండా మంచంమీద పడుకుంది.

ఆమె ఇంటిని సమీపించిన జనం ముందుగా ఆమె ఇంటిముందున్న తడికల్ని పీకివేసి లోపలికి పోయారు.

అంతమంది జనం ఇంటిమీద ఎందుకు పడుతున్నారో అర్ధంకాని చంద్రరేఖ పైకి లేవబోయింది. "ఇదిగో ఇక్కడ" చంద్రరేఖను గుర్తించిన ఒకడు అరిచాడు.

తనమీద ఎవరో ఏదో కుమ్మరించినట్టు తెలుస్తూనే వుంది చంద్రరేఖకి. అది ఏమిటో తెలియడంలేదు. కానీ మరుక్షణంలోనే అది కిరసనాయిల్ అని వాసనబట్టి తెలుసుకుంది. ఏం చేయబోతున్నారు తనని? జనం ఎందుకంత ఆవేశంతో వున్నారు? ఆమె ఆపైన ఆలోచించే సమయంకూడా చిక్కలేదు ఈ గందరగోళానికి చిట్టి బయటికి వచ్చాడు.

"వాడ్ని కూడా వదలకండర్రా" దామాచారి అరవడం తరువాయి ఒకడు తన చేతవున్న కిరోసిన్ డబ్బాను చిట్టిమీద బోర్లించాడు.

ఇది గమనించిన చంద్రరేఖ ఒక్క ఉదుటున చిట్టి దగ్గరికి రాబోయింది. ఇది గ్రహించిన ఒకడు ఆమె చేయి పట్టుకున్నాడు. వాడి పశుబలం ముందు ఆమె ప్రయత్నం వ్యర్ధమైంది.

"ఇంకా చూస్తారేమిటి? ఇది ఇంక్కొక్క క్షణం బతికున్నా ఆ గంగమ్మతల్లి మనల్ని జన్మలో క్షమించదు" భూపతిరెడ్డి అలా అనడం తోనే మరింత కిరసనాయిల్ ని ఆమెమీద కుమ్మరించాదరు జనం.

చంద్రరేఖకి ఏం జరుగుతూ వుందే అర్ధమైంది. భూపతిరెడ్డి జనాన్ని తనమీద ఉసికొల్పాడని తెలిసింది. తను కాదన్నందుకు భూపతి రెడ్డి ఎంత దారుణానికి ఒడిగట్టాడో గ్రహింపు కొచ్చింది. ఇలాంటి రాక్షసుడ్ని ఏం చేసినా పాపంరాదు. ఇళ్ళు కాలిపోయినప్పుడు, పశువులు చనిపోయినప్పుడు, తనను శ్మశానంలో చూసినప్పుడు జనం ఎందుకు తనను అనుమానంగా చూశారో అర్ధమైంది.

ఆమె ఏదో చెప్పాలని ప్రయత్నిస్తున్నప్పుడు గుంపులోంచి దూసుకొచ్చిన అగ్గిపుల్ల ఆమెపైన పడింది. రక్కున మంటలు పైకి లేచాయి.

చిట్టి ఏడుస్తూ దగ్గరికి రాబోయాడు. మరో పుల్లవచ్చి అతనిమీద పడింది. అతనూ అంటుకున్నాడు.

చంద్రరేఖ, చిట్టి సజీవదహనం అవుతూంటే భూపతిరెడ్డి, దామాచారి పెదవులమీద విరిసిన విషపునవ్వు ఆ ఎర్రటికాంతిలో భయంకరంగా కనిపిస్తోంది.

ఎప్పుడైతే చంద్రరేఖ, చిట్టిని మంటలు ఆక్రమించుకున్నాయో జనం వెనక్కి జరిగారు.

మధ్యలో కాలిపోతున్న వాళ్ళిద్దర్నీ చూసి మంత్రగత్తె పీడ వదిలిందని జనం సంతోషిస్తున్నారు.

బట్టలు కాలుతుంటే ఒళ్ళంతా చాకులతో కోస్తున్నట్టు మంటలు పుడుతున్నాయి చంద్రరేఖకి.

జనం అజ్ఞానం చూస్తుంటే ఆ సమయంలో ఆమెకి జాలేసింది తప్ప కోపం రాలేదు. అయితే వాళ్ళ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఊర్లోని స్త్రీల మానప్రాణాల్ని కొల్లగొడుతున్న భూపతిరెడ్డిని, దామాచార్ని మాత్రం ఆమె క్షమించలేకపోయింది.

ఆ సమయంలో కూడా ఊరి బాగుకోసం ఆలోచిస్తున్న ఆమెకు ఠక్కున తను చేయాల్సింది గుర్తుకొచ్చింది. ఇక ఆలస్యం చేయలేదు. మండుతున్న ఒంటినంతా స్వాధీనంలోకి తెచ్చుకుని ముందు వరుసలో నిల్చొని తన సజీవదహనాన్ని ఆనందంగా తిలకిస్తున్న భూపతిరెడ్డి దగ్గరికి పరుగెత్తింది.

అతను ఏం జరుగుతూ వుందో గ్రహించేలోపునో అట్లానే చేతులు చాచి బలంగా కౌగిలించుకుంది.

క్షణంలో ఆయన కు కూడా మంటలు లేచాయి.

ఇదంతా గ్రహించిన చిట్టి తన పని తనకు గుర్తొచ్చినట్టు దామాచారిని తన చేతులతో బంధించాడు.

"అయ్యయ్యో- రక్షించండి" అని దామాచారి అరుస్తున్నాడుగానీ జనంలో ఎవరూ ముందుకు వెళ్ళడానికి సాహసించడంలేదు.

చంద్రరేఖ, చిట్టి ఎంత ఘోరానికి ఒడిగట్టారో అర్థమైందిగానీ వాళ్ళని ఎలా రక్షించాలో తెలియలేదు జనానికి. అప్పటికే మంటలుతప్ప మనుషులు కనిపించడంలేదు దామాచారి, భూపతిరెడ్డి మంటలుక తట్టుకోలేక అరుస్తూ పరుగులు ప్రారంభించారు.

చంద్రరేఖ, చిట్టి కిందపడిపోయారు. మరో ఐదు నిముషాల్లో వాళ్ళు నలుగురూ మరణించారు.

********** అయిపోయింది***********

---